వేదములు

అభినవషడశీతి-అశౌచ ధర్మ శాస్త్రము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓ మ్

పరబ్రహ్మణేనమః.

శ్రీ సుబ్రహ్మణ్యపండితప్రోక్తమగు

అభినవషడశీతి.

ఆశౌచధర్మశాస్త్రము

ఇది

చిల్లానాగలింగశాస్త్రులవారి పుత్త్రుడగు

లక్ష్మీనృసింహశాస్త్రిచే

ఆంధ్రతాత్పర్యసహితముగా వ్రాయఁబడి

బ్రహ్మశ్రీ సోమయాజుల పురుషోత్తమశాస్త్రిగారిచేఁ

బరిశోధింపఁబడి

స్వకీయ శ్రీ

ఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె

ప్రథమముద్రణము 500 ప్రతులు

రిజిష్టర్డ కాపీరైట్

గ్రంథమూల్యం 1—0—0

1936

విషయసూచిక.

వరుస నెంబరు.		పుట.
1	గ్రంథావతరణిక	1
2	ఇష్టదేవతాప్రార్థనము	4
3	ఆశౌచస్వరూపనిరూపణము	4
4	ఆశౌచవిశేషనిరూపణము	5
5	స్రావాశౌచము	8
6	పాతాశౌచము	11
7	స్రీవపాతాశౌచసంగ్రహము	11
8	ప్రసవాశౌచము	12
9	ద్రావిడవిషయమున ప్రసవాశౌచము	15
10	సంపర్కాశౌచము	17
11	సపిండాదిస్వరూపము	20
12	యావజ్జీవాశౌచనింద	24
13	నామధారకబ్రాహ్మణలక్షణము	26
14	పుత్రజననమందు జాతకర్మాదులజేయుటకై తాత్కాలికశుద్ధి	26
15	పితృగృహమందు పుత్రిక ప్రసవించినచో జాతాశౌచము	28
16	జననానంతరము దశాహమధ్యమున శిశువు మృతినొందినప్పు డాశౌచనిరూపణము	30
17	ప్రసవాశౌచసంగ్రహము	31
18	పాతాశౌచమున విశేషము	35
19	సద్యశ్శుద్ధ్యర్థనిరూపణము	40
20	దశాహోర్ధ్వ శిశుమరణాశౌచ అనుపనీతాశౌచనిర్ణయము	46
21	ఖననప్రయోగము	53
22	రెండుసంవత్సరములు నిండినవానిని దహించువిధి	54
23	కన్యామరణాశౌచనిర్ణయము	68

24 కన్యామరణమునందువిశేషము
25 ఉపనీతమృతాశౌచనిర్ణయము
26 అసపిండాశౌచము
27 సజ్యోతిరాశౌచము
28 ఉపనీతాద్యాశౌచసంగ్రహము
29 అతిక్రాంతాశౌచనిర్ణయము
30 పునర్దహనసూతకవిషయము
31 పుత్రునివిషయమునవిశేషము
32 అస్థిదహనమున విశేషము
33 అతిక్రాంతాశౌచసంగ్రహము
34 సంపాతాశౌచము
35 సన్నిపాతాశౌచసంగ్రహము
36 గ్రామాశౌచనిర్ణయము
37 గ్రామాశౌచసంగ్రహము
38 సంపర్కాశౌచనిర్ణయము
39 సంపర్కాశౌచసంగ్రహము
40 దివ్యాశౌచ నిర్ణయము
41 దివ్యాశౌచసంగ్రహము
42 ఆశౌచాపవాదనిర్ణయము
43 ఆశౌచాపవాదసంగ్రహము
44 ఆశౌచనియమనిర్ణయము
45 ఆశౌచాంతకర్తవ్యనిర్ణయము
46 పితృదేవతానుగ్రహమూలకశ్రేయఃప్రాప్తి

విషయానుక్రమణిక సంపూర్ణము.

అభినవషడశీతి గ్రన్థావతరణిక.

చందిక మాధవీయము మొదలగు నిబంధములయందు ఆయా మునులచేఁ జెప్పఁబడిన స్మృతులయందలి వచనముల నుదహరించుచు నా వచనములకన్నిటికైకమత్యము నుపపాదించుచు సర్వధర్మములు బాగుగ నిర్ణయింపబడినవి. వానియందాశౌచమును బాగుగనే నిరూపింపబడినది, ఐనను ఆనిబంధములయందు ప్రత్యేకము విషయమంతయు చెప్పబడకుండుటచేతను, ఆయా విషయములయందు విస్తారములగు చర్చలచే గ్రంథవిస్తరమగుటవలనను, మందబుద్ధిగలవారలకు యథార్థ విషయముయొక్క నిర్ణయము తెలియబడదని, వారికట్టి నిర్ణయము తేట తెల్లమగుటకై, కౌశికాదిత్యునిచేత సారభూతములగు యంశముల గ్రహించి షడశీతియను సంక్షేపగ్రంథము రచింపబడి సర్వజనులచే నాదరింపబడుచు కన్పట్టుచున్నదికదా ఇకనీయభినవషడశీతి నారంభింప నేలనన, ప్రాచీనషడశీతియంను సులభముగా తెలియబడుటకై ఆయా నిబంధములనుండి సారాంశము మాత్రము గ్రహించి, జాతము, మొదలగు ఆశౌచములయొక్క భేదములు మాత్రము నిరూపింపబడినవి, అంతియకాని విషయమంతయు చెప్పబడలేదు. అదియెట్లన సాపిండ్యమునందు తండ్రికి స్నానము చెప్పబడిలేదు, నాల్గవమాసమున స్రావమైనచో జ్ఞాతులకు స్నానము చెప్పబడలేదు, ఆనాల్గవమాసమునందే కొంచము కఠినమగు సాపిండ్యమైనచో తండ్రికి త్రిరాత్రాశౌచము చెప్పబడలేదు, పాతమునందును మృతప్రసవమునందును జాతాశౌచము మాత్రము చెప్పబడియె, స్నానమాత్రమున నివర్తించు శావాశౌచము జెప్పబడెను జననదశాహామధ్యమున శిశువు మృతినొందినచో తలిదండ్రులకు సోదరులకును దశాహశేషపర్యంతముశావాశౌచముచెప్పబడలేదు పదిరోజులు గడచిన పిమ్మట చౌలములోగా శిశువు మృతినొందినచో ఖననము, దహనము, త్యాగము, వీటిననుసరించి జ్ఞాతులకు కల్గెడి యాశౌచ తారతమ్యము జెప్పబడలేదు సమానోదకులకు జననమరణములయందు

త్రిరాత్రాశౌచము చెప్పబడలేదు, వారికే ఉపనీతుడు, అనుపనీతుడు, వీరిమృతియందు ఆశౌచముకల్గియుండుట లేకుండుటలు చెప్పబడలేదు పుత్రికమృతినొందినచో తలిదండ్రులకు తలిదండ్రులు మృతినొందినచో పుత్రికకు సోదరి మృతినొందినచో సోదరునకు సోదరుడు మృతినొంది నచో సోదరికి అతికాన్తాశౌచమునొక్క, వైషమ్యము చెప్పబడలేదు, భార్యాభర్తలకు పరస్పర మతిక్రాన్తాశౌచమును, సవతితల్లి చనిపోయి నచో నామెకు పుత్రులు గల్గియుండుట లేకుండుట సంవత్సరమునకు పూర్వము వినుట, పరమువినుట, ఇట్టికారణములబట్టి గల్గెడి యతికాన్తాశౌచవైషమ్యును పునర్దహనమునందు అస్థులదహించుట పర్ణమును దహించుటలనుబట్టి జ్ఞాతులకు గల్గెడి యాశౌచవైషమ్యమును అనుపనీతుని మృతియందతిక్రాన్తాశౌచము లేకపోవ్రటయు దాహితుడు మేనల్లుడు వీరు ఉపనీతులగుట అనుపనీతులగుట ఇట్టికారణములబట్టి గల్గెడి యాశౌచభేదమును సవర్ణమైనట్టియు అసవర్ణమైనట్టియు శవము తోగూడనడచుట మోయుట అందును స్నేహము అర్థలోభము మొనలగువానిచే మోయుట వీటినిబట్టి గల్గెడి యాశౌచమునొక్క తారతమ్యమును చెప్పబడలేదు సుకృతమునుగోరి శవమును వహించినచో నాశౌచము లేదనియు సవర్ణులైనట్టియు అసవర్ణులైనట్టియు ఆతురుల నూరడించుటలనుబట్టియు అ దును సంచయనమునకు పూర్వము పరము అగుటలనుబట్టి గలిగెడి యాశౌచ వైషమ్యమును చెప్పబడలేదు ఆశౌచ నియమములయందధ్యయనము బ్రహ్మచర్యము మొనలగునవియు అగ్నిహోత్రోపాసనలకు కర్తృభేదముచే నాచరింపదగుటయు సంధ్యావందనమునందలి ప్రాణాయామమమంత్రకముగా జేయదగుటయు చెప్పబడలేదు ఇట్లు మరికొన్ని యావశ్యకములగు విషయములాపాచీనషడశీతియందు జెప్పబడలేదు ఇదియుగాక అచ్చటచ్చట స్మృతివిరుద్ధములగు విషయములు చెప్పబడియె అదియెట్లన శావాశౌచమును మూడుభాగములు జేయనందు మొదటి భాగమునకక్క మిగిలిన రెండు మూడు భాగములయందాశౌచముగల వారికస్పృశ్యత లేదని జెప్పబడియె అది కలియుగమునందు నిషిద్ధము మరియు కదగ్యము

(లుబ్ధుడు) వ్యాధితుడు మొదలగువారికి మరణా ౦తమాశౌచము చెప్ప బడియె మాధవీయాదులయందు మరణాన్తాశౌచమును జెప్పెడి వచన ములు నిందార్థవాదములని వ్యవస్థజేయబడినది గాన నదివిచారింపక జెప్పబడినదగు ఈ ఘట్టమునందుగల వ్యాధితస్యకదర్యస్య అను నిది మొదలగు వచనములకు జనన మరణాదులయందు వ్యాధితుడు మొద లగువారికి మరణా ౦తమాశౌచము కలదను నర్థముకానేరదు ఇకనేమన ఆవ్యాధితుడు మొదలగువారు మృతినొందినచో వారి బంధువులకు దుర్మరణాదికమునందువలె తత్కాలమునందే శుద్ధియనియు ఆసందర్భ మునగల 'భస్మాన్తం' అను పదము మృతులగు వ్యాధితాదుల శవము బహిఃపబడువరకే తద్బంధువుల కాశౌచమనునర్థమును బోధించుచున్న దనుమతము మిక్కిలి యసమంజసము వ్యాధితాదుల మరణమునందు సద్యశ్శౌచము స్మృతులయందెచ్చటను కనబడదు అట్లుకానిచో దుర్మ రణము నొందినవారికివలె వ్యాధితకద్యాపకులకును శూద్రునివలెనమం త్రికముగా దహించుట సంవత్సరమువరకు ప్రతీక్షించుట మొదలగునవి యనివార్యములగుటయను నాపత్తిసంభవించు కాన నా వచనములు నిందార్థవాదములే యనదగను ఇట్లు శాస్త్రవిరుద్ధ విషయములచ్చట చ్చట కన్పట్టుకొన ప్రాచీన షడశీతియందు చెప్పబడని విషయముల సంగ్రహించుటకొరకును ఆపసిద్ధా ౦తముల త్రోసివైచుటకును నీయభి నవషడశీతి ప్రారంభింపబడియె ఇదాశౌచముమాత్రము విమర్శింప బడియె ఆయాశౌచమునందు జేయదగిన తిలోదకాదికము ధర్మచింతా మణియందుకననగు ప్రారంభింపబడిన గ్రంథము నిర్విఘ్నముగా పరిస మాప్తినొందుటకును ఆగ్రంథము ప్రసిద్ధివడయుటకును ఆచరింపబడిన మంగళమును శిష్యశిక్షార్థము గ్రంథమున గూర్చుచు బుద్ధిమంతులు ప్రవర్తించుటకై గ్రంథమున జెప్పబోవు విషయమును జెప్పుచున్నాడు

ఓమ్ పరబ్రహ్మణేనమః.

ఆభినవషడశీతి.

ధర్మశాస్త్రము, శ్లోకతాత్పర్యసహితము.

ఇష్టదేవతా ప్రార్థనము.

శ్లో॥ గణనాథంనమస్కృత్య గురూనపిమహాత్మనః।
సుబ్రహ్మణ్యోవితనుతే సుధీరాశౌచనిర్ణయం ॥

తా॥ విఘ్నేశ్వరునిగూర్చియు, మహాత్ముల గురువులగూర్చియు నమస్కరించి సుబ్రహ్మణ్యపండితుడాశౌచ నిర్ణయమను గ్రంథమును జెప్పుచున్నాడు అనగా నీగ్రంథమున జెప్పబడు విషయమాశౌచకలాపము దానిని దెలసికొనుట యవాన్తరప్రయోజనము అంచుమూలమున అర్థావాప్తియు (అనగా నాయాబంధువులు మృతినొందినప్పుడు తన్ని మిత్తమున దనకుగల్గెడి యాశౌచము తత్కాలపరిమాణము బాగుగా దెలసినచో నాదినములయందు ప్రేతనుద్దేశించి దానివ్వదగు తిలోదకాదుల నిచ్చుటవలన నైహికాముష్మిక లాభము) అనర్థ నివృత్తియు (అనగా నాశౌచదినములయందు నిషిద్ధములగు స్త్రీసంగమము, తాంబూలము, పరాన్నభోజనము, ప్రతిగ్రహము, మొదలగువానినివర్జించుటచే ప్రత్యవాయనివృత్తియు) ముఖ్యప్రయోజనము ముదుగా నాశౌచస్వరూపము దెలియబడనిచో తద్విమర్శమునందు మనసుజొరదనియాయాశౌచలక్షణమును జెప్పుచున్నాడు.

ఆశౌచస్వరూప నిరూపణము.

శ్లో॥ కర్మస్వనధికారత్వ మస్పృశ్యత్వంచదేహినా।
యతఃపాపాత్ప్రభవతి తదాశౌచమితీర్యతే॥

తా॥ మనుష్యులకధ్యయనాది కర్మలయందధికారము లేకపోవుటయు, స్పృశింపదగకుండుటయు, నేపాపమువలన గలుగుచున్నవో నాపాపమాశౌచమనబడు, ఆయాశౌచము జననమరణాదులచేబుట్టికాలయాపనము, స్నానము, మొదలగువానిచే నివర్తించు ఇది ముంచు విశదముగాగలదు ఆశౌచమును విభజించుచున్నాడు.

శ్లో॥ జాతకంమృతకంచేతి ద్విధాశౌచముదీరితం ।

తా॥ జాతము, మృతము అని సామాన్యముగా నాశౌచము రెండువిధములు దీనికేవిశేషవిభాగమును జేయుచున్నాడు.

—* ఆశౌచవిశేషనిరూపణము *—

శ్లో॥ అల్పాధికవిభేదేన పూర్ణాపూర్ణ విభేదతః ।
పునశ్చతుర్విధంప్రోక్త మేకైకంమునిసత్తమైః॥

తా॥ జాతము, మృతము, ప్రత్యేకము (ఒక్కొకటి) అల్పము అధికము పూర్ణము, అపూర్ణము, అని నాలుగు విధములగునని మహర్షులచేఁ జెప్పఁబడియె జాతమాత్రమును విభజించుచున్నాడు.

శ్లో॥ స్రావఃపాతఃప్రసూతిశ్చ త్రివిధంజాతకంమతం ॥

తా॥ స్రావనిమిత్తకము, పాతనిమిత్తకము, ప్రసూతినిమిత్తకము అని జాతము మూఁడు రకములగు జాతాశౌచ మృతాశౌచముల స్వరూపము విస్పష్టమగుటచే నుపేక్షించి అల్పాద్యాశౌచములయొక్క లక్షణమును చెప్పుచున్నాడు,

శ్లో॥ అల్పాధికేసమాఖ్యాతే తత్రాల్పాధికకాలకే॥

తా॥ స్వల్పకాలమున నివర్తించునది యల్పాశౌచము అధిక కాలముచే నివర్తించునది యధికాశౌచము ఇఁక పూర్ణాపూర్ణాశౌచముల స్వరూపమును జెప్పుచున్నాడు.

శ్లో॥ దశాహాద్వాదశాహార్ధ మాసమాసానువర్తియత్ ।
తద్వర్ణానాంక్రమాత్పూర్ణ మపూర్ణమితరత్పునః ॥

తా॥ బ్రాహ్మణులకు పదిదినములు క్షత్రియులకు పదిరెండు దినములు వైశ్యునకు పదునేనుదినములు శూద్రునకు మాసమును అనువర్తించునది పూర్ణాశౌచమనఁబడు అట్లుకానిది యపూర్ణాశౌచమనఁబడును.

శ్లో॥ శుద్ధ్యేద్విప్రోదశాహేన ద్వాదశాహేనభూమిపః।
వైశ్యఃపంచదశాహేన శూద్రోమాసేనశుద్ధ్యతి ॥

తా॥ పూర్ణాశౌచము పాప్తించినపుడు బ్రాహ్మణులకు పది దినములచేతను, క్షత్రియులు పదిరెండుదినములచేతను వైశ్యులు పదునైదుదినములచేతను శూద్రులు మాసముచేతను శుద్ధుడగునని దత్తుడు చెప్పెను.

శ్లో॥ దశాహంబ్రాహ్మణస్తిష్ఠే ద్దానహోమాదివర్జితః।
క్షత్రియోద్వాదశాహంతు వైశ్యోమాసార్ధమేవచ ॥
శూద్రస్తుమాసమాసీత నిజకర్మవివర్జితః ॥

తా॥ పూర్ణాశౌచము పాప్తించినపుడు బ్రాహ్మణుడు పది దినములు దానము హోమము మొదలగు కర్మల వదలియుండదగు ఇటులనే క్షత్రియుడు పదిరెండుదినములు వైశ్యుడుపదునైదుదినములు శూద్రుడు మాసమును తమతమకర్మల వదలియుండదగునని మార్కండేయుడుచెప్పెను.

సూ॥ బ్రాహ్మణస్య సపిండానాం జనన మరణయోర్దశాహ మాశౌచం ద్వాదశాహం రాజన్యస్య పంచదశాహం వైశ్యస్యమాసం శూద్రస్య॥

తా॥ సపిండుల జననమరణములయందు బ్రాహ్మణునకు పది దినములు క్షత్రియునకు పండ్రెండుదినములు వైశ్యునకు పదునేనుదిన ములు శూద్రునకు మాసమును ఆశౌచము అని విష్ణువు చెప్పెను శూద్రులకు జెప్పబడినరీతి వర్ణసంకరులకు నాశౌచము,

శ్లో॥ శావాశౌచంప్రకుర్వంతి శూద్రవద్వర్ణ సంకరాః ॥

తా॥ వర్ణసంకరులు శూద్రులవలె నాశౌచము నవలింబింప దగునని బ్రాహ్మపురాణమునజెప్పఁబడె.

శ్లో॥ సర్వేషామనులోమానా మాశౌచంమాతృవద్భవేత్ ।
పైతృకంప్రతిలోమానా మాశౌచంసద్భిరిష్యతే॥

తా॥ అనులోములకు అనఁగా నెక్కువజాతి పురుషునివలన తక్కువజాతి స్త్రీయందు జనించిన సంకరులకు అందరకు తల్లికులము

నకుఁ జెప్పఁబడిన యాశౌచము వర్తింపదగు పతిలోములకు అనఁగా తక్కువజాతి పురుషునివలన నెక్కువజాతి స్త్రీయందు జనించిన సంకరులకు తండ్రికులమునకు జెప్పఁబడిన యాశౌచము వర్తింపదగునని సత్పురుషులచే జెప్పబడియెనని యాపస్తంబుడు విశేషించిపల్కె కాన వెనుకటి బ్రాహ్మపురాణవచనము వైశ్యునివలన శూద్రస్త్రీయందు జనించిన సంకరులకుమాత్రము వర్తింపదగును.

శ్లో॥ శూద్రజ పతిలోమానా మాశౌచంనాస్తికించన ।

తా॥ శూద్రుని వీర్యమువలన జనించిన ప్రతిలోములకేమాత్ర మాశౌచము లేదు అని హారీతుడుపలికెను

శ్లో॥ మాసంశూద్రస్యశేషాణాం సదాశౌచమితిస్మృతిః ।
తథాపిమరణేతేషాం స్నానమాత్రంవిధీయతే॥

తా॥ శూద్రునకు మాసమాశౌచము తక్కిన వర్ణసంకరులకే మాత్రమాశౌచము లేదు కాని మరణమునందు వారికి స్నానము మాత్రము విధింపబడియెనని జాబాలివచనము బ్రాహ్మణాదులకు దశరాత్రాదులకంటె నధికమగు నాశౌచము స్మృతులయందెచ్చటను చెప్పఁబడలేదు కాన నదియే పూర్ణాశౌచమననగు "వ్యాధితస్య కదర్యస్య" అను నిదిమొదలగు మరణాన్తాశౌచమును ప్రతిపాదించువచనములు నిందార్థవాదములని మాధవీయాదులయందు నిర్ణయింపఁబడియెఇక సాపిండ్యాదులలక్షణములను జెప్పుచున్నాడు.

శ్లో॥ గర్భస్యనిర్గమస్రావ ఆద్యేమాసచతుష్టయే ।
తతోమాసద్వయేపాతః ప్రసూతిస్స్యాత్తతఃపరం॥

తా॥ గర్భాదానమైనదిమొదలు నాల్గుమాసములలో గర్భము వెలువడిన-చో స్రావమనఁబడు, ఐదాఱుమాసములయందు పాతమనఁబడు, పిమ్మట ప్రసూతియనఁబడు,

శ్లో॥ ఆచతుర్థాద్భవేత్సావః పాతఃపంచమషష్ఠయోః ।
అతఊర్ధ్వంప్రసూతిస్స్యాద్దశాహంసూతకీభవేత్ ॥

తా॥ నాల్గవమాసముఅకుస్రావము ఐదారుమాసముల యుందు పాతము ఏడవ మాసము మొదలు ప్రసూతియనఁబడు ఇట్టి ప్రసూతి యందు సపిండులకుపదిదినములు జాతాశౌచము అనిపరాశరుఁడుపలికె.

శ్లో॥ మాసత్రయేచతుర్థేచ గర్భస్యస్రావఇష్యతే।
పాతస్స్యాత్ పంచమేషష్ఠే ప్రసూతిస్సప్తమాదిషు ॥

తా॥ మొదటిమూడుమాసములయందును నాల్గవమాసమునందును స్రావమనబడు ఐదారుమాసములయందు పాతము. ఏడు మొదలగు మాసములయందు ప్రసూతియనబడునని స్మృతిసగ్రహమున జెప్పబడె.

—♦ సావాశౌచము ♦—

శ్లో॥ స్రావేమాతుస్త్రిరాత్రంస్యా న్నాసేషుత్రిషుసూతకం।
చతుర్థేతు చతూరాత్రం పితాస్నానేన శుద్ధ్యతి ॥
చతుర్థఈషత్కఠిన స్రావేత్రిదివసంపితుః।
మృదుసావేతుసర్వేషాం చతుర్థేస్నానమాత్రకం ॥

తా॥ మొదటిమూడుమాసములయందు గర్భముస్రవించినచో తల్లికి త్రిరాత్రము జాతాశౌచము, నాల్గవమాసమందైవచో నాల్గుదినములు, తండ్రి యీ నాల్గుమాసములను స్నానమాత్రమున శుద్ధుడగు నాల్గవమాసమున కొంచము కఠినస్రావమైనచో తండ్రికి త్రిరాత్రాశౌచము, మృదుస్రావమైనచో జ్ఞాతులందరకు స్నానముమాత్రము చెప్పబడె చతుర్థమాససావమున జ్ఞాతులకు స్నానచెప్పబడుటచే మొదటి మూడుమాసములయందు స్నానమవసరము లేదు.

శ్లో॥ త్రిషుమాసేషుగర్భస్య స్రావేమాతుస్త్రిరాత్రకం ॥

తా॥ మొదటి మూడుమాసములయందు గర్భముస్రవించినచో తల్లికి త్రిరాత్రాశౌచము అని హారీతుడుపలెక్క.

మరీచిః॥ శ్లో॥ సావేమాతుస్త్రిరాత్రంస్యా త్సపిండాశౌచవర్జనం।
పాతేమాతుర్యథామాసం పిత్రాదీనాందినత్రయం ॥

తా॥ స్రావమున తల్లికి త్రిరాత్రాశౌచము సపిండులకాశౌచము లేదు పాతమునందు తల్లికి మాసములసంఖ్యతో సరియగు సంఖ్యగల దినములాశౌచము జ్ఞాతులకు మూడుదినములు ఆశౌచమని మరీచి పలికె.

శ్లో॥ స్రావేచైవపితుస్నానం సపిండానాంనవిద్యతే ।
రజోదర్శనేత్రిదినం పతనేమాససంఖ్యయా ॥

తా॥ స్రావమున తండ్రికి స్నానముమాత్రము జ్ఞాతులకదియును లేదు. తల్లికి రజోదర్శనమైనపుడువలె త్రిరాత్రము. (ఇదంతయు తొ) మాసస్రావవిషయము) పతనమున మాసములకు సరియగు సంఖ్యగల దినములు తల్లికాశౌచము అనియముడుజెప్పె. ఈ సందర్భమునందంత టను తండ్రికి జెప్పబడిన యాశౌచము సోదరులకుగూడ వర్తించును. ఎచ్చట తండ్రిపేర్కొనబడునో అచట సోదరులుగూడ గ్రహింపదగు నని చంద్రికయందు జెప్పబడె "గర్భస్రావేమాసతుల్యారాత్రియస్త్రీ ణాంస్నానమాత్రమేవపురుషస్య" గర్భము స్రవించినచో మాసములకు సరిసంఖ్యగల రాత్రులు తల్లికాశౌచము, తండ్రికి స్నానముమాత్రము, అని పైంగగృహ్యమున జెప్పబడె.

శ్లో॥ షణ్మాసాభ్యన్తరేయావద్గర్భస్రావోభవేద్యది ।
తదామాససమైస్తాసాం దివసైశ్శుద్ధిరిష్యతే ॥

తా॥ ఆఱవమాసములోగా గర్భము వెలువడినచో మాసములకు సరియగు సంఖ్యగల దినములతో తల్లికి శుద్ధిచెప్పబడె ఆదిత్య పురాణంబున మూడవ మాసమునుండి ఈ మాససంఖ్యావిధానము మూడవ మాసమున్నకు లోగడకూడ వర్తించునని చెప్పినచో వెనుక నుదహరింపబడిన హారీతునివచనమునకువిరుద్ధమగును.

శ్లో॥ సద్యశ్శౌచంసపిండానాం గర్భస్యపతనేసతి ।

తా॥ గర్భము పతనమైనపుడు సపిండులకు తత్కాలమునేశుద్ధి. అను బ్రహ్మపురాణవచనము నాల్గవమాసమున మృస్రావమగు నంద

ర్భమునమాత్రము వర్తింపదగుననని చందికయందు చెప్పబడె. విజ్ఞానేశ్వరుడీ బ్రహ్మపురాణమునందలి వచనమును లిఖించి ఈవచనముద్రవరూపమగు గర్భము స్రవించినపుడు అట్టి పతనమున సపిండులకు సద్యశ్శౌచమును విధించునని చెప్పె "ఊనద్వివర్షేప్రేతే గర్భపతనేవాస పిండానాంత్రిరాత్రం" రెండుసంవత్సరములకు లోగడ శిశువు మృతినొందినను గర్భము పతనమైనను సపిండులకు త్రిరాత్రాశౌచము అను వసిష్ఠవచనము ఐదారుమాసముల కఠినగర్భపాతమగునపుడు వర్తించు ఇట్లనేక నిబంధములయందు ద్రవరూపమగు గర్భము వెలువడిన సపిండులకు సద్యశ్శౌచమనియు కఠినమగు గర్భము వెలువడిన త్రిరాత్రాశౌచమనియు ప్రతిపాదింపబడె, ఐదారుమాసములయందు ద్రవరూపముగానుండుట సంభవింపదు. మొదటి మూడు మాసములయందు సపిండులకు స్నానము చెప్పబడలేదు. కాన నాల్గవ మాసమునందు మాత్రమిస్నానవిధిచెల్లదగు. "గర్భస్రావేమాసతుల్యారాత్రయస్స్త్రీణాంస్నానమాత్రమేవపురుషస్యేష కఠినసావేతు త్రిరాత్రం" గర్భస్రావమున మాససంఖ్యకుసరియగు సంఖ్యగలరాత్రులు తల్లికాశౌచము తండ్రికిస్నానముమాత్రము కఠినస్రావమగుచో తండ్రికిని త్రిరాత్రము. అని వృద్ధవసిష్ఠుడుపలికె. నాల్గవమాసమున చాల దినములు గడచిన పిదప గర్భమునకు కొంచెము కాఠిన్యమేర్పడు కాని నీవిధి వాల్గవ మాసమున మాత్రము చెల్లనగు, ఇచ్చట సోదరులు గ్రహింపబడరు, జనకాది శబ్దములచే తండ్రి ప్రత్యక్షముగా జెప్పబడినప్పుడే సోదరుల గూడ గ్రహింపదగు. ఇచ్చట పురుషశబ్దముచే తండ్రినే యూహింప వలసివచ్చె కాన సోదరులూహింపబడరు. ఈ వృద్ధవసిష్ఠుని వచనము తండ్రికిమాత్రము త్రిరాత్రాశౌచమును విధించుటవలన నైదారుమాసములవిషయముకానేరదు. అట్లైనచో నైదారుమాసముల జ్ఞాతులకు గూడ త్రిరాత్రాశౌచమును విధించు బహువచనములకు విరుద్ధమగు.

శ్లో॥ త్రిరాత్రంస్రావమాశౌచం మాతుర్మేవవిధీయతే।
పిత్రాదీనాంసపిండానాం శుద్ధిస్సద్యోజలాప్లుతాత్ ॥

తా॥ తల్లికి స్రావాశౌచము మూడుదినములు తండ్రిమొదలగు సపిండులకు స్నానముతోశుద్ధి. అను వృద్ధవిష్ణువచనమున తల్లికి విధింప బడిన త్రిరాత్రాశౌచము మూడు మాసముల లోగడ విషయమనియు జ్ఞాతులకు విధింపబడిన స్నానమున సద్యశ్శౌచము నాల్గవమాసము విషయమనియు గ్రహింపదగు, కానిచో 'సాగ్నేశ్చైవ పితుస్నానం సపిండానాం నవిద్యతే' మూడు మాసములలోగా స్రావమైనచో తండ్రికి స్నానము జ్ఞాతులకాస్నానమును లేదను యమువచనము.

—♦ పాతాశౌచము. ♦—

శ్లో॥ మాససంఖ్యాదినంమాతుః పాతేఽన్యేషాందినత్రయం ॥

తా॥ ఐదు ఆఱుమాసముల గర్భపతనమైన తల్లికి వరుసగా నైదు ఆరు దినములు జాతాశౌచము, తండ్రి మొదలగు సపిండులకు త్రిరాత్రము, ఈ విషయమునుపపాదించెడి స్మృతివచనములు స్రావా శౌచప్రకరణమునందుదహరింపబడె. ఈస్రావపాతాశౌచములు ప్రాణ శూన్యమగు గర్భము వెలువడుటయే నిమిత్తముగా గలవగుటవలన జాతాశౌచములేకాదగు, మరణ నిమిత్తకమగునదియు స్నానమాత్ర మున నివర్తించునని శావాశౌచప్రకరణమందు చెప్పబడగలదు.

శ్లో॥ అదంతజాతేతనయే శిశౌగర్భచ్యుతేతథా।
సపిండానాంతుసర్వేషా మహోరాత్రిమశౌచకం ॥

తా॥ దంతములురాని కుమారుఁడు మృతినొందినను గర్భము పతనమైనను సపిండులకందరకహోరాత్రిమాశౌచము. అను యమువి వచనము గ్రామాన్తరమున గర్భపాతమైనను దంతములురాని శిశువు మృతినొందగా దహనముజేసినను చెల్లదగు

—♦ సాగ్నిపాతాశౌచసంగ్రహము. ♦

తండ్రికినాల్గుమాసములయుంమును స్నానమాత్రము. నాల్గవమాసమున కొంచెము కఠినస్రావమైనచో త్రిరాత్రము మృదస్రావమైనచో స్నానమాత్రము, జ్ఞాతులకు మూడు మాసనములలోగానైనచో స్నానమును లేదు. నాల్గవమాసమున స్నానము కలదు. సోదరులకు తండ్రివలె నాశౌచము కొంచము కఠినముగా స్రవించినచో సోదరునకు స్నానమాత్రము తండ్రికి త్రిరాత్రము అనుసది మాత్రము విశేషము ఐదు ఆరు మాసముల గర్భము పతనమగుచో తల్లికైదు ఆరు దినములును తండ్రి మొదలగు సపిండులకు త్రిరాత్రమును జాతాశౌచము. స్రావాశౌచము స్నానమాత్రమున నివర్తించును. గ్రామాన్తరమున గర్భపాతమగుచో తండ్రి మొదలగు సపిండులకొకరాత్రి యాశౌచము. ఇది స్రావపాతాశౌచనిర్ణయము.

—♦ ప్రసవాశౌచము. ♦—

శ్లో॥ ప్రసూతౌతుసపిండానాం పూర్ణాశౌచముదీరితం ।
ఏకోదరాణాంత్రిదినం సగోత్రాణాంనకించన ॥
స్త్రీపుంసప్రసవేమాతు ర్మాసవింశత్యహాత్క్రమాత్ ।
అస్పృశ్యత్వంతునైవాస్తి సూతకేసూతికాంవినా ॥
శావాశౌచేతుసర్వేషా మస్పృశ్యత్వంసదాభవేత్ ।
సూతకీమృతకీచైవ నస్పృశేతాంపరస్పరం॥

తా॥ ఏడు మొదలగు మాసములయందగు ప్రసవమున తండ్రి మొదలగు సపిండులకు, దశాహాది పూర్ణాశౌచమును, సమానోదకులకు త్రిరాత్రాశౌచమును కలదు. సగోత్రులకేమియు లేదు. సూతికయు పుత్రికజన్మించినచో మాసమును, పుత్రుడుజనించుచో నిరువదిదినములు నాశౌచము జాతాశౌచమున సూతికకుదక్క మిగిలిన సపిండుల కస్పృశ్యతలేదు. సూతికకుమాత్రము పదిరోజులవరకు అస్పృశ్యత కలదు. శావాశౌచమునందరకు నాశౌచము నివర్తించువరకస్పృశ్యత కలదు. జాతాశౌచముకలవాడును మృతాశౌచముకలవాడును ఒకరి నొకరు తాకజనదు. సపిండులవిషయమైన వచనములిదివరలో నుదహరింపబడినవి. ఇక సమానోదకులవిషయమై యుదహరించెద.

శ్లో॥ జన్మన్యేకోదకానాంతు త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యతే॥

తా॥ ఏకోదరులకు జననమున మూడురాత్రులతో శుద్ధిచెప్ప బడెనని జాబాలివచనము సగోత్రులవిషయమై జననాశౌచమెచ్చటను జెప్పబడలేదు, కాన వారికేమియులేదని దెలియదగు.

సూ। సూతికాం పుత్ర జననీంవిశతి రాత్రేణ కర్మాణి కారయే న్మాసేనస్త్రీజననీం॥

తా॥ పుత్రునిగనిన సూతిక నిరువదిదినములకును పుత్రికనుగనిన సూతికను మాసమునకును కర్మలజేయి పదగునని పైతీనసి పలికె. ఈలెక్క పదునొకండవదినమావిగానని ద్రావిడులును, ప్రసవదినమాది గానని తదితరులును జెప్పెదరు. అస్పృశ్యతవిషయమై ఆదిపురాణమున.

శ్లో॥ పతితంసూతికామాద్యం శవంస్పృష్ట్వాచకామతః।
స్నాత్వాసచేలంస్పృష్ట్వాగ్నిం ఘృతంప్రాశ్యవశుద్ధ్యతి ॥

తా॥ పాపాత్ముని ప్రసవించిన స్త్రీని, చండాలుని శవమును తాకినచో కట్టువస్త్రముతో స్నానముజేసి యగ్నిని స్పృశించి ఘృత ప్రాశనముజేసి పరిశుద్ధుడగునని తాత్పర్యము.

శ్లో॥ సూతకేసూతికావర్జం సంస్పర్శోననిషిధ్యతి।
స్పర్శేసూతికాయాస్తు స్నానమేవనిధీయతే॥

తా॥ జాతాశౌచమున సూతికకుదక్క మిగిలినవారికస్పృశ్యత లేదు. సూతికను స్పృశించినచో స్నానముమాత్రము విధింపఁబడినది. అగ్నిస్పర్శనఘృతప్రాశనములక్కరలేదని యంగీరసుఁడు జెప్పె అబుద్ధి పూర్వకముగా స్పృశించినచో నీవచనము పరివర్తించు ఈయస్పృశ్యత పదిదినములవరకేకాదగు.

శ్లో॥ సూతికానర్వవర్ణానాం దశరాత్రేణశుద్ధ్యతి।
ఋతౌచనపృథక్శౌచం సర్వవర్ణేష్వయంవిధిః ॥

తా॥ అన్నివర్ణములయందును సూతిక పది రాత్రులచే శుద్ధి నొందు, ఋతుకాలమునందు స్త్రీకి మూడు రాత్రులుండిన దినంబున శుద్ధినొందుననిశాతాతపుడుపలికె.

శ్లో॥ ద్విజాతిసూతికాయాస్యా త్దానదశాహేనశుద్ధ్యతి।
త్ర్యోదశేఽహ్నిసంప్రాప్తే శూద్రాశుద్ధ్యత్యసంశయః॥

తా॥ ద్విజాతిస్త్రీ ప్రసవించినచో పదిరాత్రులును శూద్రస్త్రీ పదమూడురాత్రులునుండి పిమ్మట శుద్ధినొందునని పారస్కరుడుపలెక్క.

శ్లో॥ అజగావోమహిష్యశ్చ బ్రాహ్మణ్యశ్చప్రసూతికాః।
దశరాత్రేణశుద్ధ్యంతి భూమిష్ఠంచనవోదకం॥

తా॥ ప్రసవించిన మేకలు, ఆవులు, గేదలు, బ్రాహ్మణస్త్రీలును భూమియందుపడిన క్రొత్తనీరును పదిరాత్రిలచే శుద్ధినొందునని సంవర్తుడు వక్కాణించె. సూతికకంటె నితరులగు తండ్రిమొదలగు వారికస్పృశ్యతలేదు.

శ్లో॥ బ్రాహ్మణానాంప్రసూతౌతు దేహస్పర్శోనవిధీయతే।

తా॥ జాతాశౌచమున బ్రాహ్మణులొకరినొకరు తాకవచ్చును అని పరాశరుడుచెప్పె.

శ్లో॥ సూతకేసూతికావర్జం సస్పర్శోననిషిధ్యతే॥

తా॥ సూతకము సూతికదక్క తదితరులను స్పృశింపనిషేధము లెదు అని యంగిరసుడు పలికెను.

శ్లో॥ సూతకేతుసపిండానా మాగస్పర్శోనదూష్యతే॥

తా॥ సూతకమున సపిండుల స్పృశించిన దోషములేదు. అని కూర్మపురాణవచనము. ప్రసవదినమున తండ్రికి స్నానము జేయుటకు పూర్వమస్పృశ్యతకలదు పిమ్మటలేదు.

శ్లో॥ జాతేపుత్రేపితుస్నానం సచేలంతువిధీయతే।
మాతాశుద్ధ్యేద్దశాహేన స్నానాత్తుస్పర్శనంపితుః॥

తా॥ పుత్రుడు జనించినపుడు తండ్రి కట్టుబట్టలతో స్నానము జేయదగు, తల్లిపదిరోజులచే శుద్ధినొందు, స్నానాంతరము తండ్రికస్పృశ్యతపోలగునని సంవర్తుని వచనము.

శ్లో॥ సూతకేతుముఖందృష్ట్వా జాతస్యజనక స్తతః।
కృత్వాసచేలంస్నానంతు శుద్ధోభవతితత్క్షణాత్ ॥

తా॥ సూతకమున తండ్రి జనించిన కొమరుని ముఖమునుజూచి మ్మట సచేలస్నానముజేసి వెంటనే శుద్ధుడగునని యాదిత్యపురాణ రచనము.

శ్లో॥ నాశౌచంవిద్యతేపుంస స్సూసర్గంచేన్నగచ్ఛతి ।
రజస్తత్రాశువిజ్ఞేయం తచ్చపుంసోనవిద్యతే ॥

తా॥ సూతికను స్పృశింపనిచో తండ్రికాశౌచములేదు. ఆశౌచమునకు నిమిత్తము రజస్సు అది పురుషునకులేదు. కాన యాశౌచమును వర్తింపదని వసిష్ఠుడు చెప్పెను.

శ్లో॥ జసౌసపిండాశ్చచయో మాతాపిత్రోస్తుసూతకం ।
సూతకంమాతురేవస్యా దుపస్పృశ్యపితాశుచిః ॥

తా॥ జాతమున సపిండులు పరిశుద్ధులేయగుదురు. తలిదండ్రులకుమాత్రము సూతకము అంటును సూతకము తల్లికి మాత్రమేయగు ఆమెను స్పృశించినచో తండ్రికిగూడ సూతకము, అని పైతీనసిపలికెను. సూతకమన నస్పృశ్యత అనియర్థము.

—♦ ద్రావిడవిషయమున పుసవాశౌచము. ♦—

ద్రావిడులు జననాశౌచమున నాల్గుదినములవరకస్పృశ్యకలదని చెప్పెదరు.

శ్లో॥ అంతంశావేఽంగసంస్పర్శం త్యజేత్సూశౌచతుర్దినం ॥

తా॥ శావాశౌచమున ఆశౌచమతిక్రమించువరకు నస్పృస్యత కలదు జాతాశౌచమునందు నాల్గుదినములు మాత్రమస్పృశ్యతకలదు. పిదప స్పృశింపదగునని ద్రావిడశతకమునందు జెప్పబడె స్మృతిముక్తాఫలమునందీ ద్రావిడశతకవచనమునకు మూలభూతమగు స్మృతివచనము గనబడమిచేతను, "ఉపస్పృశ్యపితాశుచిః" "స్నానాత్తుస్పర్శనంపితుః" "కృత్వాసచేలంస్నానంతు శుద్ధోభవతితత్క్షణాత్" ఇవి మొదలగుబహు స్మృతులకు విరుద్ధమగుటవలనను ఆద్రావిడశతకవచనమప్రమాణమని

చెప్పఁబడె, శతకకారుడు తనవచనమునకీ క్రింది స్మృతివచనమాధార మగునని యుదహరించె.

శ్లో॥ నస్పృశేయురనాసన్నాః ప్రేతస్యాసన్న బాంధవాన్ ।
జన్మన్యపివిషత్తోచ యావచ్చతురహంభవేత్ ॥

తా॥ జననమునందును మరణమునందును మొదటి నాల్గుదిన ములు గడచువరకు, జన్మించినవానియొక్కగాని మరణించినవానియొక్క గాని అసన్నిహితజ్ఞాతులు సన్నిహితజ్ఞాతుల స్పృశింపజనదు. ఈ వచ నము విజాతీయాశౌచముగలవారొకరి నొకరు తాకజనదను నభిప్రాయ ముగలదని చెప్పబడె ఆశతకమునందే.

శ్లో॥ దశాహందర్శనంవాక్యం సూతికాయాస్తజ్జేత్తతః ।
అసూంతంస్పర్శమేవేత్థం పితుస్తుయమళోద్భవే ॥

తా॥ పదిదినములవరకు సూతికనుచూచుట, సూతికతో మా ట్లాడుట విడువదగు, పిమ్మట యాశౌచము నివర్తించువరకు స్పర్శను మాత్రము వర్జింపదగు. కవలపిల్లలు జనించుచో నీవిధి తండ్రికిగూడ వర్తించును, అనునీవచనము.

శ్లో॥ "మాతాశుద్ధ్యేద్దశాహేన స్నానాత్తుస్పర్శవంపితుః।"
బాహ్మణీక్షత్రియావైశ్యా పసూతౌదశభిర్దినైః ॥
గతైశ్శూద్రాచసంస్పృశ్యా త్రయోదశభిరేవచ ॥

తా॥ ఇవి మొదలగు సంవర్తస్మృతి బ్రహ్మపురాణము మొద లగువాని వచనములకు విరుద్ధమగుటవలన నప్రమాణమని చెప్పబడె. మరియు "సూతికాం పుత్రజననీంవింశతిరాత్రేణ కర్మణికారయేత్" అనువచనమిరువదిరాత్రులవరకు సూతికకు కర్మలయందధికారము లేక పోవుటనుమాత్రము బోధించుచున్నది కాన యస్పృశ్యతను శంకించుట కెంతమాత్రమవకాశము లేదు.

సూ॥ జననేతావన్మాతా పితోర్దశాహా మాశౌచం మాతు రిత్యేకే॥

తా॥ జననమున తలిదండ్రులకు పదిదినములవరకాశౌచము. తల్లికి మాత్రమేనని కొందరనిరి. అను బోధాయనుని వచనమునుగూర్చి చందికయందు 'తలిదండ్రులిరువురకస్పృశ్యతకలదు' అని పూర్వపక్షముగా నీవచనము ప్రవర్తించెనని 'తావత్' అను శబ్దమువలన తెలియవచ్చుచున్నదనియు పదిదినములవరకు తల్లికిమాత్రమస్పృశ్యతకలదను పక్షమే బాగుగానున్నదనియు వ్యాఖ్యానముజేయబడె అఖండాదర్శమునందు తలిదండ్రికస్పృశ్యత స్త్రీపురుషశిశువులు కవలలుగా జనించినపుడు మాత్రము చెల్లునని చెప్పబడె, లేక పదిదినములవఱకు తలిదండ్రుల స్పృశ్యలేయని మరియొకపక్షముండుగాక, నాల్గుదినములవరకస్పృశ్యత యను శతకకారునివచనమన్నివిధములచే తనయుక్తమేయగు పది దినములలోగా భర్తగాని సపిండుడుగాని తదితరుడుగాని సూతికను స్పృశించినచో నాస్పృశించువలన జేయదగిన స్నానాదికము జేయుపరకు వారికస్పృశ్యతకలదు

—♦ సంపర్కాశౌచము. ♦—

శ్లో॥ యదిపత్న్యాంప్రసూతాయాం ద్విజసంపర్కమిచ్ఛతి।
సూతకంతుభవేత్తస్య యదివిప్రష్షడంగవిత్ ॥

తా॥ భార్య ప్రసవించియుండగా బ్రాహ్మణుడామెను స్పృశించెనేని ఆబ్రాహ్మణుడు షడంగయుక్తమగు వేదము దెలసినవాడైనను సూతకము వానికిగల్గును అని పారస్కరుడుజెప్పె. ఈ వచనమున ద్విజుడు అని సామాన్యముగా నుచ్చరించుటచే భర్తకంటె నితరుడును సూతికను స్పృశింపజనదనిభావము.

సూ॥ సూతకంమాతురేవ తాంస్పృశతాంనేతరేషాం ॥

తా॥ జాతాశౌచము తల్లికిమాత్రమేకలదు ఆమెను స్పృశించినను ఇతరులకులేను, అని సుమంతుడుపలికె. అనఁగా స్నానముజేసినచో వారికస్పృశ్యతలేదు. సూతికతోగూడ శయనాదికమును జేసినచో నాదినమంతయు సూతకము గలుగు. పది దినములు నట్టిశయనాదికమును జేసినవారు పదిదినములాశౌచముగలవారగురు.

శ్లో॥ తయూనసహాసపిండోపి ప్రకుర్యాచ్చయనాసనం ।
బాంధనోఽబాంధవోవాపి సదశాహేనశుద్ధ్యతి ॥

తా॥ ఆసూతికతోగూడ సపిండుడుగాని బంధువుడుగాని తదిత రుడుగాని పరుండినను కూర్చుండినను పదిదినములచే శుద్ధుడగునని బృ హస్పతివచనము మృతాశౌచమునందుమాత్రమాశౌచము నివర్తించు వరకందరకస్పృశ్యతకలదు.

శ్లో॥ స్వాశౌచకాలేవిజ్ఞేయం స్పర్శనంతుత్రిభాగతః॥

తా॥ ఆశౌచకాలమును మూడుభాగములు జేయగా నందు మొదటిభాగమతిక్రమించిన పిదప స్పృశింపదగునని తెలియదగు.

శ్లో॥ దశాహాదిత్రిభాగేన కృతేసంచయనేక్రమాత్ ॥
అంగస్పర్శనమిచ్ఛన్తి వర్ణానాంత్వదర్శనః ॥

తా॥ ఆయావర్ణములకు జెప్పబడిన యాశౌచమున మొదటి మూడవభాగమున క్రమముగా నఙ్చయనాదికము జేయబడినదగుచుం డగా పిమ్మట యస్పృశ్యతలేదని శాస్త్రజ్ఞులుచెప్పిరి. అను దేవలుడు మొదలగువారి వచనములచే మృతాశౌచమును మూడుభాగములుగా జేయనందు మొదటిభాగమునదక్క రెండుమూడు భాగములయందస్పృ శ్యతలేదని భాసించుచున్నది కాని చందికయందు.

శ్లో॥ అస్థిసంచయనాదూర్ధ్వ మంగస్పర్శనమేవచ ॥

తా॥ అస్థిసంచయనమైన పిమ్మట నాశౌచవంతుల స్పృశింపదగు టయు, అని మరికొన్ని ధర్మములజెప్పి.

శ్లో॥ కలాయుగేత్వివాన్ధర్మా న్వర్జ్యానాహుర్మనీషిణః॥

తా॥ కలియుగమునందీ ధర్మముల వర్జింపదగునని చెప్పబడెను ఇట్లైవాధవీయాదులయందుగూడ జెప్పబడినది. కాన మృతాశౌచ మున నాశౌచాన్తమస్పృశ్యతగలదని సిద్ధాన్తము తానుశావాశౌచము గలవాడైయుండి జాతాశౌచవంతుడగు సపిండుడుగాని వానిని బుద్ధిపూ ర్వముగ స్పృశించినచో నపుడు సాన్తపనవ్రతముచరింపవలగు. అబుద్ధి

పూర్వముగ స్పృశించిన నాసా న్తపనవ్రతమున నుగమాచరింపనగు. సంచయనమైనపిదప బుద్ధిపూర్వముగ స్పృశించిన పాదకృచ్ఛ్రమును అబుద్ధిపూర్వముగ స్పృశించిన నొకరాత్రి యుపవాసమును జేయనగు, తానుజాతాశౌచముగలవాడై యుండి శావాశౌచముగల సపిండుడు గాని వానిని బుద్ధిపూర్వకముగ స్పృశించినచో కృచ్ఛ్రద్వయమును అబుద్ధిపూర్వకముగ స్పృశించినచో నొకకృచ్ఛ్రము నాచరింపనగు, సంచయనమైన పిమ్మటసంభవించితే వెనుకటివలె జేయఁదగు.

శ్లో॥ శావాశౌచేసముత్పన్నే సూతకంతుయదాభవేత్ ।
అన్యాశౌచవతాంస్పర్శే నకర్తవ్యోద్విజన్మనాం॥

తా॥ తానుశావాశౌచముగలవాడై యుండి జాతాశౌచముగల మరియొకనిని తాకజనదు అని భృగుమహర్షి వచనము.

శ్లో॥ పరస్యాశౌచినస్పర్శే శావాశౌచంకథంభవేత్।
మత్వాస్నా న్తపనంకుర్యా దమత్వాత్వతదగ్ధకం ॥
అస్థిసంచయనాదర్వా గేవంశుద్ధిర్విధీయతే।
ఊర్ధ్వంత్రిరాత్రంవిజ్ఞేయ మమత్వాత్వుదినంభవేత్ ॥
సూతకేశావసంస్పర్శే మత్వాకృచ్ఛ్రద్వయంచరేత్ ।
అమత్వాకృచ్ఛ్రమేకంస్యా దిత్యువాచబృహస్పతిః ॥

తా॥ తానుశావాశౌచముగలవాడైయుండి జాతాశౌచముగల మరియొకనిని స్పృశించిన బుద్ధిపూర్వకముగానైనచో సా న్తపనమును అబుద్ధిపూర్వకముగానైనచో నర్ధసా న్తపనమును వాచరింపనగు, ఆస్థి సంచయనమునకు పూర్వమైనదో నీపూర్వము చెప్పబడినరీతిని శుద్ధుడగు. పిమ్మటనేయైనచో బుద్ధిపూర్వకముగానైన త్రిరాత్రమును అబుద్ధిపూర్వకముగానైన నొకరాత్రియు నుపవసింపదగు, తానుజాతాశౌచముగలవాడైయుండి శావాశౌచముగల మరియొకనిని స్పృశించినచో బుద్ధిపూర్వకముగానైన రెండు కృచ్ఛ్రములును అబుద్ధిపూర్వకముగానైన నొకకృచ్ఛ్రమును నాచరింపదగునని బృహస్పతి జెప్పెనని స్మృత్యన్తరమున జెప్పబడి.

—♦ ఇక సపిండాదులయొక్కస్వరూపము. ♦—

ఒకగోత్రమునందొక పురుషుని కూటస్థునిగాజేసి పుత్రపౌత్రాది క్రమముగా ముందుకు పరిగణింప నేడు పురుషాన్తరములవారు సపిండులనబడుదురు. అట్లె పితృపితామహాదిక్రమముగా వెనుకకు పరిగణించినను నేడు పురుషాన్తరములకు లోబడినవారి సంతతియగువారు. పరస్పరము సపిండులనబడుదురు. ఏపురుషుడు మొదలుగా రెండుగాని అంతకుమించిగాని సంతానములు (తెగలు) పరివర్తించినవో ఆపురుషుడు కూటస్థుడనబడు అట్టికూటస్థుని మొదలుగాజేసి పరిగణింప నొకగోత్రి మొగలిగి సప్తపురుషాన్తరములకు లోబడిన అయా తెగలవారందరు నొకరికొకరు సపిండులనబడుదురు. దౌహిత్రుడు మొదలగువారు భిన్నగోత్రులగుటచే సపిండులు కానేరరు. ఎనిమిదవ పురుషుడు మొదలు పదునాల్గవపురుషునివరకు నేకగోత్రులగువారు సమానోదకులనబడుదురు. అటుపిమ్మట నిరువదియొకటవ పురుషునివరకు సగోత్రులేయనబడుదురు. పదునాల్గవపురుషునకు లోబడి సమానోదకులు కాదగినవారును జన్మనామముల రెంటియొక్కగాని వానిలో నొకదానియొక్కగాని మరపుగల్గినపుడు సగోత్రులేయనబడుదురు. ఆదేవవత్తుడు మన వంశమున బుట్టినవాడు అను స్మృతిలేకపోవుట జన్మవిస్మృతియనబడు. మనమాదేవదత్తుని వంశమున బుట్టినవారమను స్మృతిలేకనోవుట నామ విస్మృతియనబడు. స్త్రీలకు పితృవంశమున మూడు పురుషాన్తరముల వరకే సాపిండ్యముగలదు. పిమ్మట మూడు పురుషాన్తరములవరకు సమానోదకత్వము. విమ్మట సగోత్రితయుకలదు. వివాహమైన పిదప నీసాపిండ్యాదికము లేదు. అపుడు భర్తవంశమున సప్తపురుషపర్యన్తము సాపిండ్యముగల్గియుండు.

శ్లో॥ సపిండతాతునిర్దిష్టా గోత్రతస్సప్తపూరుషాఃII

తా॥ సగోత్రులకు కల్గియుండు సాపిండ్యము ఏడు పురుషాన్తరములవరకు వర్తించును అని శంఖుడుపలికె.

శ్లో॥ సపిండతాతుపురుషే సప్తమేవినివర్తతే।
సజాతీయేషువర్ణేషు చతుర్థేభిన్నజాతిషు ॥

తా॥ బ్రాహ్మణత్వాది ధర్మములచే సజాతీయులగువారియందు సాపిండ్యమేడవ పురుషునితో నివర్తించు, భిన్నజాతీయులకు నాల్గవ పురుషునితోనే నివర్తించునని పరాశరునివచనము.

శ్లో॥ పుత్రాణాంచాసవర్ణానా మదత్తానాంచయోషితాం।
సపిండతాతునిర్దిష్టా పితృపక్షేత్రిపూరుషాత్॥

తా॥ అసవర్ణస్త్రీయందు జనించిన పుత్రులకును వివాహము గాని స్త్రీలకును తండ్రి వంశమున మూడు పురుషాంతరముల వరకే సాపిండ్యముకలదని శాతాతపుడుపలికె.

శ్లో॥ సపిండతాతుకన్యానాం సవర్ణానాంత్రిపూరుషే।
ఏకోదకా స్తతశ్చోర్ధ్వం నిర్దిష్టాస్త్రిపూరుషాః॥

తా॥ సవర్ణస్త్రీయందు జనించిన కన్యలకు మూడుపురుషాంతర ములవరకు సాపిండ్యమును, పిమ్మట మూడు పురుషాంతరములవరకు సమానోదకత్వమున్నా కలదని బ్రహ్మపురాణమున జెప్పబడె. కాన కన్యకజనించుచో మూడుపురుషాంతరములకు లోబడినవారికే పూర్ణా శౌచము గలదని విజ్ఞానేశ్వరుడు మాధవాచార్యులు మొదలగువారు చెప్పిరి. అందును భిన్నోదరులగు పెదతండ్రి, పినతండ్రుల కొమరుల కాశౌచములేదు.

శ్లో॥ భిన్నోదరస్యభార్యాతు స్త్రీప్రసూతాభవేద్యది।
భ్రాతుర్దశాహమాశౌచం తత్పుత్రస్యనవిద్యతే॥

తా॥ భిన్నోదరుడగువాని భార్యకు స్త్రీజనించినచో భిన్నోదర భ్రాతలకుమాత్రము పదిదినములాశౌచముకలదు, వారిపుత్రులకులేదు అనుస్మృతి పైవిషయమునకు ప్రమాణము. కమలాకరుడు మొదలగు వారీ త్రిపురుషసాపిండ్యముకానీనకన్యా పరమని చెప్పిరి. తదితరకన్య లకు సప్తపురుషసాపిండ్యమేకాదగు అట్లుకాదేని.

శ్లో॥ అపుత్రాణాంతథాస్త్రీణాం సాపిండ్యంసప్తపూరుషం॥
ప్రత్తానాంభర్తృసాపిండ్యం ప్రాహదేవఃప్రజాపతిః॥

తా॥ అవివాహితలగు స్త్రీలకు పితృవంశమున సప్తపూరుష సాపిండ్యముగలదు. వివాహితలగు వారలకు భర్తతో సమానమగు సాపిండ్యము భర్తవంశమున గల్గియుండుననను కూర్మపురాణమునందలి వచనమునకు విరోధముకలుగునని చెప్పిరి.

"అతిరాత్రేషోడశినంగృహ్ణాతి" అతిరాత్రమును క్రతువున షోడశినిగ్రహింపదగు 'నాతిరాత్రేషోడశినంగృహ్ణాతి' అతిరాత్రమున షోడశినిగ్రహింపజనదు. అనురీతిగా రెండు విరుద్ధవిషములు శాస్త్రముచే విధింపబడినచో నదివికల్పమనబడు. ప్రకృతమున అవివాహిత కన్యకు పితృవంశమున త్రిపూరుషసాపిండ్యము సప్తపూరుష సాపిండ్యమును పరస్పరవిరుద్ధములగుచు శాస్త్రములచే విధింపబడుటవలన నిచట వికల్పము ఇట్టి వికల్పవిషయముల శిష్టాచారము ననుసరించి నడువవలయు. వికల్పము, వ్యవస్థితము, అవ్యవస్థితము అని రెండు రకములు అందు విషయభేదమునననుసరించి వ్యవస్థజేయబడినది వ్యవస్థితమనబడు అట్లు కానిది అవ్యవస్థితము ఈ అవ్యవస్థితవికల్పమున ఎవని యిచ్చవచ్చినట్లు వాడాచరింపదగు. ప్రకృతమున విజ్ఞానేశ్వరుని మతమునననుసరించిద్రావిడుల యాచారముకన్పట్టుచున్నది తదితరుల యాచారము కమలాకరుని మతానుసారము కన్పట్టుచున్నది కాన నెవరియాచారప్రకారము వారాచరింపదగునని వ్యవస్థచేయబడినది. కొన్నివచనములయందు కన్యలకు పంచపూరుషసాపిండ్యము చెప్పబడినది. ఆవిధివివాహమాడనని వివాహమును నిషేధించిన స్త్రీవిషయమైమాత్రము చెల్లదగియుండు. ఆశ్లోచమున త్రిపూరుషపర్యంతమేవర్తించు.

శ్లో॥ సమానోదకభావస్తు సువరేతాచతుర్థాత్।
జన్మనామ్నోస్మృతేరేకే తత్పరంగోత్రముచ్యతే ॥

తా॥ సమానోదకత్వము పదునాల్గవపురుషునివరకు మాత్రమువర్తించును. ఇది జన్మనామములయొక్క స్మృతియున్నపక్షమునవర్తింపదగు. పిమ్మట యిరువదియొకటవ పురుషునివరకు సగోత్రితయనువర్తించునని వ్యాఖ్యానివచనము ఏడవపురునికంటె పైవారు

జన్మనామములస్మృతి లేనిచో సగోత్రులేయగుదురని చందికయందు గూడ జెప్పబడినది

శ్లో॥ సపిండతాతుపురుషే సప్తమేవినివర్తతే।
సమానోదకభావస్తు జన్మనామ్నోరవేదనే॥

తా॥ ఏడవపురుషునియందు సపిండత్వము నివర్తించు. సమానోదకత్వముగూడ జన్మనామముల గుర్తెరుగనిచో నాసప్తమపురుషుని యందే నివర్తించునని మనువుపలికె.

శ్లో॥ దాయాద్వాచ్ఛేదమాప్నోతి పంచమేవాత్మవంశజః ।

తా॥ ఐదవ పురుషునియందైనను ఏడవ పురుషునియందైనను సాపిండ్యమునివర్తించు. "సపిండనివృత్తిః సప్తమేపంచమేవా" ఏడవ పురుషునితోగాని ఐదవపురుషునితోగాని సాపిండ్యము నివర్తించునను పరాశరుడు గౌతముడు మొదలగువారివచనములచే పంచమపురుషుని యందే సాపిండ్యము నివర్తించుట నంగీకరించి

శ్లో॥ చతుర్దశరాత్రంస్యా త్తణిశాఃపుంసిపంచమే ।
షష్ఠేచతురహాచ్ఛుద్ధిః సప్తమేతుదినత్రయాత్ ॥

తా॥ నాల్గుపురుషాంతరములకు లోబడినవారికి దశరాత్రాశౌచము ఐదవపురుషునకు లోబడినవారికారుదినములు నారవపురుషుని యందు నాల్గుదినములు ఏడవపురుషునియందు దినత్రయము అని చెప్పబడిన యాశౌచమునొక్క సంకోచమున్నూ మరియు.

శ్లో॥ గ్రన్థార్థతోవిజానాతి వేదమంగైస్సమన్వితం ।
సకల్పంసరహస్యంచ క్రియావాంశ్చైన్న సూతకం ॥
ఏకాహాచ్ఛుద్ధ్యతేవిప్రః యోగ్ని వేదసమన్వితః ॥

తా॥ షడంగయుక్తమగునట్టియు, కల్పశాస్త్రముతోగూడినట్టియు రహస్యసహితమగు వేదమునె వడుగ్రన్థార్థములచే దెలసినవాడో వాడుకర్మలగూడ నాచరించుచున్నచో వానికి సూతకము లేదు. అగ్ని వేదములతోగూడిన బ్రాహ్మణుడు ఆశౌచముప్రాప్తించినపుడొక దిన మునసే శుద్ధుడగునను నివి మొదలగు వచనములచేజెప్పబడిన విద్యాది

తారతమ్యము నిమిత్తముగాగల యాశౌచసంకోచము కలియుగమున నిషేధింపబడెఁ.

శ్లో॥ దశాహమేవవిప్రస్య సపిండ్డమరణేసతి।
కల్పాన్తరాణికుర్వాణఃకలౌవ్యామోహకిల్బిషీ॥

తా॥ సపిండుడు మృతినొందినపుడు బ్రాహ్మణునకు దశాహ శౌచమేకాదగు, కలియుగమున మరియొకరీతినియమిఁచుచో పాపాత్ముడగును. అనుహారీతవచనముచే, శావాశౌచముకంటెవేరగు. కర్మాశౌచము. (పురుషాన్తరముల వ్యవధానమునబట్టి సంకోచించు యాశౌచము) గాని గుణాశౌచము విద్య కర్మానుష్ఠానము మొదలగు వానిచే సంకోచించెడి యాశౌచముగాని కలియుగమున తగవని చెప్పబడెఁ. మరియు,

శ్లో॥ అసవర్ణాసుకన్యాసు వివాహశ్చద్విజాతిషు।
వృత్తస్యాధ్యాయసాపేక్షమఘసంకోచనంతథా॥
అస్థిసంచయనాదూర్ధ్వమంగస్పర్శనమేవచ॥

తా॥ బ్రాహ్మణుల సవర్ణస్త్రీలవివాహమూఁటసత్కర్మానుష్ఠానము విద్య వీటినిబట్టి యాశౌచము తగ్గుట. అస్థిసంచయనమైన పిదప శావాశౌచముగలవారికస్పృశ్యత లేకుండుట అని యిట్లు కొన్ని విషయములఁజెప్పి,

శ్లో॥ ఏతానిలోకగుప్త్యర్థం కలేరాదౌమహాత్మభిఃl
నివర్తితానికర్మాణి వ్యవస్థాపూర్వకంబుధైఃll

తా॥ ఈ కర్మలు లోకరక్షణార్థమై మహాత్ములగు పండితులచే కలియుగముయొక్క ప్రారంభమున వ్యవస్థాపూర్వకముగ నిషేధింపబడినవి అని చంద్రికాదులయందు జెప్పబడెఁ.

♦ యావజ్జీవాశౌచనిఁద. ♦

మరియు, శ్లో॥ క్రియాహీనస్యవిప్రస్య మహారోగిణఏవచ।
యథేష్టాచరణస్యాహు ర్మరణా న్తమశౌచకం॥

తా॥ సంధ్యాదికర్మలవదలినవానికిని, దీర్ఘ రోగముగలవానికిని, స్వేచ్ఛాప్రవర్తనముగలవానికిని చనిపోవువరకు నాశౌచమేనని కూర్మ పురాణమున జెప్పఁబడె.

శ్లో॥ వ్యాధితస్యకదర్యస్య ఋణగ్రస్తస్యసర్వదా ।
క్రియాహీనస్యమూఢస్య స్త్రీజితస్యవిశేషతః ॥
వ్యసనాసక్తచిత్తస్య పరాధీనస్యనిత్యశః ।
భక్తిశ్రద్ధావిహీనస్య భస్మాన్తంసూతకంభవేత్ ॥
ననసూతకంకదాచిత్స్యా ద్యావజ్జీవంతుసూతకం ॥

తా॥ దీర్ఘ వ్యాధికలవాడును లుబ్ధుడును, ఎల్లపుడు ఋణగ్రస్తుడగువాడు, సంధ్యాదికర్మలులేనివాడు, మూర్ఖుడు, స్త్రీలకులోబడినవాడు ద్యూతము మొదలగు దుర్వ్యసనములయందాసక్తికలవాడు ఎప్పుడును పరాధీనమగు జీవనముగలవాడు, గురుదైవములయంచును తత్సపర్యల యందును భక్తిశ్రద్ధలులేనివాడును, వీరికిభస్మమగువరకును సూతకము శాస్త్రమున జెప్పబడినవిధమున యొకానొకప్పుడే సూతకముకానేరదు. ఇకనేమన జీవించియున్నంతవఱకు సూతకమేనని దక్షునివచనము. ఈవచనములనుబట్టి సత్కర్మహీనులకాశౌచము కర్మిష్ఠులకువలె చెప్ప దగదు ఎట్లన,

శ్లో॥ జన్మకర్మపరిభ్రష్ట స్సన్ధ్యోపాసనవర్జితః ।
నామధారకవిప్రస్తు దశాహంసూతకీభవేత్ ॥

తా॥ గర్భాధానపుంసనాదికము జేయబడకుండుటచే జన్మ కర్మభ్రష్టుడును సన్ధ్యోపాసనములేనివాడునై "బ్రాహ్మణుడు" అను నామమునుమాత్రము ధరించిన బ్రాహ్మణుడు పదిదినములాశౌచము గలవాడగునను పరాశరవచనము. కర్మభ్రిష్టుడగు నామధారక బ్రాహ్మణునకు పదిదినములాశౌచమని విధించుచున్నది. కాన లుబ్ధుడు మొదలగువారలకు, యావజ్జీవాశౌచము మిక్కిలి యుక్తముకానిది యగు ఇక కూర్మపురాణాదివచనములకు గతియేమన ఇవినిందార్థవాద ములని మాధవీయాములయందు జెప్పబడె.

—♦ నామధారకబ్రాహ్మణునిలక్షణము. ♦—

వ్యాసః॥ శ్లో॥ బ్రహ్మబీజసముత్పన్నో మంత్రసంస్కారవర్జితః।
జాతమాత్రోపజీవీచ సభవేన్నామధారకః ॥
గర్భాధానాదిభిర్ముక్తస్తథోపనయనేనచ।
నకర్మకృన్నచాధీతే సభవేన్నామధారకః ॥

తా॥ బ్రాహ్మణబీజమునకుజనించి, మంత్రసంస్కారములు లేని వాడై పుట్టినవాడు పుట్టినట్లెయుండిజీవించువాడును, జనింపకపూర్వము గర్భాధానాది సంస్కారములులేక జనించినపిదప నుపనయనాది సంస్కారములులేక కర్మలజేయక వేదములజదువక నుండువాడు నామధారకబ్రాహ్మణుడనబడునని పరాశరుడుజెప్పె. పుత్రజననమున జాతకర్మాదులజేయుటకై తాత్కాలికశుద్ధి పుత్రుడుజనించినపిదపజాతకర్మచేయుటకై యొకముహూర్తకాల మాశౌచములేదని చెప్పుచున్నాడు.

శ్లో॥ నాభిచ్ఛేదాత్పూర్వంసూతకంనవిధీయతే ॥

వ్యా॥ నాభిచ్ఛేదాత్పూర్వంజాతకర్మకరణాయ తత్సాహాయ్యకరణాయచమాతాపిత్రోర్భ్రాతౄణాం జ్ఞాతీనాంచసూతకంనాస్తీత్యర్థః॥

తా॥ నాభిచ్ఛేదమునకు పూర్వము జాతకర్మచేయుటకొరకును, అందుసహాయపడుటకొరకును, తలిదండ్రులకు సోదరులకు జ్ఞాతులకును సూతకములేదనియర్థము

శ్లో॥ యావన్నచ్ఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకం।
ఛిన్నేనాళేతతఃపశ్చా త్సూతకంతువిధీయతే ॥

తా॥ నాళము ఛేదింపబడనంతవరకు సూతకములేదు ఛేదింపబడిన పిదప సూతకము విధింపబడెనని జైమినిచెప్పె. దానవిషయమై జన్మదినమునందంతటను సూతకములేదని చెప్పుచున్నాడు.

శ్లో॥ పుత్రజన్మదినేపిత్రా ధనధాన్యగవాదికం।
పక్వమన్నంవినాదేయం ప్రతిగ్రాహ్యంతథేతరైః॥

తా॥ పుత్రుడు జనించిన దినమున తండ్రి పక్వమగు అన్నము దక్క, ధనము ధాన్యము గోవులు మొదలకునవి దానము జేయదగు. ఇతరులు ప్రతిగ్రహింపదగు. అనగా దానవిషయమున మాత్రము తండ్రి శుద్ధుడు. ఇతరులకు ప్రతిగ్రహమునందు మాత్రము దోషము లేదు.

శ్లో॥ జాతేకుమారేతదహ: కామంకుర్యాత్ప్రతిగ్రహం ।
హిరణ్యధాన్యగోవాస స్తిలానాంమధుసర్పిషాం ॥

తా॥ కుమారుడు జనించిన దినమున సువర్ణము, ధాన్యము, గోవులు, వస్త్రములు, నువ్వులు, తేనె, ఆజ్యము వీనిని స్వేచ్ఛగా ప్రతిగ్రహింపదగునని మనువచనము.

సూ। కుమారప్రసవే నాభ్యామచ్ఛిన్నాయాంగుడతిల వస్త్ర హిరణ్య ప్రావరణధాన్యాదిప్రతిగ్రహేష్వ దోష స్తదహరిత్యే కే ॥

తా॥ కుమారుడు జనించినపుడు నాభిచ్ఛేదమునకు పూర్వము బెల్లము, నువ్వులు, వస్త్రము, సువర్ణము, ఉత్తరీయము, ధాన్యము మొదలగునవి ప్రతిగ్రహించినచో దోషము లేదు. ఆదినమంపయు దోషము లేదని కొందరియభిప్రాయము అనిశంఖలిఖితులవచనము.

శ్లో॥ కుమారజన్మదివసే విప్రైఃకార్యఃప్రతిగ్రహ: ।
హిరణ్యభూగజాశ్వాజ వాసశ్శయ్యాసనాదిషు॥
తత్రసర్వప్రతిగ్రాహ్యం కృతాన్నంతునభక్షయేత్ ।
భక్షయిత్వాతుతన్మోహా ద్ద్విజశ్చాన్ద్రాయణంచరేత్ ॥

తా॥ కుమారుడు జనించినదినమున సువర్ణము, భూమి,ఏనుగు, గుఱ్ఱము, మేక, వస్త్రము శయ్య ఆసనము మొదలగువాని నన్నిటిని బ్రాహ్మణులు ప్రతిగ్రహింపదగు. వండినయన్నముమాత్రము భక్షింపజనము. ప్రమాదవశమున భక్షించినచో చాన్ద్రాయణవ్రతము నాచరింపదగునని వృద్ధయాజ్ఞవల్క్యుడుచెప్పెను. ఏదినమునపక్వాన్నమును భుజించునో అదిమొదలు సూతకదినములెన్ని మిగిలియుండెనో అన్ని దినములవరకు నాశౌచముగూడ గలదు. ఈ విషయము ముందు

శ్లో॥ గుడతైలహిరణ్యానాం గోధాన్యానాంచవాససాం।
తస్మిన్నహనివాన్యస్య విప్రైఃకార్యఃప్రతిగ్రహః ॥
పాణ్ణాభిచ్ఛేదనాద్ధాన్యైస్తానీత్యపరేజగుః ॥

తా॥ కుమారుడు జనించినదినమున బెల్లము, నూనె, సువర్ణము గోవులు, ధాన్యము, వస్త్రము మొదలగునవి పతిగ్రహింపదగు. ఈ ప్రతిగ్రహము నాభిచ్ఛేదమునకు పూర్వము మాతృమే చేయదగునని కొందరుచెప్పిరి అని బోధాయనునివచనము.

శ్లో॥ ఖలేయజ్ఞేవివాహేచ సంక్రాన్త్యాగ్రహణేతథా ।
పుత్రోజాతేవ్యతీపాతే దత్తంభవతిచాక్షయం॥
శర్వర్యాందానమస్తీతి నాన్యత్రతువిధీయతే ॥

తా॥ కళ్లమునందు, యజ్ఞమునందు, వివాహమునందు, సంక్రాన్తియందు, గ్రహణమునందు, పుత్రజననదినమందు వ్యతీపాతయోగము నందు జేయబడిన దానమక్షయమగు. పైన చెప్పబడిన నిమిత్తముల యందుదక్క రాత్రికాలమున దానమెచ్చటను విధింపబడదు అని పరాశరుడుపలెక్క.

శ్లో॥ పుత్రజన్మనియాత్రాయాం శర్వర్యాందత్తమక్షయం ॥

తా॥ పుత్రుడు జనించినదినమునను యాత్రయందును రాత్రియందు జేయబడిన దానమక్షయమగునని స్మృతిసంగ్రహమున జెప్పబడె ఈరాత్రిదానము రాత్రిప్రసవించినపుడు జెప్పబడెనని తెలియదగు.

—♦ పితృగృహమంగు పుత్రిక ప్రసవించినచో జాతాశౌచము. ♦—

శ్లో॥ ప్రసూతాచేత్పితుర్గేహే పుత్రిపిత్రోస్త్రిరాత్రకం ।
భ్రాతౄణాంచత్రిరాత్రంస్యాత్ జ్ఞాతీనామేకరాత్రకం ॥

తా॥ తండ్రియింట పుత్రిక ప్రసవించినచో తలిదండ్రులకు సోదరులకు త్రిరాత్రమును జ్ఞాతులకేకరాత్రమును జాతాశౌచము.

శ్లో॥ దత్తానారీపితుర్గేహే ప్రసూయేతమ్రియేతవా।
తద్బాంధవర్గస్యైకేన శుద్ధ్యత్యజనకస్త్రిభిః॥

తా॥ వివాహమైనపిదప పుత్రిక తండ్రియింట ప్రసవించినను మృతినొందినను వానిబంధువర్గమేకరాత్రమునను తండ్రిత్రిరాత్రమునను శుద్ధులగుదురని బ్రహ్మపురాణమున జెప్పఁబడె.

శ్లో॥ శేషతశ్చోచయస్సర్వే దశాహా న్తర్జనిశ్రితే ॥

తా॥ పదిదినములమధ్య జననము వినబడినచో తండ్రి సోదరులు జ్ఞాతులు దశాహశేషమున శుద్ధులగుదురు.

శ్లో॥ దేశా న్తరగతంశ్రుత్వా కల్యాణంమరణంతథా।
యచ్ఛేషందశరాత్రస్య తావదేవాశుచిర్భవేత్ ॥

తా॥ మరియొక దేశమునందు జరిగిన జాతమునుగాని మృతమునుగాని వినినపుడు దశాహశేషమువరకాశౌచము అని శంఖవచనము.

శ్లో॥ అన్యదేశమృతంజ్ఞాతిం శ్రుత్వాపుత్రస్యజన్మచ।
అనిర్దశాహంతు శేషాహోభిర్విశుద్ధ్యతి ॥

తా॥ ఇతరదేశమున జరిగిన జ్ఞాతిమరణమునుగాని పుత్ర (జ్ఞాతి) జననమునుగాని పదిదినములలోగడ వినినచో దశాహశేషమున శుద్ధి యని బృహస్పతివచనము.

శ్లో॥ స్నానంపితురతిక్రాన్తే జ్ఞాతీనాన్తునకించన ॥

తా॥ పదిదినములు గడచినపిదప జననమువినబడినపుడు తండ్రికి సచేలస్నానముమాత్రము చెప్పబడె జ్ఞాతులకదియును లేదు.

శ్లో॥ నిర్దశంజ్ఞాతిమరణం శ్రుత్వాపుత్రస్యజన్మచ।
సవాసాజలమాప్లుత్యశుద్ధోభవతిమానవః ॥

తా॥ పదిదినములు గడచినపిదప జ్ఞాతిమరణమునుగాని పుత్రుని జననమునుగాని వినినపుడు సచేలస్నానమున శుద్ధుడగుననిమనువచనము ఈశ్లోకమున "పుత్రునియొక్క" అని చెప్పుటవలన జననమున తండ్రికి మాత్రము సచేలస్నానమని భావము.

శ్లో॥ నాశౌచంస్వల్పమప్యస్తి వ్యతీతేషుదినేష్వపి ।

తా॥ శాస్త్రవిహితములగు దినములతిక్రమించినపిదప వినినచో జ్ఞాతులకేమాత్రమాశౌచములేదు "ఏమాత్రము" అనుటవలన స్నానముగూడ లేదని తోచుచున్నది.

—♦ దశాహమధ్యమున శిశువుమృతినొందినప్పుడు. ♦—

శ్లో॥ అచ్ఛిన్ననాభేర్మరణే జనస్యాఃపూర్ణసూతకం।
పితాదీనాంసపిండానాం త్రిరాత్రంమునిభిఃస్మృతం ॥
ఛిన్ననాభిర్యదిమృతో మృతోవాజాయతేయది।
పూర్ణాశౌచంజనన్యాశ్చ పిత్రాదీనాంచనిశ్చితః ॥

తా॥ పుట్టిన శిశువు నాభిచ్ఛేదముకాకపూర్వము మృతినొంది నచో తల్లికిపూర్ణముగాను తండ్రిమొదలగు సపిండులకు త్రిరాత్రమును జాతాశౌచము చెప్పబడె. ఇది చెప్పబోవు దశరాత్రాశౌచముతో వికల్పించును మృతాశౌచము స్నానముమాత్రమున నివర్తించునని శావాశౌచప్రకరణమున చెప్పబడును. నాభిచ్ఛేదమైనపిమ్మట శిశువు మృతినొందినచో తలిదండ్రులకును సోదరులకును దశాశేషమువరకు మృతాశౌచము అనగా జననదినమున మృతినొందినచో పూర్తిగాదశాహమున్నూ రెండు మొదలగు దినములయందు మృతినొందినచో తొమ్మిదిమొదలగు దశాహశేషదినములుమాత్రము మృతాశౌచము. మృతినొందిన శిశువు జనించినచో తల్లికి పూర్ణముగ మృతాశౌచము తండ్రికి పూర్ణముగ జాతాశౌచము. మృతప్రసవమునను నాభిచ్ఛేదానంతరము మృతినొందినపుడును జ్ఞాతులకు పూర్ణముగ జాతాశౌచమే యగు. మృతాశౌచము స్నానమాత్రమున నివర్తించునని చెప్పగలము ఇట్లు విభజించి పైశ్లోకమునొక్క అర్థము తెలియదగు.

శ్లో॥ జీవన్జాతోయదితతో మృతసూతకమేవతు।
సూతకంసకలంమాతుఃపిత్రాదీనాంత్రిరాత్రికం ॥

తా॥ జీవముతో జనించిన శిశువు పిమ్మట సూతకమునందే మృతినొందినచో తల్లికి పూర్ణముగ జాతాశౌచము తండ్రిమొదలగు వారికి త్రిరాత్రమేయగునను వృద్ధమనువచనము నాభిచ్ఛేదమునకు పూర్వము మృతినొందినపక్షమున వర్తింపదగునవి జ్ఞానేశ్వరాదులు పలికిరి

శ్లో॥ జాతేమృతేమృతేజాతే సపిండానాందశాహకం ॥

తా॥ శిశువుజనించి మృతినొందినను, మృతినొంది జనించినను, సపిండులకు దశాహము జాతాశౌచమను హారీతునివచనము నాభిచ్ఛే దమైనపిదప మృతినొందినపక్షమున వర్తింపదగునని వారేచెప్పిరి.

శ్లో॥ గర్భేయదివిపత్తిస్యా ద్దశాహంసూతకంభవేత్ ॥

తా॥ గర్భమునందు శిశువునకు విపత్తిసంభవించినచో తండ్రి మొదలగువారికి పదిదినములు జాతాశౌచమని పారస్కరుడు పలికె. ఈవిషయమున మృతాశౌచమును ప్రతిపాదించెడి వచనములు ముందు దహరింపబడగలవు.

శ్లో॥ అథస్తాన్నవమాన్మాసా చ్ఛుద్ధిస్యాత్ప్రసవేసదా ।
మృతేజీవతివాతస్మి న్నహోభిర్మాససంఖ్యయా ॥

తా॥ తొమ్మిదవమాసమునకు లోగడ ప్రసవమైనచో శిశువు జీవించియున్నను మృతినొందినను మాససంఖ్యతోసరియగు సంఖ్యగల దినములతో శుద్ధియగు. చతుర్వింశతివచనమునుసరించి ఏడు ఎనిమిది మాసములయందు ప్రసవమైనచో వరుసగా ఏడు ఎనిమిది దినములా శౌచమని జెప్పబడినది. వైకల్పకమని మాధవీయాములయందు వ్యవస్థ చేయబడినది కాన శిష్టాచారమునను సరించి చేయదగు. ఇట్లుముందుగా నుద్దేశింపబడిన జాతాశౌచము బాగుగా నిరూపింపబడినది. ఇంకే కొన్నివిషయములైనను మరపున చెప్పబడనిచో నవి ధర్మచింతామణి యందు జూడదగునని సుబ్రహ్మణ్యపండితుడు వ్రాసెను.

—♦ పర్యవాశౌచసంగ్రహము. ♦—

పితృ పితామహ ప్రపితామహులు మొదలగు వెనుకటిపురుషు లేమగురును పుత్రుడు పౌత్రుడు మొదలగు ముందుపురుషులేమగురును సపిండులనబడుదురు సంతానము భేదించినపుడు ఎవని మొదలుకుని రెండు మూడు తెగలు బయలువెడలెనో వాడు కూటస్థుడనబడు. కూటస్థుని మొదలుగాజేసి లెక్కింప నాయా తెగలనుండు సగోత్రులు నగు సప్తపురుషప్రస్తరముల వారొకరికొకరు సపిండులు జ్ఞాతులు అన బడుదురు. భిన్నగోత్రులైన దౌహిత్రాదులు సపిండులు కానేరరు.

ఎనిమిదవపురుషుడు మొదలుకొని పదునాల్గవ పురుషునివరకుగల ఏక గోత్రికులు సమానోదకులనబడుదురు పదునేనవపురుషుడు మొదలు కొని ఇరువదియొకటవ పురుషుని పర్యన్తముగలవారు సగోత్రులేయన బడుదురు. పదునేనవపురుషునకు లోగడవారును "వీడు మనవంశమున జనించినవాడు" "మనమాదేవదత్తుని వంశమునబుట్టితిమి" అను జన్మ నామస్మృతులలో నొకటిలేకున్నను సగోత్రులేయగుదురు. అవివాహిత లగు స్త్రీలు కూటస్థునిమొదలు మువ్వురు పురుషులపర్యన్తము సపిం డులుపై మువ్వురు పురుషుల పర్యన్తము సమానోదకులు పిమ్మట సగోత్రులునగుదురు. అందు ప్రసవమున సపిండులకు దశరాత్రాశౌ చము. ఋతుమతీయులకు ద్వాదశరాత్రము. ఇట్లు వెనుక జెప్పబడిన విధ మున యాశౌచము. సంకీర్ణులలో అనులోములకు తల్లివర్ణము ననుస రించియు, ప్రతిలోములకు తండ్రివర్ణము ననుసరించియు నాశౌచనిర్ణ యము. శూద్రబీజమున జనించిన ప్రతిలోముల కాశౌచమేలేదు. మృతమున స్నానముమాత్రము జేయదగు. సమానోదకులకు త్రిరా త్రాశౌచము. ఋతుమతులు మొదలగు వారికిగూడ సమానోదకులకు త్రిరాత్రమే యాశౌచము సగోత్రులకేమియులేదు.

సూతికకు "అస్పృశ్యత" "మూడుకాడులమితిగలదూరము పరి హరింపదగుట" వీటికి కారణమగు అత్యన్తాశౌచము పదిదినములు. పిమ్మట కర్మలయందధికారము లేకయుండుటకు కారణమగు సామా న్యాశౌచము. స్త్రీజననమున మాసమును పురుషజననమున నిరువది దినములునగు. తండ్రిగృహమున పుత్రికప్రసవించినచో తలిదండ్రులకు సోదరులకు త్రిరాత్రమును జ్ఞాతులకేకరాత్రము నాశౌచము. మరియొక గృహమున ప్రసవించినచో నేమియును లేదు. తలిదండ్రుల ద్రవ్యదాన మున్నచో త్రిరాత్రముకలదని కొందరిరి. దూరమున జరిగిన పుత్రజన నమునుగాని జ్ఞాతిజననమునుగాని వినినపుడు దశాశేషమున శుద్ధియగు. పదిదినములకు పిమ్మట వినబడినచో తండ్రి సచేలస్నానము మాత్రము చేయదగు సోదరులకును జ్ఞాతులకును నేమియులేదు. సమానోదకు లకు త్రిరాత్రమధ్యను జననమువినబడినచో త్రిరాత్రశేషమునశుద్ధియగు

త్రిరాత్రానంతరము వినబడినచో నేమియును లేదు. జనించిన శిశువు నాభిచ్ఛేదమునకు పూర్వము మృతినొందినచో తల్లికి జాతాశౌచము అస్పృశ్యతయు దశరాత్రపర్యన్తముకలదు కర్మాధికారము స్త్రీజనించి నచో మాసము పురుషజననమున నిరువదిదినములు గడచువరకు లేదు. తండ్రిమొదలగు జ్ఞాతులకు త్రిరాత్రము జాతాశౌచము మరియొక పక్షమున దశరాత్రజాతాశౌచము మృతాశౌచము స్నానమాత్రమున నివర్తించు. నాభిచ్ఛేదమైన పిమ్మట శిశువు మృతినొందినచో తలిదండ్రులకును సోదరులకును జన్మదశాహశేషపర్యన్తము మృతాశౌచము అనగా జనించిన దినమున మృతినొందినచో దశరాత్రమును రెండు మొదలగు దినములయందు మృతినొందినచో తొమ్మిది మొదలగు దశాహశేషదినము మృతాశౌచము జ్ఞాతులకు దశరాత్రము జాతా శౌచము మృతాశౌచము స్నానమాత్రమున నివర్తించు. మృతినొం దిన శిశువు జనించినపుడు తల్లికి దశరాత్రము మృతాశౌచము తండ్రి మొదలగు సపిండులకు దశరాత్రము జాతాశౌచము మృతాశౌచము స్నానమాత్రముననివర్తించు. జాతాశౌచమున సూతికకుదక్క తదితరు లగు (తండ్రి మొదలగు సపిండులకు) అస్పృశ్యతలేదు తండ్రికి పుత్ర జననానంతరము జేయదగు సచేలస్నానము జేయకపూర్వమస్పృశ్యత గల్గియుండు. పిమ్మట అస్పృశ్యతలేదు. మృతకాశౌచమునందరకు నాశౌచము నివర్తించువరకస్పృశ్యతగలదు. భర్తగాని పుత్రుడుగాని జ్ఞాతిగాని తదితరుడుగాని పురుషుడుగాని స్త్రీగాని పదిదినములలోగడ సూతికను స్పృశించినచో వారికిసచేలస్నానము అగ్నిస్పర్శనము ఘృత ప్రాశనము జేసిన పిదప శుద్ధిగల్గు. సూతికను స్పృశించిన స్త్రీనిగాని పురుషునిగాని స్నానామలచే శుద్ధిగలుగకపూర్వము మరియొకడు స్పృ శించినవో వానికి స్నానమాత్రమునశుద్ధి. సూతికతోగూడి శయనాస నాదికమును జేసినచో యేదినమున జేయబడెనో నాయహోరాత్రమం తయు నాశౌచము. పుట్టినశిశువునకప్పుడే జాతకర్మము జేసెడిపక్షమున తండ్రి మొదలగువారందరకు జాతకర్మ సమాప్తినొందువరకు నాశౌ చము లేదు. దానవిషమునమాత్ర మాదినమంత్రయు సూతకము లేదు.

తదితరకర్మలయందు సూతకముకలదు. ఆజన్మదినమున పక్వాన్నము దక్క తదిరములనన్నిటిని దానముజేయుదగు. అవిప్రతిగ్రహించుట వలన బ్రాహ్మణులకు దోషములేదు. సూతకముగలవానియింట పక్వాన్నమును భుజించినచో వానిసూతకము నివర్తించువరకు భోక్తకు గూడ నాశౌచముగలదు. అజ్ఞానవశమున సూతకాన్నమును భుజించినచో పురీషోత్సర్జనమువరకు భోక్తకాశౌచము. మరియు లఘుపదార్థముల భుజించినచో త్రిరాత్రాశౌచము భక్ష్యములు మొదలగు గురుపదార్థముల భుజించినచో నేడురాత్రిలాశౌచము. ఈయాశౌచాస్తమున సచేలస్నానముజేసి చాన్ద్రాయణవ్రతము నాచరింపవలయు మృతాశౌచముగలవాడు జాతాశౌచముగల వానిని సంచయనమునకు పూర్వము బుద్ధిపూర్వకముగా స్పృశించినచో సాన్తపనమును అబుద్ధిపూర్వకముగా స్పృశించినచో నర్ధసాన్తపనమును నాచరింపదగు. సంచయనమైన పిమ్మట బుద్ధిపూర్వముగ స్పృశించినచో పాదకృచ్ఛ్రమును అబుద్ధిపూర్వముగ స్పృశించినచో నేకరాత్రోపవాసమును జేయదగు. జాతాశౌచముగలవాడు మృతాశౌచముగలవానిని సంచయనమునకు పూర్వము బుద్ధిపూర్వకముగ స్పృశించినచో రెండు కృచ్ఛ్రములును అబుద్ధిపూర్వకముగ స్పృశించినచో నొకకృచ్ఛ్రమును నాచరింపదగు. సంచయనమైనపిదప బుద్ధిపూర్వముగ స్పృశించిన పాదకృచ్ఛ్రమును అబుద్ధిపూర్వముగ స్పృశించిన నేకరాత్రముపవాసమును జేయదగు. దాయాదులకు కన్యజనించుచో తలిదండ్రులకు సోదరులకు వారిపుత్రులకు పితామహునకు వానిసోదరులకుమాత్ర మాశౌచముగలదు. తదితరులకేమాత్రమును లేదు. పినతండ్రులు పెదతండ్రులు భిన్నోదకులైనచో వారికేగాని వారిపుత్రులకాశౌచములేదు. జాతాశౌచముగల వారికి నాల్గుదినములవరకస్పృశ్యత గలదని ద్రావిడశతకకారుడేచెప్పె. అట్టియస్పృశ్యతలేదని స్మృతిముక్తాఫలకారుడుచెప్పె. సూతికకు స్త్రీ జనించినచో నలుబదిదినములును పురుషుడు జనించినచో ముప్పదిదినములును ఆశౌచమనియు అంతవరకు నస్పృశ్యతగలదనియు శతకకారుడునుడివె. పదిదినములవరకే యస్పృశ్యత పిదప కర్మలయందధి

కారము లేకపోవుటమాత్రమే కలదని స్మృతిముక్తాఫలకారుడు చెప్పెను తండ్రియింట ప్రతికపసవించినచో నామెతలిదండ్రులకు త్రిరాత్రము. సోదరునకేకరాత్రము జాతాశౌచము జ్ఞాతులకేమియులేదు. పదిదినము లోగడ శిశువుమృతినొందినచో తలిదండ్రులకు దశాహశేషపర్యన్తము మృతాశౌచము సోదరునకు జాతాశౌచమేయగు పదవదినమునశిశువు మృతినొందినచో తలిదండ్రులకు దశాహమైన పిదప ద్విరాత్రామాశౌచము. ఆపదియవదినమునందెనిమిదవజామున శిశువు మృతినొందినచో త్రిరాత్రము మిగిలినదంతయు సమానమేయగు.

—♦ పాతాశౌచమువిశేషము. ♦—

శ్లో॥ పాతేమృతస్యపసవే దశాహాన్తర్మృతౌతథా ।
శావాశౌచంతుబంధూనాం విజ్ఞాతవ్యమనేకధా ॥

తా॥ ఐదు ఆరు మాసములయందు గర్భము పతనమైనపుడును ఏడు మొదలగు మాసములయందు మృతినొందిన శిశువు జనించినపుడును ప్రసవానంతరము వాభిచ్ఛేదమునకుపూర్వము శిశువు మృతినొందినను జ్ఞాతులకు శిశుమరణనిమిత్తకమగు స్నానముమాత్రము జేయదగు మృతప్రసవమున తల్లికి పదిదినములు మరణాశౌచముకలదు. నాభిచ్ఛేదమైన పిదప శిశువు మృతినొందినచో తలిదండ్రులకును సోదరులకును జననదశాహశేషమువరకు మృతాశౌచము అనగా జన్మదినమందైనచో పదిదినములు రెండవదినమందైనచో తొమ్మిదిదినములు నిర్హేయూహి పదగు జ్ఞాతులకు స్నానము మాత్రము చెప్పబడెను. వీరికి జాతాశౌచము వెనుకనే చెప్పబడినది.

శ్లో॥ స్త్రీణాంతుషతితోగర్భఃసద్యోజాతోమృతోభవా ।
అజాతదంతోమాసైర్వా మృతషడ్భిర్గతైస్తథా॥
వస్త్రైర్దివ్యాభిషితంకృత్వా క్షేప్తవ్యస్సతుకాష్ఠవత్ ।
ఖనిత్వాతుశనైర్భూమిం సద్యశ్శౌచంవిధీయతే ॥

తా॥ స్త్రీలకు గర్భపతనమైనను జనించిన శిశువాక్షణముననే మృతినొందినను ఆరవమాసము ప్రాప్తించిన పిదప నుదస్తములు రాక

పూర్వమును శిశువు మృతినొందినను వస్త్రాదులచే నాశిశువునలంకరించి భూమినిత్రవ్వి కాష్ఠమునువలె స్థాపింపదగు. జ్ఞాతులకు సద్యశ్శౌచము అని యాదిత్యపురాణమున జెప్పబడె.

సూ॥ మృతేజాతేకులస్యసద్యశ్శుద్ధిః॥

తా॥ మృతినొందిన శిశువు జనించినచో వంశమునకు తత్కాల మునందే శుద్ధికలుగునని వృద్ధవిష్ణువచనము.

శ్లో॥ జాతేమృతేసపిండానాం సద్యశుద్ధిర్విధీయతే ।
దశాహేనైవదంపత్యోఃసోదరాణాంతథైవచ॥

తా॥ జనించిన శిశువు మృతినొందినచో సపిండులకు తత్కాల మునందేశుద్ధిగల్గు తలిదండ్రులకు సోదరులకు పదిదినములచే శుద్ధియగు నను వ్యాఘ్రువచనము నాభిచ్ఛేదమైన పిదప మృతినొందు పక్షమున వర్తించు. ఇచ్చట పదిదినములనగా జనించిన దినము మొదలు పదిదినములు ఇచ్చట సోదరశబ్దమున భిన్నోదరులుగూడ గ్రహింపబడుదురు. సద్యశ్శౌచమనగా నెపుడు మరణము నిశ్చయింపబడునో అపుడే స్నానము జేసి శుద్ధుడగునని భావము

శ్లో॥ అంతర్దశాహేజాతస్య శిశోర్నిష్క్రమణంయది ।
సూతకేనైవశుద్ధిస్యా త్త్రిరాత్రోఃశాతాతపోబ్రవీత్ ॥

తా॥ జనించిన శిశువు పదిదినములలోగా మృతినొందినచో తలి దండ్రులకు సోదరులకు శేషించిన సూతకదినములతో శుద్ధిగల్గునని శాతాతపుడు చెప్పెనని వ్యాఘ్రుడుచెప్పె. కాన నాభిచ్ఛేదమైనపిదప శిశువు మృతినొందినచో తలిదండ్రులకు సోదరులకుగల్గిడి మరణనిమిత్తకమైన యాశౌచము సూతకదినములతో నివర్తించునని చంద్రికా మాధవీయాదులయందు వ్యాఖ్యానముజేయబడె. ఓయీ "జాతేమృతేసపిండానాం" అను వ్యాఘ్రువచనము. పదిదినముల పిమ్మట శిశువు మృతినొందినపుడు చెల్లదగు కాదేని "గర్భస్రావేమృతేమాతుకేవస్యాదాశౌచం జాతఉభయోఃకృతేనామ్నిసోదరాణాం భిన్నోదరాణామప్యేవం శిశువు గర్భమునందుండియే మృతినొందినచో తల్లికి మాత్రమే

యాశౌచము. జనించి మృతినొందినచో తలిదండ్రులకు నామకరణా నంతరము మృతినొందిన సోదరులకు భిన్నోదరులకు నాశౌచమను పైంగునివచనము నామకరణకాలమగు పదునొకండవదినము మొదలు కొని సోదరులకు మృతాశౌచమును విధించుచున్నది. కాన యీ రెం టికి విరోధముగల్గు కావున సోదరులకు తండ్రితోసమముగ నాశౌచ మును విధించు వ్యాఘ్రవచనము పదిదినములపైన శిశువు మృతినొం దినపక్షమునసే వర్తింపదగుగాని నాభిచ్ఛేదనైనపిదప పదిదినములలో మృతినొందినపక్షమున వర్తింపదగదను వాదమసమంజసము ఎట్లన.

శ్లో॥ జాతమాత్రేమృతేచాపి దశాహాత్పితరాశుచీ।
కృతేనాభ్నిసనాభీనాం దశరాత్రమశుంభవేత్ ॥
భిన్నోదరాణాంభ్రాతౄణాం జాతదంతేమృతేత్వశుం।
దశాహంకృతచౌలేతు దత్తాదీనాంవిధీయతే ॥

తా॥ జనించినతోడనే శిశువు మృతినొందినచో తలిదండ్రులకు పదిదినములాశౌచము నామకరణమైన పిదప మృతినొందినచో సోదరు లకు పదిదినములాశౌచము దంతములు జనించినపిదప మృతినొందినచో భిన్నోదరులగు అన్నలకు దశాహమృతాశౌచము చూడాకర్మమైన పిదప మృతినొందినచో దత్తులు మొదలగు జ్ఞాతులకాశౌచము విధింప బడెనను బృహస్పతివచనముతో పైంగవచనమునకు విరోధము గలుగు చున్నదికాన దంతములు జనించిన పిదప మృతినొందినపుడే పైంగవచ నము వర్తించునని చెప్పవలసివచ్చును ఏలనన ఈబృహస్పతివచనమున భిన్నోదరులకు దంతములు జనించిన పిమ్మటనే మృతాశౌచము విధింప బడె ఆయాకాలముల నుదహరించుచు వారివారికాశౌచమును విధిం చిన పైంగవచనము ప్రమాణము అందు "కృతేనాభ్ని" అని నామ కరణానంతరము సోదరభిన్నోదరులకు మృతాశౌచమును విధించుట వలన మరియొకకాలమున నిది వర్తింపదగునని దగదనినచో అట్లైన "జాతేమృతే" అను వ్యాఘ్రవచనము జననమైనవెంటనే శిశువు మృతి మృతినొందినపుడు సోదరులకు మృతాశౌచమును విధించుచున్నదికాన

నిదియు మరియొకకాలమున వర్తింపదగుననుట యసమంజసము కాన నీ వ్యాఘ్ర, పైంగ, బృహస్పతి వచనములు మూటికి వికల్పము కాన వారివారి యాచారముననుసరించి యాచరింపఁదగు. అందు ఆన్ధ్రులు వ్యాఘ్రవచనముననుసరించి దశాహామధ్యమున శిశువుమృతినొందినచో తలిదండ్రులు సోదరులు దశాహాశేషపర్యన్తమాశౌచము నాచరింతురు పదిదినములకు పిమ్మటనేమృతినొందిన త్రిరాత్రముమాత్రమాచరింతురు.

ద్రావిడులు దశాహమునకుపిమ్మట మృతినొందినచో సోదరులు మృతాశౌచమునాచరింతురు. దశాహామధ్యయందైనచో జాతాశౌచమునుమాత్రమాచరింతురు. అందును కొందరు తమతమ కులాచారమున బృహస్పతివచనానుసారముగ భిన్నోదరులగు అన్నదమ్ములు దంతజననమైన పిమ్మటనే మృతాశౌచమును దశాహమాచరింతురు. కాన ఆయాదేశము కులము, ధర్మము, వీటిననుసరించి యాచరింపదగునని నిర్ణయము "శిశువు గర్భమునందే మృతినొందిన తల్లికిమాత్రమాశౌచము" అను పైంగవచనమునకీకిందఁ జెప్పబడిన యర్థముజెప్పదగును. మృతప్రసవాదినిమిత్త భేదములననుసరించి తల్లి మొదలగు వారికి వ్యవస్థాపూర్వకముగ విధింపబడినయాశౌచము మృతాశౌచమే కాదగును. జాతాశౌచమగుచో నది తండ్రి మొదలగు వారికిగూడ సాధారణమైయుండ "తల్లికిమాత్రమేయగు"నని నిది మొదలగు వ్యవస్థాపూర్వకములగు విధులు సంగతములుకానేరవు. బృహస్పతివచనము నందలి "సనాభి" శబ్దమునకు సోదరభ్రాతలు అని యర్థము. దత్తుఁడు మొదలగు పుత్రులకు శిశువు చౌలకర్మయైనపిదప మృతినొందినపుడు దశాహము విధింపబడిన యాశౌచము. దానము మొదలగువానిచే పుత్రుని పరిగ్రహించినపిదప జనించిన యౌరసభ్రాతమృతినొందినసందర్భమున కాదగునని తెలియదగు ఆంధ్రులకీసందర్భమున తుల్యన్యాయమున త్రిరాత్రమేయగును.

శ్లో॥ దశాహాన్తర్మృతేబాలే శుద్ధిస్స్యాజ్జన్మనాసమా॥

తా॥ పదిదినములలోగా శిశువు మృతినొందినచో జన్మదశాహముతో శుద్ధియని శంఖుఁడుచెప్పె లేక జ్ఞాతులకుగల జననాశౌచము నివర్తించుసరికి తలిదండ్రులకు మృతాశౌచమునివర్తించును.

సూ॥ సూతకేచోత్థానాదాశౌచం ॥

తా॥ సూతకము నివర్తించులోగడ శిశువు మృతినొందినచో సూతకమునివర్తించుపర్యన్తమే మృతాశౌచము అని యాపస్తంబుడు పలికె. పదవదినమున శిశువు మృతినొందినచో నాదినముమాత్రమే యాశౌచము పగటిభాగము విస్తారముగా నతిక్రమించిన పిదప యగు చో రెండుదినములు. ప్రభాతకాలమునయగుచో మూడుదినములునను విశేషము చన్ద్రికయందుజెప్పఁబడె.

శ్లో॥ సూతకాన్తస్తుజాతస్య మృతౌశిష్టాహమిష్యతే।
పితుస్తుద్వ్యహమన్త్యాహే తత్ప్రభాతేత్ర్యహంభవేత్ ॥

తా॥ జనించిన శిశువు జాతాశౌచము గడచుటకులోగడ మృతినొందినచో శేషించినసూతకదినములతో మృతాశౌచమునివర్తించును తండ్రికిమాత్రము పదవదినమందైనచో రెండుదినములును ఆ ప్రభాత మునసైనచో మూడుదినములును మృతాశౌచము అను శతకకారుని వచనము దశాహమధ్యమున శిశువు మృతినొందినచో తలిదండ్రులకు పూర్ణాశౌచమైనను.

శ్లో॥ సూతకేనైవశుద్ధిస్స్యా త్పిత్రోశ్చాతాతపోబ్రవీత్ ॥

తా॥ అనువచనబలమున చెప్పబడె ఇచ్చట సోదరులకీయాశౌ చము లేదు "కృతేనాప్నిసోనరాణాం" అనువచనమున దశాహానంతర మునసే సోదరులకు మృతాశౌచము విధింపబడె. ఇది ద్రావిడునిచే జెప్పబడెగాన ద్రావిడులవిషయమున చెల్లదగు. చంద్రికాదులయందు "కృతేనాప్నిసోదరాణాం" అనువచనము మరియొకరీతిగ వ్యాఖ్యానము జేయబడినది.

సూ॥ ఆసూతకోత్థానాదాశౌచంసూతకవత్ ॥

తా॥ అను పారస్కరవచనమునకు పదిదినములకులోగడశిశువు మృతినొందినచో సూతకము నివర్తించువరకు శిశుమరణనిమిత్తకమగు ఉదకదానాదులతో నిమిత్తములేని మృతాశౌచముకలదను నర్థము విజ్ఞానేశ్వరాదులచే వర్ణింపబడె.

శ్లో॥ దశాహాభ్యన్తరేబాలే పఞ్చమీతేతస్యబాన్ధవైః ।
శావాశౌచంనకర్తవ్యం సూత్యాశౌచంసమాచరేత్ ॥

తా॥ శిశుప్ర దశాహమునకులోగడ మృతినొందినచో వానిబం ధువులు శావాశౌచము నాచరింపదగదు. జాతాశౌచము నాచరింప దగునను వృద్ధమనువచనము జ్ఞాతులవిషయమునవర్తించు.

శ్లో॥ దశాహాభ్యన్తరేబాలఃకదాచిత్ప్రియతేయది ।
శావాశౌచంనకర్తవ్యం సూత్యాశౌచంవిధీయతే ॥

తా॥ ఒకానొకప్పుడు శిశువు పదిదినములకులోగడ మృతినొం దినచో శావాశౌచములేదు. జాతాశౌచము విధింపబడుచున్నదని యముఁడుచెప్పె అనగా మృతాశౌచము స్నానమునందివర్తించు ఈసంద ర్భమున కొందరు,

—♦ సద్యశ్శబ్దార్థనిరూపణము. ♦—

శ్లో॥ సూతిమధ్యేమృతేబాలే శావంసద్యఃపరాకృతం ॥

తా॥ పదిదినములోగడ శిశువు మృతినొందినచో సద్యస్కాల మున శావాశౌచము నివర్తించునను ప్రాచీనషడశీతివచనమునకు వ్యా ఖ్యానమున సద్యశ్శబ్దము అహస్సును బోధించునని ప్రతిపాదించుట వలన అస్తమయపర్యన్తమాశౌచము నవలంబించుచుండిరి కొందరు "ఏకత్రనిక్షిప్తశ్శాస్త్రార్థః" ఒకచోట నిర్ణయింపబడిన శాస్త్రార్థమా శాస్త్రమందంతటను చెల్లునను న్యాయముననుసరి చి "ఆదస్తజన్మనస్సద్యః" అను నిది మొదలగు వచనముల విషయమునగూడ సూర్యాస్త మయపర్యన్తమాశౌచము నాచరించుచుండిరి.

శ్లో॥ గర్భేయదివిపత్తిస్యాద్దశాహంసూతకంభవేత్ ।
మృతకేస్నానతశ్శుద్ధి స్సపిండానాంవినిశ్చయః॥
నాభికృన్తనతఃపశ్చాద్దశాహంసూతకంభవేత్ ॥

తా॥ ఎవరు దశాహములోగా శిశువుమృతినొందినవిషయమున సద్యశ్శబ్దమునకు పగలు అను యర్థము నంగీకరించిరో వారికి మృతప్ర సవమునందుపదిదినములు సపిండులకుజాతాశౌచము, మృతాశౌచము

స్నానమున నివ ర్తించు. నాభిచ్ఛేదమైన పిమ్మట శిశువు మృతినొందిన సపిండులకందరకు పదిదినములు జాతాశౌచము.

శ్లో॥ నాభికృ న్తనతఃపూర్వం శిశోర్నిష్క్రమణంయది।
జాతాశౌచంతుసర్వేషాం త్రిరాత్రమితినిశ్చయః॥
సద్యశ్శుద్ధిస్తుమృతకే పిత్రాదేఃపూర్ణముచ్యతే।
పితోస్తుమరణాశౌచం సద్యఏవసపిండవత్ ॥

తా॥ నాభిచ్ఛేదము కాకపూర్వము శిశువు మృతినొందినచో సపిండులకు త్రిరాత్రము తలిదండ్రిలకు సోదరులకు పూర్ణముగాను జాతాశౌచము. మృతాశౌచము వీరందరకు స్నానముననే నివ ర్తించు నను పారస్కరవచనముతో విరోధముగలుగు ఎట్లన ఇచట 'సద్యః' అను శబ్దమునకు వెంటనే స్నానశబ్దము ప్రయోగింపబడెను. నాభిచ్ఛే దమునకు పూర్వము శిశువు మృతినొందినపుడు తలిదండ్రులకును సోద రులకును పూర్ణాశౌచవిధివైకల్పికమని తెలియవగు. అట్లేయాచార మచ్చటచటకనబడు మరియు సద్యశ్శబ్దమునకు 'అహస్సు' అనియర్థము జెప్పినచో,

శ్లో॥ బాలేదేశా న్తరస్థేచ పతితేచయతౌమృతే।
సద్యశ్శౌచంయథేచ్ఛాతో జలాగ్న్యుద్బంధనాదిషు॥

తా॥ శిశువు, దేశా న్తరమున నున్నవాడు, పాపాత్ముడు యతి బుద్ధిపూర్వముగ నీరు, అగ్ని, ఉరి మొదలగువానివలన బలవన్మృతి నొందినవారు వీరిమరణమున సద్యశ్శౌచము అనగా స్నానమున తత్కా లమందే శుద్ధి యను పరాశరవచనమునకు విరోధము ఎట్లన ఇచ్చట సద్యశ్శబ్దమునకు పగలు అని యర్థము చెప్పుట యసంభవము కావున శిశుమరణసందర్భమునగూడ సద్యశ్శబ్దమునకు తత్కాలము అనియే యర్థముచెప్పవలయు అట్లుకాక పగలు అను నర్థము జెప్పినచో దేశా న్తరమరణమునగూడ పగలు అనియర్థము జెప్పవలసివచ్చును అదిమూ కిష్టాపత్తియేయనిన "స్నాత్వాదేశా న్తరేశుచిః" దేశా న్తరమున నున్న వాడు మృతినొందినపుడు స్నానముచేత శుద్ధుడగునను ప్రాచీనవడశీతి

వచనమునకు విరోధము మరియు యతిమరణమునందును దుర్మరణమం దును ఒక పగలాశౌచమనవలసివచ్చును. అది యిట్లాపత్తియనినచో స్నానమాత్రమును విధించెడి యనేకస్మృతులకును ఆచారమునకును విరోధము ఎట్లన యతి మృతినొందినపుడెచ్చటను ఎవ్వరును జ్ఞాతులు ఒక పగలు ఆశౌచము నాచరింపరు అదియునుగాక,

శ్లో॥ సద్యశ్శౌచేతుతావత్స్యా దాశౌచంసంస్థితస్యతు॥
యావత్స్నానంకుర్వంతి సచేలంబాంధవాబహిః॥

తా॥ సద్యశ్శౌచము చెప్పబడినతావున బంధువులు సచేలస్నా నముచేయువరకు వారికి మృతాశౌచమను యంగిరసుని వచనమునకు విరోధము అచట సద్యశ్శౌచమనగా తత్కాలమున జేయబడు స్నాన మునగలుగు శుద్ధియని వ్యాఖ్యానముజేయబడె. విజ్ఞానేశ్వరుని వ్యా ఖ్యానమునకుగూడ విరోధము. ఆ విజ్ఞానేశ్వరుడు దశాహమధ్యమున శిశువు మృతినొందినచో జ్ఞాతులకు జాతాశౌచమునుజెప్పి పిమ్మట ఈ క్రింది విధముగ జెప్పె. "వృద్ధవిష్ణునిచే జెప్పబడిన "జాతేమృతేమృతేజా తేవాకులస్యసద్యశ్శుద్ధిః" అను వచనము శిశుమరణనిమిత్తకమైన యా శౌచమునుగూర్చి స్నానమున నివర్తించునని ప్రతిపాదించుచున్నదిగాని ప్రసవనిమిత్తకమగు ఆశౌచమునుగూర్చికాదు" అని ఎవరు "ఆదంత జన్మనస్సద్యః" అను నిది మొదలగు ఆశౌచప్రకరణమునందంతటను సద్యశ్శబ్దమునకు పగలు అని యర్థమని తలచెదరో వారలకు,

శ్లో॥ అనుజాతస్యతావత్స్యా దాశౌచంసంస్థితస్యతు।
యావత్ స్నానంనకుర్వంతి సచేలంబాంధవాబహిః॥

తా॥ దంతములురాని శిశువు మృతినొందినచో బంధువులకు సచేలస్నానము చేయువరకుమాత్రమాశౌచము అను అంగిరసుని వచ నమునకు విరోధము.

శ్లో॥ ఋత్విజాందీక్షితానాంచ యజ్ఞేయంకర్మకుర్వతాం।
సత్రివ్రతిబ్రహ్మచారి దాతృబ్రహ్మవిదాంతథా॥
దానేవివాహేయజ్ఞేచ సంగ్రామేదేశవిప్లవే॥
ఆపద్యపిచకష్టాయాం సద్యశ్శౌచంవిధీయతే॥

తా॥ యజ్ఞసంబంధమగు కర్మను జేయుచున్న దీక్ష బూనిన ఋత్విక్కులకును యజ్ఞదీక్షబూనిన యజమానులకున్ను వ్రతస్థులకును బ్రహ్మచారులకును దాననిరతులకును బ్రహ్మవేత్తలకును దానమునందును వివాహమునందును యజ్ఞమునందును యుద్ధమునందును దేశోపద్రవమునందును కష్టమగుఆపత్తునందును సద్యశ్శౌచము అను యాజ్ఞవల్క్యాదులవచనములకును విరోధము ఎట్లన కర్మలోపము కాకుండుటకై యజ్ఞదీక్షితులగు ఋత్విక్కులకు యజమానునకు సద్యశ్శౌచము జెప్పబడె. ఇచట సద్యశ్శబ్దమునకు పగలు అనియర్థమును జెప్పినచో నాదినమున పరివర్గ్యములు ఉపసదము మొదలగు కర్మకలాపమునకు లోపమేగలుగును కాన సద్యశ్శబ్దమునకు తత్కాలమని యర్థము. మరియు.

శ్లో॥ శిల్పినఃకారవోవైద్యాః దాస్యాదాసాశ్చనాపితాః ।
రాజానోరాజభృత్యాశ్చ సద్యశ్శౌచాఃప్రకీర్తితాః ॥

తా॥ కంసాలి, చాకలి, వైద్యుడు, దాసి, దాసుడు, మంగలి, రాజు వానిభృత్యులు వీరికి సద్యశ్శౌచము అను నిది మొదలగు బహు స్మృతివచనములకు విరోధము ఇచట సద్యశ్శబ్దమునకు పగలు అని యర్థమును జెప్పినచో వైశ్యునకేదినమున యాశౌచము గల్గెనో యాదినమున దోషజ్వరాదులతోగూడినవానికి ధాతుపరీక్షాదులుచేయుటకు వీలులేక ప్రాణాంతకముకావలసివచ్చును ఇక్లై రాజునకు రాజభృత్యులకు యుద్ధముతటస్థించినపుడు ఆశౌచదినమునందు యుద్ధయాత్రారంభమున జేయదగిన హోమము ఇష్టదేవతాపార్థనము బ్రాహ్మణాశీర్వాదపరిగ్రహము మొదలగునవి చేయదగవు కాన యుద్ధము మానవలసివచ్చును. అపుడు దాసీనుడైన యారాజు శత్రువులచేహతుడగు కాన స్మృతివచనములయందు సద్యశ్శబ్దమునకు వెంటనే స్నానశబ్దమును ప్రయోగించుటవలనను కొన్నిస్మృతివచనములయందు సద్యఃఅను శబ్దమునకు తత్కాలమనుటయందు తాత్పర్యమని నిర్ణయించుటవలనను అంగిరసుని వచనమునందుగూడ సద్యశ్శబ్దము తత్కాలపరమని వ్యాఖ్యానము జేయబడుటవలనను విజ్ఞానేశ్వరుడు మొదలగువారిచేగూడ

నిశ్చై వ్యాఖ్యానము చేయబడుటచేతను సద్యశ్శబ్దమునకు ఆశౌచప్రక రణమునందంతటను తత్కాలమునియే అర్థము.

పైనచెప్పబడినవిధమున అనేకస్మృతులతోడ విరోధమును లోక మున సుప్రసిద్ధములగు ప్రౌఢనిబంధములు వ్యాఖ్యానములు మొదలగు వానితో విరోధమునున్న ఆదరింపక ఊరును పేరును లేని ప్రాచీనషడ శీతి వ్యాఖ్యానకర్తయగు యొకానొకని యజ్ఞతయేకారణముగాగలిగి నట్టియు అప్రమాణమగు వ్యాఖ్యానము నవలంబించి స్మృతిపరిజ్ఞానము లేని కొందరు సద్యశ్శబ్దమునకు దినము అని యర్థమని భ్రమపడిరి. ఆ భ్రమననుసరించియే వారియాచరము అట్టి యీ యాచారము జాత్యంధుడగు వానికి రుచించిన రుచింపవచ్చును.

ఓయీ శ్లో॥ ద్విసన్ధ్యంసద్యఇత్యాహు స్త్రిసన్ధ్యమహరేవతు ।
ద్విదినారాత్రిరేకాచ పక్షిణీత్యభిధీయతే॥

తా॥ రెండు సన్ధ్యలకాలము "సద్యః" అనఁబడు మూడుసన్ధ్యల కాలమహస్సనఁబడు రెండుదినములు నొకరాత్రియుగలకాలము పక్షిణి యసబడు అనుశ్లోకమున సద్యశ్శబ్దమునకు పగలు అనినిర్వచనముకలదు అనినచో ఆహా ఇట్టిపూర్వపక్షమునుజేసెడి పండితసార్వభౌముఁడు నా భాగ్యవశమునలభించె. సద్యశ్శబ్దమునకు పగలు అను నర్థము కల్గియు న్నమాత్రమున నంతటను నాయర్థమునే కల్పించెడి యీపశుప్రాయుడు భుజించుచున్న బ్రాహ్మణులచే సైన్ధవము తెమ్మని యడుగబడినవాడై సైన్ధవశబ్దమునకు లవణమను నర్థమేగాక గుఱ్ఱమను నర్థముగూడ గల్గి యున్నఁదున గుఱ్ఱను పంక్తిమధ్యకుతేగలడు.

కావున నానార్థములగు శబ్దములకర్థవిశేషనిర్ధారణ జేయనేర నట్టియు శబ్దవ్యుత్పత్తి మర్యాదనెరుగని యీతని సమాధానపరచుట యశక్యము ఓయీ సద్యశ్శబ్దమునకు పగలనెడి యర్థముగాక మరియొక యర్థమున్నచో నీవనినిశ్చయగు కాని సద్యశ్శబ్దమునకు తత్కాలము అను నర్థముగలదనుటకు ప్రమాణమేలేదు. నీచే యుపన్యసింపబడిన ప్రమాణములు స్మృతివచనరూపము లగుటవలన శక్తిగ్రాహకములు

కానేరవు. కాన శక్తిగ్రాహకమగు కోశము మొదలగు లౌకికప్రమా ణమును జూపవలయుననినచో, ఆహా ఎంతకష్టము సర్వసాధారణముగ బాలురచేతగూడ చదువబడు కోశమునుగూడ నెరుగని నీతో మాకు వివాదము కల్పించిన భగవంతునేమనవచ్చు, "సద్యస్సపదితత్క్షణే" అను కోశము సద్యశ్శబ్దమునకు తత్కాలము అను నర్థమును బోధించుట యందు శక్తిగలదనియు ద్ఘోషించుచున్నది. క్షణమనగా ముహూర్త మున పండ్రెండవభాగము అది మృతశ్రవణానంతరము సచేలస్నానము జేయుటకు సరిపోవును. ఈయమరకోశము విశ్వనిఘంటువు మొదలగు వానికంటె మిక్కిలి యుత్కృష్టమైనది.

శ్లో॥ పాణిన్యమరజైనేంద్రాజయన్త్యష్టాదిశాబ్దికాః ॥

తా॥ అను నభియుక్తవచనమున ఆదిశాబ్దికులయందు వ్యాకరణ సూత్రకర్తయగు పాణినితో సమముగ పరిగణింపబడిన యమరసింహు నిచే వ్రాయఁబడిన యీకోశమే అర్థనిర్ణయముకొరకందరిచేతను పరిగ్ర హింపబడు. ఈకోశమునకు వైయాకరణసార్వభౌములగు భట్టోజీదీక్షి తుడు మొదలగు అనేకులచే వ్యాఖ్యానములు రచింపబడినవి. దీని ప్రచారముచేతనే విశ్వకోశము మొదలగు కోశాన్తరముల ప్రచారము పలచనైనది. కాన యీకోశమునందు ప్రసిద్ధమగు సద్యశ్శబ్దమునకు తత్కాలము అను నర్థమును వ్యుత్పన్నుడగు వాడాక్షేపింపనేరడు.

ఓయీ సద్యఃపరుత్పరాత్ అను వ్యాకరణ సూత్రమునందు భాష్యకారునిచే అహస్సు చెప్పబడునపుడుద్యన్ప్రత్యయము విధింప బడినది కాన నీవనినట్లుకానేరదనిన ఈసూత్రమునందే సప్తమ్యాఃకాలే అనిగూడ అనువర్తించునని వృత్తిమొదలగువానియందు జెప్పబడుట వలన తత్కాలము అను నర్థమును సద్యశ్శబ్దమునకు సిద్ధించు. అమర కోశవ్యాఖ్యానమునగూడ సద్యశ్శబ్దమునకు దినము తత్కాలము అను అర్థద్వయమును దానిని బలపరచెడి ప్రయోగభేదమును చెప్పబడె. కాని విచారింపగా తత్కాలమనుఅను నర్థమునందే విస్తారముగ ప్రయో గములు కన్పట్టు ఎట్లన.

శ్లో॥ కశ్చిద్విషత్ఖడ్గ హృతోత్తమాంగ స్సద్యోవిమాన ప్రభుతాము పేత్య। వామాంగసంసక్తసురాంగనస్స్వాం నృత్యత్కబంధంసమరేదదర్శ॥

తా॥ రెండు సైన్యములు కలియబడి యుద్ధము జేయుటలో నొకానొకడు శత్రువుయొక్క ఖడ్గముచే నరుకబడిన శిరస్సుకలవాడై తత్కాలమున విమానాధిపతియై వామాంగమునకలసియున్న దేవతాంగనకలవాడై యుద్ధరంగమున నృత్యముజేయుచున్న తనశిరములేని శరీరమునుచూచెను. ఇది మొదలగు సందర్భముల సద్యశ్శబ్దమున దినము అని యర్థము జెప్పుట మిక్కిలి యసంగతము. లౌకికప్రమాణమును వెదకుచుంటివి కాన నీనమ్మికకొఱకు లౌకికప్రమాణమును చూపితిని. ఆర్షప్రమాణము వెనుకనే మాచేనుదహరింపబడె కాన సద్యశ్శబ్దమునకు తత్కాలము అను నర్థముగలుగుటలో వివాదముతగదు. "తుష్యతుదుర్జనః" దుర్జనుడే సంతసించునుగాక అను న్యాయము ననుసరించి తత్కాలమను నర్థములేకుండునుగాక ఐనను ఆశౌచవిషయకములగు స్మృతివచనములతోటిన్ని విజ్ఞానేశ్వరుండు మొదలగువారి వ్యాఖ్యానములతోటిన్ని విరోధమును పరిహరించుటకొఱకు లక్షణావృత్తిచేతనై నను సద్యశ్శబ్దమునకు తత్కాలము అను నర్థము చెప్పదగు.

—♦ దశాహోర్ధ్వశిశుమరణాశౌచ అనుపనీతాశౌచ నిర్ణయః ♦—

శ్లో॥ అర్వాగుపనయాత్పితోర్ బ్రాహ్మణాంచదినత్రయం।
అర్వాగ్దన్తోద్గమాచ్చౌలా త్తథోపనయనాత్క్రమాత్ ॥
సద్యోదినత్రిరాత్రంచ సపిండానాంప్రకీర్తితం ।
దహనేతుత్రిరాత్రంస్యా దాశౌచమపిగోత్రిణాం॥
అజాతదన్తదహనే త్యాగేచైకాహమిష్యతే।
అతికాన్తంతూపనయా దర్వాఙ్నాస్త్యేవకస్యచిత్ ॥

తా॥ జనించిన పిదప పదిదినములతిక్రమించిన పిదప నుపనయనమగులోగా బాలుడు మృతినొందినచో ఖనన త్యాగ దహనములను సంస్కారములలో నేదియైనను తలిదండ్రులకును సోదరులకును త్రిరాత్రాశౌచము జ్ఞాతులకు మాత్రము దన్తములు రాకపూర్వము ఖన

నముచేసెడిపక్షమున స్నానమాత్రము. అటుపిమ్మట చౌలమునకు లోగానైనచో నేకరాత్రము. అటుపిమ్మట నుపనయనమగులోగానైన చోత్రిరాత్రము దహనముజేసెడి పక్షమున దన్తములు రాకపూర్వము ఏకరాత్రమును. అటుపిమ్మట త్రిరాత్రమును చెప్పబడె. దన్తములు వచ్చిన శిశువునకు త్యాగమను నొకసంస్కారమును జెప్పగలము. ఆసంస్కారము జేయబడినచో నేకరాత్రము దన్తజననము చౌలము అను నీశబ్దములగ్రహించుట ఆయాకాలములకు ఉపలక్షణము అనఁగా దన్తములువచ్చుట మొదలగు క్రియలు లేకపోయినను ఆయాకాలములు ప్రాప్తించినచో నాయా యాశౌచము కాదగును ఉపనయమునకు పూర్వము బాలుడు మృతినొందినచో తండ్రి మొదలగు వారందరకును అతిక్రాన్తాశౌచము లేదు.

శ్లో॥ యదినామక్రియాపూర్వం పంచత్వంహిగచ్ఛతి।
గర్భవోపగూహ్యానం స్నానాచ్ఛుధ్యంతిగోత్రిణః ॥
ఊర్ధ్వంనామక్రియాయాస్తు బాలోయదిభవేన్మృతః।
సద్యశ్శుద్ధిస్సపిండానాం భూమౌనిఖననేకృతే ॥
దహేద్వాకాష్ఠవత్ బాలం ఋపేదేకాహమేవహి।
చౌలేకృతేఽకృతేవాపి జాతదన్తోమృతోయది ॥
ఆత్రివర్షాత్తుదహనే త్రిరాత్రేణవిశుద్ధ్యతి।
ఖననేనైశికీశుద్ధి స్సపిండానాంవినిర్ణయః ॥
తథాచాకృతచౌలస్య త్రివర్షాదోర్ధ్వపనాయనం।
ఆశౌచంతుత్రిరాత్రంస్యా త్పిత్రోశ్చైవతుసర్వదా ॥

తా॥ శిశువు నామకరణమునకు పూర్వము మృతినొందినచో నాశిశువును గోతియందుపూడ్చి స్నానముచేయుటవలన జ్ఞాతులు శుద్ధులగుదురు. నామకరణమైన పిదప మృతినొందినచో భూమియందు పూడ్చినపక్షమున సపిండులకు స్నానమునశుద్ధి దహనమును జేసినపక్షమున నొకదినమాశౌచము. చౌలకర్మచేయబడినను లేకున్నను దన్తములు వచ్చినపిదప మూడువత్సరములలోగా మృతినొందినచో దహనము జేసినపక్షమున త్రిరాత్రమును ఖననము జేసిన పక్షమున నొక

రాత్రియు సపిండులకాశౌచము. చౌలకర్మమైనపిదప మూడుసంవత్సర ములతరువాత యుపనయనమగులోగా మృతినొందినచో జ్ఞాతులకు త్రిరాత్రాశౌచము తలిదండ్రులకీస్థితులన్నిటియందును త్రిరాత్రాశౌ చము అని జమదగ్నివచనము.

శ్లో॥ నిర్గ్యతుపుమాన్శుక్లముపస్పృశ్యవిశుద్ధ్యతి ।
బైజికాదపిసంబంధా దనురుధ్యాదఘుత్ర్యహం ॥

తా॥ పురుషుఁడు శుక్లమును విడచినచో స్నానమున శుద్ధుడగు జన్యజనకభావమను సంబంధమువలన త్రిరాత్రాశౌచము అని మనువు చెప్పె ఈవచనమునకు "వయస్సుయొక్క తారతమ్యముతో నిమిత్తము లేకయే జన్యజనకభావమను సంబంధముమాత్రమునచే తలిదండ్రులకు త్రిరాత్రాశౌచమని విజ్ఞానేశ్వరాదులచే వ్యాఖ్యానముజేయబడె.

సూ॥ బాలానామజాతదన్తానాంత్రిరాత్రేణ ॥

తా॥ దన్తములురాని బాలురు మృతినొందినచో త్రిరాత్రమా శౌచమని కశ్యపుడుచెప్పె. ఇది మాతాపితృవిషయమని విజ్ఞానేశ్వరా దులచే వ్యాఖ్యానముచేయబడె.

సూ॥ బాలేవాజాతదన్తేవాత్రిరాత్రం॥

తా॥ దన్తములు వచ్చినను రాకున్నను బాలమరణమున తలి దండ్రులకు త్రిరాత్రమే యాశౌచమని వైవస్వతుడుపలెక్క.

సూ॥ అకృతచౌలకానాంత్రిరాత్రం ॥

తా॥ చౌలకర్మకాని బాలుఁడు మృతినొందినపుడు తలిదండ్రు లకు త్రిరాత్రాశౌచమని పైఠీనసిచెప్పెను.

శ్లో॥ అవిశేషేణవర్ణానా మర్వాక్సంస్కారకర్మణః ।
త్రిరాత్రేణభవేచ్ఛుద్ధిః కన్యాస్వహ్నావిధీయతే ॥

తా॥ సామాన్యముగ నన్నివర్ణములయందును సంస్కారకర్మ (ఉపనయనాదికము) కాకపూర్వము బాలుడు మృతినొందినచో త్రిరా త్రమును బాలిక మృతినొందినచో నేకరాత్రమును ఆశౌచమని యాది పురాణవచనము ఏకరాత్రాశౌచము దన్తములురాని కన్యావిషయము

ఈ త్రిరాత్రాశౌచమును విధించు వచనములన్నియు తలిదండ్రులు సోదరులు వీరినిగూర్చి చెప్పబడెనని తెలియదగును.

శ్లో॥ త్రిరాత్ర్యందశరాత్ర్యంవా శావమాశౌచమిష్యతే ।
ఊనద్వివర్షఉభయో స్సూతకంమాతురేవహి ॥

తా॥ రెండువత్సరములకు కొంచెము లోబడిన వయస్సుగల బాలుడు మృతినొందినచో తలిదండ్రులకు త్రిరాత్రముగాని దశరాత్ర ముగాని శావాశౌచము సూతకము తల్లికేగాని తదితరులకు లేదను యాజ్ఞవల్క్యవచనము. అనుపనీతుడుమృతినొందినచో తలిదండ్రులకు దశరాత్రాశౌచము నాచరించుచున్న ద్రావిడ దేశమున మాత్రము వర్తింపదగు. కాని చాంద్రికయందీవచనము రెండువత్సరములకు కొంచము తగ్గిన వయస్సుగలవాని మరణమున త్రిరాత్రమునువిధించుటయే యభిప్రాయముగాగలదని వ్యాఖ్యానముజేయబడె ఐనను విజ్ఞానేశ్వరునిచే దశరాత్రాశౌచమును విధించుటయే నీ వచనాభిప్రాయమని వ్యాఖ్యానముజేయబడుటచే నిట్లుచెప్పవలసె ఇక్కజ్ఞాతులవిషయము.

శ్లో॥ అజాతదన్తే బాలేతు సద్యశ్శౌచంవిధీయతే ।
అహోరాత్రాత్తదాశుద్ధి ర్బాలేష్వకృతచౌలకే॥
తద్ధివానుపనీతేపి త్రిరాత్రముపదిశ్యతే ॥

తా॥ దన్తములురాని బాలుడు మృతినొందినచో సపిండులకు స్నానమునశుద్ధి. అటుపిమ్మట చౌలకర్మయగులోగా మృతినొందినచో నొకరాత్రింబవలును అటుపిమ్మట ఉపనయనమగులోగా మృతినొందిన చోత్రిరాత్రమును ఆశౌచము అనిశంఖవచనము.

శ్లో॥ ఆదన్తజన్మనస్సద్య ఆచౌలాన్నైశికీస్మృతా।
త్రిరాత్రమావ్రతాదేశా ద్దశరాత్రమతఃపరం॥

తా॥ దన్తములు వచ్చుటకు లోగడ శిశువు మృతినొందినచో స్నానమునశుద్ధి పిమ్మట చౌలకర్మమగువరకు ఏకరాత్రము అటుపిమ్మట ఉపనయనమగువరకు త్రిరాత్రము అటుపిమ్మట దశరాత్రమును ఆశౌచమని యాజ్ఞవల్క్యమహర్షి చెప్పెను.

శ్లో॥ ఆదన్తజన్మనస్సద్య ఆచౌలాదేకరాత్రకం।
త్రిరాత్రముపనీతేఃపాగ్దశరాత్రిమతఃపరం ॥

తా॥ దన్తములువచ్చులోగా శిశువు మృతినొందినచో స్నాన మునశుద్ధి అటుపిమ్మట చౌలకర్మమగులోగా నేకరాత్రము అటుపిమ్మట ఉపనయనమగులోగా త్రిరాత్రము పిమ్మట దశరాత్రమును మృతా శౌచమని వ్యాసుడుచెప్పెను. దహనము జేసినపట్టమున చౌలమునకు లోగడగూడ జ్ఞాతులకు త్రిరాత్రాశౌచము చెప్పబడెగాన నీవెనుకటి వచనములు ఖననము జేసెడిపట్టమునమాత్రము చెల్లదగు. దంతములు రాకపూర్వము దహనము జేసినచో నేకరాత్రము.

శ్లో॥ నామ్నోదన్తోద్గమాచ్చౌలా దుపనీతేరధఃక్రమాత్ ।
సద్యశ్శౌచమహస్త్యహ్నో నియతాగ్న్యుదకఃపరః ॥

తా॥ నామకరణమునకు పూర్వము శిశువు మృతినొందినచో స్నానమునశుద్ధియగు అటుపిమ్మట దన్తములువచ్చులోగానేకరాత్రము అటుపిమ్మట చౌలకర్మమగులోగా త్రిరాత్రమును ఆశౌచము అటు పిమ్మట ఉపనయనమగులోపలగూడ త్రిరాత్రాశౌచమేయగు కాని ఈ చౌలకర్మానంతరముపనయనములోగా మృతినొందినవానికి దహనము ఉదకదానము నియతములు అనగా క్రిందటి దశలుగలవారికినలె పాత్ర కములుకావు అని సంగ్రహకారుడుచెప్పె.

శ్లో॥ ప్రాజ్ఞామకరణాత్సద్యఃఏకాహందన్తజన్మనః ।
చూడాయాస్త్రిదినంప్రోక్తం తచ్చాగ్న్యుదకమాత్రతాత్ ॥

తా॥ ఈస్మృత్యన్తరవచనమునగూడ సంగ్రహకారుని భావమే యామోదింపబడినది. ఈ రెండువచనములు జ్ఞాతులవిషయమనిన్నీ అందునుదహనము జేసెడిపట్టమునసే వర్తించదగుననిన్నీ విజ్ఞానేశ్వరుడు మాధవాచార్యుడు మొదలగువారుచెప్పిరి. నామకరణమునకు పూర్వ ముదహనమేలేదు కాన ఖననవిషయమేయగును.

శ్లో॥ దన్తజాతేఽనుజాతేచ కృతచూడేచసంస్థితే।
అగ్నిసంస్కరణేతేషాం త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ దన్తములువచ్చినపిదపను రాదగినకాలము సమీపించిన పిదపగాని చూడాకర్మమైనపిదపగాని శిశువు మృతినొందినచో నాశిశు వునకగ్నిసంస్కారము జేసినచో సపిండులకు త్రిరాత్రాశౌచము అని పరాశరుడుచెప్పె. ఇచట దన్తములు రానున్నవానివిషయమున త్రిరా త్రమును విధించుట చూడాకర్మమైనవానివిషయమని తెలియదగు.

శ్లో॥ యద్యప్యజాతదన్తస్యా త్కృతచూడస్తుసంస్థితః ।
దాహాయిత్వాతథాప్యేన మాశౌచంత్ర్యహమాచరేత్ ॥

తా॥ చూడాకర్మమైనపిదప మృతుడైనవానికి దన్తములు రాక పోయినను వానిని దహనము జేసినచో త్రిరాత్రాశౌచము అని షట్త్రి శన్మతమున జెప్పబడె ఇక త్యాగవిషయము చెప్పబడును.

శ్లో॥ జాతదన్తంమృతంత్యక్త్వా చరేదేకాహమేవతు ॥

తా॥ దన్తములు వచ్చిన పిదప మృతినొందినవానిని త్యాగము జేసి యొకదినము సపిండులాశౌచము నాచరింపదగునని యాదిపురాణ మునజెప్పఁబడె.

శ్లో॥ అరణ్యేకాష్ఠవత్త్యక్త్వా ప్రక్షిపేత్త్ర్యహమేవతు॥

తా॥ దన్తములు వచ్చిన పిదప మృతుడైన శిశువును అరణ్య మునందు కాష్ఠమునువలె త్యాగముజేసి మూడు దినములాశౌచము నాచరింపదగునను మనువచనము తలిదండ్రులకు దినత్రయాశౌచబోధ కమని మాధవీయాదులయందు వ్యాఖ్యానముజేయబడెను. త్యాగమ నగా అరణ్యమునందు స్వతస్సిద్ధముగా గోయగల భూమియందు కాష్ఠ మునువలెనుంచి గడ్డలచేతను రాళ్లచేతను పూడ్చుట. ఖననమనగా భూమిని త్రివ్వి యందుంచుటయనిభేదము. "జాతదంతంమృతంత్యక్త్వా" అని విధించుటవలన నీత్యాగము దన్తములు వచ్చినవానికేచేయదగు. దహనము నామకరణమైనది మొదలు చౌలమగువరకు వైకల్పికము పిమ్మట నిత్యము, చౌలమునకంటెపూర్వము దహనము, కొన్నివచనము లచే విధింపబడి కొన్నివచనములచే నిషేధింపబడియున్నది.

శ్లో॥ ఊనద్వివార్షికంప్రేతం నిదధ్యుర్బాన్ధవాబహిః ।
అలంకృత్యశుచౌభూమా వస్థిసంచయనాదృతే ॥
నాస్యకారోగ్నిసంస్కారో నాపికార్యోదకక్రియా ॥

తా॥ రెండుసంవత్సరములకు కొంచెము లోబడిన వయస్సుగల బాలుడు మృతినొందినచో బంధువులు వానినలంకరించి యూరివెలుపల పవిత్రమైనటువంటిన్ని అస్థిసంచయనరహితమగు భూమియందు పూడ్చెదరు. వీనికగ్నిసంస్కారముగాని ఉదకక్రియగానిలేదు. అనుమనువచనముచేత మూడవసంవత్సరమునకు లోగడ దహనము నిషేధింపబడెం. తృతీయవర్షముచేత చౌలముగూడనుపలక్షింపబడును.

శ్లో॥ నాత్రివర్షస్యకర్తవ్యా బాన్ధవైరుదకక్రియా ।
జాతదన్తస్యవాకుర్యా న్నామ్నివాపికృతేసతి ॥

తా॥ మూడవ సంవత్సరమురాని బాలుడు మృతినొందినచో బంధువులుదకక్రియజేయనక్కరలేదు దన్తములు వచ్చిన పిదపగాని నామకరణసంస్కారమైన పిదపగాని చేయవచ్చునను మనువచనముచే నామకరణమైనపిదప దహనము విధింపఁబడెఁ. ఉదకక్రియకును దహనమునకును అవినాభావసంబంధముకలదుకాన నుదకక్రియచేదహనముపలక్షింపబడు వికల్పములగు విషయములయందు శిష్టాచారము నియామకముగాన నీదహనము తమతమదేశాచారముననుసరించి చేయదగును ఖననప్రకారము యముని చేజెప్పబడెఁ.

శ్లో॥ ఊనద్వివార్షికంప్రేతం భృతాక్తంనిఖనేచ్ఛవిం ।
యమగాథాంగాయమానో యమసూక్తమనుస్మరన్ ॥

తా॥ రెండుసంవత్సరములకు కొంచెము లోబడిన వయస్సుగల శిశువు మృతినొందినచో యమగాథను అనగా "యోస్యకాశ్యజగతః" అను నిది మొదలగు మూడుఋక్కులను జపమ్రుచు యమసూక్తమును స్మరించుచు ఆజ్యముచే తడుపబడిన యాశిశుశవమును భూమియందు బూడ్చదగును. "పరేయువాగ్ంసం" అను నిది మొదలుకొని పదునారుఋక్కులు యమసూక్తమనబడు. "ప్రకేతునా" అను నిది

మొదలుకొని తొమ్మిది ఋక్కులవరకు యమసూక్తమని కొందరనిరి. మంత్రాన్తమున ప్రణవమునుచ్చరించి యుంచదగును. మృతినొంది జనించిన శిశువునకు ప్రణవమవసరము లేదు.

శ్లో॥ శుచౌదేశేఽవటంఖాత్వా దర్భైఃపర్యాచ్ఛాద్యసర్వశః।
ఘృతాభ్యక్తంమృతంతత్ర ప్రణవేనవినిక్షిపేత్ ॥
మృతంజాతంతునిఖనే దూభమూపర్యవవర్జితమ్ ॥

తా॥ రెండుసంవత్సరములకు లోగడ శిశువు మృతినొందినచో శుచియగు ప్రదేశమున గోతిని త్రవ్వి అందంతటను దర్భలబఱచి ఆజ్యముచే తడుపబడిన యాశిశువును ప్రణవోచ్చారణపూర్వముగ నాగోతి యందుంచదగు మృతినొంది జనించిన శిశువు నుంచునపుడు ప్రణవము లేదు.

—♦ ఖననప్రయోగము. ♦—

"ఇమంబాలంఖననేనసంస్కరిష్యే" యని సంకల్పించి శ్మశానమునకుగాని మఱియొకశుచిప్రదేశమున గోతినిత్రవ్విఅందఓంకారముచేసి దక్షిణాగ్రములగు దర్భలపరచి "యోస్యకాష్ట్యజగతః" అను నిది మొదలుకొని "యమోరాజాభితిష్ఠతి" అనునంతవరకుగల యమగాథను గానముజేయుచు "పరేయువాగ్ంసం" అను నిది మొదలుకొని పదునారుఋక్కులు (యమసూక్తమును) మనసునస్మరించుచు మృతుండగు బాలుని కడిగి ఆజ్యమునతడపి యలంకరించి యాగోతియందు ప్రణవోచ్చారణపూర్వకముగానుంచి దుమ్ముచే నాగోతినిపూడ్చి స్నానముజేసి గృహమునకు పోవలయును. ఇందు బంధువులకు శవానుగమనము ఆవశ్యకముకానేరదు. ఉదకదానము లేకపోఫుటచే ప్రయోజనము లేదుకాన,

సూ॥ ఉదకదానంసపిండైఃకృతజటస్య॥

తా॥ చూడాకర్మమైనపిదప సపిండులుదకదానము జేయదగునను గౌతముని వచనముచే చౌలాన్తరమే జ్ఞాతులకుదకదానము విధింపఁబడెఁ.

—♦ రెండుసంవత్సరములు నిండినవానిని దహించువిధి. ♦—

శ్లో॥ ఆస్మశానాదనువ్రజ్య ఇతరోజ్ఞాతిభిర్వృతః ।
యమసూక్తంతథాగాథాం జపద్భిర్లౌకికాగ్నినా ॥
సదగ్ధవ్యఉపేతశ్చే దాహితాగ్న్యావృతార్ధవత్ ॥

తా॥ రెండుసంవత్సరములు నిండినతరువాత మృతినొందినచో యమసూక్తమును యమగాథను పఠించుచున్న జ్ఞాతులుతోడ స్మశానమునకుగానిపోయి లౌకికాగ్నిచే దహనముచేయదగునని యాజ్ఞవల్క్యుడుచెప్పెను ఇందు బందువులుదక దానముజేయదగుకానకూడపోదగును. లౌకికాగ్నియనఁగా చండాలాగ్నికానిదని తెలియదగు.

శ్లో॥ చండాలాగ్నిరమేధ్యాగ్నిః సూతకాగ్నిశ్చకర్హిచిత్ ।
పతితాగ్నిశ్చితాగ్నిశ్చ నశిష్టగ్రహణోచితః ॥

తా॥ చండాలుని సంబంధమైనట్టియు అపవిత్రములగు వస్తువుల తోకలిసినట్టియు సూతకుడు, పతితుడు వీరిసంబంధమైనట్టియు శ్మశాన సంబంధమైనట్టియు అగ్నిశిష్టులచే పరిగ్రహింపదగదని దేవలుడుచెప్పె. అనుపనీతుడైనచో ఎంతవరకు తంత్రముజరుపబడునో అంతవరకు ఆహితాగ్నితంత్రముతో పాత్రచయనాదిరహితముగ కపాలాగ్నిచేదహనము జేయదగును. లోకాక్షి అమన్త్రకముగా దహనమునుజెప్పెను.

శ్లో॥ తూష్ణీమేవోదకందద్యా తూష్ణీంసంస్కారమేవచ।
సర్వేషాంకృతచూడానా మన్యత్రాపిచ్చయాద్వయం ॥

తా॥ చూడాకర్మయైన పిదప అమంత్రకముగా నుదకదానము సంస్కారముచేయదగు. చూడాకర్మ కాకపోయినను ప్రేతయొక్క అభ్యుదయమునుగోరి దహనమును ఉదకదానమును చేయవచ్చును ఈ పక్షమున యమగాథనుచ్చరించుట మొదలగునవి లేవు. స్త్రీలకుగూడ చౌలమైనది మొదలుగాని చౌలముగానిచో మూడవ సంవత్సరము మొదలుగాని దహనము జేయదగును. ఆపస్తంబుడు "అస్మాత్త్వమధిజాతోసి" అనుపునర్దహనమంత్రముచే దహనముచేయవలయునని జెప్పె.

సూ॥ అనుపేతాన్‌కన్యాశ్చపునర్దహనమంత్రేణదహేయుః ॥

తా॥ ఉపనయనము కానివారలను అవివాహితలగు కన్యలను పునర్దహనమంత్రముచే దహనముజేయవలయునని సూత్రార్థము. కాన తమతమసూత్రముననుసరించి యాచరింపదగును ఈ దహనము రెండు వత్సరములు నిండినవానికేనని తెలియదగు. రెండవసంవత్సరము నిండుటకొకదినము తక్కువయైనను ఈదహనము వైకల్పికమేగానినిత్యము కానేరదని విజ్ఞానేశ్వరాదులు వ్యాఖ్యానముజేసిరి. దహనసంస్కారమునుబోధించెడి "అగ్న్యగారాదనుప్రవ్రజ్య" అను శ్లోకమునందుగల ఇతర శబ్దమునకు రెండుసంవత్సరమును నిండినవాడు అని వ్యాఖ్యానముచేసిరి. కర్మప్రదీపికయందుమాత్రము,

శ్లో॥ కన్యాబాలకయోరూర్ధ్వం త్రయోవింశతిమాసతః ।
ఉపోషణాత్తుకర్తవ్యం తత్పూర్వంఖననంతయోః ॥

తా॥ కన్యకుగాని బాలునకుగాని ఇరువదిమూడుమాసములపైన దహనము జేయదగు. అంతకుపూర్వము ఖననమేచేయదగును అను వచనమునుదహరించి యిరువదినాల్గవమాసమున దహనముజెప్పబడెను స్మృతిముక్తాఫలమునందుగూడ,

శ్లో॥ త్రయోవింశతిమాసాత్తు మృతయోర్బాలకన్యయోః ।
ఏకర్చాదహనంత్స్తి పంచమాత్పరమావ్రతాత్ ॥

తా॥ ఇరువదిమూడవ మాసమునకు పిమ్మట మృతులగు బాలునకును బాలికకును నొకబుక్కచే దహనము చెప్పబడెను. అనువచనమునుదహరించి వైవిధముగనే చెప్పబడెను కాని మూడవసంవత్సరము మొదలుకొని యేదహనము నిత్యమగు, "నాత్రివర్షస్య" అనివచనమువచే మూడవ సంవత్సరమునకు పూర్వము దహనము నిషేధింపబడెను. ఆమూడవసంవత్సరమే చౌలమునకుకాలము చౌలకర్మగాని చౌలకర్మ కాలముగాని దహనమునకు నిమిత్తము ఈవిషయము ముందు చెప్పబడును. ఇరువదినాల్గవ మాసము చౌలమునకు కాలమని యేస్మృతియందును చెప్పబడదు. కాన మూడవసంవత్సరము మొదలుకొని యేదహనము నిత్యమగు, అందు త్రిరాత్రాశౌచము "ఋతస్యద్వాదశా

హాని" అను నిది మొదలగు పూర్ణాశౌచవిధాయక వచనములయందు వలె వర్ణవిశేషమునుబట్టి విధింపబడలేదుకాన నీ త్రిరాత్రాశౌచము అన్నివర్ణములకు సమానమేయగును వయోవస్థనిమిత్తముగ గల యా యాశౌచము అన్నివర్ణములకు సమానమని విజ్ఞానేశ్వరుడు చెప్పెను. మరియు,

శ్లో॥ క్షత్రియేషడ్భిఃక్రతేచైలే వైశ్యేనవభిరుచ్యతే ।
ఊర్ధ్వంత్రివర్షాచ్ఛూద్రేతు ద్వాదశాహోవిధీయతే॥

తా॥ చౌలకర్మయైనపిదప క్షత్రియుడు మృతినొందినచో నారు దినములును వైశ్యుడైనచోతొమ్మిదిదినములును మూడుసంవత్సరముల పిదప శూద్రుడు మృతినొందినచో పండ్రెండుదినములును మృతాశౌచ మని చెప్పబడెను.

శ్లో॥ యత్రత్రిరాత్రంవిప్రాణా మాశౌచంసంప్రదృశ్యతే ।
తత్రశూద్రేద్వాదశాహం షణ్ణవక్షత్రివైశ్యయోఃః ॥

తా॥ ఏసందర్భమున బ్రాహ్మణునకు త్రిరాత్రాశౌచము చెప్ప బడెనో యాసందర్భమున శూద్రునకు పండ్రెండుదినములు క్షత్రియున కారుదినములు వైశ్యునకు తొమ్మిదిదినములు ఆశౌచమని బుశ్యశృం గుడు మొదలగువారిచే జెప్పబడెను మేధాతిథి మొదలగువారిచే వెనుక చెప్పబడిన సర్వసాధారణపక్షమంగీకరింపబడెను వీరందరును బుషుల గుటచేవీరివచనములన్నిటికి సమానబలముకాన వికల్పమనితాత్పర్యము.

శ్లో॥ అవిషేణేణవర్ణానా మర్వాక్సంసారకర్మణః ।
త్రిరాత్రాత్తుభవేచ్ఛుద్ధిఃకన్యాస్వహ్నావిధీయతే॥

తా॥ సామాన్యముగా నన్నివర్ణములయందును సంస్కారకర్మ కాకపూర్వము త్రిరాత్రాశౌచము కన్యలవిషయమై యొక దినము మాత్రమాశౌచము అని యంగిరసుడు చెప్పెను.

శ్లో॥ తుల్యంవయసిసర్వేషా మతిక్రాన్తేతథైవచ ।
ఉపనీతేతువిషమం తస్మిన్నేవాతికాలజం ॥

తా॥ అవస్థాభేదమునుపట్టి వచ్చెడి యాశౌచమును అతిక్రాన్తా శౌచమును అన్నివర్ణములకును సమానమేయగు. ఉపనయనమైన పిదప మృతుడైనపుడు బ్రాహ్మణాదివర్ణ భేదముననుసరించి దశాహము ద్వాదశాహము మొదలగు ఆశౌచభేదముగల్గును. ఆ యుపనీతుడు మృతుడైనపుడే అతిక్రాన్తాశౌచముగూడకలదు. కాన అనుపనీతుడు మృతినొందినచో తండ్రి మొదలగువారికతిక్రాన్తాశౌచము లేదని తెలియదగును.

శ్లో॥ ఆశౌచమసపిండేషు ప్రోషితేశ్రోత్రియేగురౌ ।
అతీతేనృపతౌతద్వ దుత్పకాలేచయోషితాం॥
అపత్నీకాసు తథాస్త్రీషు మాతులేబాన్ధవేషుచ ।
ఏవమాదావశౌచస్య చతుర్థాంశపితుల్యతా ॥

తా॥ సపిండులు కానివారు, పరదేశగతుడు, శ్రోత్రియుడు, గురువు, మేనమామ, తదితరబాంధవులు, రాజు వీరినిమిత్తమున గల్గినట్టి యాశౌచమును, అతిక్రాన్తాశౌచమును, ఋతుకాలమున స్త్రీలకుగల్గెడి యాశౌచమును, గర్భస్రావము మొదలగువానిచే నశించిన సంతానము గల స్త్రీలకుగల్గు ఆశౌచమును ఇవి మొదలగువానియండు అన్నివర్ణ ములకును సమానమని చంద్రికయందు జెప్పబడినది కాన ఉపనయనా దులకుపూర్వము వయస్సునొక్క తారతమ్యము నిమిత్తముగాగల యాశౌచము సర్వవర్ణసాధారణము. ఉపనయనాదులైన పిదప గల్గు పూర్ణాశౌచమునకు వర్ణభేదముననుసరించి వ్యవస్థజెప్పబడియెను. ఉప యనాదులు జేయబడకున్నను ఆయాసంస్కారములు జేయదగిన వయస్సు ప్రాప్తించినమాత్రమున పూర్ణాశౌచము నాచరింపదగును.

శ్లో॥ ఆమౌంజీబంధనాద్విప్రః క్షత్రియశ్చాధనుగ్గ్రహాత్ ।
ఆప్రతోదగ్రహాద్వైశ్యః శూద్రోవస్త్రద్వయగ్రహాత్ ॥
మ్రియతేయత్రతత్రాస్య దాశౌచంత్ర్యహమేవతు ।
ద్విజన్మనామయంకాల స్త్రియాణాంతుషడబ్దికః ॥
పంచాబ్దికస్తుశూద్రాణాం స్వజాత్యుక్తమతఃపరం ॥

తా॥ ఉపనయనమగులోగా బ్రాహ్మణుడును ధనుస్సును గ్రహించులోగా క్షత్రియుడును త్రాసును గ్రహించులోగా వైశ్యుడును రెండువస్త్రములను గ్రహించుటకు లోగడ శూద్రుడును మృతినొందినచో వారివారిసపిండులకు త్రిరాత్రాశౌచము బ్రాహ్మణులు మొదలగు ద్విజులకే చెప్పబడిన యుపనయనాదుల కారుసంవత్సరముల వయస్సు నిండినపిదప కాలమగు. శూద్రులకైదుసంవత్సరములవయస్సు నిండిన పిదప కాలము. ఈకాలము గడచినపిదప నాయాజాతులకు జెప్పబడిన పూర్ణాశౌచము నాచరింపదగును అని బ్రహ్మపురాణమున జెప్పబడెను. ఇచ్చట షడబ్దములనగా జనించినది మొదలారుసంవత్సరములు పూర్తిగా గడచుట, అనగా గర్భసప్తమము గడచి గర్భాష్టమము ప్రవేశించుట, ఇట్లె పంచాబ్దికశబ్దమునకుగూడ యర్థము తెలియదగు.

అనఁగా ఉపనీతులగు బ్రాహ్మణులకును ధనుర్గ్రహణము జేసిన క్షత్రియులకును త్రాసును గ్రహించిన వైశ్యులకును రెండువస్త్రముల ధరించిన శూద్రులకును మృతి సంభవించినపుడు పూర్ణాశౌచము బ్రాహ్మణక్షత్రియవైశ్యులకుపనయనాదులు కాకపోయినను గర్భాష్టమ వత్సరము ప్రాప్తించినచో పూర్ణాశౌచమెయగు. శూద్రులకు వస్త్ర ద్వయగ్రహణము లేకపోయినను గర్భసప్తమవత్సరము ప్రాప్తించిన పిమ్మట మృతినొందినచో పూర్ణాశౌచము గర్భాష్టమవత్సరము. బ్రాహ్మణులకుపనయనకాలము. అదియే క్షత్రియులకు ధనుస్సును గ్రహింపదగుకాలము వైశ్యులకు త్రాసును గ్రహింపదగుకాలము. ఉపనయనాదికియలయుదావశ్యకములగు మంత్రోచ్చారణము. నారినిలాగుట మొదలగునవి జేయదగిన దేహపాటవము జనించినది మొదలు ఆఱవ సంవత్సరము గడచుటకులోగడ సంభవించుట యసంభవము, శూద్రులకు గర్భసప్తమ వత్సరము వస్త్రద్వయమును గ్రహింపదగుకాలము. అంతకుపూర్వమతిబాల్యమగుటచే సిగ్గను నది తెలియమకాన కట్టువస్త్ర మునపేక్షింపరు. ఐదుసంవత్సరములతిక్రమించిన పిదప లజ్జ యుదయించుకాన కట్టువస్త్రము నపేక్షించెదరు శీతనివారణార్థము త్తరీయము గూడ ధరింపబడుగాన స్మృతియందు వస్త్రద్వయపరిగ్రహమని చెప్ప

బడెను. కొందరు శూద్రులకు పండ్రెండవసంవత్సరము వర్ష్యద్వయ కాలమని చెప్పిరి. అది మరియొకదేశమున చెల్లదగును మరియు.

శ్లో॥ అనూఢభార్యశూద్రస్తు షోడశాద్వత్సరాత్పరం ।
మృత్యుంసమధిగచ్ఛేచ్చే న్మాసా త్తస్యాపిబాన్ధవాః ॥
శుద్ధింసమధిగచ్ఛన్తి నాత్రికార్య్యవిచారణా॥

తా॥ వివాహముకాని శూద్రుఁడు పదునారవసంవత్సరమునకు పిమ్మట మృతినొందినచో వానిబంధువులు మాసమున శుద్ధులగుదురు. అనుశంఖునివచనముగూడ దేశభేదముననుసరించి వ్యవస్థాపింపదగినది. మరియు,

శ్లో॥ అష్టభ్యఊర్ధ్వంవర్షేభ్య శ్శుద్ధిశూద్రస్యమాసికీ ॥

తా॥ ఎనిమిదిసంవత్సరములు గడచిన పిదప శూద్రుడు మృతి నొందినచో వానిబంధువులకు మాసమాచౌచమని మేధాతిథిచెప్పె. ఇదిగూడ దేశభేదముననుసరించి వ్యవస్థాపింపదగినది. ద్విజులవిషయమై విరుద్ధవచనములు లేవు కాన గర్భాష్టమవత్సరము ప్రారంభించినచో బ్రాహ్మణక్షత్రియవైశ్యులకు పూర్ణాశౌచము మరియు "త్రిరాత్రమా వ్రతాదేశాత్" అను తావున వ్రతశబ్దము గర్భాష్టకాలమునకుపలక్షకమని మేధాతిథి, కమలాకరుడు, హరిదత్తుడు, మొదలగువారిచే జెప్పబడుటచేతను క్షత్రియుడు ధనుస్సును, వైశ్యుడు త్రాసును, గ్రహింపదగుకాలము గర్భాష్టమవత్సరమని కమలాకరునిచే జెప్పబడుటచేతను శూద్రులకువలె త్రైవర్ణికులకు (బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు) గర్భాష్టమముకాకపొతె మరియొక పూర్ణాశౌచనిమిత్తకాలము స్మృతుల యందెచ్చటను కనబడకుండుటచేతను గర్భాష్టమవత్సరమే త్రైవర్ణికులకు పూర్ణాశౌచనిమిత్తకాలమని నిర్ణయము. గర్భపంచమవత్సరమునందే ఉపనయనము చేయబడిన పిదప మృతినొందినచో "ఆమాంజీబం ధనాద్విప్రః" "త్రిరాత్రమావ్రతాదేశాద్దశరాత్రమతఃపరం" అను నివి మొదలగువచనములచే ఉపనయనముగూడ పూర్ణాశౌచనిమిత్తమని చెప్పబడినదికాన పూర్ణాశౌచమేయగును. ఇట్లె క్షత్రియుడు ధనుస్సును, వైశ్యుడు త్రాసును గర్భాష్టమవత్సరమునకు లోగడనే ధరించి

నచో వారికిని పూర్ణాశౌచమేయగును. "క్షత్రియశ్చాధనుర్గ్రహాత్" "ఆప్రతోదగ్రహాద్వైశ్యః" అను వచనములచే ధనుఃప్రతోద గ్రహణ ములే వీరికి పూర్ణాశౌచనిమిత్తములని చెప్పబడెను. ఐదు మొదలగు వత్సరములుగూడ ఉపనయనకాలములుగనుక నా యైదు మొదలగు వత్సరములు ప్రాప్తించినను పూర్ణాశౌచమేయనదగదు ఎట్లన స్వేచ్ఛాధీనమగుకాలము ఆశౌచనిమిత్తముకానేరదు ఇకనేమన వచనాధీనమగుకాలమే యాశౌచనిమిత్తము "ద్విజన్మనామయంకాలః" అనునిది మొదలగు వచనములు గర్భాష్టమవత్సరమే పూర్ణాశౌచనిమిత్తమని బోధించుచున్నవి కాన గర్భాష్టమము మొదలుకొనియే పూర్ణాశౌచమని ప్రసిద్ధము. "జన్మనోధతృతీయేవర్షేచౌలం" జనించినది మొదలు మూడవ సంవత్సరమున చౌలముజేయదగును. అనునిది మొదలగువచనములచే జనించినది మొదలు మూడవసంవత్సరము చౌల కర్మకుకాలమని చెప్పబడినది కాన చౌలముకారున్నను మూడవ సంవత్సరము మొదలుకొని త్రిరాత్రాశౌచము.

శ్లో॥ ప్రథమేబ్దేతృతీయేవా కర్తవ్యశ్చతిచోదనాత్ ॥

తా॥ అనునిది మొదలగు వచనములచే మొదటిసంవత్సరము గూడ చౌలమునకు కాలమని చెప్పబడినది ఐనను.

శ్లో॥ తథాచాకృతచూడస్య త్రివర్షాదోపనాయనం ॥

తా॥ "ఆచౌలంతుత్రిరాత్రంస్యాత్" చూడాకర్మ జేయబడ నిచో మూడవసంవత్సరము మొదలుకొని ఉపనయనమగువరకు త్రిరాత్రాశౌచము అనువచనము మూడవసంవత్సరమే త్రిరాత్రాశౌచనిమిత్తమని జెప్పుచున్నది. మరియు "ఆచౌలాన్నైశికీస్మృతా" "నిర్వృత్తచౌలకానాన్తుత్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యతే" అనునివి మొదలగువచనములు చౌలకర్మముగూడ త్రిరాత్రాశౌచనిమిత్తమని బోధించుచున్నవి కాన మొదటిసంవత్సరమననే చౌలకర్మము జేయబడినచో నది మొదలు కొని త్రిరాత్రాశౌచము మరియు "అజాతదన్తోమాసైర్వామృతష్షడ్భి ర్నతైస్తథా" అనునిది మొదలగు వచనములు దన్తములురాని

యవస్థయు, ఆరుమాసములకు లోబడినకాలమును సద్యశ్శౌచనిమిత్తము లని చెప్పుచున్నవికాన దన్తములువచ్చుటకు లోగడను ఆరుమాసము లకులోగడను సద్యశ్శౌచము. ఆరుమాసములు గడచిన పిదప దన్త ములురాకపోయినను ఏకరాత్రాశౌచము ఐదవమాసమున దన్తములు వచ్చినచోగూడ నేకరాత్రాశౌచమేయగు. మరియు "ప్రాజ్నామకర ణాత్సద్యఃఏకాహాందన్తజన్మనః" "నామ్నివాపిక్రతేసతి" అను నిది మొదలగు వచనములచే నామకరణము దహనమునకును ఏకరాత్రా శౌచమునకును నిమిత్తమనిచెప్పబడుటచే "ఊర్ధ్వందశాహాదేకరాత్రం" జన్మదశాహము గడచినపిమ్మట శిశువు మరణించినచో జ్ఞాతులకేకరా త్రాశౌచము అనునిది మొదలగు వచనములచే నామకరణకాలమగు పదునొకండవదినముగూడ నాదహనమునకును ఏకరాత్రాశౌచమున కును నిమిత్తమని చెప్పబడె గాన నామకరణము చేయబడకున్నను పదునొకండవదినము మొదలుకొని వికల్పముగా దహనము ఏకరాత్రా శౌచమును కాదగును. ఓయీ "దశరాత్రివ్యుష్టైశతరాత్రిసంవత్స రేవా" పదిదినములు గడచినపిదపగాని నూరుదినములు గడచినపిదప గాని సంవత్సరము గడచినపిదపగాని నామకరణము జేయదగునను వచ నముచే నామకరణమునకు కాలములు చాలజెప్పబడినవి కాన నామ కరణకాలములలో నొకటియగు పదునొకండవ దినమతిక్రమించినది మొదలుకొని ఏకరాత్రాశౌచమును దహనమును విధించుట యసంగ తము అనినచో "ఊర్ధ్వందశాహాదేకరాత్రం" జన్మదశాహమునకు పిదప శిశువు మృతినొందినచో నేకరాత్రాశౌచమను వచనముచే పదు నొకండవదినము ఆయేకరాత్రాశౌచమునకును దహనమునకును నిమి త్తమని చెప్పబడుచున్నది. నామకరణము దన్తజననము చౌలము ఉప నయనము వీనికనేకకాలములు చెప్పబడియున్నవి కాని అవన్నియు ఆశౌచనిమిత్తములు కానేరవు. ఏకాలము నిమిత్తమగునని స్మృతివచన మున తెలియబడునో ఆకాలమే నిమిత్తమగును. అట్లుకాక కేవలము కాలమే యాశౌచనిమిత్తమైనచో "శతాయుఃపురుషః" అను శ్రుతి వలన నూరుసంవత్సరములపైకాలము మరణకాలమని తెలియబడుచుం

డుటచే అటుపిమ్మట అదృష్టవశమున బ్రతికియున్నవానికి దహనము మొదలగు ప్రేతకృత్యములజేయవలసివచ్చును. మరియు దురదృష్టవశమును నూఱుసంవత్సరములకులోగడ మృతినొందినవానికి ప్రేతకృత్యములు లేకపోవలసివచ్చును కాన ఇట్టి పూర్వపక్షము కేవలమసంగతము స్మృతులయందు ప్రేతకృత్యములకు మరణమునిమిత్తమని తెలియబడుచున్నదిగాని మరణకాలప్రాప్తికారణమని యెచ్చటను తెలియబడుట లేదు. కాన ప్రేతకృత్యములకు మరణమొకటియే నిమిత్తమగును. నూరుసంవత్సరములకు పిమ్మటగానిలోగాగాని ఆమరణము ప్రాప్తించినపుడే ప్రేతకృత్యమును చేయదగు. ఈ దృష్టాన్తమున చౌలకర్మ మొదలగువాని కాలములకుగూడ నిట్లైనని యనదగదు అట్లైనచో "తథాచాకృతచూడస్య" ఆనునిది మొదలగు వచనములు వ్యర్థములు కావలసివచ్చును కాన అట్లనదగదు. అనుపనీతుని నిమిత్తమునగల్గు మరణాశౌచము "ఖనిత్వాతుశనైర్భూమిం" "జాతదంతంమృతంత్యక్త్వా" అను నిది మొదలగు వచనములయందు ఆనన్తర్యమును బోధించెడి "క్త్వా" ప్రత్యయముయొక్క సంబంధము కలుగుటచే ఖననదహనత్యాగములను సంస్కారములజేసిన పిదపనే ఆయాశౌచము ప్రాప్తించును. కొందరు మూడవ సంవత్సరమునకు లోగడ మృతినొందినపక్షమున ఆశౌచమును విధించు వచనములయందే "క్త్వా" ప్రత్యయము కాన్పించుచున్నది కాన ఆపక్షమునందే సంస్కారానంతమాశౌచము ప్రాప్తించుననిది కాన యాచారానుసారముగ నాచరింపగగును. నామకరణమైన పిదప దహనము జేసినపక్షమున తలిదండ్రులచే నుదకదానము పిండదానము చేయదగును

శ్లో॥ అగ్ననాసంస్కృతస్యోక్తా పిండదానోదకక్రియా ॥

తా॥ అగ్నిచే సంస్కరింపబడిన వానికి పిండదానము ఉదకదానము చేయదగునని చెప్పబడె. "అకృతచౌలస్యదర్భవర్జితం" చౌలకర్మ కానివానికి దర్భలు లేకుండునట్లుగా పిండదానాదికము చేయదగునని యఖండాదర్శనము జెప్పబడెను. "దన్తజననాదిమాతాపిత్ర

భ్యాం" ద స్తములువచ్చినది మొదలుకొని తలిదండ్రులుదకపిండదానము చేయదగు అనుగౌతమవచనము ద స్తములురాకపూర్వము వికల్పముగా ప్రాప్తించు దహనోదకదానముల నివర్తించుచున్నది. "నామ్ని వాపికృతేసతి" అను మనువచనముచే నామకరణానంతరమే దహనమునకును ఉదకదానమునకును అనుజ్ఞ ఇవ్వబడినది. "ఉదకదాన సపిండైఃకృతజటస్య" అను గౌతమవచనమువలన మూడవ సంవత్సరము మొదలు జ్ఞాతులుకూడ యుదకదానము జేయదగును. సంస్కారముజేసిన వానిచే పిండదానముగూడ చేయదగును. ఐదవ సంవత్సరము మొదలుకొని అస్థిసంచయనము ఏకోద్దిష్టమునుచేయదగు.

శ్లో॥ మృతందగ్ధ్వాత్రిరాత్రేణ త్రివర్షాదుదకంబలిం ।
పంచమాద్యస్థిచయనం శ్రాద్ధంకుర్యాచ్చతుర్దినం ॥

తా॥ మూడుసంవత్సరములు గడచిన పిదప మృతుడయ్యెనేని దహనముజేసి మూడుదినములు ఉదకమును బలినియ్యదగును. ఐదవ సంవత్సరము మొదలుకొని అస్థిసంచయనము నాల్గుదినములు శ్రాద్ధమును చేయదగునని కాత్యాయనుడుచెప్పె.

శ్లో॥ అష్టమాత్పరమేవాస్య దృషత్స్థాపనపూర్వకం।
ఉదకంపిండదానంచ కుర్యాత్ప్రేతస్యశాన్తయే ॥

తా॥ ఎనిమిదవ సంవత్సరమునకు పిమ్మట శిలాస్థాపనపూర్వకముగా ప్రేతశాన్తికొరకు పిండదానమును ఉదకదానమును చేయదగునని చెప్పబడె "దర్భస్తంభేతతఃపూర్వం సర్వకర్మసమాచరేత్" ఈయెనిమిదవ సంవత్సరమునకులోగడ పిండదానాదికము దర్భలయందు చేయదగుననిగూడ జెప్పబడె కాన మూడవసంవత్సరము మొదలుకొనిదర్భలయందుదకపిండదానము చేయదగునని చెప్పబడెను మరియు,

శ్లో॥ ఉదకంపిండదానంచ త్ర్యహంస్యాత్తుత్రివర్షతః।
దశాహాపిండదానంస్యా దష్టమాద్భాత్పరంస్మృతం॥
ప్రేతపిండంబహిర్దద్యా ద్దర్భమంత్రవివర్జితం॥

తా॥ మూడు సంవత్సరములపైన మృతినొందినవానికి మూడు దినములు ఉదకదానము పిండదానము చేయదగు. ఎనిమిదిసంవత్సరములపైనయగుచో పది దినములా పిండదానాదికము చేయదగును. ఆపిండదానము బాహ్యపదేశమున దర్భమంత్రవిరహితముగా జేయదగును. ఈ వచనము వికల్పముగా జెల్లదగునని యభిప్రాయము మరియు;

శ్లో॥ అష్టమాద్వత్సరాదర్వా గ్మృతయోర్బాలకన్యయోః।
పిండోదకంత్రిరాత్రేణ హ్యేకరాత్రేణసకృచ్ఛె ॥
త్రిపిండాన్వథమేదద్యా ద్ద్వితీయేచతురస్తథా।
త్రింస్తుదద్యాత్తృతీయేహ్ని బాలానాంపిండకల్పనా ॥
శిశోస్త్రివత్సరాదూర్ధ్వ ముదకంపంచసప్తతి ॥

తా॥ గర్భాష్టమవత్సరమునకు లోగడ మృతినొందిన బాలునకును కన్యకును మూడుదినములు పిండదానము ఉదకదాదము చేయదగును. సంకటమునందు ఒకదినముమాత్రము చాలును అందు మొదటిదినమున మూడుపిండములు, రెండవదినమున నాల్గుపిండములు, మూడవదినమున మూడుపిండములు నివ్వదగును. మూడువత్సరముల పిదప మృతినొందిన బాలునకు డెబ్బదియైదుపర్యాయములుదకదానము జేయదగునని జెప్పబడియెను మరియు,

శ్లో॥ త్రిరాత్రంపిండదశకం త్రిశద్దద్యాత్తిలోదకం ॥

తా॥ మూడుదినములయందును పదిపిండములు ముప్పదితిలోదకములు నివ్వదగునను వచనము దేశభేదమున చెల్లదనును. ఐదవసంవత్సరము మొదలుకొని యుపనయనమగువరకును అమంత్రకముగా సంచయనాంగములగు కర్మలచేయదగు. హోమముచేయదగదు. ప్రధానమగు సంచయనముమాత్రము సమంత్రకముగానే చేయదగును.

శ్లో॥ జలేనపయసాచైవ సంప్రోక్ష్యాస్థిన్యమంత్రికం।
తానికుంభేసమాపాప్యథ పయసాపూరయేద్ఘటం ॥
ఇదంతఇతిమంత్రేణ ఘటఃకుర్యాత్సురక్షితం ॥

తా॥ మూడవదినమున దహనపదేశమునకు క్రొత్తకుండ గొని పోయి అస్థికలనుసకముచేతను పాలచేతను అమంత్రకముగాప్రోక్షించి "ఇదంతే" అను మంత్రముచే నాయస్థికలను ఘటమునందుంచి పిమ్మట నాఘటమును పాలచే పూరించి యాఘటమును సురక్షితము జేయ దగును అనియాపస్తంబుడుపలెక్క.

శ్లో॥ తుషాగ్ని నాదహేత్ప్రేత మస్మాత్త్వమధిమంత్రతః।
కుర్యాత్సంచయనంత్వస్థ్నా మేకర్చాప్రతబంధనాత్ ॥

తా॥ ఉపనయనమగుటకులోగడ మృతినొందినప్రేతను "అస్మాత్త్వమధి" అనుమంత్రమున తుషాగ్నియందు దహనముజేసి "ఇదంతే" అను నొకమంత్రముచే నస్థిసంచయనము జేయవలయును. అని మరి యొక స్మృతియందు జెప్పబడెను. ఐదవసంవత్సరమునకు లోగడ మృతి నొందినవానికి సంచయనమున ప్రధానకర్మముగూడ అమంత్రకముగానే జేయదగును.

శ్లో॥ పంచమాద్వత్సరాదర్వా జ్జ్ఞాతయోర్బాలకన్యయోః।
అస్థిసంచయనంతూష్ణీం కుర్యాదిత్యాహగౌతమః। అని గౌతమ స్మృతియందు జెప్పబడెను

శ్లో॥ బాలాన్మృతాన్ద్వివర్షా ద్వ్యతీతాన్యజ్ఞోపవీతస్యవిధేః పురస్తాత్ । అమంత్రికం చౌలవిధింవిధాయ మంత్రేణ సంస్కారవిధింవిదధ్యాత్ ॥

తా॥ మూడవసంవత్సరము ప్రాప్తించినపిదప ఉపనయనమగు లోగా మృతినొందిన బాలురను అమంత్రకముగా చౌలకర్మమునుజేసి పిమ్మట సమంత్రముగ సంస్కరింపదగునని బోధాయనుడు చెప్పెను. అనగా చౌలకర్మముకాకపూర్వము సమంత్రముగ సంస్కరింపదగుటకు యోగ్యతలేదనిభావము. ఇట్టివారికి నాల్గవదినమున నేకోద్దిష్టముజేసి యైదవదినమున నారాయణబలిజేయదగు.

శ్లో॥ తథాబాలస్యకన్యాయా షండస్యపతితస్యచ ।
నారాయణబలిఃకార్యో హ్యన్యేషాంమోక్షకాంక్షిణాం ॥

తా॥ ఉపనయనమునకులోగడ మృతినొందికబాలునకును అవివాహితయగు కన్యకును, నపుంసకునకును, పాపాత్మునకును, ఇంకను ఇట్టి మోక్షము గోరుచున్న వారికి నారాయణబలి చేయదగునని వ్యాసుడుపలికెను.

శ్లో॥ మృతందద్యాత్త్రిరాత్రేణ త్రివర్షాదుదకంబలిం ॥

తా॥ మూడుసంవత్సరములు గడచినపిదప మృతినొందినవానికి ఉదకాంజలులనిచ్చి త్రిరాత్రమాశౌచము నవలంబించి పిమ్మట నారాయణబలి చేయదగునని గౌతముడుచెప్పె.

శ్లో॥ త్రివర్షాదుదకంపిండం చతుర్థాదుదకంబలిం॥

తా॥ మూడవసంవత్సరమునకు పిదప మృతినొందినవానికి ఉదకమును పిండమును నాల్గవసంవత్సరమునకు పిదప మృతినొందినవానికి ఉదకమును బలిని చేయదగునను బోధాయనునివచనము. బోధాయన సూత్రావలంబులకు మాత్రము చెల్లదగును. గర్భాష్టమ వత్సరము మొదలుకొని ఉపనీతునకును అనుపనీతునకును నవశ్రాద్ధములు షోడశ శ్రాద్ధములును చేయదగును.

శ్లో॥ అష్టమాద్వత్సరాదూర్ధ్వం నవశ్రాద్ధానికారయేత్ ।
అబ్దాదేవాష్టమాదూర్ధ్వం ఏకోద్దిష్టానిషోడశ॥
త్రివర్షాదుదకంపిండం శ్రాద్ధాన్తంపంచమాత్పరం ।
అష్టమాత్సకలంగ్రాహ్యం సపిండీకరణంవినా ॥
సప్తమాదాద్వాదశాదూర్ధ్వా గృహస్థబ్రహ్మచారిణోః ।
సపిండీకరణంకుర్యా న్నప్రాగితియమోబ్రవీత్ ॥

తా॥ ఎనిమిదవ సంవత్సరము ప్రాప్తించినపిదప మృతినొందిన వానికి షోడశశ్రాద్ధములు నవశ్రాద్ధములు చేయదగును. మూడువత్సరములు గడచినపిమ్మట మృతినొందినచో నుదకదానము పిండదానము మాత్రము చేయదగు. ఐదవసంవత్సరమునకు పిమ్మట శ్రాద్ధాన్తము చేయదగు. ఎనిమిదవ సంవత్సరమునకు పిమ్మట సపిండీకరణముదక్కమిగిలిన సమస్తకర్మమును జేయవచ్చును. గృహస్థునకుగాని బ్రహ్మ

చారికిగాని పండ్రెండవసంవత్సరమునకుపైన సపిండీకరణము జేయదగును అంతకులోగడ చేయదగదని యముడు చెప్పెను. ఇచట ఎనిమిదవ సంవత్సరమనగా గర్భాష్టమసంవత్సరమని గ్రహింపదగు. సాపిండ్యము నిషేధింపబడినవారికి నారాయణబలిచేయదగును గర్భాష్టమవత్సరము మొదలుకొని అనుపనీతుని మరణమున నవశ్రాద్ధములు షోడశశ్రాద్ధములును అమంత్రకముగ నామద్రవ్యముచేజేయదగును. ద్రావిడులకు గర్భాష్టమవత్సరమునకులోగడ బాలుడు మరణించినచో తలిదండ్రులకును సోదరులకును పదిదినములాశౌచము కాన దహన సంస్కారము జేసినవాడు మొదటి మూడుదినములయందే పిండోదక దానమును సమాప్తినొందించి పదునొకండవదినమున నేకోద్దిష్టముజేసి పండ్రెండవ దినమున నారాయణబలిని జేయదగును.

శ్లో॥ త్రిర్వాద్యుదకపిండం సర్వేషాంతర్పణంభవేత్ ।
త్రిరాత్రపిండదశకం త్రింశద్దద్యాత్తిలోదకం॥
ఆదిత్రిదినేకుర్యా ద్బాలానాంశుద్ధరీయసీ ॥

తా॥ మూడవసంవత్సరము మొదలుకొని ఉదకాంజలులు పిండప్రదానము జేయదగును. తర్పణమునందు జేయవలయు బాలుర కాకలి యెక్కుడుకాన మొదటిమూడుదినములయందు పదిపిండములు ముప్పతిలోదకములు నివ్వదగును మఱియు,

శ్లో॥ కన్యాబాలకుమారేభ్య స్త్ర్యహంపిండోదకక్రియాః ।
కుర్యాద్దశాహమాశౌచం వర్తతేనాత్రసంశయః ॥
కన్యాబాలకుమారాణా మష్టమాదిదినత్రయే ।
పిండోదకేచనిర్వర్త్య ద్వాదశేబలిమాచరేత్ ॥

తా॥ కన్యలకు, బాలురకు, కుమారులకు, మూడు దినములు పిండోదకక్రియలజేయదగు. ఆశౌచమునాత్రము పదిదినములుకలదు వీరలకెనిమిదవదినము మొదలుకొని మూడుదినములయందు పిండోదక క్రియలనిర్వర్తించి పండ్రెండవదినమున నారాయణబలి జేయదగునను నది వికల్పముగావర్తింపదగును. జ్ఞాతికర్తయగుచో వానికి త్రిరాత్రా

శౌచమేకాన ఆంధ్రులవలె నాచరింపదగును. శతకమునందాబ్ధ్రాతికి దశరాత్రాశౌచము చెప్పబడెను. స్మృతిముక్తాఫలమున నదిదూషింప బడెను కాన యాచారముననుసరించి యాచరింపదగును. సపిండుడు కానివాడు సంస్కరించినపక్షమున పిండోదకదానములేనిచో తత్క్షణ మునందేశుద్ధిగల్గు. సపిండుడుకానివాడు ఉపనీతునకు దహనసంస్కారము జేసినచో విషయభేదమునననుసరించి సద్యశ్శౌచము త్రిరాత్రాశౌచము మొదలగునవి చెప్పబడినవి కాన గ్రామమునకు వెలుపలనుండదగు ఈగ్రంథమాశౌచమునుమాత్రము వివేచించుటకు బయలువెడలినను బాలురయొక్క సంస్కారము మొదలగువానిని నిరూపించుట స్మృతుల యందును నిబంధములయందును అనుగగుటచే నివి ప్రసిద్ధములుగా నుండకపోవుటవలననని దెలియదగు. కన్యామరణమున విశేషమును జెప్పుచున్నాడు.

—♦ కన్యామరణాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ అనూఢాయామృతౌపిత్రో ర్భ్రాతృణాంచదినత్రయం।
దినమాదత్తజననా దితిధర్మవిదోవిదుః॥
జ్ఞాతీనాంస్నానమాచౌలా దావాగ్దానందినాభవేత్।
వాగ్దానేతుత్రిరాత్రంస్యా త్పితృభర్తృకులద్వయే॥
అనూఢాచేద్విజఃపశ్యే ద్దశాహంతన్మృతౌభవేత్॥

తా॥ అవివాహితయగు కన్య దత్తములురాకపూర్వము మృతి నొందినచో తలిదండ్రులకును సోదరులకును ఏకరాత్రాశౌచము త్రిరాత్రమని కొందరనిరి. దత్తములు వచ్చినపిదప వివాహమగువరకు త్రిరాత్రము జ్ఞాతులకు చౌలమునకు లేక మూడవ సంవత్సరమునకు లోగడ యగుచో స్నానమునశుద్ధి. అటుపిమ్మట వాగ్దానమగువరకు నేకరాత్రము వాగ్దానమైనపిమ్మట వివాహమగులోగానైనచో పితృకులమున కును భర్తృకులమునకును రెంటికిని త్రిరాత్రాశౌచము. వివాహమునకు పూర్వము రజస్వలయై మృతినొందినచో నందరికిని దశరాత్రాశౌచము.

సూ॥ ఏకేపత్రిత్తానాం ॥

తా॥ వాగ్దానము జేయబడిన కన్యలకుకుదకదానము జేయదగు నని కొందరు పలికిరి. అని గౌతముఁడు వికల్పముగా చెప్పుటవలన కన్యలవిషయమున ఉదకదానము వైకల్పికము.

శ్లో॥ పిత్రోరుపరమేస్త్రీణా మాశౌచంతుకథంభవేత్ ।
త్రిరాతేత్రిణవిశుద్ధిస్యా దిత్యాహభగవాన్యమః ॥

తా॥ అవివాహితలగు స్త్రీలు మృతినొందినచో తలిదండ్రులకు త్రిరాత్రముచే శుద్ధియని యముఁడుచెప్పెను.

శ్లో॥ పత్రిత్తాప్రత్తాసుయోషిత్సు సంస్కృతాసంస్కృతాసుచ।
మాతాపితోస్త్రిరాత్రంస్యా దితరేషాంయథావిధి ॥

తా॥ వాగ్దానము జేయబడిన కన్యగాని, చేయబడనికన్యగాని, వివాహమైనకన్యగాని, కానికన్యగాని తండ్రిగృహమునమృతినొందినచో తలిదండ్రులకు త్రిరాత్రాశౌచము అని కాణ్వాజనిపలికె. ఈత్రిరాత్రము దత్తములు వచ్చిన పిదపయని తెలియదగును. అంతకు పూర్వము "అజాతదన్తాసుపిత్రోరేకరాత్రం" దత్తములురాకపూర్వము కన్యమృతి నొందినచో తలిదండ్రులకేకరాత్రమని శంఖకాణ్వాజనులచే విశేష వచనము చెప్పబడుటవలన నేకరాత్రమేయగునని మాధవీయమునజెప్పబడె అది కమలాకరునిచేగూడ యామోదింపబడె. ఈవిషయము మరియొక గ్రంథమునందెచ్చటను దూషింపబడలేదు ఇక జ్ఞాతివిషయమున,

సూ॥ ఆచూడాయాంకన్యాయాంసద్యశ్శౌచం ॥

తా॥ చూడాకర్మకాని కన్య మృతినొందినచో సద్యశ్శౌచము అని యాపస్తంబుడు పలికె.

శ్లో॥ ఆజన్మనస్తుచౌలాన్తా కన్యాయత్రవిపద్యతే ।
సద్యశ్శౌచంభవేత్తత్ర సర్వవర్ణేషునిత్యకః ॥
తతోవాగ్దానపర్యన్తం యావదేకాహమేవహి।
తత స్తత్రప్రవృత్తాయాం త్రిరాత్రమితినిశ్చయః ॥

వాగ్దానేతుకృతేయత్ర తత్రహ్యుభయత స్త్రిక్రియాం ।
పితుర్వరస్యచతతో దత్తానాంభర్తురేవహి ॥
స్వజాత్యుక్తమశౌచంస్యా న్మృతకేజననేపిచ॥

తా॥ అన్నివర్ణములయందును కన్య జనించినది మొదలుకొని చౌలకర్మమగులోగా మృతినొందినచో జ్ఞాతులకు సద్యశ్శౌచము. చౌలకర్మమైనపిదప వాగ్దానమగువరకు నేకరాత్రము అటుపిమ్మట త్రిరాత్రాశౌచము ఈ వాగ్దానమైనపిదప మృతినొందినచో వరుని జ్ఞాతులకుగూడ త్రిరాత్రాశౌచము వివాహమైనపిదప భర్తయొక్క జ్ఞాతులకుమాత్రమే ఆయాజాతికి చెప్పబడిన పూర్ణాశౌచమని తెలియదగు. రెండుసంవత్సరములకులోగడ వివాహమైనపిదప మృతినొందిన స్త్రీకి విశేషముచెప్పబడె.

శ్లో॥ ఊనద్వివర్షకన్యాయాఃపాణిగ్రహణకర్మణి ।
ఖనిత్వానిక్షిపేద్యామం పశ్చాద్దాహోవిధీయతే ॥

తా॥ రెండుసంవత్సరములకు లోగడనే వివాహమై పిదపమృతినొందినస్త్రీని ఒకజాము పూడ్చిపెట్టియుంచి పిదప దహనము చేయదగును మరియు,

శ్లో॥ పితృవేశ్మనియూనారీ రజఃపశ్యత్యసంస్కృతా.
తస్యాంమృతాయాంనాశౌచం కదాచిదపిశామ్యతి॥

తా॥ అవివాహితయగుస్త్రీ తండ్రి యింటనుండి రజస్వలయైపిదప మృతినొందినచో నాయాశౌచము పదిదినములలోగాని వర్తింపదు అని శంఖుడుపలికెను. సంగ్రహము అనుపనీతునకు ఖననము, త్యాగము, దహనము అను మూడుసంస్కారములు అందు జనించినది మొదలుకొని పదిదినములలోగా మృతినొందినచో ఖననము మాత్రము చేయదగును. అటుపిమ్మట నారుమాసములకులోగడమృతినొందినచో ఖననము లేక దహనము చేయదగును. ఏడవమాసము మొదలుకొని రెండవసంవత్సరము పూర్తియగులోగానైనచో ఖననముగానిత్యాగము గాని దహనముగాని చేయదగును. మూడవసంవత్సరము మొదలుకొని

దహనము మాత్రము చేయదగును. ఐదవమాసమున దంతములువచ్చి నను ఏడవమాసమున దంతములు రాకపోయినను ఈమూడుసంస్కారములు వికల్పముగా చేయదగును. మొదటి సంవత్సరమునసే చౌల కర్మము జేయబడినచో చౌలమైనది మొదలు దహనసంస్కారమే జేయదగును. రెండువత్సరములపిదప చౌలము చేయబడకపోయినను దహన సంస్కారమే చేయదగును.

—♦ ఇక కన్యామరణమునందువిశేషము ♦—

రెండుసంవత్సరములలోగడ వివాహితయగు కన్య మృతినొంది నచో నొక యామమాత్రము భూగర్భమున స్థాపించి పిమ్మట దహనము జేయవలయు. రెండువత్సరముల లోగడ చౌలము జేయబడిన బాలునకుగాని బాలికకుగాని ముందుఖననమును జేసి పిమ్మట పెకలించి దహనము జేయదగు చౌలము జేయబడినవానికి రెండుసంవత్సరములకు లోగడ దహనము దేశాచారమునుసరించి చేయదగినది. దహనము జేసిన పక్షమున మూడవసంవత్సరమువరకు తలిదండ్రులు దర్భరహిత మగు భూమియందుదక దానము జేయదగు. సంస్కరించినవాడు దర్భర హితమగు భూమియందే పిండదానమును జేయవలయు. సంచయనము మంత్రకముగా జేయవలయు. మూడవ సంవత్సరము మొదలుకొని జ్ఞాతులుకూడ యుదక దానము చేయదగు. దర్భలకువికల్పము ఐదవ సంవత్సరము మొదలుకొని యేడవసంవత్సరమువరకు ప్రధానసంచయ నము సమంత్రకముగాను అస్థిప్రోక్షణాదులమంత్రికముగాను చేయ వలయు. హోమమమంత్రముగగూడ జేయదగదు నాల్గవదినమునసేకో దిష్టము. ఐదవదినమున నారాయణబలియు జేయవలయు. ఏడవసంవ త్సరము గర్భాష్టమముగాన నది మొదలుపనీతునకుగాని యనుపనీతు నకుగాని నవశ్రాద్ధములు షోడశశ్రాద్ధములు జేయదగు. అనుపనీతున కామశ్రాద్ధములమంత్రికముగ జేయదగునని కొందరనిరి. పండ్రెండు సంవత్సరములు గడచినపిదప మృతినొందినవానికి సపిండీకరణము ఆబ్ది కముగూడ జేయదగు. గృహస్థుడైనచో నెనిమిదవసంవత్సరమునకు పైన సపిండీకరణము ఆబ్దికము జేయదగును. స్త్రీలకు వివాహమునకు

లోగడ పిండదానమును ఉదకదానమును వైకల్పికములు అటుపిమ్మట భర్త సర్వమును జేయదగును. రెండుసంవత్సరములకుపైనను గర్భాష్టమ వత్సరములోగా బాలుడు మృతినొందినచో ఖనన త్యాగ దహనసంస్కారము లలో నేదియొనర్చినను భ్రాతృవిడులకుదక్క తలిదండ్రులకును సోదరుల కును త్రిరాత్రాశౌచము. జ్ఞాతులకు జనించినదిమొదలు పదిదినము లైనపిమ్మట నారుమాసములలోగా ఖననముజేయు పక్షమున స్నాన మాత్రము. అటుపిమ్మట రెండు సంవత్సరములు పూర్తియగువరకు ఏకరాత్రము. అటుపిమ్మట గర్భాష్టమవత్సరమునకు లోగడ త్రిరా త్రము. ఐదవ మాసమునసే దన్తములు వచ్చినచో నదిమొదలుకొని యేకరాత్రము. దన్తములు రాకపోయినను నేడవమాసము మొదిలు కొని యేకరాత్రము. మొదటి వత్సరమునసే చౌలము జేయబడినచో నదిమొదలుకొని త్రిరాత్రము. చౌలముజేయబడకపోయినను మూడవ వత్సరము మొదలుకొని త్రిరాత్రము. ఐదవసంవత్సరమున నుపనయన మైనచో నదిమొదలుకొని జ్ఞాతులందరకు దశరాత్రము. ఉపనయనము జేయబడకున్నను గర్భాష్టమవత్సరము మొదలుకొని దశరాత్రము. పుట్టినదిమొదలు పదిదినములు గడచినపిదప దన్తములువచ్చుటకు లేక

ఆఅవమాసమువచ్చుటకు లోగడ దహనముజేయుపక్షమున జ్ఞాతులకేక రాత్రము. అటుపిమ్మట త్రిరాత్రము. త్యాగముజేసినపక్షమున నేక త్రము. కన్యామరణమున జన్మదశాహమునకు పిమ్మట దన్తములు వచ్చుటకుగాని యూరవమాసమువచ్చుటకుగాని లోగడ ఖననముజేసిన పక్షమున తలిదండ్రులకును సోదరులకును ఏకరాత్రము. కొందరుత్రిరా త్రమనిరి. అటుపిమ్మట వివాహమగువరకు త్రిరాత్రము. ఐదవమాస మున దన్తములు వచ్చిన-చో నదిమొదలు త్రిరాత్రము. దన్తములు రాకపోయినను ఏడవమాసముమొదలుకొని త్రిరాత్రము. దహనము జేసెడి పక్షమున దన్తములురాకున్నను త్రిరాత్రము. ఇట్లె త్యాగము జేసినపక్షమునగూడత్రిరాత్రము. జ్ఞాతులకు జన్మదశాహమునకుపిమ్మట రెండుసంవత్సరములు పూర్తియగులోగా ఖననముజేసినపక్షమున స్నాన మాత్రము. అటుపిమ్మట వాగ్దానమగువరకుఏకరాత్రము. అటుపిమ్మట వివాహమగువరకు తండ్రియొక్కయు భర్తయొక్కయు కులములవారికి త్రిరాత్రము. దహనముగాని త్యాగముగాని జేయబడుపక్షమున పురు షునకువలె నాచరింపదగు. అనుపనీతుడు మృతినొందిన-చో సమానోద కులకు స్నానమాత్రము అతిక్రాన్తాశౌచము తండ్రి మొదలగువారికి గూడ లేదు స్నానముమాత్రము చేయదగు. క్షత్రియవైశ్యశూద్రులకు క్రమముగా ధనుస్సును, త్రాసును, వస్త్రద్వయమును గ్రహించుటకు లోగడ బ్రాహ్మణులకువలెనే యాశౌచము. అటుపిమ్మట వరుసగా ద్వాదశాహము పంచదశాహముమొదలగు సంపూర్ణాశౌచము. ధను ర్గ్రహణాదికము లేకున్నను క్షత్రియవైశ్యులకు గర్భాష్టమముమొదలు కొని పూర్ణాశౌచము. శూద్రునకు గర్భసప్తమవత్సరముమొదలుకొని యేపూర్ణాశౌచము. కొన్నిదేశములయందెనిమిదవ సంవత్సరమునకు పైనను మరికొన్నిదేశములయందు పండ్రెండవసంవత్సరమునకుపైనను మరికొన్నిదేశములయందు పదునారవసంవత్సరమునకుపైనను ఆచరింప బడుచుండు, క్షత్రియవైశ్యులకు బ్రాహ్మణులవలెనేయగు. ద్రావిడులకు జన్మదశాహమధ్యమున. బాలుడు మృతినొందిన-చో తలిదండ్రులకును సోదరులకును దశరాత్రము. భిన్నోదరభ్రాతలకు దన్తజననమైన పిదప దశరాత్రము శేషముసమాసము.

—♦ ఉపనీతమృతాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ ఉపనీతమృతౌపూర్ణం సర్వేషాంమృతకంభవేత్ ।
ఏకోదకానాంత్రిదినం సగోత్రాణాన్తుమజ్జనం॥

తా॥ ఇచట యుపనీతశబ్దము వివాహితలగు స్త్రీలకుగూడ నుపలక్షణము.

శ్లో॥ స్త్రీణాముపనయస్థానే వివాహఃపరికీర్తితః ॥

తా॥ స్త్రీలకుపనయనస్థానమున వివాహము జెప్పబడెను కాన. ఉపనీతుడగు పురుషుడుగాని వివాహితయగుస్త్రీగాని మృతినొందినచో జ్ఞాతులందరకు పూర్ణాశౌచము ఏకోదకులకు త్రిరాత్రమాశౌచము. సగోత్రులకు స్నానమాత్రము.

శ్లో॥ దశాహంశావమాశౌచం సపిండేషువిధీయతే॥

తా॥ ఉపనీతుడు మృతినొందినచో సపిండులకు దశరాత్రము శావాశౌచమని మనువుచెప్పెను.

శ్లో॥ దశాహంశావమాశౌచం సపిండేషువిపశ్చితః ॥

తా॥ ఉపనీతజ్ఞాతిమరణమున సపిండులకు పదిదినములు శావాశౌచమని కూర్మపురాణవచనము.

శ్లో॥ దశాహేససపిండాస్తు శుద్ధ్యన్తిప్రేతసూతకే ।
త్రిరాత్రేణసకుల్యాస్తు స్నాత్వాశుద్ధ్యన్తిగోత్రజాః॥

తా॥ ప్రేతాశౌచమున సపిండులు పదిదినములచేతను సమానోదకులు మూడుదినములచేతను సగోత్రులు స్నానమాత్రమునను శుద్ధులగుదురని బృహస్పతిచెప్పెను

శ్లో॥ సమానోదకానాంత్ర్యహో గోత్రిజానామహఃస్మృతం ॥

తా॥ సమానోదకులకు త్రిరాత్రము. సగోత్రులకేకదినమును, ఆశౌచమనువచనము జన్మనామములయొక్క స్మృతిగల సగోత్రుల విషయమని తెలియదగును. సమానోదకులకు ఉపనీతునిమరణమునందే త్రిరాత్రము అనుపనీతునిమరణమున స్నానమాత్రము.

శ్లో॥ బాలేదేశా న్తరస్థేచ పృథక్పిండేచసంస్థితే।
సవాసాజలమాప్లుత్య సద్యఏవవిశుద్ధ్యతి ॥

తా॥ బాలుడు, దేశా న్తరగతుడు, సపిండుడుకానివాడు వీరు మృతినొందినపుడు సచేలస్నానముజేసి తత్కాలమున శుద్ధుడగును అని మనువచనము.

సూ॥ బాలదేశా న్తరితప్రవ్రజితా సపిండానాంసద్యశ్శౌచం ॥

తా॥ బాలుడు, దేశా న్తరగతుడు, సన్యసించినవాడు సపిండుడు కానివాడు వీరు మృతినొందినచో సద్యశ్శౌచమని గౌతమవచనము ఇచట అసపిండుడనగా సమానోదకుడు. స్మృతిసారసర్వస్వకారుడు మొదలగువారీవచనము అనుపనీతుడగు సమానోదకునివిషయమనిరి మితాక్షరియందుగూడ "త్ర్యహాత్తూదకదాయినః" అను మనువచనము చేత సమానోదకులకు త్రిరాత్రాశౌచముజెప్పి ఇది యుపనీతునివిషయ మనియు అంతకుపూర్వము స్నానమాత్రమనియు జెప్పబడెను మరియు "పక్షిణీమసపిండయోనిసంబంధః" అను గౌతమవచనమునకువ్యాఖ్యా నము జేయుటలో సమానోదకులకు జెప్పబడిన పక్షిణ్యాశౌచము ఉప నీతుడు పరోక్షమున మృతినొందినవిషయమున వర్తించునని స్మృతిసార సర్వస్వకారునిచే జెప్పబడెను.

—♦ అసపిండాశౌచము. —

శ్లో॥ బహుప్రకారమాశౌచ మసపిండమృతౌభవేత్ ॥

తా॥ మేనమామమొదలగు అసపిండులు మృతినొందినపుడనేక తీరులుగా నాచౌచము చెప్పదగు.

శ్లో॥ త్ర్యహంమాతామహాచార్య శ్రోత్రియేష్వశుచిర్భవేత్ ॥

తా॥ మాతామహుడు, ఆచార్యుడు, శ్రోత్రియుడు వీరు మృతి నొందినచో మూడుదినములాశౌచము.

శ్లో॥ ఉపనీయతుయశ్శిష్యం వేదమధ్యాపయేద్ద్విజః ।
సకల్పంసరహస్యంచ తమాచార్యంప్రచక్షతే ॥

తా॥ ఏ బ్రాహ్మణుడు శిష్యునకుపనయనముజేసి కల్పశాస్త్ర ముతో రహస్యములతోగూడ వేదమునంతను జెప్పునో ఆ బ్రాహ్మణు డాచార్యుడనబడును.

సూ॥ ఏకాంఖామధీత్యశ్రోత్రియోభవతి ॥

తా॥ ఒకశాఖను పూర్తిగా నధ్యయనముజేసినచో శ్రోత్రియు డనబడును అని బోధాయనుడుచెప్పెను. మరియు "శ్రోత్రియేచోపసం పన్నే" మైత్రిచేతగాని, తనగృహమున నివసించుటచేతగాని, ద్రవ్యము నిచ్చుటచేతగాని యుపకరింపబడిన శ్రోత్రియుడు మృతినొందినపుడు త్రిరాత్రాశౌచమని గౌతముడుపలికెను. దాహిత్రునకును శిష్యునకును త్రిరాత్రవిధానము ఇతరునిచే దహనముజేయబడినపుడని తెలియదగు స్వయముగా దహనముజేసినపక్షమున దశరాత్రమని తెలియదగు. అట్లు ముందు చెప్పగలము.

సూ॥ ఆచార్యతత్పుత్రస్త్రీయాజ్యశిష్యేష్వేవం ॥

తా॥ ఆచార్యుడు, వానిపుత్రుడు, వానిభార్య, యాజ్యుడు అనగా తనవలన నార్త్విజ్యముగొనువాడు శిష్యుడు వీరు మృతినొందిన పుడు త్రిరాత్రాశౌచమని గౌతమవచనము.

సూ॥ మాతామహ మాతుల మాతామహీమాతులానీనాం త్రిరాత్రేణశ్వశురస్యచ॥

తా॥ మాతామహుడు మేనమామ వీరిభార్యలు మామ వీరు మృతినొందినపుడు త్రిరాత్రాశౌచమని యంగిరసుడుపలెక్క.

శ్లో॥ మాతృష్వసామాతులయోః శ్వశ్రూశ్వశురయోర్గురౌ।
మృతేచర్త్విజియాజ్యేచ త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ పినతల్లి పెదతల్లులు మేనమామ అత్త మామ ఋత్విక్కు యాజ్యుడు వీరుమృతినొందినపుడు త్రిరాత్రాశౌచము. ఇచ్చట కులక్ర మముగా వచ్చుచున్న ఋత్విగ్యాజ్యులనే గహింపదగును. అట్లు కాని వారికి పక్షిణ్యాశౌచము ముందు చెప్పబడును మరియు,

శ్లో॥ ఆశౌచంతుత్రిరాత్రంస్యా చ్ఛ్రోత్రియశ్వశురయోర్మృతౌ ।
జీవంత్యామేవభార్యాయాం మృతాయాందివసాచ్ఛుచిః ॥
తత్సన్తతౌస్థితాయాన్తు త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ భార్యజీవించియున్నను ఆమెసంబంధమగుసంతతియున్నను అత్తమామలు మృతినొందినపుడు త్రిరాత్రాశౌచము అట్లుకానిపక్షమున నొకదినమునకే శుద్ధియని వ్యాసవచనము మరియు,

శ్లో॥ పురేహితేమృతేరాజ్ఞి స్త్రిదినాచ్ఛుద్ధిరిష్యతే।
పురోహితోమృతేరాజ్ఞి త్రిసనాదేవశుద్ధ్యతి ॥

తా॥ పురోహితుడు మృతినొందినచో రాజునకును, రాజుమృతినొందినచో పురోహితునకును, త్రిరాత్రాశౌచమని గాలవుడు చెప్పెను. ఇచట రాజశబ్దము వైశ్యునకుగూడ ఉపలక్షకము మఱియు,

శ్లో॥ పిత్రోరుపరమేస్త్రీణాం ఊఢానాన్తుకథంభవేత్ ।
త్రిరాత్రేణవిశుద్ధిస్స్యా దిత్యాహభగవాన్యమః॥

తా॥ వివాహితలగు స్త్రీలకు తలిదండ్రులు మృతినొందినచో త్రిరాత్రాశౌచమని యముడు చెప్పెనని వృద్ధమనువచనము మరియు,

శ్లో॥ సంస్థితేపత్నికార్యా దౌహిత్రేభగినీసుతే ।
సంస్కృతేతుత్రిరాత్రంస్యా దితిధర్మ్యవ్యవస్థితః॥

తా॥ దౌహిత్రుడు మేనల్లుడు వీరు ఉపనీతులైమృతినొందినచో త్రిరాత్రాశౌచము. అట్లుకానిచో పత్నియని ఆవృద్ధమనువే చెప్పెను. అనుపనీతులగు అసపిండులకు సద్యశ్శౌచము ముందు చెప్పబడును ఐనను ఈవిశేషవిధిననుసరించి అనుపనీతులగు దౌహిత్రుడు మేనల్లుడు వీరివిషయమునమాత్రము పత్న్యాశౌచము చెల్లదగును.

సూ॥ శిష్యసతీర్థ్యస బ్రహ్మచారిషు త్రిరాత్రమహోరాత్రమేక రాత్రం॥

తా॥ శిష్యుడు, తీర్థ్యుడు, సబ్రహ్మచారి వీరి మరణములయందు వరుసగా త్రిరాత్రము, అహోరాత్రము, ఏకరాత్రము, ఆశౌచము. తనవద్ద విద్యజదివినవాడు శిష్యుడు. తనగురువువద్ద తాను జదివినకాల

మనంసుకాక మరియొకకాలమున విద్యజదివినవాడు సతీర్థ్యుడు. ఒక యాచార్యునివలన ఉపనీతులుగాని ఏకకాలమున వేదాభ్యాసముజేసిన వారుగాని సబ్రహ్మచారులు.

శ్లో॥ పరపూర్వాసుభార్యాసు పుత్రేషుకృతకేషుచ ।
మాతామహేత్రిరాత్రంస్యా దేకాహస్తుసపిండతః ॥

తా॥ మరువివాహమూడినస్త్రీ మృతినొందినచో పూర్వాపర భర్తలకును దత్తపుత్రుడు మృతినొందినచో పూర్వాపరపితరులకును. మాతామహుడుమృతినొందినచో దౌహిత్రునకును త్రిరాత్రాశౌచము వారివారిసపిండులకేకరాత్రము. అనిహారీతుడు చెప్పెను ఈవచనమునందు "పూర్వాపరపిత్రోః" అని యధ్యాహారమునున్నా "సపిండతః" అనుపదమున కనువృత్తినిన్నియంగీకరించి దత్తునకు పూర్వాపరపితరులు మృతినొందినచో త్రిరాత్రము వారిసపిండులు మృతినొందినచో నేక రాత్రమును ఆశౌచమని స్మృతిసారసర్వస్వకారుడు వ్యాఖ్యానము జేసెను. అదియూరసపుత్రునిచే దహనాదికము జేయబడినపక్షమునని తెలియదగును దత్తుని స్వీకరించినపిదప యూరసుడు జనించుటగూడ కలదని యిట్లు చెప్పబడె. దత్తుడు స్వయముగా సంస్కరించినచో యూరసునితో సమానుజేయగుగాన దశరాత్రాశౌచము అదియెట్లన.

శ్లో॥ దశాహమధ్యేయదిదర్శ ఆపతేద్దద్యుర్దశాహంతిలవారిపిండాన్
పుత్రేసుతోదత్తకఔరసశ్చ శేషాస్సుతాస్తత్సమాపయేయుః॥

తా॥ మృతినొందిన పదిదినములలోపల దర్శ వచ్చిన (చన్దద్వ్యదోషమున్నను) దౌహిత్రుడు దత్తుడు ఔరసుడు వీరు పదిదినములు తిలోదకములు పిండములు నివ్వదగు. క్షేత్రజులు మొదలగువారు ఆయమవదినాడే కర్మశేషమును సమాప్తినొందింపదగును. ఈవచనమున దత్తుడు ఔరసునితోసాటిగ పరిగణింపబడె. ఇట్టి దత్తపుత్రుడు మృతినొందినచో స్వీకరించిన తండ్రికిగూడదశరాత్రాశౌచము. దత్తుని మరణమున పూర్వాపరసపిండులకేకరాత్రాశౌచవిధి ఉపనీతునివిషయమని తెలియుదగును. అనుపనీతుడైనచో స్నానమాత్రము.

శ్లో॥ పరాశ్రితేషుదారేషు పరనారీసుతేషుచ ।
గోత్రిణస్నానశుద్ధాస్స్యుః త్రిరాత్రేణైవతత్పితా ॥

తా॥ మరియొకని నాశ్రయించిన భార్యయు దత్తపుత్రిడును మృతినొందినచో కర్మముగా భర్తకును తండ్రికిని త్రిరాత్రాశౌచము. వారిసపిండులు స్నానమున శుద్ధులగుదురు అని ప్రజాపతివచనము. ఈ వచనమనుపనీతుని విషయమని స్మృతిసారసర్వస్వకారుడుపలికె. పరోక్షమున మృతుడైన యుపనీతుని విషయమని గ్రన్థాన్తరమున జెప్పబడెను. ఈవ్యవస్థలు రెండును న్యాయసిద్ధములుగానుండె గాన అనుపనీతుడగు దత్తునిమరణమునందును ఉపనీతుడగు దత్తునిపరోక్షమరణమునందును పూర్వాపరసపిండులకు స్నానమాత్రము. దత్తుడుపరోక్షమున మృతినొందినచో పూర్వాపరపితరులకేకరాత్రాశౌచమనునది. ముందు చెప్పబడును వ్యభిచారిణి మృతినొందినచో వెనుకటిభర్తకుత్రిరాత్రము.

శ్లో॥ అసారసేషుపుత్రేషు భార్యాస్వన్యగతాసుచ ।
పరపూర్వాసుచస్వాసు త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యతే॥

తా॥ ఔరసులుకాని పుత్రులు వ్యభిచారిణులగు భార్యలు పూర్వమొకనిని వివాహమాడి పిమ్మట తనవద్దచేరిన ఉంపుడుకత్తెలు వీరుమృతినొందినచో త్రిరాత్రాశౌచము అని శంఖుడుచెప్పెను. ఈస్వైరిణి (వ్యభిచారిణి) మొదలగువారు ప్రసవించినపుడు త్రిరాత్రజాతాశౌచముకలదు.

శ్లో॥ అసారసేషుపుత్రేషు జాతేషుచమృతేషుచ ।
పరపూర్వాసుభార్యాసు ప్రసూతాసుమృతాసుచ ॥

తా॥ క్షేత్రజులు పౌనర్భవులు మొదలగు పుత్రులు జనించినను మృతినొందినను వ్యభిచారిణులు ప్రసవించినను మృతినొందినను త్రిరాత్రాశౌచమని విష్ణువచనము ఇచ్చట వ్యభిచారమనగా అనులోమవ్యభిచారమని తెలియదగు. ప్రతిలోమ వ్యభిచారమున ఆశౌచమేలేదు. అని నిబంధకారులు చెప్పిరి. ఒకతల్లియందు ఇరువుర తండ్రుల వలన జనించిన సోదరులపురకు పరస్పరము త్రిరాత్రాశౌచము.

శ్లో॥ మాతైకయాద్విపితృకౌ భ్రాతరావన్యగోచరౌ।
ఏకాహంసూతకంతత్రి త్రిరాత్రంమృతకేతయోః॥

తా॥ ఒకతల్లియందిరువురు తండ్రులచే జనించిన సోదరులకు జాతాశౌచమేకరాత్రిము మృతాశౌచము త్రిరాత్రము అని మరీచిచే జెప్పబడెను మరియు.

శ్లో॥ గృహేయస్యమృతఃకశ్చి దసపిండఃకథంచన।
తత్రాశౌచంతువిజ్ఞేయం త్రిరాత్రంనాత్రసంశయః ॥

తా॥ తనకుసపిండుడుకానివాడు తనగృహమునమృతినొందినచో త్రిరాత్రాశౌచమునవలంబింపవలయునని యంగిరసుడుపలికె ఈయస పిండుడు శ్రోత్రియుడైనచోనని తెలియదగును. "శ్రోత్రియేచోపసం పన్నే" అని యుదహరింపబడువచనమువలన శ్రోత్రియుడుకానిచో నేక రాత్రమేయగు. ఈయభిప్రాయముచేతనే విష్ణువుగూడ,

సూ॥ అసపిండేషుస్వవేశ్మనిమృతేష్వేకరాత్రిః ॥

తా॥ తనసపిండులుకానివారు తనగృహమున మృతినొందినచో నేకరాత్రాశౌచమనిపల్కె ఇచట సపిండుడుకానివాడనగా సమానోద కుడని యర్థముజెప్పినచో సమానోదకుడు తనగృహముకంటె యితర ప్రదేశమున మృతినొందినను త్రిరాత్రాశౌచమావశ్యకమగుటచే నా యర్థమసమంజసమగుగాన తనతో బంధుత్వము లేని యొకానొకడని యర్థము వర్ణింపదగును మరియు.

శ్లో॥ దత్తానారీపితుర్గేహే ప్రసూయేతమియేతవా ।
తద్బంధువర్గస్త్వేకేన శుద్ధ్యేజ్జనకస్త్రిభిః॥

తా॥ వివాహితయగుస్త్రీ తండ్రిగృహమున మృతినొందినను, ప్రసవించినను తండ్రి మూడుదినములచేతను వానిజ్ఞాతివర్గ మొకదినము చేతను శుద్ధినొందు. ఇచట జనకశబ్దము సోదరులకుగూడ నుపలక్షణ మని చంద్రికయందు జెప్పబడె కొందరు బంధువర్గము అను పదముచేత భ్రాతృవర్గము చెప్పబడునని యు జనకశబ్దము తల్లికిమాత్రముపలక్షణ మనియు వ్యాఖ్యానముజేసిరి. ఆది ద్రావిడవిషయము. ద్రావిడులు

గూడ పక్షిణ్యాశౌచము నాచరింతురు. ఇది తండ్రిగృహమున ప్రసవ మైనచోనని తెలియదగు. మరియొకగృహమందైనచో తలిదండ్రులకా శౌచము లేదని చంద్రికయందు జెప్పబడె మరియొక స్మృతియందు కన్యాప్రసవముల పక్షిణ్యాశౌచము చెప్పబడినది తండ్రి మొదలగు వారు విభక్తులై వేరువేరుగృహములనివసించుచున్నచో నపుడు తండ్రి గృహమున ప్రసవించినచో తండ్రికిమాత్రము త్రిరాత్రము సోదరుని యింట ప్రసవించినచో సోదరునకుమాత్రము త్రిరాత్రము. జ్ఞాతియింట మృతినొందినచో వానికి ఏకరాత్రిమాత్రమేగాని త్రిరాత్రముకానేరదు. "గృహేయస్యామృతఃకశ్చిత్" అను యంగిరసుని వచనమున విధింపబడిన ఉపసంపన్నాశౌచము పురుషుని విషయమును అందును శ్రోత్రియుని విషయమునమాత్రము చెల్లదగును.

శ్లో॥ శ్రోత్రియేచోపసంపన్నే త్రిరాత్రమశుచిర్భవేత్ ।
అశ్రోత్రియేత్వహఃకృత్స్న మనూచానేతథావిధ ॥

తా॥ తనగృహమున తనబంధువుడుగాని శ్రోత్రియుడు మృతి నొందినచో త్రిరాత్రాశౌచము అశ్రోత్రియుడు మృతినొందినచో నొకదినమును అనూచానుడు మృతినొందినను అట్లె యాశౌచమని మనువు శ్రోత్రియాశ్రోత్రియశబ్దములనుదహరించుచు వేరువేరుగా విధించియుండెను. "నస్త్రీమృతావిదంకించిత్" అని స్త్రీమరణమున ఉపసంపన్నాశౌచమేమాత్రమును లేదనిచెప్పియుండె మరియు,

శ్లో॥ పితృగేహాదతోన్యత్ర యదికన్యాప్రమీయతే ।
తత్రస్యాత్పక్షిణీపిత్రో పిత్రోర్నాన్యేషామితినిశ్చయః ॥
పుత్రీగేహేమృతవాన్యత్ర పితరౌప్రమృతౌయది।
దశాహాభ్యన్తరేపుత్ర్యా స్త్రిరాత్రంశావసూతకం॥
స్వసుర్గేహేమృతోభ్రాతా భ్రాతుర్వాధగృహేస్వసా।
ఆశౌచంత్రిదినంతత్ర పక్షిణ్యేవపరత్రతు ॥
భగినీసూతకంచైవ భ్రాతుశ్చైవాధసూతకం।
నైవస్యాద్భ్రాతృపత్న్యాస్తు తథాచభగినీపతేః ॥

తస్యైవయస్యయుక్తోక్త మాశౌచంచాన్యగోత్రిణాం ।
భవేన్నైవాధతత్పత్న్యా ఇత్యేవంమునయోవిదుః ॥

తా॥ కన్య తండ్రి గృహమునందుగాక మరియొక-చోట మృతి నొందిన-చో తలిదండ్రులకు పక్షిణ్యాశౌచము. జ్ఞాతులకేమియు లేదు. తలిదండ్రులు కొమరిత గృహమునందుగాని మరియొక పరిదేశమునగాని మృతినొందిన-చో పుత్రికకు పదిదినములలోపల నెప్పుడువినినను అది మొదలు త్రిరాత్రాశౌచము. సోదరునియింట సోదరియు, సోదరియింట సోదరుడుగాని మృతినొందిన-చో నాసోదరీసోదరులకు పరస్పరము త్రిరాత్రాశౌచము అట్లుగాక మరియొక-చోట మృతినొందిన-చో పక్షిణీమాత్రమేయగు. ఈసోదరీసోదరులకు పరస్పరముచెప్పబడిన యాశౌచము వారికిమాత్రమేచెల్లదగుగాని సోదరుని భార్యకును, సోదరి భర్తకును చెల్లదు. ఇట్లే అన్యగోత్రికులవలన గలిగెడి యాశౌచమెవనికి చెప్పబడెనో వానికిమాత్రమేచెల్లునుగాని వానిభార్య మొదలగువారికి లేదని మునులుచెప్పిరి మరియు,

శ్లో॥ యావద్భర్తురఘంతావ త్తత్పత్నీనాంతధైవచ ॥

తా॥ భర్తకెన్నిదినములాశౌచమో వానిభార్యకును అన్నిదిన ములాశౌచము అను లిఖితునివచనము ద్రావిడవిషయము. ఇచ్చట భగినీపతికాశౌచములేదని పరిపాదించువచనము గృహాన్తర మరణ విషయమని తెలియదగు భగినీగృహమునసే మృతినొందిన-చో భగినీ పతికి ఉపసంపన్నాశౌచము త్రిరాత్రమావశ్యకమగు. పుత్రికమరణిం చినపుడు తలిదండ్రులకు పక్షిణ్యాశౌచవిధి గ్రామాన్తరవిషయమని స్మృత్యర్థసారమున ప్రతిపాదింపబడెను కాన స్వగ్రామమునగాని స్వగృ హమునగాని పుత్రిక మృతినొందిన చో తండ్రి గ్రామాంతరమునసంను న్నను వానికి పక్షిణ్యాశౌచమేయగు. మరియు తనగృహమునసేయొకా నొకడు మృతినొందినను వానితో తనకు బంధుత్వము లేకపోయినను దంపతులకిరువురకును త్రిరాత్రాశౌచము. ఈయుపసంపన్నాశౌచము భర్తకేగాని భార్యకులేదనదగదు. ఉపసంపన్నాశౌచము గృహస్థా ములకందరకును వర్తించు "విభాషాసపూర్వస్య" అను సూత్రమున

గృహపతిశబ్దము పత్నియందు రూపభేదముననుదహరింపబడుటచే పత్ని గూడ గృహస్వామికాదగును యల్లాజీయమునందు పైతృమేధికసం స్కార ప్రకరణమునందు పత్నిగూడ గృహస్వామిత్వముగలదగుటచే భర్తకువలెనే యాచరింపదగునని యనేకతావులపతిపాదింపడెను. ఈ కారణమువలన పుత్రులకుగూడ గృహస్వామిత్వము నాశంకింపజనదు. ఎచ్చటను పుత్రులు గృహస్వాములైనటుల వ్యవహారము కనబడదు ఇక పక్షిణ్యాశౌచవిధి.

సూ॥ పక్షిణీమసపిండయోనిసంబంధేసహాధ్యాయినిచ ॥

తా॥ సపిండ వ్యతిరిక్తులగు యోనిసంబంధులుగను, సహాధ్యా యియు, మృతులైనపుడు పక్షిణ్యాశౌచమని గౌతమవచనము. పినతం డ్రిమొదలగు యోనిసంబంధుల విడదీయుటకై "అసపిండ" అనువిశేష ణము ఇట్టి సపిండులుగాని యోనిసంబంధులు మేనమామ పినతల్లి పెద తల్లులకొమరులును అని చంద్రికాదులయందు వ్యాఖ్యానము జేయ బడెను. మాధవీయమునందు అసపిండుడు యోనిసంబంధుడు అని ద్వన్ద్వసమాసమునవలంబించి అసపిండుడనగా బంధుత్వములేని యొకా నొకడని వ్యాఖ్యానముజేయబడెను. ఇందు చంద్రికావ్యాఖ్యానమే సమంజసము మాధవీయవ్యాఖ్యానమునకు "శ్రోత్రియేచోపసంపన్నే త్రిరాత్రం అను మనువు మొదలగువారి వచనములకు విరోధము. యోనిసంబంధులనగా కూటస్థమగు ఒక మిథునమువలన పుట్టినవారు పినతల్లి పెదతల్లులు మేనమామలుగూడ నట్టివారేయగుదురు. వీరికి త్రిరాత్రము విధింపబడియుండుటచే పక్షిణియెట్లగును అనిన-చో యోని సంబంధులకెచ్చట విశేషవిధులవలన నధికాశౌచము చెప్పబడదో అచటనే పక్షిణ్యాశౌచమువర్తించు. "యోనిసంబంధబాన్ధవేషుత్రిపూ రుషం" యోనిసంబంధముగల బందుగులవిషయమైన యాశౌచము మూడుపురుషాన్తరములవరకుమాత్రము చెల్లదగును అని వ్యాసవచ నము ఇచ్చి చన్ద్రికాదులయందుగూడ జెప్పబడె కాన కూటస్థునిమొదలు కొని పరిగణింపగా మువ్వురకుమాత్రమే యీయాశౌచము. బాన్ధవుల స్వరూపము మరియొక స్మృతియందు జెప్పబడెను.

శ్లో॥ ఆత్మపితృష్వసుఃపుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః ।
ఆత్మమాతులపుత్రాశ్చ విజ్ఞేయాఆత్మబాన్ధవాః ॥
పితుఃపితృష్వసుఃపుత్రాః పితుర్మాతృష్వసుస్సుతాః ।
పితుర్మాతులపుత్రాశ్చ విజ్ఞేయాఃపిత్రబాన్ధవాః ॥
మాతుఃపితృష్వసుఃపుత్రా మాతుర్మాతృష్వసుస్సుతాః।
మాతుర్మాతులపుత్రాశ్చ విజ్ఞేయామాతృబాన్ధవాః ॥

తా॥ తనమేనత్తకొమరులు తన పినతల్లి పెదతల్లుల కొమరులు తనమేనమామ కొమరులును తనబంధువులు తండ్రిమేనత్తకొమరులు తండ్రి పినతల్లి పెదతల్లుల కొమరులు తండ్రిమేనమామ కొమరులును పితృబాంధవ్యలు. తల్లిమేనత్తకొమరులు తల్లిపినతల్లి పెదతల్లులకొమరులు తల్లిమేనమామ కొమరులును మాతృబాంధవులనబడుదురు. ఇచట పినతల్లి పెదతల్లులు మొదలగువారుగూడ బంధువులేనని తెలియదగును. సహోధ్యాయికి పక్షిణ్యాశౌచవిధి. వత్సరమొండుసంవత్సరములు తనతోగూడ జదివినవానివిషయమనికాని తనతోగూడ వేదమునంతను జదివినవాని విషయమనిగాని తెలియదగును తనతోగూడి అల్పకాల ముచదివినవానివిషయమునను వేదము కొంతభాగముమాత్రము చది వినవానివిషయమునను ఏకరాత్రాశౌచము ముందుచెప్పబడును అట్లే చంద్రికాదులయందు చెప్పబడె.

శ్లో॥ శ్వశురయోర్భగిన్యాంచ మాతులాన్యాంచమాతులే ।
పితృష్వసరితద్వచ్చ పక్షిణీంక్షపయేన్నిశాం ॥
మాతులేశ్వశురేమిత్రే గురౌగుర్వంగనాసుచ ।
ఆశౌచంపక్షిణీంరాత్రిం మృతామాతామహీయది ॥

తా॥ అత్తమామలు ,సోదరి, మేనమామ, వానిభార్య, మేనత్త, మామయగుమేనమామ మిత్రుడుగురువు, గురుభార్య, మాతామహీ వీరిమృతియందు పక్షిణ్యాశౌచమని వృద్ధమనువచనము. మామమొద లగువారికి పక్షిణ్యాశౌచవిధి యసన్నిధానవిషయము. మేనమామను రెండవ పర్యాయము గ్రహించుట. అతడేమామయైనను పక్షిణ్యా

శౌచమేగాని యంతకుమిగిలిన యాశౌచములేదని సూచించుటకని చంద్రికాదులయంను వ్యాఖ్యానముజేయబడె.

శ్లో॥ నిషేకాదీనికర్మాణి యఃకరోతియథావిధి।
సంభావయతిచాన్నేన సవిప్రోగురురుచ్యతే ॥
అల్పంవాబహువాయస్య శృతస్యోపకరోతియః ।
తమపీహగురుంవిద్యా చ్ఛ్రుతోపక్రియయాతయా ॥

తా॥ నిషేకము మొదలగు కర్మలను యథావిధిగజేసి అన్నముచే పోషించిన బ్రాహ్మణు గురువనబడు ఎవనికి ఎవడు శాస్త్రము విషయమై కొంచముగాగాని విస్తారముగాగాని యుపకరించునో వానికి వాడాశ్రుతమువిషయమై యొనర్చిన సహాయముచేతనే గురువనబడును. అను మనువచనము జెప్పబడిన లక్షణముగలవాడు గురువనబడును. మరియు,

శ్లో॥ మాతృబంధ్వాగురామిత్రే మండలాధిపతౌతథా ॥

తా॥ అను జాబాలివచనమున మాతృబంధువులకును గురుపుత్రకును ఏకరాత్రవిధానమ సన్నిధానవిషయము. మండలాధిపతి మరణమున నేకరాత్రవిధానము మహామండలాధిపతివిషయము అల్పమండలాధిపతివిషయమున సజ్యోతిరాశౌచము ముందుచెప్పబడును.

శ్లో॥ అహ స్త్వదత్తకన్యాసు బాలేషుచవిశోధనం ।
గుర్వంతేవాస్యనూచాన మాతులశ్రోత్రియేషుచ ॥
అనౌరసేషుపుత్రేషు భార్యాస్వన్యగతాసుచ ॥

తా॥ వివాహముగాని కన్య, బాలుడు, గురువు, శిష్యుడు, తన వద్దవేదాంగమగు శాస్త్రము నభ్యసించినవాడు, మేనమామ, శ్రోత్రియుడు, ఔరసుడుగాని పుత్రుడు, వ్యభిచారిణియగు భార్య వీరివిషయమున నొకదినముమాత్రమాశౌచమని యాజ్ఞవల్క్యమహర్షి చెప్పెను. ఇచ్చట శ్రోత్రియపదము తనకుసబ్రహ్మచారియై తనగ్రామమునన్నశ్రోత్రియునివిషయమని తెలియదగును.

సూ॥ ఏకాహంసబ్రహ్మచారిణి సమానగ్రామిణిశ్రోత్రియే ॥

తా॥ సబ్రహ్మచారియు సమానగ్రామవాసియునగు శ్రోత్రియునివిషయమున నొకదినమాశౌచమని యాశ్వలాయనునివచనము. ఈ వెనుకటి యాజ్ఞవల్క్యవచనము అసన్నిహితులగు గురువు మొదలగువారివిషయమున వర్తించును ఆవచనమున మాతులుడనగా భిన్నుడగుమేనమామ మరియు,

సూ॥ ఆచార్యపత్నీ గురూపాధ్యాయ మాతులశ్వశురశ్వసూసహాధ్యాయిశిష్యేష్వేకరాత్రేణశుద్ధిః॥

తా॥ ఆచార్యునిభార్య, గురువు, ఉపాధ్యాయుడు, మేనమామ, మామ అత్త, సహాధ్యాయి, శిష్యుడు వీరి మరణమున నొకరాత్రిచే శుద్ధియని విష్ణువచనము. ఇచ్చట ఆచార్యుడనగా జపింపదగిన మంత్రమునుపదేశించినాడని స్మృతిముక్తాఫలకారుడుచెప్పెను. ఉపాధ్యాయ లక్షణము.

శ్లో॥ ఏకదేశంతువేదస్య వేదాంగాన్యథవాపునః ।
యోధ్యాపయతివృత్త్యర్థ ముపాధ్యాయస్సఉచ్యతే ॥

తా॥ వేదమున కొంతభాగమునుగాని, వేదాంగములనుగాని, జీవనార్థమధ్యాపన జేయించువాడుపాధ్యాయుడనఁబడును అని మనుచము పై యాజ్ఞవల్క్యవచనమున మృతినొందిన కొమరితయు ఆమె సంతానముగలమామయు పంద్రండుసంవత్సరములకులోబడినకాలము తనతోగూడి చదివినట్టిగాని వేదమున కొంతభాగమునుమాత్రము తనతోగూడ చదివినట్టిగాని సహాధ్యాయినిన్నీ సమీపమునందులేని శిష్యునిన్నీ గ్రహింపదగును. ఇచట భిన్నమాతులునిగ్రహించుట భిన్నమాతృష్వస్రాదులకుగూడ ఉపలక్షణము.

శ్లో॥ భిన్నమాతృష్వసుర్భిన్న పితృష్వసురహఃస్మృతం।
తత్సుతానామధాహశ్చ మరణేభృగురబ్రవీత్ ॥

తా॥ సవతితల్లితోబుట్టినవాడు భిన్నమాతులుడనబడు ఆసవతితల్లితో బుట్టినదియే భిన్నమాతృష్వసయనబడును. వీరును వీరిపుత్రులును మృదినొందినపుడు ఒకదినముమాత్రమాశౌచమని అత్రిమహర్షి

పలికె. మరియు దత్తునకు ప్రతిగ్రహించిన తల్లియొక్క సోదరుడు భిన్న మాతులుడు. ఆమెసోదరి భిన్నమాతృష్వసయగు. తనతల్లితో జారత్వ ముజేసెపివాని భార్యయొక్క సోదరుడు భిన్నమాతులుడు సోదరిభిన్న మాతృష్వసయగు. ఈ జారునిసోదరి భిన్నపితృష్వసదత్తునకు పరిగ్ర హించిన తండ్రియొక్కసోదరి భిన్నపితృష్వసయగు. ఈయర్థమంతయు వివక్షితమేయగునని స్మృతిముక్తాఫలమున వ్యాఖ్యానము జేయబడెను కాన ఈచెప్పబడినభిన్నమాతులుడు మొదలగువారిమరణమున సపత్ని పుత్రుడు దత్తుడు కుండుడు భాగినేయుడు మొదలగువారికేకరాత్రా శౌచము. దత్తునకు తల్లికి సంబంధులగు మేనమామ మొదలగువారు మృతినొందినపుడు వారయోనిసంబంధులగుటవలన పక్షిణ్యాశౌచము.

శ్లో॥ దత్తస్వసరిస్వసీయే దత్తభ్రాతృసుతాస్వపి ।
పితృష్వసుశ్చతత్పుత్ర దుహిత్రోఃపక్షిణీమృతౌ ॥
పితృవ్యేతద్దుహితరి తత్పుత్రేషుచపక్షిణీ ॥

తా॥ దత్తునకు ప్రతిగ్రహస్థానమున సోదరి, సోదరుని కుమరిత, మేనత్త, వీరి పుత్రులు పుత్రికలు మృతినొందినపుడు పక్షిణ్యాశౌచము ఇట్లె పినతండ్రి వానికొమరిత కొమరులు మృతినొందినపుడుగూడ యాశౌచము.

శ్లో॥ దత్తస్యపుత్రజననే మరణేపూర్వగోత్రిణాం।
స్నానమాత్రంసచేలంస్యా న్నాశౌచంవిద్యతేక్వచిత్ ॥

తా॥ దత్తునకు పుత్రుడు జనించినను, మరణముసంభవించినను, జనకస్థానమునందలి పూర్వగోత్రికులు స్నానమాత్రమున శుద్ధులగుదురు ఆశౌచమేమాత్రమును లేదనువచనము మూడుపురుషాన్తరమునకు వెలు పలివారివిషయమని తెలియదగు. వివాహితయగు సవతికొమరితకును సవతితల్లికిని పరస్పరము ఏకరాత్రాశౌచము.

శ్లో॥ యాసపత్నీసుతామాతృ సపత్నీమాచతేమిథః ।
అహోరాత్రేణశుద్ధ్యేతా మాహాపారస్కరోమునిః ॥

తా॥ సవతికొమరితయు తల్లిసవతియుపరస్పరము ఏకరాత్రమున శుద్ధులగుదురని పారస్కరవచనము.

—♦ ఇకజ్యోతిరాశౌచము. ♦—

శ్లో॥ ప్రేతేరాజనిసజ్యోతి ర్యస్యస్యాద్విషయేస్థితః॥

తా॥ తానెవనిదేశముననున్నాడో ఆరాజు మృతినొందినచో సజ్యోతిరాశౌచము అనఁగా నక్షత్రములజూచువరకాశౌచము ఇది స్వల్పమండలాధిపతివిషయము.

శ్లో॥ గ్రామేశ్వరేకులపతౌ శ్రోత్రియేచతపస్విని।
శిష్యేపంచత్వమాపన్నె శుచిర్నక్షత్రదర్శనాత్॥

తా॥ గ్రామాధిపతి, కొందరుమనుష్యులయొక్క సముదాయమునకు నాయకుడగువాడు, శ్రోత్రియుడు, తపశ్శాలి, శిష్యుడు వీరు మృతినొందినచో నక్షత్రదర్శనమున శుద్ధియగునని వృద్ధమనువచనము ఇచ్చట శ్రోత్రియుని శిష్యునిగ్రహించుట అసన్నిధానమున వికల్పమను అభిప్రాయమునగాని అసన్నిహితుడగు శ్రోత్రియుడు తనవలన జపింప దగిన మంత్రమునుగొనిన శిష్యుడను అభిప్రాయమునగానికాదగును. అట్టి గురువు విషయమై శిష్యునగుగూడ సజ్యోతిరాశౌచమేయగును. మరియు,

శ్లో॥ గ్రామేశ్వరేకూటపతౌ పితృమాత్రాత్మబంధుషు।
మిత్రేజామాతరిప్రేతే స్యాలకేతత్సుతేతథా॥
చరేదేకాహమాశౌచం విదేశేస్నానమాచరేత్॥

తా॥ తనకనేకోపకారములనొనర్చిన గ్రామాధిపతియు, సంఘాధ్యక్షుడును, మిత్రుడును, అసన్నిహితులగు పితృబాన్ధవ మాతృబాన్ధవ ఆత్మబాన్ధవులును అల్లుడును స్యాలకుడును మృతినొందిపుడొకదినమాశౌచము. వీరిమరణము విదేశమునందైనచో స్నానమాత్రము.

శ్లో॥ జామాతాశ్వశురశ్శ్వశ్రూ ర్మియతేస్వగృహేయది।
ఆశౌచంత్రిదినంతత్ర పరత్రేశ్మనివక్ష్యతే॥

తా॥ అల్లుడు, మామ, అత్త, వీరు సన్నిధానమున మృతినొందినచో త్రిరాత్రాశౌచము, అసన్నిధానమున పక్షిణ్యాశౌచము అని ధర్మప్రవృత్తియందు చెప్పబడె. ఈశ్లోకమున స్వగృహశబ్దము

సన్నిధానార్థకమనిన్నీ పరవేశ్మశబ్దము అసన్నిధానార్థకమనిన్నీ చెప్ప వలయును. అట్లుగాక స్వగృహము పరగృహము అనియేయర్థమనియు తనగృహమునవారు మృతినొందినచో త్రిరాత్రముపసంపన్నాశౌచమని యుచెప్పినచో "నస్త్రీమృతావిదంకించిత్" అను వచనముచే స్త్రీమర ణమునను సంపన్నాశౌచమునిషేధింపబడుటచే అత్తమృతినొందినపుడు ఈవచనమునకు సమన్వయము లేకపోవును. ఓయీ ధర్మప్రవృత్తివచ నములందు అనేకతావుల స్త్రీమరణమునందుగూడ ఉపసంపన్నాశౌ చము విధింపబడియుండెగాన స్త్రీకిగూడ యుపసంపన్నాశౌచము వికల్పముగా చెల్లదగుననినచో అత్తవిషయమున సన్నిధానమాత్రమునచే త్రిరాత్రాశౌచము వెనుకచెప్పబడెగాన "తరవేశ్మనిపక్షిణీ" అనువచన మునకు సమన్వయము లేకపోవును కాన సన్నిధానమున త్రిరాత్రము అసన్నిధానమున పక్షిణిఅనియే చెప్పవలయును ఇట్లు శిష్టాచారము స్త్రీమరణమున నుపసంపన్నాశౌచము వికల్పమనుమాటయసంగతము "అశ్రోత్రియేత్వహఃకృత్స్నం" అను వచనముచే శ్రోత్రియుడుగాని పురుషుడు తనగృహమున మృతినొందినపుడొకదినము మాత్రముపసంప న్నాశౌచము విధింపబడుటచే కైముతికన్యాయమున స్త్రీమరణమున నాయుపసంపన్నాశౌచమేమాత్రము లేదు. కాని పుత్రిక తండ్రిగృహ మున మృతినొందినపుడు తలిదండ్రులకు త్రిరాత్రాశౌచము చెప్పబడి నటుల పక్షిణ్యాశౌచవిషయులగు. మేనత్తమొదలగువారు తనగృహ మున మృతినొందినచో ఉపసంపన్నాశౌచవిధికంటె మరియొకటగు విశేషవిధివలన త్రిరాత్రముయుక్తమేయగు. ఉపసంపన్నాశౌచము శరీరసంబంధరహితుడగు పురుషుడు తనగృహమున మృతినొందినపుడు మాత్రమేనని తెలియదగు అదియు శ్రోత్రియుని విషయమున త్రిరా త్రము, అశ్రోత్రియునివిషయమున నేకరాత్రము మరియు,

శ్లో॥ భగినీన్యాంసంస్థితాయాంతు భ్రాతర్యపిచసంస్థితే ।
మిత్రేజామాతరిప్రేతే దాహాత్రేభగినీసుతే ॥
స్యాలకేతత్సుతేచైవ సద్యస్స్నానేనశుద్ధ్యతి ॥

తా॥ సోదరి, సోదరుడు, మిత్రుడు, అల్లుడు, దౌహిత్రుడు, మేనల్లుడు, బావమరది, వానికొమరుడు వీరిమరణమున స్నానమునసే శుద్ధిగల్గుననువచనము అతిక్రాన్తాశౌచవిషయమని తెలియదగు. స్యాలకునివిషయమున అసన్నిధానవిషయము, సన్నిధానమున నేకరాత్రము

శ్లో॥ శ్వశురస్యసుతేపేతే త్వసహోరాత్రేణశుద్ధ్యతి ॥

తా॥ స్యాలకుని మరణమున నొకదినముమాత్రమాశౌచమను వచనమునుదహరించి విజ్ఞానేశ్వరుడుగూడ నిట్లె చెప్పెను. దౌహిత్ర భాగినేయులవిషయమై సద్యశ్శౌచము చౌలమునకు పూర్వకాలవిషయ మని తెలియదగును. చంద్రికాదులయందుగూడ నిట్లేచెప్పబడెను. వివాహితలగు స్త్రీలకు పితృపక్షమునను మాతృపక్షమునను తల్లి తండ్రి సోదరులు వీరుదక్కి మిగిలినవారెవరు మృతినొందినను స్నాన మాత్రము. వారుమృతినొందినచో వీరికిగూడస్నానమాత్రమేయగును.

శ్లో॥ భగిన్యశ్చాత్మనఃపితుర్మాతామహశ్చతత్సుతాః।
మిత్రయంతేదత్తకన్యాయాఃస్నానంతేషాంతథోచ్యతే ॥

తా॥ తనభగినులు, తలిదండ్రులభగినులు, మాతామహుడు, మాతామహి వీరికొమరులు వీరుమృతినొందినచో వివాహితయగు కన్యకు స్నానమాత్రమేయగు. ఈ వివాహితయగు కన్య మృతినొంది నచో వీరలకుగూడ స్నానమాత్రమేయగునని ధర్మప్రవృత్తియందు జెప్పబడెను. అందే,

శ్లో॥ పితృష్వసామాతృష్వసా స్వసుర్భర్తామృతోయది।
దశాహాభ్యన్తరేస్నానా చ్ఛుద్ధిరూర్ధ్వంనకించన ॥

తా॥ మేనత్త పినతల్లి పెదతల్లులు సోదరియొక్క భర్తయు వీరి మరణము దశాహమునకులోగడ వినబడినచో స్నానమునశుద్ధి. పిమ్మట వినబడినచో నేమియులేదు అని చెప్పబడె. తండ్రిగృహమున పుత్రిక మృతినొందినచో జ్ఞాతులకేకరాత్రాశౌచమను విశేషము వెనుక జెప్ప బడినది. ఆత్మ, పితృ, మాతృ. భగినులవిషయమున వివాహితయగు స్త్రీకి స్నానమాత్రము చెప్పుచున్న ధర్మప్రవృత్తివచనమునకు మూల

భూతమగు స్మృతివచనమెచ్చటను కాన్పింపము కాన పత్నీన్యాశౌచము కలదు.

శ్లో॥ పత్నీనీయోనిసంబంధే నాతికాలేనసూతకే।
నోపనీతేరథఃపుంసో నపాణిగ్రహణాత్ స్త్రియాఃll

తా॥ పత్నీన్యాశౌచము నవలంబింపదగిన యోనిసంబంధులగు పురుషులకుపనయనము కాకపూర్వమును స్త్రీలకు వివాహము కాక పూర్వమును ఆశౌచమే లేదు. పిమ్మట అతిక్రాన్తాశౌచముగాని సూత్యాశౌచములేదు అని స్మృత్యన్తరమున జెప్పబడెను. స్మృతిసారసర్వస్వాదిగ్రన్థములయందుగూడ ఎవరివిషయమున త్రిరాత్రాద్యాశౌచము చెప్పబడినదో వారు ఉపనయనమునకులోగడ మృతినొందినచో స్నాన మాత్రమేనని చెప్పబడినది. అందువలననే అనుపనీతులగు సమానోదకులు మృతినొందినపుడు స్నానమాత్రము జెప్పబడినది మరియు,

సూ॥ మాతుశ్చయోని సంబంధేభ్యఃపితుశ్చాసప్తమాత్పురుషాద్యావతాసంబంధోజ్ఞాయతే తేషాంప్రేతేషూదకోపస్పర్శనం గర్భాన్పరిసమాప్యాపరిసంవత్సరాన్॥

తా॥ వివాహితలగు స్త్రీలు తమతమ మాతృపక్షమున యోని సంబంధులును పితృపక్షమున నేడవ పురుషునకు లోబడినవారును ఆయేడవపురుషునకుపైబడియు సంబంధజ్ఞానముగలవారును మృతినొంది నపుడు స్నానమాత్రముచేయదగును. సంవత్సరమునకులోబడినవయస్సు గలవారివిషయమున నదియులేదు అనునాపస్తంబవచనము సపిండులు సమానోదకులు మొదలగువారు మృతినొందినపుడు స్నానమును విధించుటయందు తాత్పర్యముగలదేగాని స్నానమాత్రమును విధించుటయందు తాత్పర్యముగలదికాదు. ఆయాసంబంధులు మృతినొందినపుడాయాచెప్పబడిన యాశౌచమును నివర్తింపజేయు తాత్పర్యమీవచనమున లేదు. ఈ వచనమున సంవత్సరము నిండనిబాలుడు మృతినొందినపుడు స్నానమక్కరలేదనిచెప్పుట వికల్పాభిప్రాయముగాని ఆపస్తంబమతముగాని కాదగును. యుగాన్తరమున వృత్తస్వాధ్యాయములనను

సరించి చెప్పబడిన యాశౌచసంకోచ విషయమనియైనను చెప్పదగు కాన విరోధములేదు. ఇచట నుదహరింపబడిన వచనములయందెచ్చటెచ్చటవిరోధముకనబడునో అచ్చటచ్చటసన్నిధానము అసన్నిధానము బహూపకారములు అవిలేకపోవుట కాలమతిక్రమించుట అతిక్రమింపకుండుట మొదలగువానిచే విషయభేదమునుకల్పించి వ్యవస్థజేయదగును. ఇవిసంభవింపనితావున తుల్యబలవికల్పమని తెలియదగును. చంద్రిక మొదలగు నిబంధములయందుగూడ నిట్లేకనుపట్టుచుండును కొన్ని వచనములయందు గుణములు అవగుణములు వీటిననుసరించి యాశౌచమునకు వ్యవస్థచేయబడినది. పాపబహులమగు కలియుగమున గుణావగుణముల వివేచించుట సాధ్యపడమిచే నది కాలాన్తరవిషయమనిగాని దేశాన్తరవిషయమనిగాని తెలియదగును. పరాశరుడు భస్మాన్తసూతకులవిషయమునగూడ దశాహాశౌచమును విధించియుండెగాన గుణావగుణముల భేదముననుసరించి వ్యవస్థజేయుచున్నవచనములు కాలాన్తర విషయములు ఇట్టివచనములు కొన్ని మత్స్యపురాణమునగలవు.

శ్లో॥ మాతామహేతథాచార్యే బహుయజ్ఞకృదృత్విజి ।
స్వస్రీయేచైవదౌహిత్రే గురౌయాజ్యేచసన్నిధౌ ॥
మృతేత్రిరాత్రమాశౌచం విదేశేపక్షిణీభవేత్ ।
గుణహీనేషుచైతేషు ఏకగామేతుపక్షిణీ ॥
ఏకాహమన్యదేశేతు స్నానంకాలాత్యయేతథా॥

తా॥ ఇచ్చట "విదేశము" "ఏకగ్రామము" అనునవి ప్రతిద్వంద్వపదములుగా నుచ్చరింపబడెగాన విదేశాన్యదేశశబ్దములకు గ్రామాన్తరమని యర్థము. మాతామహుఁడు ఆచార్యుడు అనేకయజ్ఞముల యందు తనకార్త్విజ్యముజేసినవాడు మేనల్లుడు దౌహిత్రుడు గురుస్వతనవలన నార్త్విజ్యముగొనువాడు వీరు మృతినొందినపుడు ఏకగామమున త్రిరాత్రము అన్యగ్రామమున పక్షిణియునాశౌచము. వీరు గుణహీనులగుపక్షమున ఏకగామమున పక్షిణి. అన్యగామమున నొకదినమునని తెలియదగు. ఉక్తకాలమతిక్రమించినచో స్నానమాత్రము.

శ్లో॥ ఋత్విగ్యాజ్యసహాధ్యాయి మాతులశ్వశురేషుచ।
తధోపనీతదౌహిత్రే శిష్యే బాచార్యపుత్రకే॥
భాగినేయేభగిన్యాంచ శ్వశ్రూమాతామహీషుచ ।
మాతృష్వసృపితృష్వసృ మాతులానీషుచైవహి॥
గుర్వాచార్యాదిపత్నీషు పితృమాత్రాత్మబంధుషు ।
ఏకగాత్రేమృతేమరణే పక్షిణ్యాశౌచమిష్యతే ॥
గుణహీనేషుచైతేషు సన్నిధావేకరాత్రికం ।
గాత్రాన్తరేచగుణిషు గుణహీనేషుచాప్లవః ॥

తా॥ ఋత్విక్కు, యాజ్యుడు అనగా తనకార్త్విజ్యము జేసిన వాడు తనవలన నార్త్విజ్యముగొనువాడు సహాధ్యాయి, మేనమామ, మామ, ఉపనీతుడగు దౌహిత్రుడు, శిష్యుడు, ఆచార్యపుత్రుడు మేనల్లుడు, తోబుట్టినది, అత్త, మాతామహి మేనత్త, పినతల్లి పెదతల్లులు, మేనమామ భార్య, గురుపత్ని, ఆచార్యపత్ని, పితృబంధువ్రలు, మాతృబంధువులు, ఆత్మబంధువులు వీరు గుణవంతులైయుండి సన్నిధానమున మృతినొందినచో పక్షిణ్యాశౌచము అసన్నిధానమున మృతినొందినచో నేకరాత్రము. గుణహీనులైయుండి సన్నిధానమున మృతినొందినచో నేకరాత్రము. అసన్నిధానమున స్నానమాత్రము. ఉపనీతులగు దౌహిత్రాదులు భాగినేయుడు మొదలగువారివిషయమున పక్షిణ్యాశౌచమును విధించుటవలన నీవచనము యుగాన్తరవిషయమని స్పష్టమగుచున్నది కాన నిబంధములయందెట్లు వ్యవస్థచేయబడినదో శిష్టులేపకారమాచరించుచుండిరో అట్లు ఒక ప్రకారముననుసరించి వ్యవస్థజేసికొనదగును. ద్రావిడులకు సర్వసాధారణముగా మేనమామ మొదలైన యసపిండులు మృతినొందినను వివాహితలగుస్త్రీలకుగూడ మృతాశౌచముకలదని విశేషము. ధర్మప్రవృత్తిననుసరించి నడచెడి యాంధ్రులకుమాత్రమీవిషయమున స్నానమాత్రము. లేక దానినే యనుసరించుచో ద్రావిడులకువలె పక్షిణ్యాశౌచమని వెనుక చెప్పబడినది అట్లే,

శ్లో॥ మాతృష్వసృసుతాపుత్రౌ పితృష్వసృసుతస్త్రియా।
స్వసాపితృవ్యపుత్రీచ స్వసృపిత్రీపితృష్వసా॥
భ్రాతృపుత్రీచదౌహిత్రీ పౌత్రీత్రప్రతియోగినా।
స్త్రీపుంసాచక్వచిత్ప్రేతే పక్షిణ్యాశౌచినౌమిథః॥

తా॥ పెదతల్లి కొమరితకును కొమరునకును ప్రతియోగులగు స్త్రీపురుషులు పినతల్లి కొమరితయు కొమరుడునగు ఇట్లె పినతల్లి కొమరితకును కొమరునకును పెదతల్లి కొమరితయు కొమరుడును ప్రతియోగులగుదురు ఇట్లే మేనత్త కొమరితయు కొమరులును మేనమామ కొమరితకును కొమరునకును పతియోగులు సోదరీ సోదరులు పరస్పరము పతియోగులు అనగా కనిష్ఠభగినికి జ్యేష్ఠభగినిలును జ్యేష్ఠభ్రాతలును జ్యేష్ఠభగినికిని కనిష్ఠభగినులును కనిష్ఠసోదరులును ప్రతియోగులు. పినతండ్రి కొమరితకు పెదతండ్రి కొమరితయు కొమరుడును. ప్రతియోగులు. సోదరియొక్క కొమరితకు పినతల్లి పెదతల్లులును మేనమామలు ప్రతియోగులు మేనత్తకు సోదరుని పుత్రికలును పుత్రులును ప్రతియోగులు సోదరుని కొమరితకు మేనత్త పినతండ్రి పెదతండ్రులు ప్రతియోగులు దౌహిత్రికి మాతామహుడును మాతామహియు ప్రతియోగులు పౌత్రికి పితామహుడును పితామహియు పతియోగులు వీరికి పరస్పరము పక్షిణ్యాశౌచమని శ్లోకార్థము ఇట్లు ద్రావిడశతకమున వ్రాయబడెను స్మృతిముక్తాఫలమునందుగూడ,

శ్లో॥ మహామమహ్యాపితామాతా పితృవ్యోమాతులస్తథా।
మాతృష్వసామాతులానీ పితృవ్యస్త్రీపితృష్వసా॥
మాతృష్వసుర్మాతులస్య పితృవ్యస్యపితృష్వసుః।
పుత్రీపుత్రఃస్నుషాస్వస్య స్వసాభ్రాతాతదంగనా॥
స్వసుర్భ్రాతుఃస్నుషాపుత్రీ పుత్రాఃస్వదుహితాపిచ।
స్వపౌత్రీచస్వదౌహిత్రీ స్వదౌహిత్రస్తదంగనా॥
అష్టత్రింశజ్జనాహ్యేతే స్త్రీమృతౌపక్షిణీజుషః।
సపిండాన్ద్వాదశైతేషు ముక్తాన్యేపుంమృతౌతథా॥

తా॥ పితామహ మాతామహులును, వారిభార్యలును, పిన తండ్రియు, పెదతండ్రియు, మేనమామయు, మేన త్తయు, మేనమామ భార్యయు, పినతండ్రి పెదతండ్రులభార్యలును, పినతల్లియు, పెదతల్లియు, ఈ పినతల్లి పెదతల్లులయొక్కయు, మేనమామయొక్కయు, పినతండ్రి పెదతండ్రులయొక్కయు, మేన త్తయొక్కయు, పుత్రికలును పుత్రులును తనయొక్కకోడలును, చెల్లెలు, సోదరుడు, వానిభార్య వీరు స్త్రీమరణ మున పక్షిణ్యాశౌచము నవలంబింపవలయు ఈవరుసయందు జెప్పబడిన వారిలో సపిండులు పండ్రెండుగురుదక్క మిగిలినసోదరీసోదరులయొక్క కోడండ్రు కొమరితలు కొమరులు తనకొమరిత ఆకొమరితయొక్కయు కొమరునియొక్కయు కొమరితలు దౌహిత్రుడు వానిభార్య పురుషుల మరణమునగూడ పక్షిణ్యాశౌచమేయగు. పుత్రిక మొదలగువారికి పక్షి ణిని విధించుట పరోక్షవిషయము మరియు,

శ్లో॥ మాతృష్వసామాతులశ్చ స్వసాభ్రాతాపితృష్వసా।
పంచవైతత్సుతాపుత్రా దశపోత్రీపితామహాఃll
మాతామహశ్చదౌహిత్రీ పితృవ్యస్తత్సుతాత్మజౌ ।
ద్వావింశతిజనాశ్చైతే పరోక్షేదుహితాపితా ॥
దౌహిత్రశ్చత్రయశ్చైతే తత్తత్పత్న్యస్త్రయోదశ ।
స్త్రీమృతౌపక్షిణీభాజఃఅష్టత్రింశదితిస్థితిఃll
మాతృష్వసృపితృష్వస్రోఃపుత్రీపుత్రోచతత్ స్త్రియూ ।
పితృష్వసాస్వసాపుత్రీ భ్రాతృపుత్రీస్వసుస్సుతాll
పితృవ్యపుత్రీదౌహిత్రీ మాతులస్యసుతాసుతౌ ।
తత్ స్త్రీచాసన్నిధౌపుత్రీ స్వస్రోఃపుత్రోచతత్ స్త్రియూ ॥
క్వచిచ్చమాతుఃపితరౌ స్వసాచభ్రాతృతత్ స్త్రియూ।
పక్షిణ్యాశౌచినస్త్వేతే పుంమృతౌపంచవింశతిఃll

తా॥ మాతృభగిని, మేనమామ, ఆత్మభగిని, సోదరుడు, మేన త్త, వీరికొమరితలు, కొమరులు, పౌత్రి, పితామహుడు, మాతా మహుడు, దౌహిత్రియు, తండ్రిసోదరుడు, వానికొమరిత, కొమరుడు, ఈ యిరువదియిరువురును పరోక్షమున కొమరిత, తండ్రి దౌహిత్రుడు

యీ మువ్వురును వారివారిభార్యలును అనగా పినతల్లికొమరుడు, మేన మామ, వానికొమరుడు, మేనల్లుడు, సోదరుడు, వానికొమరుడు, మేనత్తకొమరుడు, పితామహుడు మాతామహుడు, తండ్రి, సోదరుడు వానిపుత్రుడు, దౌహిత్రుడు, వీరిభార్యలును, పదముగ్గురును ఈ ముప్పదియెనమండుగురు స్త్రీమరణమున పక్షిణ్యాశౌచమునవలంబింప దగుదురు. మాతృభగినియొక్కయు పితృభగినియొక్కయు పుత్రికయు పుత్రుడును, ఆపుత్రులభార్యలును, మేనత్తయు, ఆత్మభగిని, పుత్రిక, సోదరుని పుత్రిక, సోదరియొక్క కొమరిత, పినతండ్రికొమరిత, దౌహిత్రి, మేనమామ కొమరిత, కొమరుడు, వానిభార్య, పుత్రికయొక్కయు సోదరియొక్కయు పుత్రులు, వారిభార్యలు ఒకప్పుడు మాతామహుడును మాతామహియును, తల్లితోబుట్టినదియును, సోదరుడును వాని భార్యయు, ఈయిరువదియైమగురును పురుషమరణమునందుగూడ పక్షిణ్యాశౌచముగలవారేయగుదురు. ఒకప్పుడు అనగా పరోక్షమునందు అని తెలియదగును. ఇచ్చట ఏపురుషులవిషయమున లేక స్త్రీలవిషయమున ఏపురుషులకు లేక స్త్రీలకుఎట్టియాశౌచము విధింపబడినదో వారు మృతినొందినపుడు వారికట్టి యాశౌచముకాదగును. అంతియకాని వానిభార్యలు సోదరులు మృతినొందినపుడుకాదగదు.

శ్లో॥ మాతృతఃపితృతోయేషు విహితాపుంసుపక్షిణీ ।
నతత్పత్నీమృతౌసాస్యా తాన్నస్నానమాత్రంవిధీయతే॥

తా॥ తలిదండ్రులబట్టియే పురుషులవిషయమున పక్షిణ్యాశౌచము విధింపబడినదో వారిభార్యలు మృతినొందినపుడాపక్షిణ్యాశౌచము లేదు స్నానముమాత్రము విధింపబడెను అని శతకమునజెప్పబడినది మరియు,

శ్లో॥ మాతామహీమాతులానీ మాతులానాంమృతౌస్త్రియాః ।
పక్షిణీపురుషాణాంతు త్రిరాత్రమశుమిష్యతే॥

తా॥ మాతామహి, మేనమామ, వానిభార్య, వీరుమృతినొందినపుడు స్త్రీలకు పక్షిణియు పురుషులకు త్రిరాత్రమును ఆశౌచము. ఇవిమొదలగువచనములచే నెచ్చట యోనిసంబంధులయొక్క భార్యల

విషయమున విశేషవిధిచేనాశౌచము విధింపబడెనో యచ్చటదక్క మిగిలిన యోనిసంబందుల భార్యలవిషయమున నేమాత్రమును ఆశౌచము లేదని నిశ్చయము. భిన్నోదరులగు మాతామహాదులు మృతినొందినపుడు వివాహితలగు స్త్రీలకు ఏకరాత్రము.

శ్లో॥ భిన్నపిత్రోఃపితృభ్రాతృ స్వస్రపత్యానితత్ప్రజాః।
శుద్ధ్యే_న్యహ్నామిథశ్చావే జనా స్తత్ప్రతియోగినః॥

తా॥ భిన్నోదరులగు పినతండ్రి పెదతండ్రులు మృతినొందినపుడు వారితండ్రియొక్కయు, తోబుట్టిన వానియొక్కయు, భగినియొక్కయు కొమరితయు, వారిసంతానమును శావాశౌచమున వారిప్రతియోగులు పరస్పరము ఏకరాత్రిమున శుద్ధులగుదురు అని ద్రావిడశతకమున జెప్పబడెను.

—♦ ఇకసంగ్రహము ♦—

ఉపనీతులు మృతినొందినపుడు సపిండులకు పూర్ణాశౌచము సమానోదకులకు త్రిరాత్రిము. సగోత్రులకుస్నానమాత్రిము. జన్మనామస్మృతిగల సగోత్రులకేకరాత్రము. అనుపనీతుడగు సమానోదకుడు మృతినొందినచో స్నానమాత్రము. అవివాహితయగుకన్య మృతినొందినచో స్నానమాత్రము. వివాహితయగుస్త్రీ మృతినొందినచో నాయాశౌచము భర్తయొక్కసపిండులు సమానోదకులు సగోత్రులు మాత్రమవలంబింపదగు గాని తండ్రియొక్క సపిండులుమొదలగువారికి లేదు. మాతామహి, మాతామహుడు, మాతృభగిని, మేనమామ, వానిభార్య, దౌహిత్రిడు, మేనల్లుడు వీరిమరణమున సన్నిధానమున త్రిరాత్రిము, అసన్నిధానమునపక్షిణి. అత్తమామలయొక్కమరణమున జీవించియున్న భార్యగల అల్లునకు సన్నిధానమున త్రిరాత్రిము, అసన్నిధానమున పక్షిణి. మృతినొందినభార్యగల యల్లునకు సన్నిధానమునగూడ నేకరాత్రిము. భార్యయొక్క సంతానమున్నచో త్రిరాత్రిము. ఆచార్యుడు, వానిపుత్రుడు, పత్ని, వీరుమృతినొందినచో సన్నిధానమున త్రిరాత్రము, అసన్నిధానమున పక్షిణి. శిష్యుడు సన్నిధాన

మున మృతినొందినచో నాచార్యుడు మొదలగువారికిగూడ నిట్లే యా శౌచమని తెలియదగు. ఉపసంపన్నుడగు (అనఁగా తనగృహమున నున్న) శ్రోత్రియుడు మృతినొందినచో సన్నిధానమున త్రిరాత్రము. అసన్నిధానమున పక్షిణి, శ్రోత్రియుడుగాని యుపసంపన్నుని మరణ మున సన్నిధానమునగూడ నేకరాత్రము, అసన్నిధానమున స్నానమా త్రము. ఉపసంపన్నుడుగాని శ్రోత్రియుడు గ్రామమున మృతినొంది నచో నాగ్రామవాసులకందరకు నొకరాత్రియాశౌచము. అసన్నిధా నమున సజ్యోతిరాశౌచము. ఆగంతుకుడగు శ్రోత్రియుడు తనగృహ మున మృతినొందినచో త్రిరాత్రాశౌచము. అశ్రోత్రియుడైనచో నేక రాత్రము. ఆగంతుకునకు మరణకాలమున స్థలమునిచ్చుటనలన వాడు గూడ ఉపసంపన్నుడేయగును. కులక్రమముగా వచ్చుచున్న బుత్వి క్కు యాజ్యుడు వీరికి పరస్పరము సన్నిధానమున త్రిరాత్రమును అస న్నిధానమున పక్షిణియును, రాజునకును పురోహితునకును పరస్పరము సన్నిధానమున త్రిరాత్రము అసన్నిధానమునపక్షిణి. వైశ్యపురోహితు లకుగూడ నిట్లేయగును. పుత్రిక వివాహమైన పిదప తండ్రిగృహమున మృతినొందినచో తలిదండ్రులకు సోదరులకు అవివాహితలగు భగిని లకు త్రిరాత్రాశౌచము, జ్ఞాతులకేకరాత్రము. దూరవిదులలో తలి దండ్రులకు త్రిరాత్రము సోదరీసోదరుల కేకరాత్రము జ్ఞాతులకేమియు లేదు. తలిదండ్రులునుసోదరులును విభక్తులగుచు వేరువేరుగృహముల నివసించియున్నచో తండ్రిగృహమున మృతినొందినచో తలిదండ్రులకు మాత్రమేత్రిరాత్రము. సోదరునియింట మృతినొందినచో సోదరునకు మాత్రమేత్రిరాత్రాశౌచము. జ్ఞాతులగృహమందైనచో వారికేకరా త్రము. మరియొకప్రదేశమున మృతినొందినచో తలిదండ్రులకును సోద రునకును పక్షిణ్యాశౌచము జ్ఞాతులకేమియును లేదు. తనగ్రామమున పుత్రిక మరణించినను తనగృహమున మృతినొందినపుడువలెనే యాశౌ చమనియు గ్రామాంతరమునందైనచో పక్షిణియనియు స్మృత్యర్థసార మున జెప్పబడినది కాన యాచారముననుసరించి నడువదగును. తలి దండ్రులు తనగృహమునందుమృతినొందినను పరగృహమునందు మృతి

నొందినను పుత్రికకు త్రిరాత్రాశౌచము, సోదరుడు సోదరి గృహమున మృతినొందినచో సోదరికి త్రిరాత్రము, పరగృహమునందైనచోపక్షిణి, గ్రామాన్తరమునందైనచో నేకరాత్రము, భగినీపతికి స్యాలకమరణమునందు తనగృహమునందైనను పరగృహమునందైనను ఏకరాత్రాశౌచము, స్యాలపుత్రుడె మృతినొందినను ఏకరాత్రమేయగును. స్యాలకుడు శ్రోత్రియుడైయుండి తనగృహమునమృతినొందినచో త్రిరాత్రము ఉపసంపన్నాశౌచము గ్రామాన్తరమందైనచో స్నానమాత్రము. అనుపనీతుడగు సోదరుడు మృతినొందినచో భగినికి సన్నిధానమున గూడ స్నానమాత్రమేయగు. సోదరునియొక్క పుత్రుని మరణమున గూడనిట్లెయగును. సోదరుని గృహమున సోదరి మృతినొందినచో సోదరునకు త్రిరాత్రము. పరగృహమున మృతినొందినచో పక్షిణి. గ్రామాన్తరమునన్నైనచో నేకరాత్రము. దత్తపుత్రుని మరణమున పూర్వాపరపితరులకు వారిపుత్రులకును త్రిరాత్రము, అసన్నిధానమున నేకరాత్రము. ఈపూర్వాపరపితరులయొక్క జ్ఞాతులకు,సన్నిధానమున నేకరాత్రము. అసన్నిధానమున స్నానమాత్రము. అనుపనీతుడగు దత్తపుత్రుడు మృతినొందినచో జ్ఞాతులకు సన్నిధానమునగూడ స్నాన మాత్రమేయగు. పితృద్వయమునకును వారిపుత్రులకును మాత్రము త్రిరాత్రమేయగును. దత్తునకు పుత్రుడు జనించినను మృతినొందినను ఉపనయనమైనపిమ్మటగూడ జనకవర్గమునకు స్నానమాత్రమేయగు. దత్తునకు జనకతండ్రి మరణించినచోత్రిరాత్రము. ప్రతిగ్రహించినతండ్రి మృతినొందినచో దశరాత్రము. ఈదత్తుడు మృతినొందినచో ప్రతిగ్రహించిన తండ్రికిగూడ దశరాత్రమేయగు. దత్తుని స్వీకరించిన పిదప జనించిన యూరసుడు తండ్రిని సంస్కరించుచో దత్తునకు త్రిరాత్రమేయగు అనులోమవ్యభిచారిణి (తనజాతికంటెయుత్తమమగుజాతియందు జనించిన వానితో వ్యభిచరించినది) సన్నిధానమున మృతినొందినచో పూర్వాపరభర్తలకు త్రిరాత్రము. వారిసపిండులకేకరాత్రము ఈవ్యభిచారిణి ప్రసవించినపుడుగూడ నిట్లెయూహింపదగును. ప్రతిలోమవ్యభిచారిణి (తనజాతికంటె తక్కువజాతియందు జనించిన వానితో వ్యభిచ

రించినదాని) యొక్క మరణమునను వ్రిసవమునను ఆశౌచమేలేదు. ఒకవ్యభిచారిణియగు స్త్రీయందిరువురు తండు్రలవలన జనించిన సోదరులకు పరస్పరము త్రిరాత్రము మృతాశౌచము. జాతాశౌచమేకరాత్రిము వెనుకజెప్పబడిన ఆత్మబంధువులు పితృబంధువులు మాతృబంధువులు మృతినొందినపుడు సన్నిధానమున పక్షిణి, అసన్నిధానమున నేకరాత్రిము. సాపత్న్యమాతృవర్గమునందలి మేనమామ మొదలగువారు మృతినొందినచో సన్నిధానమున నేకరాత్రము అసన్నిధానమున స్నానమాత్రము. జారపితృవర్గముయొక్క అనగా తనతల్లితో జారత్వముజేసినవానియొక్క తండి) భార్య సోదరుడు మొదలగువారియొక్క మరణమున సన్నిధానమున నేకరాత్రము అసన్నిధానమున స్నానమాత్రము. దత్తునకు ప్రతిగ్రహించినవారివర్గమున మేనమామ మొదలగువారు మృతినొందినచో సన్నిధానమున నేకరాత్రము అసన్నిధానమున స్నానమాత్రము. దత్తునకు జనకవర్గమున మేనమామ మొదలగువారు మృతినొందినచో సన్నిధానమునపక్షిణి, అసన్నిధానమునేకరాత్రము. సవతికొమరిత మృతినొందినచో సవతితల్లికేకరాత్రిము. సవతితల్లి మృతినొందినచో సవతికొమరితకుగూడ నేకరాత్రిము. అసన్నిధానమున స్నానమాత్రము. సవతియొక్కతండి) సోదరుడు మొదలగు బంధువులు మృతినొందినపుడు తోడుసవతికి సన్నిధానమునగూడ స్నానమాత్రమేయగు. దౌహిత్రుడు మేనల్లుడుదక్క మిగిలిన అసపిండులుపనయనము కాకపూర్వము మృతినొందినచో సన్నిధానమునస్నానమాత్రమేయగు దౌహిత్రిడు భాగినేయుడు వీరివిషయమానమాత్రిము ఉపనయనమైన పిదప త్రిరాత్రిము. ఉపనయమునకుపూర్వము పక్షిణి. చౌలమునకు పూర్వము స్నానము చెప్పబడె. మాతృభగినులు మొదలగు అసపిండులగుస్త్రీలు వివాహమునకుపూర్వము మృతినొందిననచో సన్నిధానమునగూడ స్నానమాత్రిము. అల్లునిమరణమున సన్నిధానమున పక్షిణియు, అసన్నిధానమున నేకరాత్రిమును ఆయల్లుడే తనగృహమున మృతినొందినచో త్రిరాత్రిము యోనిసంబంధులగు పురుషులయొక్క భార్యలు మృతినొందినచో సన్నిధానమునగూడ స్నానమాత్రమేయగు

మేనమామ భార్యకు మాత్రము విశేషవిధానమువలన త్రిరాత్రము. యోనిసంబంధులగు స్త్రీలయొక్క భర్తలు మృతినొందినపుడు స్నాన మాత్రము. గురువు వానిభార్య వానిపుత్రుడు వీరిమరణమున సన్నిధానమున పక్షిణి, అసన్నిధానమున నేకరాత్రము. శిష్యునిమరణమున వారికిగూడ నిట్లెచెప్పదగును. పండ్రెండుసంవత్సరములు తనతోగూడి విద్యనభ్యసించినట్టిగాని తనతోగలసి యొకవేదమునంతను చదివినట్టి గాని సహాధ్యాయి మృతినొందినచో సన్నిధానమున పక్షిణి, అసన్నిధానమున నేకరాత్రము, తనతోగలసి యల్పకాలము విద్యనభ్యసించి నట్టిగాని వేదములో కొంతభాగమునుమాత్రమధ్యయనము జేసినట్టిగాని సహాధ్యాయి మృతినొందినచో సన్నిధానమున నేకరాత్రము, అసన్నిధానమున స్నానమాత్రము, ఆసహాధ్యాయి బహూపకారియైనచో సన్నిధానమున పక్షిణి, అసన్నిధానమున నేకరాత్రము. మండలాధిపతి యగు రాజు మృతినొందినపుడు సన్నిధానమున నేకరాత్రమును అసన్నిధానమున సజ్యోతిరాశౌచము అనగా నక్షత్రదర్శనమగువరకాశౌచము. స్వల్పమండలాధిపతి మృతినొందినపుడు సన్నిధానమున సజ్యోతిరాశౌచము, అసన్నిధానమున స్నానమాత్రము. గ్రామాధిపతి మృతినొందినపుడు సన్నిధానమున నేకరాత్రము, అసన్నిధానమున సజ్యోతిరాశౌచము, తపశ్శాలి మృతినొందినచో సన్నిధానమున సజ్యోతిరాశౌచము, అసన్నిధానమున స్నానమాత్రము, ఒకజనసంఘమునకధ్యక్షుడగువాడు మృతినొందినపుడు సన్నిధానమునకేకరాత్రము, అసన్నిధానమున సజ్యోతిరాశౌచము, జపింపదగినమంత్రమునుపదేశించినగురువు మృతినొందినపుడు సన్నిధానమున నేకరాత్రము, అసన్నిధానమున సజ్యోతిరాశౌచము, ఆశిష్యుడు మృతినొందినచో నాగురువునకుగూడ నట్లేయాశౌచము ఉపసంపన్నాశౌచము త్రిరాత్రముగాని ఏకరాత్రముగాని దంపతులిరువురకుగూడకలదు. పత్నిగూడ గృహపతి యగుటవలన నిట్లగునని వెనుక జెప్పబడినది మరియు సపిండులకును సమానోదకులకును ఆచార్యునకును మాతామహునకును వారిపత్ని యోగులు తిలోదకమునివ్వవలయు అట్లీయనిపక్షమున వారికాశౌచము

నివర్తింపదు కాన తిరిగి యొకదినము నాశౌచము నవలంబించి తీలోద కమునివ్వవలయును. ఆంధ్రులు మొదలగువారు వివాహితలగు స్త్రీలకు తల్లి తండ్రి సోదరుడు వానిపుత్రులుదక్క మిగిలిన పితృవర్గమునందలి బంధువులు మృతినొందినపుడు స్నానమాత్రమని చెప్పుచున్న ధర్మప్ర వృత్తిననుసరించుచున్నారు. కొందరు పక్షిణ్యాదికమునాచరించుచుండిరి ద్రావిడులయందు సర్వసాధారణముగా వివాహితలగు స్త్రీలును వారి పతియోగులును పక్షిణ్యాదికమునాచరించుచుండిరి. అందు సంగ్రహ శ్లోకములు పూర్వముదహరింపబడినవి చూచుకొనదగును. గ్రగ్రహవిస్తర. మగునను భయమువలన విరమించుచున్నాను. ఆశౌచాస్తమున సంగ వకాలమున స్నానముజేసి బ్రాహ్మణుడు హస్తములచే నుదకమును స్పృశించి శుద్ధుడగు. క్షత్రియుడు వాహనమును లేక ఆయుధమును స్పృశించి శుద్ధుడగు. వైశ్యుడు త్రాసును లేక ప్రగ్గమును స్పృశించి శుద్ధుడగు. శూద్రుడు కర్రను స్పృశించిన శుద్ధుడగు ఇది ఉపనీతాశౌ చనిర్ణయము.

—♦ అతిక్రాన్తాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ తత్తదాశౌచమాఖ్యాత మతిక్రాన్తమనేకధా ॥

తా॥ సపిండులు మొదలగువారు మృతినొందినపుడు తన్నిమి త్తమున గలిగిన యాశౌచము. నియమితకాలమతిక్రమించిన పిదప విషయభేదముననుసరించి అనేకవిధములుగలదగును అదియెట్లన.

శ్లో॥ అతిక్రామాస్త్రిరాత్రంస్యా త్క్షణాత్సాప్యక్షితధా ।
పరమేకాహమావర్షా దూర్ధ్వంస్నానేనశుద్ధ్యతి ॥

తా॥ జ్ఞాతిమరణము మృతిదశాహమతిక్రమించినపిదప మూడు మాసములలోగడ వినబడినచో త్రిరాత్రమును అటుపిమ్మట నారు మాసములలోగడ వినబడినచో పక్షిణియు, సంవత్సరములోగడ విన బడినచో నేకరాత్రమును అతిక్రాన్తాశౌచము నవలంబింపదగు. ఆసం వత్సరముగూడ నతిక్రమించినపిదప వినబడినచో స్నానమాత్రమున శుద్ధుడగునని దేవలుడు చెప్పెను.

శ్లో॥ సంవత్సరేవ్యతీతేతు స్పృష్ట్వైవాపోవిశుద్ధ్యతి॥

తా॥ సంవత్సరమతిక్రమించినపిదప జ్ఞాతిమరణము వినబడినచో స్నానమాత్రమున శుద్ధుడగునని వృద్ధమనువచనము. ఇది పూర్ణాశౌచ విషయము అందును కృతక్రియుని విషయము, అకృతక్రియునివిషయ మున పునర్దహనాశౌచము ముందుచెప్పబడును మరియు,

శ్లో॥ మాసత్రయేతి రాత్రంస్యా త్షణ్మాసాత్పక్షిణీభవేత్ ।
అహస్తునవమాదర్వా గూర్ధ్వంస్నానేనశుద్ధ్యతి ॥

తా॥ మూడుమాసములలోగా త్రిరాత్రము, ఆరుమాసముల లోగా పక్షిణి, తొమ్మిదిమాసములలోగా నేకరాత్రి, అటుపిమ్మట స్నానమున శుద్ధుడగునను వృద్ధవసిష్టుని వచనము వికల్పాభిప్రాయము కాన ఆచారమునను సరించినడువదగును. పుత్రవిషయమునమాత్రమీ యతికాన్తాశౌచము. అనేక సంవత్సరములతిక్రమించినను దశాహాశౌ చమేయగు. కృతక్రియుడైన పక్షమునమాత్రము ఇరువదిసంవత్సరము లకులోగడ దశాహాశౌచము అటుపిమ్మట త్రిరాత్రము

శ్లో॥ షష్టివర్షాధికాన్యస్యా చ్చ్రుతాప్యపితృవిపర్యయం ।
సంస్కారస్తుకథంతత్ర దశాహాదూర్ధ్వదైహికం ॥
మాతాపితోర్దశాహంతు యధావిధిసమాపయేత్ ।
మధ్యేపిండసమాప్తిశ్చే త్కులక్షయకరంభవేత్ ॥

తా॥ అరువదిసంవత్సరములకుపైనగాని లోగడగాని తలిదండ్రు లయొక్క మరణమును వినినచో పదిదినములు ఊర్ధ్వదైహికమును యధావిధిగ సమాప్తినొందింపదగును. పది దినములకులోగడ పిండ ముల సమాప్తి నొందినచో కులక్షయకరమగును అని వృద్ధమను వచనము.

శ్లో॥ పితరాచేన్మృతౌస్యాతాం దూరస్థోపిహిపుత్రకః ।
శ్రుత్వాతద్దినమారభ్య దశాహంసూతకీభవేత్ ॥

తా॥ తలిదండ్రులు మృతులైనచో నావార్తను దూరమునం దున్నకొమరుడెపుడువిన్నను ఆదినముమొదలుకొని పదిదినములాశౌచ ముగలవాడగునని పైశీనసిష్టలికెను.

శ్లో॥ యత్రకుత్స్థితఃపుత్రః శ్రుత్వాపితృవిపర్యయం।
జ్ఞాత్వాతద్దినమారభ్య దశాహంసూతకీభవేత్ ॥

తా॥ పుత్రుడు విదేశముననుండి ఎంతకాలముగడచిన పిదప తలి దండ్రులమరణమునువినినను ఆవినినదినము మొదలుకొని పదిదినములు సూతకముగలవాడగును అని మరియొక స్మృతియందు జెప్పబడె. తలిదండ్రులకౌర్ధ్వదైహికక్రియలు జేయబడినచో విశేషము జెప్పబడెను.

శ్లో॥ అర్వాగ్వింశతివర్షాత్తు మాతాపిత్రోఃమృతిశ్రుతౌ।
కృతకిర్యేపిపుత్రాణాం దశాహంసూతకంభవేత్ ॥
ఊర్ధ్వంవింశతివర్షాత్తు మాతాపిత్రోర్మృతిశ్రుతౌ।
కృతక్రియెతిరాత్రింస్యా ద్దశాహమకృతక్రియే ॥

తా॥ ఇరువది సంవత్సరములలోపల తల్లిదండ్రులయొక్క మరణమును వినినచో ఔర్ధ్వదైహికక్రియలు చేయబడియున్నను పుత్రులకు దశరాత్రాశౌచము. ఆయిరువది సంత్సరములు గడచినపిదప వినినచో ఔర్ధ్వదైహికక్రియలుచేయబడినచో త్రిరాత్రమును చేయబడనిచో దశరాత్రిమును కాదగును. కొందరు మొదటిసంవత్సరము గడచినపిదపనే పుత్రులకు కృతక్రియుడగు తండ్రివిషయమున త్రిరాత్రి మనిరి. కనిష్ఠులకు త్రిరాత్రమనిన్నీ జ్యేష్ఠులకు దశరాత్రమనిన్నీ పలికిరి అదియనేకస్మృతులకు విరుద్ధముగాన సమంజసముగాదు. ఈవచనములన్నియు దశాహమునకు పిమ్మట మరణమును వినినపక్షమునని తెలియదగును. దశాహమునకు లోగడనే మరణమును వినినచో పుత్రులకును జ్ఞాతులకును అందరకుదశాహశేషమునశుద్ధియగును.

శ్లో॥ విగతంతువిదేశస్థం శ్రుణుయాద్యోన్యనిర్దశం।
యచ్ఛేషందశరాత్రస్య తావదేవాశుచిర్భవేత్ ॥

తా॥ విదేశమునందున్న జ్ఞాతిమరణమును పదిదినములలోగడ వినినచో నాదశరాత్రశేషమున శుద్ధుడగును. ఇది త్రిరాత్రము మొనలగువానికిగూడ యుపలక్షణము అట్లగుటచే త్రిరాత్రాశౌచమునకు నిమిత్తమగు బంధుమరణమును త్రిరాత్రాదులకులోగడ వినినచో నాత్రిరాత్రాదిశేషమున శుద్ధియగు.

శ్లో॥ దేశా న్తరగతంశ్రుత్వా కల్యాణంమరణంతథా।
యచ్ఛేషందశరాత్రస్య తావదేవాశుచిర్భవేత్ ॥

తా॥ దేశా న్తరమున జరిగిన జననమునుగాని మరణమునుగాని వినినచో దశరాత్రిశేషమున శుద్ధియని శంఖవచనము. "ప్రోషితేకాల శేషస్స్యాత్" దేశా న్తరమున మృతుడగువాని మరణమును వినినచో దశాహశేషమున శుద్ధియగునని యాజ్ఞవల్క్యవచనము కొందరు,

శ్లో॥ పిత్రోర్మృతౌచేద్దూరస్థఃశ్రుత్వాపిత్రృవిపర్యయం।
పుత్రశ్శుద్ధ్యేద్దశాహేన సంచయాత్రాక్తు శేషతః॥

తా॥ దూరమునందున్న పుత్రుడు తలిదండ్రులయొక్క మరణమును వినిన పదిదినములవరకాశౌచముగలవాడగు. సంచయనమునకు లోగడ వినినచో మరణదశాహశేషమునశుద్ధియగు. అను వచనము నుదహరించుచు తండ్రి మృతినొందినది మొదలు నాల్గుదినములలోగా వినినచో దశాహశేషమున శుద్ధియనిన్ని అటుపైన మరణదశాహము లోగావినినచో వినినదిమొదలుకొని పదిదినములాశౌచమనిన్ని చెప్పిరి. అది దాక్షిణాత్యవిషయము మరియు,

శ్లో॥ అత్యాశౌచందినంసద్య స్త్ర్యహ్నైకాహరశౌచినోః।
పక్షిణ్యాప్తిషష్ఠాన్తశ్మశ్రుత్స్వేకకాలోన్యదాప్లవః॥

తా॥ ఉక్తకాలమతిక్రమించిన పిదప దశాహమునకు లోగడ మరణవార్తవినబడినచో త్రిరాత్రమాశౌచమవలంబింపదగిన వాడొక దినమున పక్షిణ్యాశౌచము నవలంబింపదగినవాడు పగలువినినచో నా పగలుగడచువరకును రాత్రి వినినచో నారాత్రిగడచువరకును ఆశౌచ మునవలంబింపదగు. ఒకదినమాశౌచమవలంబింపదగినవానికి స్నాన మున శుద్ధియగునను దాక్షిణాత్యశతకమునందలివచనము దాక్షిణాత్యుడైన స్మృతిముక్తాఫలకారునిచేతనే దూషింపబడెను కాన త్రిరాత్రాద్యా శౌచములు మరణదశాహమునకులోగడ వినబడినను స్నానమాత్రమే యగు మరియు "శ్రుత్వాచోర్ధ్వందశమ్యాఏకరాత్రం" పది దినములు గడచినపిదప మరణవార్తను వినినచో నేకరాత్రమాశౌచమను శంఖ వచనము శతకకారునిచే నుదహరింపబడినది కాని ఆవచనమఅతిక్రాన్త

పూర్ణాశౌచవిషయము అందును ఆఱుమాసముల పై విషయమని చంద్రికమొదలైన యనేక నిబంధములయందు వ్యాఖ్యానము జేయబడెఁ. మఱియు,

శ్లో॥ అతీతేషట్కినీకాలే దశాహాభ్యన్తరేశ్రుతౌ।
దివావాయదివారాత్రౌ వైకకాలేనశుద్ధ్యతి ॥

తా॥ పక్షిణ్యాశౌచము నవలంబింపదగినవారు ఆపక్షిణి యతిక్రమించినపిదప మరణ దశాహము లోగడ వినినచో పగలువినినచో నాపగటితో శుద్ధుడగు రాత్రివినినచో నారాత్రితో శుద్ధుడగునను వచనమొకటి. ఆద్రావిడశతకకారునిచే నుదహరింపబడినది ఆవచనము నిబంధకారులచే నుదహరింపబడకుండుటచేతను స్మృతులయందెచ్చటను కాన్పింపకుండుటచేతను 'చింతనీయము' అని స్మృతిముక్తాఫలమున ప్రతిపాదింపబడినది. దావిడులయొక్కయు తదితరులయొక్కయు ఆచారముమాత్రము శతకవచనానుసారముగానే కలను కాన నిందేది యుక్తమో దానినిగ్రహింపఁదగును. యథార్థముగానైతే త్రిరాత్రాది కాలములతిక్రమించినపిదప దశాహమునకులోగడవినినను స్నానముననే శుద్ధుడగును. అట్లుమితాక్షర మొదలగు గ్రంథములయంచు చెప్పబడెను.

శ్లో॥ పక్షిణీయోనిసంబంధే నాతికాలేనసూతకం ॥

తా॥ యోనిసంబంధుని మరణనిమిత్తమున నవలంబింపదగిన పక్షిణ్యాశౌచము మరణానంతరము పక్షిణియతిక్రమించినపిదప మరణమునువినినచో నవలంబింపనక్కరలేదని చెప్పబడె తండ్రి మరణమున కొమరితకును సోదరునిమరణమున సోదరికిని అతిక్రాన్తాశౌచము. దశాహమునకు పిమ్మట వినినను కలదని ధర్మప్రవృత్తియందు విధింపబడినది,

శ్లో॥ పిత్రోర్దశదినాదూర్ధ్వం మరణందత్తకన్యకా ।
శృణోతియదిచేత్తస్యాఃపక్షిణ్యాశౌచమిష్యతే ॥
పుత్రీగేహేఽథవాఽన్యత్ర పితరౌప్రమృతౌయది ।
దశాహాభ్యన్తరేపుత్ర్యా స్త్రిరాత్రంశావసూతకం ॥

మరణంశ్రూయతేభ్రాతు ర్దశాహాత్పరతోయది ।
దినమేకంస్వసుఃప్రోక్తం స్నానంస్యాదభగినీపతేః ॥
దశాహాత్పరతోభ్రాతా మరణంశ్రూయతేస్వసుః ।
తస్యైకదినమాశౌచం తత్పత్న్యాస్నానముచ్యతే॥
దశాహాత్పరతఃకన్యా మరణంశ్రూయతేయది ।
ఆశౌచంతద్దినంపిత్రో ర్నాన్యేషామితినిశ్చయః ॥

తా॥ వివాహితయగుకన్న తలిదండ్రులయొక్క మరణమును దశాహమైనపిదప వినినచో పట్టిణ్యాశౌచము నవలంబింపవలయు. తలి దండ్రులు పుత్రికయొక్క గృహమునగాని మరియొకచోటగాని మరణించినవార్తను దశాహమునకు లోగడ వినినచో పుత్రికకు త్రిరాత్రము శావాశౌచము. సోదరునిమరణమున దశాహమునకు పిమ్మట వినబడినచో సోదరికేకరాత్రము. ఆమెభర్తము స్నానమాత్రము. సోదరియొక్కమరణమును సోదరుడు దశాహమునకు పిమ్మట వినినచో వానికొకదినముమాత్రమాశౌచము వానిభార్యకు స్నానమునశుద్ధి. పుత్రికయొక్క మరణమును తలిదండ్రులు దశాహమునకు పిమ్మటవినినచో వారికిమాత్రమాదినమాశౌచము తదితరులకులేదు. మరియు పుత్రిక భగిని వీరికంటె యితరులగువారివిషయమున దశాహమునకు పిమ్మట వినబడినచో స్నానమాత్రమని యాధర్మప్రవృత్తియందేచెప్పబడినది.

శ్లో॥ మరణంత్వసపిండానాం దశాహాచ్ఛ్రవణంభవేత్ ।
తత్రస్నానేనశుద్ధిఃస్యా దితిధర్మవిదోవిదుః ॥

తా॥ సపిండులుకానివారి మరణము దశాహమునకు పిమ్మట వినబడినచో స్నానమునశుద్ధియని ధర్మవేత్తలుపల్కిరి. ఈ వచనము లితరనిబంధములయందుదహరింపబడకుండుటచేతను ఋషిచే జెప్పబడినట్లు చెప్పబడకుండుటచేతను ప్రమాణములనుటసందిగ్ధము. కొందరు శిష్టులగు ఆంధ్రులయొక్క ఆచారము మాత్రమీవచనములననుసరించియే కన్పట్టుచున్నది. "మరణంత్వసపిండానాం" అను వచనము మాత్రము స్మృతినిబంధములకు సమ్మతముగనున్నది కాన ప్రమాణ

మేయగును. పోతుభట్టీయము మొదలగువానియందు పక్షిణీశబ్దమున విశేషము చెప్పబడినది.

శ్లో॥ దేశకాలవ్యవాయేపి పక్షిణ్యైవహీయతే।
సంపూర్ణైవతుకర్తవ్యా గతైర్వర్షశతైరపి॥

తా॥ పక్షిణ్యాశౌచము దేశవ్యవధానమున్నను బహుకాలమతిక్రమించినను తగ్గదు కాన సంపూర్ణముగ నాచరింపదగును అను వచనముదహరింపబడినది. ఈవచనముననుసరించినచో యావజ్జీవము పక్షిణ్యాశౌచమేయగుగాని కాలవిలంబాదులచే సంకోచము చెప్పజనదు. కాన పక్షిణీవిషయమునరెండుపక్షములు, పక్షిణీకాలమతిక్రమించినచో స్నానమని యొకపక్షము, యావజ్జీవము పక్షిణియేనని యొకపక్షము, ద్రావిడశతకమునుసరించి వారలకు పక్షిణీకాలమతిక్రమించుచో దశాహమునకులోగడగూడ నొకకాలముగలదు. అటుపైన స్నానమాత్రమేనని యొకపక్షము కాన దేశాచారమునుబట్టియు కులాచారమునుబట్టియు నడువదగు. పుత్రుడుమొదలగువారివిషయమున ధర్మప్రవృత్తియందు విశేషము తెలుపబడినది.

శ్లో॥ పుత్రస్యోపనయాదూర్ధ్వం మరణంశ్రూయతేయది।
దశాహాత్పరతోయావదబ్దంస్యాత్త్రిదినంతదా॥

తా॥ ఉపనీతుడగు పుత్రునిమరణము దశాహమునకు పిమ్మటను సంవత్సరమునకులోగడను తెలియబడినచో మూడుదినములాశౌచము. సంవత్సరమునకుపైన వినబడినచో స్నానమాత్రము, అంతకుమించిన యాశౌచముగలదనుటకు ప్రమాణములేదు. అకృతక్రియుడగు పుత్రుని విషయమున మాత్రము, సంవత్సరమునకు పిమ్మట వినినపుడుగూడ త్రిరాత్రమేయగు.

శ్లో॥ సాపత్న్యమాతృమరణం దశాహాచ్ఛ్రుద్ధబహిఃశ్రుతం।
ప్రథమేబ్దేతుకర్తవ్యం త్రిదినంచాధపక్షిణీ॥
పితృపత్న్యమతీతాయా మపుత్రాయాంతువైయది।
సంవత్సరేవ్యతీతేపి త్రిరాత్రమశుర్భవేత్॥

తా॥ సవతితల్లియొక్క మరణవార్తను దశాహమునకు పిమ్మటను సంవత్సరమునకులోగడను వినినచో త్రిరాత్రాశౌచము ఆసంవత్సరమునకు పిమ్మటవినినచో షట్నినిమాత్రమేయగు. ఆసవతితల్లియే పుత్రవతికానిచో తానే సంస్కరింపదగువాడుకాన సంవత్సరమతిక్రమించిన పిదపగూడ త్రిరాత్రాశౌచమునవలంబింపదగును. అనగా సంవత్సరమునకులోగడవినబడినచో దశరాత్రాశౌచమునవలంబింపదగుననిభావము.

శ్లో॥ పాత్రిగర్భాజ్జనీసమందిశతుత్రత్వేతోదకాదిక్రియాం।
తస్మాత్తూపరిగౌణమాతృమరణం శృత్వాసదాశుంత్ర్యహాం ॥

తా॥ పుత్రవతిగాని సవతితల్లియొక్క మరణవార్త సంవత్సరమునకులోగడ వినబడినచో తల్లికివలె ఉదకదానాదిక్రియల నెరవేర్చుచు పదిదినములాశౌచమునవలంబింపవలయు సంవత్సరమునకుపైన వినబడినచో త్రిరాత్రాశౌచమని వరదరాజీయమున జెప్పబడె. ఈవచనమున "ఉదకాదిక్రియ" అని యనుటచే నిది అకృతక్రియయగు సవతితల్లి విషయమనితోచుచున్నది శతకమునందు కృతక్రియయగు సవతితల్లియొక్క మరణమును సంవత్సరమునకు పిమ్మటవినినచో స్నానమాత్రమని చెప్పబడినది అదిదార్ఢ్యవిడవిషయము. భార్యాభర్తలకును సవతులకును పరస్పరము. తండ్రివిషయమున చెప్పబడినరీతిని యతిక్రాన్తాశౌచము.

శ్లో॥ మాతాపిత్రోర్వ్యథాశౌచం దశాహంక్రియతేసుతైః।
అనేకేబ్దేపిదంపత్యోస్తథైవస్యాత్పరస్పరం ॥

తా॥ తలిదండ్రులయొక్క మరణవార్త అనేక సంవత్సరములుగడచివపిదప వినబడినను పుత్రులచేత యెట్లు దశాహాశౌచమవలంబింపబడుచున్నదో ఆవిధమునదంపతులుగూడ పరస్పరమతిక్రాన్తాశౌచమునవలంబింపదగునని ధర్మప్రవృత్తియందు విధింపబడె మరియు,

శ్లో॥ ప్రోషితభ్రాతృమరణే దత్తపిండోదకక్రియే ।
త్రిరాత్రంసూతకంతత్ర దశాహంపుత్రభార్యయోః ॥

తా॥ పరదేశగతుడగు సోదరునిమరణము వినబడినచో పిండోదకక్రియలుజరిగియున్నచో త్రిరాత్రాశౌచము. ఆ చనిపోయినవాని

పుత్రునకు భార్యకుమాత్రము దశాహాశౌచము అనిపైశీనసివచనమున భార్యకు పుత్రునితోసమముగ నతిక్రాన్తాశౌచము విధింపబడియున్నది.

శ్లో॥ ఆశౌచేవ ర్తమానేతు పునర్దాహక్రియా యది ॥

తా॥ అను ముందుదహరింపబోవు బృహస్పతివచనముచే దంపతులకును సవతులకును పుత్రునితో సమముగ అతిక్రాన్తాశౌచము విధింపబడె. స్మృత్యర్థసారమునందు పుత్రునకు తండ్రివిషయమునను భార్యకు భర్తవిషయమునను పునర్దహనాశౌచమును చెప్పి పత్నికి పునస్సంస్కారము జేయబడినచో భర్తకుగూడ నిట్లేనని చెప్పబడె. కాన భార్యాభర్తలకును సవతులకును పరస్పరము తండ్రికివలె నతిక్రాన్తాశౌచము. సవతులు దంపతులు తలిదండ్రులు వీరివిషయమునదక్కినితరులవిషయమున నతిక్రాన్తాశౌచము. ఏకదేశమునందలి విషయము ఇతరదేశమునందువారు మృతినొందినచో స్నానమాత్రము.

శ్లో॥ దేశాన్తరేమృతంశ్రుత్వా క్లీబే వైఘూనసేయతౌ ।
మృతేస్నానేనశుద్ధ్యంతి గర్భసాన్వేచగోత్రిణః॥

తా॥ దేశాన్తరమున మరణమునొందినవాని విషయమునను నపుంసకుడు వైఘూనసుడు యతి వీరివిషయమునను స్నానమున శుద్ధుడగును అని యాజ్ఞవల్క్యమహర్షి పలికెను. మనువు దేశాన్తరలక్షణమును చెప్పియుండె.

శ్లో॥ మహానద్యన్తరంయత్ర గిరిర్వావ్యవధాయకః ।
వాచోయత్రవిభిద్యన్తే తద్దేశాన్తరముచ్యతే ॥

తా॥ ఏప్రదేశమునకు మహానదిగాని పర్వతముగాని వ్యవధానముకల్పించుచున్నదో ఏదేశమున భాషమారునో అది దేశాన్తరమనబడును మరియు,

శ్లో॥ దేశాన్తరంవదంత్యన్యే షష్టియోజనమాయతం।
చత్వారింశద్వదంత్యన్యే త్రింశదన్యేత్వధైవచ ॥

తా॥ అఱువదియోజనముల దూరముననున్న పరదేశము దేశాన్తరమనబడునని కొందరుచెప్పిరి. కొందరు నలుబదియోజనములదూరమనియు కొందరు ముప్పదియోజనముల దూరమనియు పలికిరి. అని

బృహస్పతివచనము. ఈమహానదీవ్యవధానము మొదలగునవియన్నియు దేశా న్తరప్రయోజనము లేనని విజ్ఞానేశ్వరుడు మొదలగువారు పలికిరి. స్మృతిసారసర్వస్వకారుడు మొదలగువారు బృహస్పతిచే జెప్పబడిన యోజనవ్యవధానమే దేశభేదప్రయోజకమనిన్నీ మహానదీవ్యవధానము మొదలగునవి కావనిన్నీ పలికిరి. ఆచారము బృహస్పతివచనానుసారమే గలదు మహానదులు వామనపురాణమున జెప్పబడినవి.

శ్లో॥ గోదావరీభీమరథీ కృష్ణవేణీచజాహ్నవీ।
తుంగభద్రాసుప్రయాగా కావేరీసత్యనామికా ॥
దుగ్ధోదానళినీరేవా నిబిడాకలభస్వనా ।
అన్యాఅపిమహానద్య స్సహ్యామాలాద్వినిర్గతాః ॥

తా॥ గోదావరి, భీమరథి, కృష్ణవేణి, జాహ్నవి, తుంగభద్ర, సుప్రయాగ, కావేరి, సత్యనాము, దుగ్ధోద, నళిని, నర్మద, నిబిడ, కల భస్వన మొదలగు మహానదులును సహ్యపర్వతమునుండి బయలువెడలి నవి ఇకపర్వతము లేవియనిన,

శ్లో॥ శ్రీశైలోహిమవాన్మేరుః మైనాకోమలయ స్తథా ।
ఋషభఃకూటశైలశ్చ హేమకూట స్తథైవచ॥
గోవర్ధనశ్చగోకర్ణః నీలశ్చకకుభ స్తథా ।
సహ్యోవింధ్యశ్చమందారో విఖ్యాతాఃపర్వతాఅమీ ॥

తా॥ శ్రీశైలము, హిమవంతము, మేరువు, మైనాకము, మలయము, ఋషభము, కూటశైలము, హేమకూటము, గోవర్ధనము, గోకర్ణము, నీలము, కకుభము, సహ్యము, వింధ్యము, మందరము, ఇవిప్రసిద్ధములగుపర్వతములు.

శ్లో॥ దశాహాంతపునర్దాహే శేషాచ్ఛుద్ధిరశౌచినాం।
తదూర్ధ్వందహనేపూర్వ మాశౌచస్యాగ్రహేత్ర్యహం॥

తా॥ దశాహమునకులోగడనే పునర్దహనము జేయవలసివచ్చిన చో జ్ఞాతులకు దశాహశేషమునశుద్ధి, దశాహమునకుపిమ్మటయగుచో పూర్వమాశౌచమవలంబింపని జ్ఞాతులకు త్రిరాత్రాశౌచము, పూర్వమాశౌచమవలంబించినవారికేమియును లేదు.

శ్లో॥ అమంత్రపూర్వందగ్ధానా మంగవైకల్యశేషిణాం ।
ఆత్మభావమృతానాంచ పునర్దహనమిష్యతే ॥

తా॥ మంత్రపూర్వకముగ దహింపబడనివారలకును దహనము జేయబడి కొన్నియవయవములు శేషించియున్నవారలకును బుద్ధిపూర్వకముగ బలవన్మరణమునొందినవారకును పునర్దహనము జేయవలయు.

శ్లో॥ మంత్రవత్సంస్కృతస్యాపి హ్యసమాప్తోదకస్యతు ।
అర్వాగ్దశదినాదూర్ధ్వం పునర్దాహోవిధీయతే ॥

తా॥ మంత్రపూర్వకముగ సంస్కరింపబడినను పదిదినములకు లోగడ తిలోదకదానాదులు సమాప్తినొందింపబడనివానికి ఆదశాహమునకుపిమ్మట పునర్దహనము జేయవలయును.

శ్లో॥ దేశాన్తరమృతానాంతు రాజభిర్వావిషాదిభిః।
తేషామంగంపలాశాద్యైః కృత్వాదేహంపునర్దహేత్ ॥
శవవత్ప్రతిపత్తిశ్చ ఆజ్యాగ్నిస్పర్శనంవిదుః ॥

తా॥ దేశాన్తరమునందు మృతినొందినట్టియు రాజులచేతగాని విషముచేతగాని మృతినొందినట్టివారలకు పలాశాదులచే శరీరమును నిర్మించి దానినే శవమనిభావించి దహింపవలయు పిదప ఆజ్యమును అగ్నిని స్పృశింపవలయును.

—♦ పునర్దహనసూతకవిషయము. ♦—

శ్లో॥ అనేకాబ్దాత్వయేపిస్యా త్పునర్దహనసూతకం॥

తా॥ మరణదశాహమున ఆశౌచమునవలంబింపని జ్ఞాతులకు అనేకసంవత్సరములు గడచినపిదప పునర్దహనము చేయబడినను త్రిరాత్రాశౌచమావశ్యకము. కర్తకువిశేషమును జెప్పుచున్నాడు.

శ్లో॥ పాణ్డ్యాహేపితదాకర్తు స్త్రిదినాశౌచమిష్యతే ॥

తా॥ కర్తయగువాడు మరణదశాహమున ఆశౌచము నవలంబించియున్నను పునర్దహనాశౌచమును త్రిరాత్రమవలంబింపవలయు. కొందరు కర్తకు తదితరునకును పునర్దహనాశౌచము సంవత్సరమునకు పిమ్మట నేకరాత్రమనిరి కాన ఆచారముననుసరించి గ్రహింపదగును.

—♦ పుత్రునివిషయమునవిశేషము. ♦—

శ్లో॥ కర్తాపుత్రోయదితదా తి్రదినంపా్గ్ని హోసతి।
పా్గగ్ర హేతుపూర్ణంస్యా దితిధర్మవిదోవిదుః ॥

తా॥ కర్తపుత్రుడైయైన పక్షమున తలిదండ్రులు మృతినొందినది మొదలుగాని ఆమృతినొందినవార్తని వినినది మొదలుగాని దేశవిప్లవము చేతగాని ద్రవ్యము లేకపోవుటచేతగాని తదితరకారణముచేగాని ప్రేత కృత్యములు నెరవేర్పజాలక మరణము మొదలుగాని ఆమరణవార్తను వినినది మొదలుగాని ఆశౌచనియమముల దశాహపర్యంతమవలంబిన పుత్రుడు దశాహమధ్యకాలముననే ప్రేతకృత్యముల నెరవేర్పగల్గుచో దశాహశేషమున శుద్ధుడగు. అట్లు నెరవేర్పలేనిపక్షమున అటుపిమ్మట కర్మజేయగల్గినపుడు జేసెడి పునర్దహనమువలన తి్రరాత్రాశౌచముగల వాడగును ఏపుత్రుడు మరణదశాహమునందాశౌచమునే యవలంబింపడో అతడు తలిదండ్రులయొక్క పునర్దహనమున పూర్ణాశౌచము నవలంబింపదగును

—♦ అస్థిదహనమునవిశేషము. ♦—

శ్లో॥ అస్థిదాహేతుసర్వేషాం పూర్ణమాశౌచమిష్యతే॥

తా॥ అస్థిదహనము జేయబడినపక్షమున పుత్రులకును జ్ఞాతుల కును పూర్ణాశౌచమేయగు. దశాహమధ్యయందీ యస్థిదహనమగుచో దశాహశేషమున శుద్ధియగు. ఆహితాగ్నివిషయమున విశేషమును చెప్పుచున్నాడు.

శ్లో॥ పాలాశదహనేపిస్యా త్పూర్వమేవాహితాగ్నిషు॥

తా॥ ఆహితాగ్నులు మృతులైనపుడు పాలాశవిధియందుగూడ పుత్రులకును జ్ఞాతులకును పూర్ణాశౌచమేయగు.

సూ॥ ఆహితాగ్నిశ్చేత్ప్రవసన్మ్రియేత పునస్సంస్కారంకృత్వా శవచ్ఛౌచం॥

తా॥ ఆహితాగ్ని దేశాంతరమునందు మృతుడైనచో పునస్సంస్కారమునుజేసి ప్రత్యక్షశవదహనమునందువలె జ్ఞాతులును పుత్రులును దశాహమున శుద్ధులగుదురు అని పైఠీనసిపల్కె.

శ్లో॥ అనాహితాగ్నేర్దాహస్తు కార్యోగృహ్యాగ్ని నాద్విజైః ।
తదభావేపలాశోద్భైః పర్ణైఃకార్యశరీరకం॥
శవపర్ణమయందగ్ధ్వా త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ ఆహితాగ్నికానివానియొక్క దహనము గృహ్యాగ్నిచే జేయదగినది. వానియొక్క శరీరములేనిచో పలాశవృక్షముయొక్క పర్ణములచేత శరీరాకృతినిజేసి ఆపర్ణవికారమగు శవమును దహనము జేసి త్రిరాత్రిమాశౌచమవలంబింపవలయునని బ్రహ్మపురాణమున జెప్ప బడియెను ఇది పుత్రుడు కానివానివిషయము పుత్రుని విషయమైనను పూర్వమాశౌచము నవలంబించినవానివిషయమగును.

శ్లో॥ దగ్ధ్వాస్థిపితుర్యఃపుత్రస్తు దశాహంసూతకీభవేత్ ।
తయోఃప్రతికృతీదగ్ధ్వా త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ తలిదండ్రులయొక్క అస్థికలకు పుత్రుడు పునర్దహనమును జేసినచో దశాహాశౌచముగలవాడగును. వారియొక్క ప్రతికృతులను అనగా మోదుగాకులు మొదలగువానిచే జేయబడిన యాకృతులను దహనముజేసినచో త్రిరాత్రాశౌచము అని మఱియొక స్మృతియందు చెప్పబడె. ఇదిగూడ పూర్వమాశౌచము నవలంబించినవాని విషయమేయగు

శ్లో॥ దగ్ధ్వాస్థిపితుర్యఃపుత్రస్తు దశాహంసూతకీభవేత్ ।
తయోఃప్రతికృతీదగ్ధ్వా శవవచ్ఛౌచమిష్యతే॥

తా॥ పుత్రుడు తలిదండ్రులయొక్క అస్థికలను దహనము జేసినచో పదిదినములు సూతకము నవలంబింపవలయు వారియొక్క ప్రతికృతులను దహనముజేసినను శావాశౌచమునవలంబింపవలయు అనగా దశరాత్రాశౌచము నవలంబింపవలయునని దేవలుడుచెప్పె ఇది మరణదశాహమునందాశౌచము నవలంబింపని పుత్రునివిషయమని తెలియదగు కాన తలిదండ్రులయొక్క పాలాశవిధియందు అంతకుపూర్వమాశౌచమవలంబింపనివానికి దశాహాశౌచమని నిశ్చయము మరియు,

శ్లో॥ నరంపర్ణమయందగ్ధ్వా త్రిరాత్రిమశుచిర్భవేత్ ।
మాతాపిత్రోర్దశాహంస్యా దస్థిదాహేతద్ధ్రువచ ॥

తా॥ పర్ణవికారమగు శవమును దహించినచో మూడురాత్రు లాశౌచము. తలెదండ్రులయొక్క అస్థికలను దహనముజేసినచో దశా హాశౌచము అని మరియొక స్మృతియందు జెప్పబడెను మరియు,

శ్లో॥ ఆశౌచాత్కీకసాదేఃప్రదాహే శేషాచ్ఛుద్ధిస్తదహ శ్చైత్రిరా త్రాత్ । పుత్రస్యాపిప్రాగశౌచగ్రహ శ్చేన్నోచేత్తస్యాప్యత్రి సంపూర్ణమాహుఃll

తా॥ దశాహమునకులోగడ అస్థిదహనము జేసినచో దశాహ శేషమున శుద్ధియగు. ఆదశాహమునకు పిమ్మటయైనచో జ్ఞాతులకు త్రిరాత్రము, పుత్రులుగూడ లోగడ ఆశౌచము నవలంబించియున్నచో పునరస్థిదహనమున త్రిరాత్రాశౌచమునె యవలంబింపదగు అట్లవలం బించియుండనిచో పూర్ణాశౌచము అను వచనము శిష్టాచారవిరుద్ధ మగుటచే అనాదరణీయము పూర్వమాశౌచము నవలంబించియున్న పుత్రునివిషయమునందు వసిష్ఠవచనము.

శ్లో॥ ప్రమీతపిత్రకఃపుత్ర శ్చౌర్ధ్వదైహికమాచరేత్ । యదికర్తుమశక్తశ్చే దాశౌచనిమాన్వితఃll ఆదశాహాదధోర్ధ్వంవా యదాకార్యక్షమస్తదా । త్రిరాత్రంసమతిక్రమ్య శ్రాద్ధంకుర్యాద్యథావిధిll దాహకస్యేదమాశౌచ మితరేషాంనవిద్యతే । కాలాతిపత్తివిషయే యదన్యైర్వాగపితత్సమంll

తా॥ తండ్రిమృతినొందినచో పుత్రుడు వెంటనే ఔర్ధ్వదైహిక కర్మలనాచరింపవలయు అట్లాచరింపశక్తిలేనిచో ఆశౌచనియమముల నవలంబించియుండి దశాహమునకు లోగడనైనను చేయువలయు అట్లు గాక దశాహమునకుపిమ్మట జేసెడిపక్షమున మూడుదినములాశౌచము నవలంబించినపిదప యథావిధిగ శ్రాద్ధమును చేయువలయు. ఈయాశౌ చము పునర్దహనము జేసినవానికేగాని జ్ఞాతులందఱకులేదు. ఉక్తకాల మతిక్రమించినపిదప వినిన జ్ఞాతులకుగూడ దినత్రయమే యాశౌచమని వసిష్ఠవచనము మరియు,

శ్లో॥ గృహీతేపూర్వమాశౌచే పితుశ్చాసంస్కృతస్యతు।
దాహాదిపునరాశౌచం దశాహమితికథ్యతే ॥

తా॥ మంత్రపూర్వముగ సంస్కరింపబడని తండ్రియొక్కమరణ దశాహమున పుత్రులాశౌచము నవలంబించియున్నను పునర్దహనము జేసినదిమొదలుకొని పదిదినములు మరల యాశౌచము నవలంబింపవల యునను వచనమస్తిదాహావిషయమని తెలియదగు ఇకజ్ఞాతివిషయమున

శ్లో॥ పూర్వంగృహీతాశౌచానాం నపునర్దహనేత్వఘం।
తస్మిన్నుదకదాతృణా మాశౌచంమనురబ్రవీత్ ॥

తా॥ మరణదశాహమునందాశౌచము నవలంబించియున్నవార లకు పునర్దహనాశౌచములేదు. అందుదకదానము నాచరించువారలకు మాత్రమాశౌచముగలదని మనువుచెప్పెను. పూర్వమాశౌచము నవ లంబించి యుదకదానము నాచరించిన వారలకాశౌచమేమాత్రమును లేదు. పూర్వముదకదానము నాచరింపనిచో పూర్వమాశౌచము నవ లంబించియుండి పునర్దహనమునందుదకదానము జేయుచున్న జ్ఞాతుల కొకదినముమాత్రమాశౌచమని యర్థము. ఆశౌచమునుగూడ యవలం బింపనివారలకుమాత్రము త్రిరాత్రము.

శ్లో॥ దశాహాత్పరతోయస్య పునస్సంస్కరణక్రియా।
అనేకాబ్దేపిసత్వేషాం త్రిదినంశావకంభవేత్ ॥

తా॥ దశాహమునకుపిమ్మట పునస్సంస్కారము చేయబడినచో నాపునస్సంస్కారమెన్ని సంవత్సరములకు పిమ్మటనైనను జ్ఞాతులంద రకు మూడు దినములాశౌచమని ధర్మప్రవృత్తియందు చెప్పబడె. మఱియు,

శ్లో॥ అతీతేబ్దేతుసంస్కారే ఏకాహాత్పిండమర్పయేత్।
శ్రాద్ధందద్యాద్ద్వితీయేహ్ని తృతీయేహ్ని సపిండనం ॥

తా॥ సంవత్సరమతిక్రమించిన పిదప పునర్దహనము జేసినచో మొదటిదినమున పిండమునర్పింపవలయు రెండవదినమున శ్రాద్ధమును మూడవదినమున సపిండీకరణమును చేయవలయునను గర్గవచనముచేత

క ర్తకును తదితరులగు జ్ఞాతులకును విధింపబడిన సంవత్సరమునకుపిమ్మట జరుగు పునర్దహనమున యేకదినాశౌచము వైకల్పికమని తెలియదగు. కాన యాచారముననుసరించి నడువదగును ఇంకు ప్రత్యక్షదహనమున గాని పునర్దహనమునగాని సపిండులకుగాని అసపిండులకుగాని యేయే యాశౌచము చెప్పబడినదియో అదియంతయు నాహితాగ్నివిషయ మున దహనము మొదలుకొని యాచరింపదగును అనాహితాగ్నివిష మున మరణము మొదలుకొనియే గ్రహింపదగును.

శ్లో॥ ఆహితాగ్నేస్తుదహనా ద్దశాహాశౌచమిష్యతే।
అనాహితాగ్నేర్మరణా త్పునర్దాహోయదాభవేత్ ॥
ఆశౌచేవ ర్తమానేచే త్తచ్ఛ్రాద్ధేనవిశుద్ధ్యతి।
గతేత్వాశౌచదివసే పునర్దాహోయదాభవేత్ ॥
మరణాదిగృహీతస్య త్రిరాత్రాచ్ఛుద్ధిరిష్యతే
అగృహీతస్యపుత్రస్య సంపూర్ణాశౌచమిష్యతే॥
దుర్మృతానాందిజాతీనాం దశాహా న్తర్బహిస్తువా।
నాశుద్ధిర్నవచాశౌచం శుద్ధింలబ్ధ్వాప్రదాహయేత్ ॥
తదాదిచోదకంపిండ మాశౌచంశ్రాద్ధమేవచ।

తా॥ ఆహితాగ్ని విషయమున దహనమైనది మొదలుకొనిన్నీ అనాహితాగ్నివిషయమున మరణము మొదలుకొనిన్నీ ఆశౌచమునవ లంబింపవలయును. దశాహమునకులోగడ పునర్దహనము జేసినపక్షమున దశాహశేషమున శుద్ధియగును దశాహమునకుపిమ్మట పునర్దహనము జేసినపక్షమున లోగడ ఆశౌచమునవలంబించినవానికి త్రిరాత్రమున్నూ అట్లాచరింపనివానికి పూర్ణాశౌచమున్నూ చెప్పబడినది దుర్మరణము నొందినవాని నిమిత్తమున జ్ఞాతులకు దశాహమునకులోగడగాని పిమ్మట గాని అస్పృశ్యతగాని కర్మలయందధికారము లేకపోవుటగాని లేదు కావున మృతినొందినవానికి దుర్మరణనిమిత్తమునగల్గు దురితము పోవు టకై ప్రాయశ్చిత్తము నారాయణబలి మొదలగునవి యాచరింపబడిన పిదప పునర్దహనము జేసి యదిమొదలుకొని ఉదకము పిండము ఆశౌ

చము శ్రాద్ధము మొదలగునవి చేయదగునని పారస్కరుడు పలికెను. మరియు,

శ్లో॥ అనగ్నిమతఉత్క్రాంతే రాశౌచంహిద్విజాతిషు।
దాహాదగ్నిమతోవిద్యా ద్విదేశస్థేమృతేసతి ॥

తా॥ అనాహితాగ్నియొక్క మరణము మొదలుకొనిన్నీ ఆహితాగ్నియొక్క దహనము మొదలుకొనిన్నీ జ్ఞాతులాశౌచము నవలంబించి పవలయు విదేశమునందు మృతినొందినవాని విషయమునగూడ పునర్దహనము మొదలుకొనియేయాశౌచము అని పైఠీనసిపలికెను మరియు,

శ్లో॥ అనగ్నిమతఉత్క్రాంతే స్నానాగ్నేస్సంస్కారకర్మణః ।
శుద్ధిస్సంచయనందాహా న్మృతాహస్తుయథావిధి ॥

తా॥ అనాహితాగ్నివిషయమున మరణము మొదలుకొనిన్నీ ఆహితాగ్నివిషయమున సంస్కారమైనది మొదలుకొనిన్నీ ఆశౌచము నవలంబింపవలయు సంచయనము దహనమైనది మొదలుకొని మూడవ దినమునగాని నాల్గవ దినమునగాని చేయదగును అని యంగిరసుడు పలెక్క ఇట్లుచెప్పుటచే ఆహితాగ్ని మృతినొందినపిదపగూడ మంత్ర పూర్వకముగ సంస్కరింపబడుటకు లోగడ పుత్రులకును జ్ఞాతులకును ఆశౌచములేనుగాన నిత్యనైమిత్తికర్మలననుష్ఠింపనచ్చునని తాత్పర్యము మరియు ఆహితాగ్నియగు తండ్రి దేశాంతరమున మృతుడైనపుడు వానిపుత్రులు మొదలగువారికి సంస్కారముచేయబడువరకు సంధ్యాది కర్మలకు లోపములేదని విజ్ఞానేశ్వరుడు పలికెను. అనాహితాగ్నికి పునర్దహనమునకు పూర్వము జ్ఞాతులాశౌచము నవలంబించినచో తిలోదకమునుగూడ నివ్వదగును అట్లుచేయనిచో పుత్రుడు పునర్దహనము చేయుసమయమున తిలోదకమునిచ్చుటకై జ్ఞాతులకొకదినమాశౌచము గల్గు ఈవెనుకటివిషయమంతయు దశాహామునకు లోగడవినినపిమ్మట నని తెలియదగు ఆదశాహామునకు పిమ్మట వినినచో పునర్దహనమగు వరకు ఆశౌచమునవలింబింపదగదు. ఇకనేమన పునర్దహనసమయమున త్రిరాత్రమాశౌచమని స్మృత్యర్థసారమున ప్రతిపాదింపబడెను మరియు,

బృహస్పతి సవతులకును భార్యాభర్తలకును పరస్పరము తండ్రికిచెప్ప బడిన యాశౌచమును చెప్పెను

శ్లో॥ ఆశౌచేవర్తమానేతు పునర్దాహక్రియాయది।
తచ్ఛేషేణవిశుద్ధిస్యా దతీతేసూతకంభవేత్॥
దశాహాదియథావర్ణం పితుర్ద్విరాశౌచమాచరేత్।
సపత్నీనాంమిథోజ్ఞేయా దంపత్యోశ్చపరస్పరం॥
సపిండానాంత్రిరాత్రంస్యా దిత్యువాచప్రజాపతిః॥

తా॥ ఆశౌచము నవలంబించుచుండగనే పునర్దహనము జేసినచో నాయాశౌచశేషమునశుద్ధియగు. ఆశౌచముగడచినపిదప పునర్దహనముజేసినచో నాయావర్ణములకు జెప్పబడిన దశాహాదిపూర్ణాశౌచము తలిదండ్రులవిషయమున పుత్రులకును సవతులకును భార్యాభర్తలకును పరస్పరమును గలుగును జ్ఞాతులకుమాత్రము త్రిరాత్రమే యగునని ప్రజాపతిచెప్పెను వెనుకనుదహరింపబడిన పారస్కరుని వచనమునందు దుర్మరణమునొందినవారి విషయమునందాశౌచమక్కరలేదనుట బుద్ధిపూర్వకదుర్మరణవిషయము. ఏవ్యాపారము జేసినచో మరణముగల్గునని నిశ్చయమో సంశయమేమాత్రమునులేదో అట్టివ్యాపారమునందు ప్రవర్తించి మృతినొందినవానికి తత్కాలమునందాశౌచము గాని ప్రేతకృత్యముగాని చేయదగదు. ప్రమాదవశమున యూహింపబడని దుర్మరణము తటస్థించినచో వానికిట్టిదోషములేదు. వానికితత్కాలమునందే ఆశౌచమును ప్రేతకృత్యమును చేయదగు.

శ్లో॥ శృంగిదంష్ట్రినఖివ్యాళ విషవహ్న్యమహాజలైః।
సుదూరాత్పరిహర్తవ్యైః కుర్వన్క్రీడాంమృతస్తుయః॥
నాగానాంవిప్రియంకుర్వన్ దగ్ధశ్చాప్యధవిష్యతా।
నిగృహీతాశ్చయేరాజ్ఞా చౌర్యదోషేణకుత్రచిత్॥
పరదారాస్మరంతశ్చ రోషాత్తత్పతిభిర్హతాః।
అసమాన్యైశ్చసంకీర్ణై శ్చండాలాద్యైశ్చవిగ్రహం॥
కృతావ్యాహతాస్తద్వత్ చండాలాదీన్సమాశ్రితాః।

కోధాత్ప్రాయంవిషంవహ్నిం శస్త్రముద్బంధనంజలం॥
గిరివృక్షపతనంచ యేకుర్వంతినరాధమాః।
మహాపాతకినోయేచ పతితాస్తేపరికీర్తితాః ॥
పతితానాంనదాహస్స్యా న్నోదకంనాస్తిసంచయః ।
నచాశ్రుపాతఃపిండోవా కార్యంశ్రాద్ధాదికంక్వచిత్ ॥

తా॥ కొమ్మలుగల ఎనుబోతు మొదలగువానిచేతను కోరలు గల అడవిపంది మొదలగువానిచేతను గోళ్లుగల పులిమొదలగు జంతువులచేతను ఇంకను విషము, అగ్ని, గొప్పజలము మొదలగు మిక్కిలి దూరమున పరిహరింపదగినవానితో కోడించి మృతినొందినవానికిన్ని సర్పములకపకారముచేసియు పిడుగుచేత దహింపబడియు రాజుచేత నిగ్రహింపబడియు చోరత్వముచేసియు ఇతరునిభార్యనపహరించి దాని భర్తచే రోషమున చంపబడినట్టియు తనతోసమానులుగాని సంకరుల చేతను చండాలురు మొదలగువారిచేతను విరోధమునచంపబడియు చండాలాదులనాశ్రయించియుండియు క్రోధమున ప్రాయోపవేశనము జేసియు విషము అగ్ని ఉరి శస్త్రము మొదలగువానిచేతను పర్వతము వృక్షము మొదలగువానినుండి పడియు మృతినొందిన నరాధములును మహాపాతకులు పతితులనబడుదురు. ఈపతితమరణమునందు దహనము గాని సంచయనముగాని ఉదకక్రియగాని కన్నీరుగార్చుటగాని పిండము గాని శ్రాద్ధముగాని చేయదగదు అని బ్రహ్మపురాణమున జెప్పబడె. మరియు,

శ్లో॥ చండాలాదుదకాత్సర్వా ద్విషాద్వావైన్యతాదపి ।
దంష్ట్రిభ్యశ్చపశుభ్యశ్చ మరణాపాపకర్మణాం॥
ఉదకంపిండదానంచ పేతేభ్యోయత్ప్రదీయతే।
నోపతిష్ఠతితత్సర్వ మంతరిక్షేవినశ్యతి ॥
నాశౌచంనోదకంనాశ్రు నదాహాద్యంతకర్మచ ।
బ్రహ్మదండహతానాంచ నకుర్యాత్కటధారణం ॥

తా॥ పాపకర్ములకు చండాలుడు ఉదకము, సర్పము, విషము, పిడుగు, పులి, మొదలగు కోరలుగల జంతువులు పశువులు మొదలగు

వానివలన మరణము గల్గును వారినిగూర్చి ఇవ్వబడు ఉదకము పిం డము మొదలగునవి వారికిచెందవు. అంతరిక్షమునసేనశించును. వీరిని గూర్చి ఆశౌచము ఉదకము కన్నీరువిడచుట దహనముచేయుట మొద లగునవియక్కరలేదు బ్రాహ్మణ శాపముచేతగాని అభిచారముచేత గాని మృతినొందినవారలకు శవదహనయోగ్యమగు కటముమొదలగు నవియక్కరలేదని యముడుచెప్పె ఈయాశౌచనిషేధము సంవత్సర మునకుపూర్వమేయగు. సంవత్సరమునకుపిమ్మట ప్రాయశ్చిత్తమును చేసి నారాయణబలినిచేసి తిరిగిమంత్రసంస్కారముచేయదగు. అప్పుడే జ్ఞాతులకును బంధువులకును శాస్త్రమునవారివారికి విధింపబడినయాశౌ చము కలుగును. ఎవడు సంవత్సరమువరకు కాలమును నిరీక్షింపక తత్కాలమునందే ప్రేతకృత్యములజేయ సమకట్టునో వాడు దుర్మరణ ప్రాయశ్చిత్తమునైదురెట్లు ఆచరింపదగు. ఇట్లె మూడవమాసము మొదలగువానియందు ప్రాయశ్చిత్తమునకుగూడ తారతమ్యముగలదు. ఈ విషయము సవిస్తరముగ ఈ సుబ్రహ్మణ్యపండితునిచే రచింపబడిన ధర్మచింతామణియందుగనందగు. ప్రమాదవశమునఅడవిపంది మొదలగు వానిచే చంపబడినచో నది దుర్మరణముగానేరదు. అందాశౌచమును ప్రేతకర్మయును తత్కాలమునందేచేయదగును.

శ్లో॥ ప్రమాదాదపినిశ్శంక మకస్మాద్వ్యధిచోదితః।
శృంగిదంష్ట్రినఖివ్యాళ విషవిస్యజ్జలాదిభిః ॥
చండాలైరథవాచోరైః నిహతోయత్రకుత్రచిత్ ।
తస్యదాహాదికంకార్యం యస్మాన్నపతితస్తుసః ॥

తా॥ ప్రమాదవశమున దైవప్రేరితుడై కొమ్ములుగల్గినట్టియు గోళ్లుగల్గినట్టియు జంతువులవలనను సర్పము, విషము, పిడుగు, జలము, మొదలగువానిచేతను చండాలుడు మొదలగువారివలనను మృతినొం దినచో నతడు పతితుడుకాడు కాన వాని దహనాదులు సక్రమముగనే చేయదగునని బ్రహ్మపురాణమున చెప్పబడెను మరియు,

శ్లో॥ యదికశ్చిత్ప్రమాదేన మ్రియతేఽగ్న్యుదకాదిభిః।
తస్యాశౌచంవిధాతవ్యం కర్తవ్యాచోదకక్రియా ॥

తా॥ ఎవడైనను పరిమాదవశమున అగ్ని ఉదకము మొదలగు వానివలన మృతుడైనచో వానివిషయమున ఆశౌచమునవలంబింప దగును. ఉదకక్రియగూడ చేయదగునని యంగిరసుడు పలికెను. ఈ దుర్మరణములయందు త్రిరాత్రాశౌచమని కొందరనిరి కాని అది కలి సమయములయందు నిషేధింపబడినది

—♦ ఇక సంగ్రహము. ♦—

జ్ఞాతులయొక్క మరణము దశాహ మధ్యమున వినబడినచో దశాహశేషమున శుద్ధియగు. దశాహమునకు పిమ్మట మూడుమాస ములలోగడ వినబడినచో త్రిరాత్రము పిమ్మట నారుమాసములలోగడ పక్షిణి పిమ్మట సంవత్సరము లోగడ నొకదినము సంవత్సరమునకు పిమ్మట స్నానమాత్రము అని యొకపక్షము తొమ్మిదవమాసమునకు పిమ్మట స్నానమాత్రమని మరియొకపక్షము. త్రిరాత్రాశౌచము నవలంబింపదగినవారియొక్క మరణము త్రిరాత్రమునకులోగడ వినబడినచో త్రిరాత్రశేషమున శుద్ధియగు అత్రిరాత్రమతిక్రమించినచో స్నానమాత్రము పక్షిణ్యాశౌచముగలవారియొక్క మరణము పక్షిణికిలోగడ వినబడినచో పక్షిణీశేషమునశుద్ధియగు. పక్షిణీకాలమతిక్రమించినపిదప వినబడినచో స్నానమాత్రమని యొకపక్షము యావజ్జీవము ఎప్పుడు వినినను అదిమొదలుకొని పక్షిణ్యాశౌచము నవలంబింపదగునని మరి యొకపక్షము కాన యాచారముననుసరించి నడువదగు. ఏకరాత్రమా శౌచమునవలంబింపదగినవారు మృతులైనపుడు ఆవార్త ఏకరాత్రిమతి క్రమించిన పిదప వినబడినచో స్నానమాత్రము తలిదండ్రుల విషయ మున వివాహితయగుకన్యకు దశాహములోగడ నెప్పుడు వినినను నది మొదలు త్రిరాత్రిను ఆదశాహమునకు పిమ్మట వినబడినచో పక్షిణి యని ధర్మప్రవృత్తిననుసరించువారనిరి మరికొందరు త్రిరాత్రమునకు పిమ్మట వినబడినచో పక్షిణియనిరి. పుత్రికవిషయమున తండ్రికిని సోద రీసోదరులకు పరస్పరమును దశాహమునకు లోగడ పక్షిణియనియు అటుపిమ్మట నేకరాత్రమనియు ధర్మప్రవృత్తిపక్షము యావజ్జీవము పక్షిణియేనని మరియొకపక్షము. పక్షిణీకాలమతిక్రమించినచో స్నాన

మని మూడవపక్షము పుత్రునివిషయమున తండ్రికి దశాహామునకు పిమ్మట సంవత్సరములోగానైనచో త్రిరాత్రిము అటుపిమ్మట స్నాన మాత్రిము ఏకరాత్రమని కొందరనిరి అకృతక్రియుడగు పుత్రునివిషయ మున సంవత్సరమునకుపిమ్మటగూడ త్రిరాత్రమేయగు సవతితల్లియొక్క మరణమున సంవత్సరపర్యన్తము త్రిరాత్రిము అటుపిమ్మట యావజ్జీవ ముపక్షణియగు. ఆసతితల్లి అపుత్రవతియై అకృతక్రియయగుపక్షమున సంవత్సరమునకులోగడ దశరాత్రమును అటుపిమ్మట త్రిరాత్రమును అగును ఈసవతితల్లియొక్క ఆశౌచము ముప్పదియోజనముల వ్యవ ధానమున్నను అగును అనుపనీతులగు జ్ఞాతులయొక్కగాని సోదరుల యొక్కగాని పుత్రులయొక్కగాని మరణమును ఆయాయాశౌచమధ్య మున వినచో ఆశౌచశేషమున శుద్ధియగు. ఆయాశౌచకాలమతిక్ర మించినపిదప వినిచో స్నానమాత్రము. తలిదండ్రులయొక్క మరణ

• మున వారు కృతక్రియులుగాని పక్షమున యావజ్జీవము దశరాత్రిమే యగు కృతక్రియులైనపక్షమున ఇరువదిసంవత్సరములవరకుదశరాత్రము అటుపిమ్మటత్రిరాత్రము దశాహామునకులోగడ వినిచో దశాహాశేష మునశుద్ధియగు ఇకద్రావిడపక్షమున తలిదండ్రులయొక్క మరణము సంచయనమునకు లోగడ వినబడినచో దశాహాశేషమున శుద్ధియగు. ఆసంచయనమునకు పిదప వినిచో నావినిన దినము మొదలు దశరా త్రాశౌచము. ఈతలిదండ్రులవిషయమున పుత్రునకు చెప్పబడిన దశ రాత్రాశౌచమే భార్యాభర్తలును సవతులును పరస్పరమాచరింప దగును. ద్రావిడులు సంవత్సరమునకు పిమ్మటనే కృతక్రియులగు తలి దండ్రులవిషయమున పుత్రునకు త్రిరాత్రాశౌచమనిరి. అంమనుకనిష్ఠు నకు త్రిరాత్రిము జ్యేష్ఠునకు దశరాత్రిమని కొందరనిరి. ఇందు సవతి భార్యాభర్తలు తలిదండ్రులు కాక మిగిలినవారు ముప్పదియోజనముల దూరముననున్నచో వారివిషయమున స్నానమాత్రిమేయగును. వీరి యొక్క మరణము దశాహామునకు లోగడ వినబడినచో దశాహాశేష మునశుద్ధియగు. ఈపూర్వము చెప్పబడినవారలకేనిమిత్తముచేతనైనను పునర్దహనము చేయబడినచో అనేకసంవత్సరములు గడచినను మరణ

దశాహమునందాశౌచము నవలంబి పని జ్ఞాతులకు త్రిరాత్రాశౌచము సంవత్సరమునకు పిమ్మట నేకరాత్రమేనని కొందరనిరి. పూర్వమాశౌచమునవలంబించినవారలకు పునర్దహనమున తిరిగి యాశౌచములేదు. పూర్వము తిలోదకము నివ్వనిచో నాత్రిలోదకమునిచ్చుటకొరకొక దినమాశౌచముగలుగు. కర్తపూర్వమాశౌచమునవలంబించిననుపునర్దహనసమయమున తిరిగి త్రిరాత్రాశౌచము నవలంబింపవలయు కర్తపుత్రుడైనచో నాతడు పూర్వమాశౌచము నవలంబింపకున్నచో దశరాత్రము అవలంబించియున్నచో త్రిరాత్రము. అస్థిదహనము జేసినచో దశరాత్రము. ఎప్పుడు బాధకవశమున కాలాన్తరమునందుపునర్దహనము చేయబడునోఅప్పుడాయాబంధువులు తమతమయాశౌచమునవలంబించి దర్భస్తంభమునందుదకదానము చేయదగును. దశాహమునకుపిమ్మట వినబడినచో చేయనవసరములేదు. దశాహమునకు పిమ్మట వినిన జ్ఞాతులు పునర్దహనసమయమునందుదకదానాదికము చేయదగు. దశాహమధ్యమున వినినచో చేయదగును. వీరికి పునర్దహనసమయమునందేమియులేదు. అపుడు కర్తకుమాత్రము త్రిరాత్రాశౌచము ఇదిచాలకాలమతిక్రమించినను కలుగును. సంవత్సరమునకుపిమ్మట కర్తకుగూడ నేకరాత్రమేనని కొందరనిరి. దశాహమధ్యమున పునర్దహనమగుచో పుత్రులకును జ్ఞాతులకును దశాహశేషముననే శుద్ధియగు. ఆహితాగ్నివిషయమున పుత్రులకును జ్ఞాతులకును సంస్కారమునకు పూర్వమాశౌచమేలేదు దహనము మొదలుకొనియే దశరాత్రమాశౌచము. ఇది అస్థిదహనమునందును పాలాశవిధియందును సమానమేయగు. అనాహితాగ్నివిషయమున అస్థిదహనము చేసినచో నందరకును దశరాత్రమేయగు. పాలాశవిధియైనచో త్రిరాత్రము. సపిండులు కానిమేనమామ మొదలగువానికి ఆహితాగ్నియగువానివిషయమున దహనము మొదలుకొని తమయాశౌచకాలమతిక్రమించిన పిదప శుద్ధియగు. అనాహితాగ్నివిషయమున మరణదినము మొదలుకొని తమ యాశౌచకాలమతిక్రమించినపిదప శుద్ధియగు. దుర్మరణమునొందిన ఆహితాగ్నివిషయమునగాని అనాహితాగ్ని విషయమునగాని పునర్దహనమునకు

పూర్వము వారిపుత్రులకుగాని జ్ఞాతులకుగాని ఆశౌచము లేదు. ఇకనే మన పునర్దహనము మొదలుకొనియే యాశౌచము అబుద్ధిపూర్వక మగు దుర్మరణమున మరణము మొదలుకొనియే యాశౌచము సంస్కా రముగూడ తత్కాలమునందే చేయదగును. ఇది అతికాన్తాశౌచ నిర్ణయము.

—♦ సంపాతాశౌచము ♦—

శ్లో॥ అనేకాశౌచసంపాతే బాధ్యబాధకతాభవేత్ ।
యుగపత్సన్నిపాతేతు తంత్రమేవవిధీయతే॥

తా॥ ఒక యాశౌచమునను వర్తించుచున్న సమయమున మరి యొక యాశౌచనిమిత్తము ప్రాప్తించినపుడు చెప్పబోవు విధమున బాధ్యబాధకభావము అనగా నొకదానిచేనొకటి బాధింపబడుటయగు చున్నది. ఒకదినముననే అనేకయాశౌచములు తటస్థించినచో అన్నిటి కొకపర్యాయమే తంత్రమున శుద్ధియగును. అనగా దశరాత్రమవలం బింపదగిన యాశౌచములు రెండు ఒకదినముననే తటస్థించినచో పది దినములాశౌచము నవలంబించినచాలును రెండవయాశౌచమును మరి యొక పదిదినములాచరింపనవసరము లేదు. మొదటి పదిదినములయందే రెండును ఆచరింపబడినట్లగును ఇది తంత్రపక్షము ఇక బాధ్యబాధక పక్షమున ఈరీతిని రెండును అనుగ్రహింపబడవు ఇకనేమన రెండవ యాశౌచమునకు నివృత్తియు ఒకప్పుడు సంకోచమును అనగా తగ్గు దలయు కలుగు.

శ్లో॥ అధికంవాసమంవాపి శావంసూతకబాధకం ॥

తా॥ జననాశౌచముకంటె అధికకాలమవలంబింపదగినట్టిగాని సమానకాలమవలంబింపదగినట్టిగాని శావాశౌచము అజననాశౌచము నకుబాధకమగును అనగా శావాశౌచమే పూర్తిగనవలంబింపదగునని యర్థము.

శ్లో॥ శావంతుబాధతేసూతిః స్వయంచేదధికాభవేత్ ॥

తా॥ జననాశౌచము అధికకాల మవలంబింప దగినదైనచో శావాశౌచమును బాధించును అనగా నివర్తింపజేయును ఒకప్పుడు సంకోచింపజేయును అనియర్థము.

శ్లో॥ సజాతీయాఘసంపాతే త్వధికంబాధతేల్పకం ॥

తా॥ సజాతీయములగు అనఁగా రెండు జననాశౌచములుగాని రెండు శావాశౌచములుగాని ఇట్లే అనేక సజాతీయాశౌచములుగాని యొకకాలమున కలసినచో అందధికకాలాశౌచమల్పకాలాశౌచమును బాధించును

శ్లో॥ సజాతీయాఘయోస్సామ్యే పూర్వముత్తరబాధకం॥

తా॥ సజాతీయులగు ఆశౌచములు రెండును సమానకాలమవ లంబింపదగినవైనచో తొలిగాప్రాప్తించిన యాశౌచము పిమ్మట పాప్తించిన యాశౌచమును బాధించును.

శ్లో॥ న్యూనమప్యుత్తరాశౌచం కాలార్ధాధికకాలకం।
పూర్వమేవోత్తరాశౌచ బాధకంస్యాదితిస్మృతిః ॥

తా॥ తొలిగా పాప్తించినయాశౌచము తక్కువదినములుగల వైనను పిమ్మటపాప్తించిన యాశౌచముయొక్క దినములలో సగము నకు మించిన దినములు గలదైనచో దానికిబాధకమగు అదియెట్లన ఏడవమాసమున ప్రసవించుటవలనగలిగిన సప్తరాత్రాశౌచము నవలం బించుచుండ నాయాశౌచమధ్యకాలమున నింకొకదశరాత్రాశౌచము పాప్తించినచో తొలిగాప్రాప్తించిన సప్తరాత్రాశౌచము ఈదశరాత్ర ములో సగమగు పంచరాత్రముకంటె అధికసంఖ్యగలదగుటచే నాదశ రాత్రాశౌచమునుబాధించును.

శ్లో॥ దశాహాన్తర్మృతేబాలే పితోర్గర్భాతుశ్చతత్రతు।
తచ్ఛేషేణైవశావస్య నివృత్తిరభిధీయతే ॥

తా॥ జనించిన శిశువు జననదశాహామునకులోగడ మృతినొంది నచో తలిదండ్రులకును సోదరులకును దశాహశేషమునసే శిశుమరణా శౌచము నివర్తించు అంతియకాని దశాహమధ్యమున నివర్తింపదు. దశాహామునకు పిమ్మటయనువర్తింపదు.

శ్లో॥ పూర్ణాశౌచేరాత్రిశేషే పూర్ణాశౌచాంతరంవిశేత్ ।
పూర్వాదూర్ధ్వంద్విరాత్రంస్యా ద్యామశేషేత్రిరాత్రకం ॥

తా॥ తొలిగా ప్రాప్తించిన పూర్ణాశౌచము ఒక యహోరాత్రము శేషించియుండ మరియొక పూర్ణాశౌచము ప్రాప్తించినచో నపుడు వెనుకటి యాశౌచము నివర్తించినపిదప రెండవ యాశౌచము రెండుదినములాచరింపదగు. వెనుకటి యాశౌచము ఒకయామము మాత్రము శేషించియుండగా అనఁగా పదవ దినమున ఎనిమిదవ జాము ప్రారంభముమొదలుకొని సూర్యోదయమగులోగా మరియొక పూర్ణాశౌచము ప్రాప్తించినచో పూర్వాశౌచమనుష్ఠించిన పిదప పిమ్మటియాశౌచమును త్రిరాత్రమనుష్ఠింపవలయును త్రిరాత్రాద్యాశౌచములయందీవిధిలేదు. పూర్వాశౌచమునసే శుద్ధియగు కాన దశరాత్రాశౌచమొకరాత్రి శేషించియుండ త్రిరాత్రాద్యాశౌచములు సంభవించినచో వానికి నివృత్తియేకాని దినద్వయాదికమక్కరలేదు.

శ్లో॥ శావంమృతస్యపుత్రాణాం దాహకస్యచనాన్యతః।
నివర్తతేతథాన్యస్మా త్పిత్రోర్నాప్తిసూతకం॥

తా॥ మృతుడగువాని పుత్రులకును మృతశవమును దహించినవానికినిగల్గు శావాశౌచము, పూర్వాశౌచమువలనగాని పిమ్మటగల్గు ఆశౌచమునగాని ఇంకను మరియేయాశౌచమువలనగాని నివర్తింపదు. పుత్రుడు జనించినపుడు తలిదండ్రులకు జననాశౌచము ఆజననాశౌచమధ్యకాలమున ప్రాప్తించినట్టిగాని అంతకుముందుపక్రమింపబడినట్టిగాని జననాశౌచమువలనగాని మరణాశౌచమువలనగాని నివర్తింపదు. సంకోచమునుగూడ పొందదని తెలియదగు.

శ్లో॥ పిత్రోరాశౌచమాఖ్యాత మన్యాశౌచస్యబాధకం ॥

తా॥ తలిదండ్రులయాశౌచమువలన తదిరాశౌచమునివర్తించు ఒకప్పుడు సంకోచమునుగూడపొందును.

శ్లో॥ పితురాశౌచమధ్యేతు మాతాయదిమృతాభవేత్ ।
పిత్రాశౌచంసమాప్యాథ మాత్రాశౌచంతుపక్షిణీం॥

తా॥ తండ్రియొక్క దశాహమధ్యకాలమున తల్లి మృతినొందినచో తండ్రియొక్క దశాహాశౌచమును సమాప్తినొందించి పిమ్మట తల్లియొక్క ఆశౌచమును పక్షిణి యవలంబింపవలయు.

శ్లో॥ పతివ్రతాతుయానారీ భర్తారమనుగచ్ఛతి।
దినాన్తరేమృతావాపి పక్షిణీనభవేత్తదా ॥

తా॥ పతివ్రతయగుస్త్రీ భర్తననుగమించి భర్త మృతినొందిన దినమునగాక మరియొకదినమున మృతినొందినను నామె విషయమున పుత్రులకు పక్షిణ్యాశౌచమక్కరలేదు.

శ్లో॥ మాతురాశౌచమధ్యేతు పితాయదిమృతోభవేత్ ।
పితుఃపర్యాణాదారభ్య పుత్రాణాందశరాత్రకం ॥

తా॥ తల్లియొక్క ఆశౌచము నవలంబించుచుండగా నాయా శౌచమధ్యకాలమున తండ్రి మృతినొందినచో తండ్రి మృతినొందినది మొదలుకొని పుత్రులకు దశాహము పూర్ణాశౌచమేయగును.

శ్లో॥ మాతుర్దేశాన్తరమృతిః పిత్రాశౌచేశ్రుతాయది।
కృతక్రియాయామాశౌచం పిత్రాశౌచేనశుద్ధ్యతి॥
అకృతాయాంక్రియాయాంతు పూర్వవత్పక్షిణీభవేత్ ॥

తా॥ తండ్రియొక్క ఆశౌచమధ్యకాలమున దేశాన్తరమునందున్న తల్లియొక్క మరణవార్తవినబడినచో తల్లి కృతక్రియయగుపక్షమున తల్లి యాశౌచము తండ్రియాశౌచమున నివర్తించు అకృతక్రియయగు పక్షమున తండ్రిశౌచమును సమాప్తినొందించి పిమ్మట తల్లియాశౌచమును పక్షిణియవలంబింపవలయు.

శ్లో॥ పితుర్దేశాన్తరమృతి ర్మాత్రాశౌచేశ్రుతాయది ।
శ్రవణాదిదశాహాంత మాశౌచంతువిధీయతే ॥

తా॥ తల్లియొక్క ఆశౌచమధ్యకాలమున దేశాన్తరగతుడగు తండ్రియొక్క మరణమువినబడినచో నావినినది మొదలుకొని పదిదినములు తండ్రియొక్క ఆశౌచమునవలంబింపవలయును.

శ్లో॥ మాతాపిత్రోస్తుమరణే తనయైర్యుగపచ్ఛ్రుతే ।
తయోర్యుగపదాశౌచం కుర్యాదితివినిశ్చయః ॥

తా॥ తలిదండ్రులయొక్క మరణములొక్క కాలమున పుత్రులచే వినబడినచో రెండాశౌచముల నొకపర్యాయమే యుపక్రమించి యొకపర్యాయమే సమాప్తినొందింపదగును.

శ్లో॥ అంతర్దశాహేస్యాతాంచే త్పునర్మరణజన్మనీ।
తావత్స్యాదశుచిర్విప్రో యావత్తత్స్యాదనిర్దశం ।

తా॥ ఒక యాశౌచము నవలంబించియుండ దశాహమునకు లోగడ మరియొక మరణముగాని జననముగాని సంభవించినచో నా మొదటి దశాహాశౌచమతిక్రమించువఱకుమాత్రమే యాశౌచము అని మనువుపలికె.

శ్లో॥ అంతరాజన్మమరణే శేషాహోభిర్విశుద్ధ్యతి ।

తా॥ ఆశౌచమధ్యకాలమున జనాశౌచముగాని మరణాశౌచముగాని సంభవించినచో మొదటి యాశౌచముయొక్క శేషించిన దినములచే శుద్ధియగునని యాజ్ఞవల్క్యుడుపలెక్క. ఈ వచనములకు సమానకాలములగు సజాతీయాశౌచములు అనేకములు ఒకకాలమున సంభవించినచో మొదటి యాశౌచమున శుద్ధియనిభావము.

సూ॥ జనాశౌచమాద్యేయద్యపరంజననంస్యాత్తత్పూర్వాశౌచన్యపగమేశుద్ధిః॥

తా॥ ఒక జనాశౌచము నవలంబించియుండ నాయాశౌచమధ్యకాలమున మరియొక జననము సంభవించినచో నపుడు మొదటి యాశౌచమతిక్రమించినతోడనే శుద్ధియగునని విష్ణువచనము.

శ్లో॥ జననేజననంచేత్స్యా న్మరణేమరణంతథా।
పూర్వశేషేణశుద్ధిస్స్యా దుత్తరాశౌచవర్జనం ॥

తా॥ జనాశౌచమధ్యకాలమున జననముగాని మరణాశౌచమధ్యకాలమున మరణముగాని సంభవించినచో పూర్వాశౌచశేషమున శుద్ధియగు ఉత్తరాశౌచమును వర్జింపదగునని యముడుపలెక్క.

శ్లో॥ సమానాశౌచసంపాతే ప్రథమేనసమాపయేత్ ॥

తా॥ సమానకాలము గల్గినట్టియు సజాతీయములైనట్టియు ఆశౌచములనేకములు కలసినపుడు ప్రథమాశౌచముచే సమాప్తినొందింపవలయునని శంఖుడు పలికెను ఇక విజాతీయాశౌచములు కలసినపుడు,

శ్లో॥ మృతజాతకయోర్యోగే యాశుద్ధిస్సాతుకథ్యతే ।
మృతేనశుధ్యతేజాతం నమృతంజాతకేనతు ॥

తా॥ మృతాశౌచ జాతాశౌచములు కలసినపుడు శుద్ధియెట్లన మృతాశౌచమధ్యకాలమున జాతాశౌచము సంభవించినచో మృతాశౌచాంతమున జాతాశౌచమునకుగూడ శుద్ధిగల్లు కాని జాతాశౌచ మధ్యకాలమున మృతాశౌచము సంభవించినచో నాజాతాశౌచాంతమున మృతాశౌచశుద్ధికలుగనేరదు అని చతుర్వింశతిమతము

శ్లో॥ శావాశౌచేసముత్పన్నే సూతకంతుయదాభవేత్ ।
శావేనశుధ్యతేసూతి ర్నసూతిశ్శావశోధనీ॥

తా॥ శావాశౌచ మధ్యకాలమున జాతాశౌచము సంభవించినచో శావాశౌచాంతమున జాతాశౌచమునకుగూడ శుద్ధిగల్లు ఇట్లు జాతాశౌచము మృతాశౌచశుద్ధిని గల్గింపజాలదని షట్త్రింశన్మతము.

శ్లో॥ సూతకేమృతకంచేత్స్యా న్మృతకేత్వపిసూతకం।
తతాధికృత్యమృతకం శౌచంకుర్యాన్నసూతక॥

తా॥ సూతకమున మృతకముగాని మృతకమున సూతకముగాని సంభవించినచో నందు మృతకమునుబట్టియే శుద్ధినినిర్ణయింపదగుగాని సూతకమునుబట్టి నిర్ణయింపదగదు అని యంగిరసుడుపలికె ఇది జాతాశౌచముతోసమమగునట్టిగాని అధికమగునట్టిగాని మృతకముకలసినప్పటివిషయము సజాతీయములగు అల్పాశౌచమును అధికాశౌచమును కలసినప్పుడు,

శ్లో॥ అల్పవృద్ధిమదాశౌచం పశ్చిమేనసమాపయేత్ ।
యథాత్రిరాతేత్రిప్రక్రాన్తే దశాహంప్రవిశేద్యది ॥
ఆశౌచంపునరాగచ్ఛే త్తత్సమాప్యవిశుద్ధ్యతి॥

తా॥ ఎక్కువచినములవలంబింపదగిన యాశౌచమును ఉక్తదినాన్తముననే సమాప్తినొందింపవలయు అనగా త్రిరాత్రాశౌచము నవలంబించుచుండగా దశరాత్రాశౌచము సంభవించెనేని దశరాత్రాశౌచాంతమున శుద్ధియనిభావము ఇది యమవచనము మరియు.

శ్లో॥ అల్పాశౌచస్యమధ్యేతు దీర్ఘాశౌచంభవేద్యది ।
నపూర్వేణవిశుద్ధిస్స్యా త్తత్కాలేనైవశుద్ధ్యతి ॥

తా॥ అల్పాశౌచమధ్యకాలమున దీర్ఘాశౌచముసంభవించినచో మొదటి యాశౌచముయొక్క అంతకాలమున శుద్ధికానేరదు. రెండవ యాశౌచముయొక్క అంతకాలమున శుద్ధియగునని శుక్రునివచనము.

శ్లో॥ సమానాశౌచసంపాతే పశ్చిమేనసమాపయేత్ ।
అసమానంద్వితీయేన ధర్మరాజవచోయథా ॥

తా॥ సమానములగు రెండాశౌచములు కలసినపుడు మొదటి యాశౌచముయొక్క అంతముననే శుద్ధిగల్గును. అందు మొదటి యాశౌచముతో రెండవయాశౌచము సమానముకానిచో అనఁగా అధికమైనదగుచో రెండవయాశౌచముయొక్క అంతమున శుద్ధియని శంఖవచనము.

శ్లో॥ శావాంతశ్శావఆయాతే పూర్వాశౌచేనశుద్ధ్యతి ।
గురుణాలఘుశుద్ధ్యేత్తు లఘునానైవగుర్వితి ॥

తా॥ శావాశౌచ మధ్యకాలమున శావాశౌచము ప్రాప్తించినచో మొదటి యాశౌచముననే శుద్ధిగల్గు. కొద్దియాశౌచము గొప్ప యాశౌచమున శుద్ధినొందు కాని గొప్పయాశౌచము కొద్దియాశౌచమున శుద్ధినొందదని హారీతుడు పలికె విజాతీయాశౌచములు కలసినపుడు తనతోసమానమగునట్టిగానిఅధికమగునట్టిగానిమృతాశౌచమున జాతాశౌచమునకు శుద్ధిగల్గు తక్కువదగు మృతాశౌచమున ఎక్కువదగు జాతమునకుశుద్ధికలుగదు.

శ్లో॥ ఆశౌచసన్నిపాతేతు సమయోర్మృతజాతయోః।
నజాతకేనశుద్ధిస్స్యా న్మృతకేనవిశుద్ధ్యతి ॥

తా॥ సమానములగు మృతజాతాశౌచములు కలసినపుడు జాతమున మృతముచకు శుద్ధికలుగదు. మృతమున జాతమునకు శుద్ధికలుగునని హారీతునివచనము ఇచ్చటసమానములగు మృతజాతములలో మృతము ప్రబలమని చెప్పుటచే జాతముకంటె అధికమగు మృతము

ప్రబలమను విషయము కైముతికన్యాయసిద్ధము కాన సమానమగు నట్టిగాని అధికమగునట్టిగాని మృతము జాతముకంటె ప్రబలము తక్కువదగు మృతము ఎక్కువదగు జాతముకంటె ప్రబలము కానేరదు ఇట్లే కొన్నినిబంధములయందు ప్రబలత్వదుర్బలత్వములయొక్క విభాగముచేయబడినది మరికొన్నినిబంధములయందు తక్కువదగు శావమైనను ఎక్కువదగు జాతముకంటె పరిబలమని చెప్పబడె. సజాతీయములైన యాశౌచములకు గురుత్వ లఘుత్వములు అనఁగానెక్కువతక్కువలు ఆయాయాశౌచకాలముల హెచ్చుతగ్గులననుసరించికలుగు. విజాతీయములకు స్వరూపమును బట్టియేకల్గు అనఁగా కాలపరిమాణముయొక్క తారతమ్యమక్కరలేదు స్వతస్సిద్ధముగనే ప్రాబల్యదౌర్బల్యములు కల్గియుండును అదియెట్లన.

శ్లో॥ మరణోత్పత్తియోర్యేతు గరీయామరణంభవేత్ ॥

తా॥ జాతమునకును మృతమునకును సంబంధము కల్గినపుడు మృతాశౌచమేప్రబలమగునను హారీతవచనమున కాలపరిమాణమును గ్రహింపకపోవుటచే మృతాశౌచము జాతాశౌచముకంటె స్వతస్సిద్ధముగనే ప్రబలమనితోచుచున్నది ఇంకను కొన్నివచనములయందిట్లు మృతాశౌచమునకు పరిబల్యము తెలియబడుచున్నది అదియెట్లన.

శ్లో॥ జాతాశౌచస్యమధ్యేతు న్యూనేవాతత్సమేపివా ।
జాతావాచాన్నశుద్ధిస్యా న్మృతకేనైవశుద్ధ్యతి॥

తా॥ జాతాశౌచమధ్యకాలమున నీజాతాశౌచముకంటె అల్పమగునట్టిగాని సమమగునట్టిగాని మృతాశౌచము సంభవించినచో జాతాశౌచమున శుద్ధికానేరదు. మృతాశౌచముననే శుద్ధియగునని మత్స్యపురాణవచనము మరియు,

శ్లో। దశాహామృతమధ్యేతు దశాహంజాతకంభవేత్ ।
త్రిరాత్రమృతమధ్యేతు దశాహంజాతకంతువా ॥
మృతాశౌచేనశుద్ధిస్యా దిత్యాహభగవాన్యమ।
స్వల్పకాలేమృతాశౌచే దీర్ఘంవాజాతకంభవేత్ ॥
స్వల్పకాలేనశుద్ధిస్యా న్నదీర్ఘేణవిశుద్ధ్యతి ॥

తా॥ దశాహమృతాశౌచమధ్యకాలమున దశాహజాతాశౌచముగాని త్రిరాత్రి మృతాశౌచమధ్యకాలమున దశరాత్రిజాతాశౌచముగాని సంభవించినపుడు త్రిరాత్రియై నట్టిగాని దశరాత్రియైనట్టిగాని మృతాశౌచమునసే శుద్ధిగల్గునని యముమతపల్కె. స్వల్ప కాలమగు మృతాకాచమున దీర్ఘకాలమగు జాతాశౌచము సంభవించినను మృతాశౌచము యొక్క స్వల్పకాలమునసే శుద్ధియగు. దీర్ఘకాలముతో పనిలేదని సంగ్రహకారుడుపలికె కాన ఆచారమునసుసరించు యాచరింపఁదగును. కొందరు ముందుగా సంభవించిన అల్పా శౌచము పిమ్మట సంభవించిన అధికాశౌచముయొక్క సగముకాలముకంటె మించిన కాలము గలదైనచో మొదటియాశౌచమునసే శుద్ధియనిరి.

శ్లో॥ పరతఃపరతోశుద్ధి రఘువృద్ధౌవిధీయతే ।
స్యాచ్ఛేత్పంచతమాదహ్నః పూర్వేణాపివిశుద్ధ్యతి ॥

తా॥ పూర్వము సంభవించిన యాశౌచముకంటె పిమ్మట సంభవించిన యాశౌ చము అధికకాలముగలదైనచో పిమ్మటియాశౌచమునసే శుద్ధియగు. ఆపూర్వపాఠ్తమగు అల్పాశౌచము ఐదుదినములకంటె మిగిలిన కాలముగలదైనచో పూర్వాశౌచమునసే శుద్ధి యగునని దేవలుఁడు పలికెను ఇఁక రాత్రిశేషాదివిషయమున.

సూ॥ రాత్రిశేషేదాభ్యాంప్రభాతేత్రిభిః ॥

తా॥ పూర్వాశౌచముయొక్క పదవరాత్రి శేషించియుండ మరియొక యాశౌ చము సంభవించినచో నారెండవయాశౌచమును రెండుదినములాచరింపదగు ప్రభాతమున అనఁగా పదవదినముయొక్క ఎనిమిదవజాము ప్రాప్తించినదిమొదలుకొని నూర్యోదయ మగులోగా సంభవించినచో మూఁడుదినములాచరింపఁదగునని గౌతమవచము.

సూ॥ అథచేదంతరాత్రియేతజాయేతవా శిష్టేరేవదివసైశ్శుద్ధిరహ
శ్శేషేదాభ్యాంప్రభాతేత్రిభిః ॥

తా॥ జాతాశౌచముయొక్కగాని మృతాశౌచముయొక్కగాని మధ్యకాలమున మరల జననముగాని మరణముగాని సంభవించినచో మొదటి యాశౌచమున శేషించిన దినములచే శుద్ధియగు. అది పదవదినమున సంభవించినచో రెండుదినములు ఆపదవదినము యొక్క ప్రభాతకాలమున సంభవించినచో మూఁడుదినములును ఆశౌచమనిశంఖలిఖితులు పలికిరి.

సూ॥ రాత్రిశేషేద్వ్యహాచ్ఛుద్ధిర్వామశేషేత్ర్యహాచ్ఛుద్ధిః ॥

తా॥ పూర్వాశౌచమొకరాత్రి శేషించియుండగ మరియొక యాశౌచము సంభవించినచో రెండుదినములును యామము శేషించియుండగా సంభవించినచో మూడుదినములును రెండవయాశౌచము నవలంబింపవలయునని శాతాతపవచనము రాత్రిశేషమున ద్విరాత్రిమును యామశేషమున త్రిరాత్రిమును విధించుట సంపూర్ణాశౌచ విషయము ఇదియెట్లన.

సూ॥ అథయదిదశరాత్రసన్నిపాతేయదాద్యం । దశరాత్రమానవ
మాద్దివసాత్॥

తా॥ రెండు దశరాత్యాశౌచములు కలసినపుడు మొదటి దశరాత్యాశౌచమునే యనుష్ఠింపదగు. ఈవిషయము తొమ్మిదిదినములలోగడనేయగుననిబోధాయనుడుపల్కెను. పదవదినమునైనచో ద్విరాత్రిము ఆపరిభాతకాలమునైనచో త్రిరాత్రిము విధింపబడుటచే నిట్లుచెప్పబడెను.

శ్లో॥ పునఃపాతేదశాహాత్రా కూపర్వేణసహగచ్ఛతి ।
దశమేహ్నిపునఃపాతే ద్వ్యహాత్సతువిశుద్ధ్యతి॥
పరిభాతేతుత్రిరాత్రేణ దశరాత్రేష్వయంవిధిః॥

తా॥ ఆశౌచదశాహమునకు లోగడ మరియొక యాశౌచము సంభవించినచో పూర్వాశౌచమున శుద్ధియగు, ఆరెండవయాశౌచము పదవదినమందు ప్రాప్తించినచో రెండుదినములు, అపరిభాతమున ప్రాప్తించినచో మూడుదినములును అవలంబింపదగునని దేవలుడు పలికెను. ఇందు "దశరాత్రేషు" అనుటవలన నిది పూర్ణాశౌచవిషయము ఇచ్చట జాతాశౌచముయొక్క పదవదినమున శావాశౌచము సంభవించినను శావాశౌచము యొక్క పదవదినమున జాతాశౌచము సంభవించినను ద్విరాత్రాదికమవలంబింపదగునని కమలాకరుని మతము అదియుక్తముకాదు ఎట్లన దినద్వయాదివిధానము పూర్వమునందే శుద్ధియనువిధికి అపవాదకము కాన పూర్వాశౌచముతోడనే శుద్ధియనుమాట కెచ్చట పర్యవసిక్తికలదో అచ్చటనే యీయపవాదకము పర్యవర్తించి దినద్వయాదికమును విధించును సూత్యాశౌచమధ్యకాలమునప్రాప్తించిన శావాశౌచమునకుసూత్యాశౌచమునశుద్ధియేలేదు కాన నిచ్చట నామాటకు పర్యవసిక్తియేలేదు. సూత్యాశౌచము వెనుకటి శావాశౌచముతో నేమాత్రముకలసినను శావాశౌచమున శుద్ధియని చెప్పబడెను ఇక తలిదండ్రులవిషయము.

శ్లో॥ మాతర్యగ్రేప్రమీతాయాం అశుద్ధ్యాప్నియతేపితా ।
పితుశ్శేషేణశుద్ధిస్స్యా న్మాతుఃకుర్యాత్తుపక్షిణీం ॥

తా॥ తల్లి మృతినొందినపిదప నాయాశౌచమధ్యకాలమున తండ్రిమృతినొందినచో నపుడు వెనుకటి యాశౌచముయొక్క శేషమువ శుద్ధికాకేరదు. తండ్రియొక్క మరణ నిమిత్తకమగు ఆశౌచాంతమున శుద్ధియగును. ఇట్లే తండ్రి ముందు మృతినొంద నాయా శౌచమధ్యకాలమున తల్లిమృతినొందినచో తండ్రియొక్క ఆశౌచశేషమున శుద్ధికాదగదు ఇకనేమన తండ్రి యాశౌచమును సమాప్తినొందించి పిమ్మట తల్లియాశౌచమును పట్టిణి యాచరింపవలయు ఈపట్టిణి పదవదినమునకుల్లోగడమాత్రమేయగు తండ్రి మృతినొందిన దాదిగా పదవదినమున తల్లి మృతినొందినచో దినద్వయము మొదలగు ,ఆశౌచవృద్ధియగు

శ్లో॥ దేశాన్తరేకృతేపిత్రోఃపుత్రేణపేతకర్మణి।
ఏకస్మిన్నేవకాలేతు మరణంశ్రూయతేయది ॥
దూరస్థోప్యాచరేత్పుత్రో హ్యాశౌచంతూభయోస్సమం।
కుర్యాదేకాదశాహేతు తయోఃశ్రాద్ధంపృథక్పృథక్ ॥
పితుర్దశాహమధ్యేతు మరణంశ్రూయతేయది ।
కృతక్రియాయామాతుశ్చే త్పిత్రాశౌచేనశుద్ధ్యతి ॥
అసంస్కృతాయామాతుశ్చే న్మరణంశ్రూయతేయది।
దశాహాత్పేతకాదూర్ధ్వం మాతృకంపక్షిణీభవేత్ ॥
మాతుర్దశాహమధ్యేచే న్మరణంశ్రూయతేపితుః।
పితుఃశ్రవణమారభ్య దశాహంసూతకంభవేత్ ॥
ఆశౌచానంతరంకార్యం మాతృకంసకలంతతః।
అవశిష్టంచయత్కించి త్పేతకర్మాధవైపితుః ॥
కుర్యాదాబ్దికవచ్ఛ్రాద్ధ మన్యథాకృతకర్మణః।
పైతృకంసకలంప్రేత కర్మకృత్వాధమాతృకం ॥
ఆశౌచంపక్షిణీంమాతుఃకుర్యాత్పేతక్రియాదికం ॥

తా॥ దేశాన్తరమున మృతినొందిన తలిదండ్రులయొక్క కర్మ పుత్రునిచే నాచ రింపబడినచో నామరణమును దూరమునందున్న మరియొక పుత్రుడు విని తత్కాలమున నే నారంభాశౌచములను సమానతంత్రముగా నవలంబించి పదిదినములైనపిదప పదు నొకండవదినమున వేరువేరుగా వారికి శ్రాద్ధముల జేయువలయును. సమక్షమునందు మృతినొందిన తండ్రియొక్క యాశౌచము నవలంబించుచుండగా దశాహామధ్యమున దేశాన్తరమున మృతినొంది కృతక్రియయగు తల్లియొక్క మరణము వినబడినచో తండ్రి

యాశౌచమునసే శుద్ధుడగు. అకృతక్రియయగు తల్లియొక్క మరణము వినబడినచో తండ్రిసంబంధమగు దశాహాశౌచము నవలంబించినపిదప తల్లిసంబంధమగు ఆశౌచమును పక్షిణి యవలంబింపదగు తల్లియొక్క దశాహామధ్యకాలమున తండ్రియొక్క మరణము వినబడినచో తండ్రి మరణమును వినినదినమొదలు పదిదినములాశౌచము నవలంబింపవలయు ఆయాశౌచానంతరమున తల్లియొక్క కర్మనంతను నెరవేర్పవలయు. పిమ్మట తండ్రియొక్క ప్రేతకర్మనాద్దికమునువలె నెరవేర్పవలయు లేక తండ్రియొక్క ప్రేతకర్మనంతను నెరవేర్చి పిమ్మట తల్లినిమిత్తమున పక్షిణ్యాశౌచము నవలంబించి తల్లియొక్క ప్రేతకర్మనాచరింపవలయునని ధర్మప్రవృత్తియందు చెప్పబడె.

అతిక్రాన్తాశౌచము నవలంబించుచుండగా మధ్యకాలమున సమకాలమగు వర్తమానాశౌచము వినబడినచో కడచినదానికంటె కడచుచున్నది పరిబలముకాన వర్తమానాశౌచమునే యవలంబింపవలయు. అవలంబించియున్న అతిక్రాన్తాశౌచము వర్తమానాశౌచముకంటె నెక్కుడు దినములు కలదైనచో నధికకాలముగలదియే పరిబలముకాన అతిక్రాన్తాశౌచమే యవలంబింపదగు. దశాహాశౌచము పరిబలముకాన తలిదండ్రుల విషయమునమాత్రమిరీతితగదు పండ్రెండుసంవత్సరములు గడచినపిదప పరదేశగతునకాన రించెడి సంస్కారము గల్గెడి యాశౌచము నవలంబించుచుండ ప్రత్యక్షమరణము సంభవించినపుడుగూడ నిశ్చేనిని తెలియదగు దహనసంస్కారమునుజేసినవానివిషయమున దత్తు డొక విశేషమును చెప్పెను.

శ్లో॥ మృతాశౌచనిమిత్తేద్వే మరణందహనంతథా।
జ్ఞాతీనాంమరణాదేవ దహనాద్దాహకస్యతు।
పిత్ర్యాన్యానంతరానేకాన్ దగ్ధ్వాపూర్వాషుతశ్శుచిః ।
పితరౌచేద్దహేత్తత్ర దశాహాచ్ఛుచిరగ్నిదః ॥

తా॥ మృతాశౌచమునకు మరణము దహనము అనునివి రెండును నిమిత్తములగును అందు జ్ఞాతులకు మరణమువలననే శావాశౌచముకల్గును. తదితరుడు దహనము జేసినచో వానికిగూడగల్గు. ప్రథమమున తలిదండ్రులకంటె ఇతరుడగు ఒకానొకనిని దహించి ఆయాశౌచమధ్యకాలమున అట్టి మరికొందరినిదహించియు నాదాహకుడు మొట్టమొదటి యాశౌచమునసే శుద్ధుడగును తలిదండ్రుల దహించినచో నదిమొదలు పదిదినములాశౌచమునవలంబింపవలయును.

శ్లో॥ అంతర్దశాహే చేత్కర్తుః పునఃపేతస్యసస్కృతిః ।
తస్యశుద్ధిఃపూర్వశేషా దేకోద్దిష్టంయధోదితం ॥

తా॥ ఒకనికి దహనసంస్కారము నాచరించిన పిదప పదిదినములలో మరియొకనికి దహనసంస్కారమునుజేసినచో నారెండవదహనాశౌచముగూడ మొదటి దహనాశౌచ కాలమునసేనివర్తించునుకాని ఆయాయేకాదశాహమునసే వారివారికొనర్పదగిన ఏకోద్దిష్టాది శ్రాద్ధముచేయదగునని నారదుఁడు చెప్పెను.

శ్లో॥ దాహకస్యద్వయంచేత్స్యా త్కర్తురైక్యేవిశేషతః ।
పూర్వేణైవసమాప్యేత తోయంపిండంద్వితీయకం ॥

తా॥ దాహకుడు తనచే దహనసంస్కారము జేయబడిన యుదురువురకును జేయ దగిన పేతకృత్యములకు తానేకర్తయైనచో పూర్వాశౌచాన్తమునసే రెండవవానికిగూడ ఉదకదానము పిండదానము మొదలగునవి సమాప్తినొందింపవలయునని హారీతుడుపలికె.

శ్లో॥ దాహకంత్వాదశాహేతు శవమన్యందహేద్యది।
పూర్వేణైవవిశుద్ధిస్స్యా త్పిత్రోస్తద్దివసాద్భవేత్ ॥

తా॥ ఒకశవమును దహించి తత్సంబంధమగు శావాశౌచము నవలంబించుచున్న వాడు పదిదినములలోగా మరియొక శవమును దహించినచో మొదటి యాశౌచమునసే తలిదండ్రులవిషయమునైనచో నదిమొదలు శుద్ధుడగునని యంగిరసుడుపలికె.

శ్లో॥ పూర్వకర్తాదశాహేతు పితరౌచేద్దహేత్పునః।
పూర్వేణనవిశుద్ధిస్స్యా త్పున స్తద్దివసాద్భవేత్ ॥

తా॥ పూర్వమొకశవమును దహించినవాడు పది దినములలోగా తలిదండ్రులను దహించినచో వానికి పూర్వాశౌచమున శుద్ధిలేదు తిరిగి ఆదినము మొదలుకొని పదిదినము లాశౌచము నవలంబింపవలయునని సంవర్తుడుపలికె ఇచ్చట దాహకునకతికాన్తకాలమగు మాతాపిత్రాశౌచమైనను పత్యక్షాశౌచముకంటె పరిబలమేనని విశేషము జననమరణా శౌచములొకకాలమున సంభవించినపుడు తలిదండ్రులు జనానాశౌచమునే తత్కాలము సమాప్తినొందువరకు నవలంబింపవలయు మరణాశౌచమునజాతాశౌచము నివర్తింపదు.

సూ॥ జననమరణయోస్సన్నిపాతే జననమేవమాతాపిత్రోర్దశాహా
మాశౌచం॥

తా॥ జననమరణాశౌచములొకసారి సంభవించినపుడు జననదినము నారంభించి పదిదినములు తలిదండ్రులు జనానాశౌచమునే యవలంబింపదగునని బోధాయనుడుపలికె.

శ్లో॥ మాతాపితోర్మృతౌచైవ జననేప్యారనస్యచ।
స్వాశౌచాపగమేనైవ శుద్ధిస్స్యాన్నాన్యకాలతః ॥

తా॥ తలిదండ్రులు మృతినొంద తత్సంబంధమగు ఆశౌచము నవలంబించుచుండ తనకారసుడు జనించెనేని తత్సంబంధనుగు జననాశౌచము వెనుకటి మృతాశౌచమున నివర్తింపదు జననదినమాదిగా పదిదినములు నవలంబింపదగునని మరియొక స్మృతియందు చెప్పబడె మరియు.

శ్లో॥ పూర్వాశౌచేనయాశుద్ధి స్సూనతినాంమృతినాంచసా ।
సూతికామగ్నిదంహిత్వా ప్రేతస్యచసుతానపి॥

తా॥ జాతాశౌచముగాని మృతాశౌచముగా ని కలిగియున్నవారలకు పిమ్మట మరియొక యాశౌచము సంభవించినచో పూర్వాశౌచమునసే శుద్ధియనునది మాతికకును దావాకునకు మృతినొందినవాని పుత్రులకును మాత్రము చెల్లనేరదు తదితరులకు మాత్రము చెల్లునని పూర్వీచినషడశీతియందు చెప్పబడె తండ్రికి పుత్రజనాశౌచము పరిబలమనుట తానుప్రేతసంస్కారముచేయనిపక్షమునని తెలియదగుకాన ప్రేతకర్మచేయుచున్నవాని కాశౌచమధ్యకాలమున పుత్రజననమైనను పుత్రజనాశౌచముయొక్క మధ్యకాలమున తనచేసంస్కరింపదగిన బంధువు మృతినొందినను ఆసంస్కర్తకు శావాశౌచమేకాని పుత్రజనాశౌచములేదు మరియు.

శ్లో॥ అంతదశాహేజననా త్పశ్చాత్సూన్యస్మరణాయది।
ప్రేతముద్దిశ్యకర్తవ్యం పిండదానంయథావిధి ॥
పూర్వభేప్రేతపిండేతు మధ్యేచేజ్జననంభవేత్ ।
తద్ధి వాశౌచపిండాస్తు శేషాస్తదాద్యథావిధి ॥

తా॥ పుత్రుడు జనించినపిదప పదిదినములలోగా తాను సంస్కరింపదగిన యే యొకానొకడు మృతినొందినను అప్రేతనుద్దేశించి దశరాత్రాశౌచము నవలంబించుచు పిండదానమును చేయవలయు మరియు ఒకప్రేతను సంస్కరించివానికి పిండములనిచ్చు చుండగా నామధ్యకాలమున పుత్రజనమైనను ప్రేతాశౌచమునే యవలంబించి మిగిలిన ప్రేతపిండముల సమాప్తినొందింపవలయునని శాతాతపుడుపలికె.

శ్లో॥ ఆశౌచేతుసముత్పన్నే పుత్రజన్మయదాభవేత్ ।
కర్తుస్తత్కాలికీశుద్ధిః పూర్వాశౌచేనశుద్ధ్యతి॥

తా॥ తాను సంస్కరించిన శవసంబంధము ఆశౌచము నవలంబించుచుండగా పుత్రజననమైనచో పూర్వాశౌచమునశే పిమ్మటియాశౌచము నివర్తించుననియు జాత కర్మచేయుటకు తత్కాలమునందు మాత్రము శావాశౌచ శుద్ధికల్గుననియు ప్రజాపతి పలికెను.

ఆశ్వలాయనుడు మొదలగువారు శవమును సంస్కరించినవాడుకూడ పుత్రజనాశౌచమునే పదిదినములాచరింపవలయుననిరి కాన ఆచారమునను సరించి నడువదగును. కొందరు "ఆశౌచేవర్తమానేతు" అను శ్లోకమునందు ఆశౌచశబ్దమునకు జాతాశౌచమని యర్థము చెప్పిరి కాని "మాతాపిత్రోర్మృతౌచైవజనశేప్యోరసస్యచ" అను స్మృతివచనమున శావాశౌచముకంటె పుత్రజనాశౌచము ప్రబలమని విస్పష్టముగా చెప్పబడియున్నదికాన అట్టి యర్థమును వర్ణించుట యనావశ్యకము.

—♦ సన్నిపాతాశౌచసంగ్రహము. ♦—

సమానములైనట్టియు, అసమానములైనట్టియు, సజాతీయములైనట్టిగాని, విజాతీయములైనట్టిగాని రెండాశౌచములొకతూరిసంభవించినచో సమానతంత్రమున రెంటికొకతూరియేశుద్ధియగు. సమకాలములగు రెండుసజాతీయాశౌచములు ముందువెనుకగాప్రాప్తించి కలసినచో మొదటియాశౌచకాలమునశే శుద్ధియగు. అసమకాలములగు రెండాశౌచములగు సజాతీయములై కలసినచో ముందటిదికాని వెనుకటిదికాని యేయాశౌచమధిక కాలముగలదియో జాయాశౌచముయొక్కకాలమున శుద్ధియగు. మొదట ప్రాప్తించిన యాశౌచమల్పమైనదైనను పిమ్మట ప్రాప్తించిన యాశౌచముయొక్క సగముకాలము కంటె మించితకాలముగలదైనచో నాయల్పాశౌచమునశే శుద్ధియగు. విజాతీయాశౌచములు కలసినపుడు సమమైనట్టిగాని అధికమైనట్టిగాని శావాశౌచమున జాతాశౌచము నకు శుద్ధిగల్గు. జాతాశౌచమే యధికకాలముగలదగుచో నాజాతాశౌచమునశే శుద్ధియగు ఒకపూర్ణాశౌచము నవలంబించుచుండ పదవదినమున మరియొక పూర్ణాశౌచము ప్రాప్తించినచో మొదటి యాశౌచమునకు పిమ్మట పిమ్మటియాశౌచమును రెండుదినములవలంబింపవలయు ఆమరియొక పూర్ణాశౌచము మొదటి యాశౌచముయొక్క పదవదినమునందలి యెనిమిదవ యామమున సూర్యోదయమగులోగా ప్రాప్తించినచో నా పిమ్మటి యాశౌచము మూడుదినములవలంబింపదగును. తలిదండ్రులయొక్క మరణాశౌచముతో మరియొక యాశౌచము కలసినపుడు పూర్వము ప్రాప్తించినట్టిగాని పిమ్మట ప్రాప్తించినట్టిగాని తలిదండ్రులయొక్క యాశౌచమునశే శుద్ధిగల్గు. దాహకునకు

దహానమిత్తమున ప్రాప్తించినయాశౌచము మరియొకయాశౌచముతో కలసినపుడుగూడ దహనాశౌచమునకే శుద్ధిగల్గును. తలిదండ్రులకు పుత్రుడు జనించుటవలన గలిగెడి జాతాశౌచము మరియొక యాశౌచముతో కలసినపుడు పుత్రజననాశౌచమునకేశుద్ధిగల్గు. పుత్రిక జనించినపుడుగూడ నిట్లేతెలియదగును. తండ్రిప్రేతను సంస్కరించినవాడైనచో పూర్వమైనట్టిగాని పరమైనట్టిగాని ప్రేతాశౌచమునకే పుత్రజననాశౌచము నివర్తించు. సంస్కరించెడివాడుకానిచో మృతాశౌచముగూడ పుత్రజననాశౌచమునకే నివర్తించు. కొందరు ప్రేతను సంస్కరించినవానికిగూడ పుత్రజననాశౌచమే పరిబలమునిరి. తండ్రి మరణించినందువలన గలిగిన యాశౌచమధ్యకాలమున తల్లి మృతినొందినచో తండ్రియాశౌచమును పదిదినములవలంబించినపిదప తల్లియాశౌచమును పక్షిణి యవలంబింపవలయును. తండ్రి సన్యసించినను దుర్మరణమునొందినను ఇట్లు తల్లి యాశౌచము పక్షిణికాలేరదు. ఇకనేమన తల్లి మృతినొందినది మొదలు పూర్ణాశౌచమునే యవలంబింపవయును. తల్లి మృతినొందుటవలన గల్గిన యాశౌచమధ్యకాలమున తండ్రి మృతినొందినచో తండ్రి మృతి నొందినది మొదలుకొని పూర్ణాశౌచము నవలంబింపదగును. అనుగమనము జేసినపక్షమున తల్లి మరియొక దినమున మృతినొందినను తన్నిమిత్తమున దశాహానంతరము పక్షిణ్యాశౌచ మునవలంబింపనక్కరలేదు ఇకనేమన తంత్రియునే అనఁగా తండ్రియాశౌచమునకే శుద్ధి గల్గును. అనుగమనము చేయకయే దైవవశమున తండ్రి మృతినొందిన దశాహమునకు లోగడ తల్లి మృతినొందినచో తన్నిమిత్తమున పిత్పదశాహానంతరము పక్షిణ్యాశౌచము విధింపబడి అదియు పదవదినమునకుపూర్వమేయగు పదవదినము మొదలగువానియందైనచో వెనుకచెప్పబడినరీతిని దినద్వయాద్యాశౌచవృద్ధికలదని తెలియదగు ఈపక్షమున పక్షిణి మధ్యకాలమునగాని దినద్వయమధ్యకాలమునగాని తండ్రి మృతినొందినది మొదలుకొని పదునొకండవదినమునకే కర్తకు తాత్కాలికమగు శుద్ధిగల్గునుకాన తండ్రినిగూర్చి స్వతం త్రైకోద్దిష్టమునుచేయదగును తండ్రిసంబంధమగు మరణాశౌచమునొక్క మధ్యకాలమున దేశాంతరమందున్న తల్లియొక్క మరణవార్త వినబడినచో తల్లికృతక్రియయగుబో నీవర్త మానాతికాన్తాశౌచములకు రెంటికి సమతంత్రమునే శుద్ధిగల్గును. తల్లియొక్క ప్రేత కర్మ నిర్వర్తింపబడినిచో తండ్రియొక్క దశాహమైనపిదప తల్లినిమిత్తమున పక్షిణ్యాశౌ చమునవలంబింపవలయును తల్లియొక్క మరణాశౌచము నవలంబించుచుండ మధ్యకాల మున దేశాంతరమృతుడగు తండ్రియొక్క మరణము వినబడినచో నది మొదలుపదిదినములు తండ్రియొక్క యాశౌచము నవలంబింపవలయును దేశాంతరమున మృతులగు తలిదండ్రుల యొక్క మరణములు రెండు నొకకాలమున వినబడినచో నారెండాశౌచములకును పయ

తంత్రిమున శుద్ధిగల్గును. అతికాన్తాశౌచము వర్తమానాశౌచమును కలసిచో వర్తమానాశౌచముచే నతికాన్తాశౌచమునకు శుద్ధిగల్గును. అతికాన్తాశౌచ మెక్కుడుకాలము గలదగుచో నాయతికాన్తాశౌచమునచే వర్తమానాశౌచమునకుశుద్ధిగల్గును. ఇట్లే దాహాదులకుగూడ నతికాన్తాశౌచమునచే వర్తమానాశౌచము నివర్తించును. ఈవర్తమానాతికాన్తాశౌచములకు రెంటికి నిమిత్తములగు మరణముల రెంటియందును తానే యగ్నిదానమొనర్చినచో వర్తమానాశౌచమే పరిబలమగును. తలిదండ్రులవిషయమున నీవిధి చెల్లదు వెనుకచెప్పబడినవిధియే చెల్లదగును మరియు ముందుగానొకనికి దహనసంస్కారముజేసి నాయాశౌచమధ్యకాలమున మరికొందరి బంధుగులనొకనిగాని ఇద్దరుగాని యనేకులగాని దహించినచో నపుడు మొదటియాశౌచమునచే పిమ్మటి యాశౌచములకును తత్సంబంధములగు పైత్రికకృత్యములకును సమాప్తిచేయదగు ఏకోద్దిష్టముమాత్రము ఆయామరణములయొక్క పదునొకండవదినములందుచేయదగును. జ్ఞాతిదహనముజేసినాయాశౌచమధ్యకాలమున తలిదండ్రులదహించినచో నపుడు పూర్వాశౌచమున శుద్ధికలుగనేరదు. ఇకనేమున తలిదండ్రులలు దహించినదిమొదలుకొని పూర్ణాశౌచమునే యవలంబింపవలయును ఇదిసన్నిపాతాశౌచనిర్ణయము.

—♦ గ్రామాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ యావద్గ్రామస్యమధ్యేతు శవం ప్రేతస్యతిష్ఠతి।
గ్రామస్యతావదాశౌచం నిర్హ్రాతేశుద్ధిరిష్యతే ॥

తా॥ ఎంతకాలము గ్రామమధ్యమున ప్రేతశరీరముండునో అంతకాలము గ్రామమునకాశౌచము. ఆప్రేతశరీరము గ్రామమునుండి వెలుపలకు తీసుకపోబడి దహింపబడినపిదప గ్రామమునకు శుద్ధిగల్గును. ఈశ్లోకమునందలి "తు" అనుశబ్దము శవమును వెలుపలకుగొని పోయి దహించుటయే గ్రామముయొక్క శుద్ధికికారణమగునుకాని తదితరమగు స్నానాదులక్కరలేదను విశేషమును సూచించుచున్నది.

శ్లో॥ ఏకాదశధనుర్మాత్ర వ్యవేతేవీధికాంతరే।
చతుష్పథవ్యవాయేపి నారాచాన్తరయేతథా ॥
అంతశ్చవనిమిత్తస్తు నదోషఇతిసూరయ ॥

తా॥ పదునొకండు ధనుస్సులదూరము వ్యవధానముగల వీధ్యన్తరమునందును శాల్మలిత్రోవలుకలసిల ప్రదేశము వ్యవధానముగాగల వీధ్యన్తరముననును బాణపాతము

(వేగముగవిడువబడిన బాణముపోవునంతటిదూరము) వ్యవధానముగల ఏకవీధియందును శవముగ్రామమధ్యముననుండుట నిమిత్తముగాగల గ్రామాశౌచములేదు.

శ్లో॥ చతుశ్శతద్విజోపేతే గ్రామేవీథ్యన్తరేతథా।
ఏకాదశధనుర్మాత్రాదర్వాచీనేపినాస్యశుం॥

తా॥ నాల్గువందలయుంది బ్రాహ్మణులు నివసించెడి గ్రామమున పదునొకండు ధనుస్సుల వ్యవధానములేని వీథ్యన్తరమునగూడ నీగ్రామాశౌచములేదు

శ్లో॥ స్త్రీశూద్రానాథబాలానాం శవస్థితియత్రతు।
తత్రాశౌచంగృహస్యైవ గ్రామదోషోనవిద్యతే॥

తా॥ స్త్రీయొక్కయు, శూద్రునియొక్కయు, దిక్కులేనివానియొక్కయు, బాలునియొక్కయు, శవము గ్రామమునందున్నను అగ్నహోమమునకుమాత్రమే యాశౌచముగాని గ్రామమునకులేదు అనగా నేకవీథియందుగూడ దోషములేదని భావము.

శ్లో॥ వీథ్యన్తరేపితుగ్రామ ఏకవింశతిమందిరే।
బహుదూరవ్యవాయేపి శావాశౌచమితిస్మృతం॥

తా॥ ఇరువదియొక్క సంఖ్య గల్గినట్టిగాని అంతకు లోబడిన సంఖ్యగల్గినట్టిగాని గృహములుగల గ్రామమున చాలదూరము వ్యవధానమున్నను వీథ్యన్తరమైననుగూడ శవనిమిత్తకమగు గ్రామాశౌచముకలదు,

శ్లో॥ అగ్నిసూత్రితహోతవ్యే శవదోషోనవిద్యతే॥

తా॥ అగ్నిహోత్రినహోమము జేయువలసివచ్చినపుడా శవనిమిత్తకమగు గ్రామాశౌచమేలేదు అనగా మొనక చెప్పబడిన శవదోషము శ్రౌతకర్మ వ్యతిరిక్తవిషయమని భావము.

శ్లో॥ గ్రామమధ్యగతోయావచ్ఛవస్థితికస్యచిత్।
గ్రామస్యతావదాశౌచం నిర్గతేశుచితామియాత్॥

తా॥ ఏయొకానొకనియొక్కగాని శవము గ్రామమధ్యనుండువరకు గ్రామమున కాశౌచము అదిగ్రామముయొక్క కొలుపలకు గొనిపోబడిన పిమ్మట గ్రామమునకు శుద్ధిగల్గును అని వృద్ధమనువుపలికెను.

శ్లో॥ నాద్యాదంతశ్చవేగ్రామే నాధీయ్యాన్నజహోతిచ।
తానివీథ్యన్తరేకుర్యా ద్ధనురేకాదశాన్తరే॥

తా॥ గ్రామమధ్యను శవమున్నచో నా గ్రామమున పశునొకండు ధనుస్సుల దూరమునకులోగడ భోజనము అధ్యయనము హోమము మొదలగుకర్మల జేయజనదని మనువు చెప్పె.

శ్లో॥ అంతశ్శవోయదాగ్రామః తస్మిన్గ్రామేతదాలయే ।
నిత్యైమి త్తికంకామ్యం నకుర్యాదితిశాసనం।
శ్రుతిస్మృతోర్వ్యరోధేతు శ్రుతిరేవబలీయసీ ।
తస్మాదంతశ్శవేగ్రామే జుహుయాచ్ఛ్రౌతపావకం ॥

తా॥ గ్రామమధ్యను శవమున్నచో నా గ్రామమునగాని ఆయింటగాని నిత్యనై మి త్తిక కామ్యరూపములగు నేకర్మలను నాచరింపజనదని స్మృతిశాసించె శ్రుతిస్మృతులకు విరోధముకల్గినపుడు శ్రుతియే బలవత్తరముకాన గ్రామమధ్యను శవమున్నను శ్రౌతాగ్ని హోత్రిచేయవచ్చును అని మరియొక స్మృతియందు చెప్పబడెను.

శ్లో॥ గ్రామస్థేశవచండాలే శూద్రేప్యశుచిసన్నిధౌ ।
నాధ్యేతవ్యంనభోక్తవ్యం నహోతవ్యంకదాచన ॥

తా॥ శవముగాని చండాలుడుగాని గ్రామమందున్నను శూద్రుడు సమీపమునం దున్నను అపవిత్రములగు పదార్థములయొక్క సన్నిధానమునను అధ్యయనము భోజనము హోమము మొదలగునవి చేయజనదని సంగ్రహమున చెప్పబడెను మరియు.

శ్లో॥ చతుశ్శతాధికైర్విప్రై స్సంపూర్ణేగ్రామమధ్యమే।
విశేషంసంప్రవక్ష్యామి జపహోమార్చనంప్రతి॥
అంతశ్శవస్యదోషస్తు నాస్తిశ్రోత్రసమాచరేత్ ।
గ్రామేనారాచవిచ్ఛన్నే కుర్యాద్భిన్నేతథాపథి॥
వీథ్యన్తరేవామృతకే హరేరర్చాంసమాచరేత్ ।
అనాథానుపనీతానాం శూద్రాణాంచతథాస్త్రియాం ॥
అంతశ్శవస్యదోషస్తు గ్రామాదానచలివ్యతే।
మునీనాంచయతీనాంచ పరకాయప్రవేశినాం ॥
మరణంయత్రసంభూతం తత్రిదోషోనలిప్యతే।
శూద్రాదీనాంతుమరణం సంభవేద్యత్రకుత్రచిత్ ॥
ఆశౌచంగృహమాత్రస్య గ్రామాశౌచంనవిద్యతే ।

కుటకేపత్తనేచైవ ఖర్వటేరాజధానిషు ॥
గ్రామేణవార్చనంకుర్యా త్తత్రిదోషోనవిద్యతే ॥

తా॥ నాల్గువందలకుమించిన బ్రాహ్మణులు నివసించుచున్న గ్రామమున జపహోమార్చనములవిషయమున విశేషము చెప్పబడుచున్నది అట్టిగ్రామముయొక్కమధ్యను శవమున్నను గ్రామాశౌచములేదు కాన జపాదులుచేయదగు బాణవేగమునకుమించిదూరమునగాని నాల్గుతోరణములకలసిన తావు వ్యవధానముగా గల్గిట్టిగాని వీధ్యంతరమున విష్ణుపూజాదికము చేయువచ్చును దిక్కులేనివారు ఉపనీతులుకానివారు శూద్రులు స్త్రీలు వీరియొక్కశవము గ్రామమునసున్నను గ్రామమునకాశౌచములేదు ఇట్లే మునులు యతులు పరకాయపరివేశము నాచరించువారు వీరియొక్క మరణమునగూడ గ్రామాశౌచములేదు శూద్రాదులయొక్క మరణమునందు ఆమరణమునొందినగృహమునకే యాశౌచముగాని గ్రామాశౌచములేదు పట్టణము రాజధాని మొదలగువానియందు శవనిమిత్తకమగు దోషములేదు కాన దేవతార్చనము అధ్యయనము మొదలగునవి సమంత్రముగ చేయదగునని స్మృత్యంతరమున చెప్పబడెను మరియు.

శ్లో॥ సహస్రవిప్రసంకీర్ణే గ్రామేతదధికేపివా ।
ఆలయస్యసమీపేతు త్రింశద్దండాంతరేమృతౌ ॥
అర్చనస్నపనాదీని నకుర్యాదపిత్రత్రతు ॥

తా॥ వేయిమంది బ్రాహ్మణులచేనిండియున్న గ్రామమునగాని అంతకు మించిన బ్రాహ్మణులుగలగ్రామమునగాని ఆలయమునకు సమీపమున ముప్పదిదండముల దూరమునకులోగడ మరణము సంభవించినచో ఆర్చనము అభిషేకము మొదలగునవి చేయజనదను నది యొకానొకపుడు ఆగంతుకులగు వేయిమంది బ్రాహ్మణులచే నిండియున్న ఇరువది యొక్క గృహములుగల చిన్నగ్రామమువిషయమని తెలియదగు మరియు.

శ్లో॥ ఏకవీధ్యాంసమారూఢే ఏకవింశద్గృహేస్థితే।
త్రింశద్ధనుషిచాధస్తే దైవంపిత్र్యంచవర్జయేత్ ॥
శూద్రాణాంమరణంస్యాచ్చే ద్గ్రామమధ్యేకథంచన ।
ఆశౌచంగృహమాత్రస్య గ్రామాశౌచంనవిద్యతే ॥

తా॥ ఏకవీధియందు శవమున్నను ఇరువదియొక్క గృహములుగల గ్రామమైనచో నాగ్రామమునందెచ్చట శవమున్నను పెద్దగ్రామమందైనను ముప్పదిధనుస్సుల పరిమాణమునకు లోబడినదూరమున శవమున్నపుడును దేవకర్మనుగాని పితృకర్మనుగానిచేయదగదు.

గ్రామమధ్యమున కూచ్చిలు మొదలగువార మృతినొందినను ఆయాశౌచము మృతినొందిన గృహమునకేగాని గ్రామమునకులేదు అని స్మృత్యంతరమున చెప్పబడెను.

శ్లో॥ పూజామధ్యేమృతేతూష్ణీం పూజాశేషంసమాపయేత్ ।
పరిత్యక్తాయాంపునఃపరిత్యక్తే నిర్వృతేశేషమాచరేత్ ॥

తా॥ దేవుని పూజించుచుండ నామధ్యకాలమున గ్రామమున యొకానొకడు మృతినొందినవాడగుచుండగా పూజాశేషమును అమంత్రికముగా సమాప్తినొందింపదగు పరిత్యక్తయండైనచో ఆమృతినొందినవాని శవము గ్రామమునొక్క వెలుపలకు గొనిపోయి దహింపబడిన పిదప పరిత్యక్తశేషమును సమంత్రముగనే సమాప్తినొందింపవలయును.

శ్లో॥ పరిత్యక్తాదిషుకాలేషు యస్మిన్గ్రామేమృతిర్భవేత్ ।
శీఘ్రంబహిశ్శవంనీత్వా కర్మశేషంసమాపయేత్ ॥
అగ్రహారేహరేఃపూజా వర్తమానాతుయత్రచ ।
అంతశ్శవోయదిభవే త్తతోసీత్వాతదాబహిః ॥
తచ్ఛవంభస్మసాద్యావ త్తావత్తంత్రేణపూజయేత్ ॥

తా॥ దేవతాపరిత్యక్తాదులు జరుగుచున్నపుడాగ్రామమున మరణముసంభవించినచో శవమును శీఘ్రముగ వెలుపలకు గొనిపోయి కర్మశేషమును పూరింపదగును అగ్రహారమండైనను విష్ణుపూజ జరుగుచుండ నందు మృతిసంభవించినచో వెంటనే యా శవమును గ్రామము వెలుపలకు గొనిపోయి భస్మముచేయువరకు తంత్రముగ అనగా నమంత్రికముగ పూజింపవలయునని స్మృత్యంతరమున చెప్పబడె ఈ శ్లోకమున "భస్మసాత్" అని యనుటవలన దహనానంతరమే గ్రామాశౌచమునివర్తించుగాని వెలుపలకు గొనిపోయినంతమాత్రమున నివర్తింపదని భావము "నిర్వృతేశుచితామియాత్" అనువచనముకూడ దహనమైనపిదపనే యాశౌచనివృత్తిని ఉపలక్షణముచే బోధించు గృహాశౌచముకూడ నిప్పే దహనమగువరకనువర్తించునని తెలియదగును మరియు.

శ్లో॥ నతావచ్ఛుధ్యతేభూమి ర్యావత్తత్సాద్యదనిర్దశం।
నతత్రికర్మకుర్వీత పిత్ర్యంవైవాదికంక్వచిత్ ॥

తా॥ ఏపరిదేశమున మృతినొందెనో ఆపరిదేశమునకు మరణదశావామతిక్రమించు వరకు శుద్ధిగలుగనేరదుగాన నచ్చట దేవకర్మనుగాని పిత్రకర్మమునుగాని చేయదగదను దశాపర్యంతము గృహాశౌచవిధానము ఆగృహమున ప్రేతకర్మచేయుపక్షముననని తెలియ దగును.

శ్లో॥ దహనాంతంగృహాశౌచం యత్రపిండోదకక్రియా ।
దశరాత్రమితిజ్ఞేయం ప్రేతస్తత్రైవతిష్ఠతి ॥

తా॥ ఏగృహమున మృతినొందెనో నాగృహమునకు శవదహనమగువరకేయాశౌచము ఓపరిదేశమున వాప్రేతనుద్దేశించి పిండదానము ఉదకదానము చేయబడునో ఆపరిదేశమునకు దశరాత్రాశౌచము ఆపరిదేశముననే ప్రేతనివసించునని స్మరింపబడెను. గృహమునందు ప్రేతక్రియజేయుటయున దాయిదులకు పిండోదకదానమును తదితరులకు పాలచేతను ఉదకముచేతను పూరింపబడిన రెండుఘటముల స్థాపించుటయుననితెలియదగు ఆరెండుఘటములు దశాహపర్యంతముండును ప్రేత ఆయుదకమున స్నానముజేసి పాలను. త్రాగుటకై పరిత్యజించినము వచ్చుచుండుగాన దశాహపర్యంతము గృహమునకుగూడ యాశౌచము ఈరెండువిధములగు ప్రేతక్రియను చేయనిపక్షమున గృహమునశాశౌచములేనేలేదు కొందరు గృహయజమానునకాశౌచముగల్గినమాత్రమున వానిసంబంధమున గృహమునకు గూడ యాశౌచముగల్గును.

శ్లో॥ ద్రవ్యాణిసంబంధాదఘా గృహస్వాశుచీనిచేత్ ॥

తా॥ యజమానుని యాశౌచదినములయందు వానిసంబంధములగుద్రవ్యములుగూడ నపవిత్రములగునని స్మరింపబడెగాన గృహముగూడ ద్రవ్యమేగాన నిట్లుచెప్పదగుననిరి యజమానునకాశౌచములేనిచో నెవరిమతమునను గృహాశౌచములేదు.

—♦ ఇంకగ్రామాశౌచసంగ్రహము. ♦—

తా॥ గ్రామమధ్యనెంతకాలము శవముండునో యంతకాలము గ్రామమునకాశౌచము శవమును గ్రామము వెలుపలకు గొనిపోయి దహించినపిదప గ్రామమునకుశుద్ధిగల్గు గృహమునకుగూడ నిట్లేనని తెలియదగు గృహమున పిండోదకములనిచ్చినను పాలచేతను ఉదకముచేతను పూరింపబడిన రెండుఘటములనుంచినను గృహమునకుదశరాత్రిమాశౌచము అవిలేనిచో నేమియులేదు గృహాధిపతికాశౌచముగల్గినచో తత్సంబంధమున గృహమునకు గూడ యాశౌచమేనని కొందరనిరి గృహస్వామికాశౌచములేనిచో నెవరి మతమునను గృహమునకాశౌచములేదు స్త్రీలు శూద్రులు అనాథులు అనుపనీతులు వీరిశవము గ్రామ మధ్యనున్ననూ గ్రామమున కాశౌచములేదు ఆగృహమునకుమాత్రమే యాశౌచము ఉప నీతుడు మృతినొందినచో ఏశ్రౌతి (వీధి)యందుపనీతుడగువాని శవముండునో ఆవీధికి పదునొకండుబారల దూరమునకు లోగడనున్న పరిదేశమునన్న మరియొక వీధికిగూడ వాయాశౌచమువర్తించు పదునొకండుబారలదూరమునకు మించిన దూరముననున్న వీధ్య

స్థగమునకాశౌచములేదు ఇల్లై నాల్గుతోర్పులుకలసిన పరిదేశము వ్యవధానముగా నున్నను బాణవేగము పరిసరించుదూరముకంటె మించిన దూరమున్నను శవనిమిత్తకమైన యాశౌచము వర్తింపదు. ఏగ్రామమున నాల్గువందలకు మించిన బ్రాహ్మణులు ఆగంతుకులుగాక నిత్యము వసించుచుందురో ఆగ్రామమున పదునొకండుబారలకు లోబడిన దూరమునన్న వీధ్యన్తరమునగూడ శవనిమిత్తకమైన యాశౌచములేదు పత్తనమునందు ఎచ్చట శవమున్నదో అగ్రహారమునకుదక్కి తదితరపరిదేశమునకాశౌచములేదు. ఏగ్రామమున ఇరువదియొకటిగాని అంతకులోబడిగాని బ్రాహ్మణగృహములుగలవో ఆగ్రామమునన పదునొకండుబారలదూరమునకు లోగడనున్న వీధ్యన్తరమునకుగూడ యాశౌచముగలదు. ఈయాశౌచముపక్రమింపబడని వైశ్వదేవాదులవిషయము వైశ్వదేవాదులనుపక్రమించిన పిదప గ్రామమునందెవడైనను మృతినొందినచో సుఖముగా నా కర్మశేషమును పూరింప దగును అగ్నిహోత్రవిషయమై గ్రామాశౌచములేనేలేదు పూజజేయుచుండ మధ్యకాలమున నెవడైనను మృతినొందినచో మంత్రములనుచ్చరింపక తంత్రమాత్రమున నాపూజాశేషమును పూరింపదగును. దేవతాప్రతిష్ఠ జరుగుచుండ నామధ్యకాలమున నెవడైనను మృతినొందినచో వానిని దహించిన పిదపనే సమంత్రముగ ప్రతిష్ఠాశేషమును సమాప్తినొందింపవలయుగాని తంత్రమాత్రమున పూరింపదగదు ఇది గ్రామాశౌచనిర్ణయము.

—♦ సంపర్కాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ శవానుగమనేచైవ శవనిర్హరణేతథా।
ఆతురవ్యంజనేచైవ శవస్యదహనేపిచ॥
బహుప్రకారమాశౌచం తదీయానాంనకించన।
అదృష్టార్థేష్వనాధానాం కృతేప్వేతేషునాస్త్యఘమ్॥

తా॥ సపిండుడుకానివానియొక్క శవముతోగూడ నడచినను సపిండుడుకానివాని శవమును దహించినను సపిండుడుకానివాని మరణమున విలపించువారినూరడించినను సపిండుడుకానివాని శవమును వహించినను పలువిధములుగల యాశౌచము కలుగుచున్నది ఇదియుపలక్షణముకాన అలంకరణాదులు చేసినపుడుగూడ యాశౌచము కలదని తెలియదగును ఈయర్థమంతయు నిహరణ శబ్దముచలనచే బోధింపబడునని కొందరనిరి ఇది సంపర్కాశౌచమనబడును ఈయాశౌచము వెనుకచెప్పబడిన శవానుగమనము మొదలగు పనులజేసినవానికొకనికేకల్గునుగాని వానిపుత్రులు భార్య మొదలగువారికిలేదు వానిద్రవ్యమునకుగూడలేదు పుణ్యమునుగోరి అనాథలగు ప్రేతలకు దయతో దహనము మొదలగు

వానిని జేసినచో నాశౌచములేదు స్నానమాత్రమున శుద్ధిగలుగును ఇచ్చట "అనాథలు" అనుటవలన అనుపనీతులు మొదలగువారుకూడ గ్రహింపబడుదురు. అందుసవర్ణుని శవము ననుగమించినచో,

శ్లో॥ అనుగమ్యేచ్ఛయాప్రేతం జ్ఞాతిమజ్ఞాతిమేవవా।
స్నాత్వాసచేలంస్పృష్ట్వాగ్నిం ఘృతప్రాశ్యవిశుద్ధ్యతి॥

తా॥ జ్ఞాతియొక్కగాని జ్ఞాతికానివానియొక్కగాని శవమును బుద్ధిపూర్వముగ అనుగమించినచో (కూడనడచినచో) సచేలస్నానముజేసి అగ్నిని స్పృశించి ఘృతప్రాశనముజేసి శుద్ధుడగునని పరాశరుడు పలికె కొందరు జ్ఞాతియొక్క శవమునను గమించుట మొదలగునవి విధివిహితములేకాన ఘృతప్రాశనాగ్ని స్పర్శనములక్కరలేదు కాన నీశ్లోకమునందలి జ్ఞాతిశబ్దమునకు మాతామహుడు మొదలగు బంధువనియు అజ్ఞాతిశబ్దమునకు బంధుత్వములేని ఏయొకానొకడైనను అనియునర్థము వర్ణింపదగునని జ్ఞాతిశబ్దమునకు ముఖ్యార్థమునే చెప్పదగునని మరికొందరనిరి వా స్తవముగ విచారించినచో జ్ఞాతిశబ్దమునకు ముఖ్యార్థమును పరిత్యజించుటకు తగుప్రమాణము కనబడదుకాన జ్ఞాతిశవమునను గమించి నపుడుగూడ ఘృతప్రాశనాదులవశ్యముచేయదగు మరియు.

శ్లో॥ అనుగమ్యాంభసిస్నాత్వా స్పృష్ట్వాగ్నింఘృతభుక్శుచిః।

తా॥ శవమునను గమించినచో సచేలస్నానముజేసి అగ్నిని స్పృశించి ఘృతప్రాశనముజేసి శుద్ధుడగునని యాజ్ఞవల్క్యుడుపలికె.

శ్లో॥ ప్రేతభూతంద్విజంవిప్రో యోనుగచ్ఛతికామతః।
స్నాత్వాసచేలంస్పృష్ట్వాగ్నిం ఘృతంప్రాశ్యవిశుద్ధ్యతి॥

తా॥ ఏబ్రాహ్మణుడు మృతుడగు బ్రాహ్మణుని శవమును బుద్ధిపూర్వముగ ననుగమించునో ఆబ్రాహ్మడు సచేలస్నానముజేసి అగ్నిని స్పృశించి ఘృతప్రాశనముజేసి శుద్ధుడగునని కూర్మపురాణమున చెప్పబడెను. ఘృతప్రాశనముజేసిన పిమ్మట తిరిగి స్నానముజేయవలయును ఎట్లన.

శ్లో॥ అనుగమ్యానరంప్రేతం తద్జ్ఞాతీననుసృత్యచ।
స్నాత్వాఘృతంచమథ్వాత్వా పునఃస్నానంసమాచరేత్॥

తా॥ మృతినొందినవానిని వానిజ్ఞాతులను అనుగమించినచో స్నానముజేసి ఘృతప్రాశనముజేసి తిరిగి స్నానముజేయవలయునని శుక్రవచనము ప్రాణాయామములగూడ జేయవలయు ఎట్లన.

శ్లో॥ అనుగమ్యశవంబుద్ధ్యా స్నా త్వాస్పృష్ట్వాహు తాశనం।
సర్పిఃపాశ్యపునస్నా త్వా పా ర్ణాయా మైర్విశుద్ధ్యతి ॥

తా॥ బుద్ధిపూర్వముగ శవముననుగమించినచో స్నానముజేసి అగ్నిని స్పృశించి ఘృతపాశనముజేసి తిరిగి స్నానముజేసి పాణాయామములజేసినచో శుద్ధుడగునని చమక వచనము.

శ్లో॥ ఆర్ద్రవస్త్రంపరిత్యజ్య శుష్కవస్త్రేణమజ్జనం।
శవానుగమనేఽశౌచే పునస్నానంవిధీయతే ॥

తా॥ శవమునుగమించినవాడును తురకకర్మజేయించుకొనినవాడును పరిధమున స్నానముజేసి తడిబట్టను విడిచి తిరిగి పొడిబట్టను ధరించి స్నానముజేయవలయు ననిమరియొక స్మృతియందు చెప్పబడెను పొడిబట్టలభింపనిచో పదిరెండుమారులు విదల్పబడిన వస్త్రముచే తిరిగి స్నానముజేయవలయు దిక్కులేనివారు మొదలగువారి విషయమున స్మృత్యంతరమునందు,

శ్లో॥ అనాథమనుపేతంచ ప్రేతంకన్యామనువ్రజన్ ।
అనూచానక్రతుశ్రేష్ఠం నప్రాశ్నీయాద్ఘృతంద్విజః ॥

తా॥ దిక్కులేనివానియొక్కయు ఉపనయనముకానివానియొక్కయు కన్యయొక్కయు ఒకగురువునుండి సాంగముగ వేదము నభ్యసించినవానియొక్కయు క్రతువుల నాచరించినవానియొక్కయు శవముతోగూడ నడచినను ఘృతపాశనము జేయనక్కరలేదని చెప్పబడి అగ్నిస్పర్శనుగూడ జేయనక్కరలేదు ఎట్లన,

శ్లో॥ మృతంబాలంచవృద్ధాంశ్చా నాథంవిప్రమనువ్రజన్ ।
ద్విజఃస్నా నేనశుధ్యేత ఘృతపాశాగ్ని నావినా ॥

తా॥ మృతినొందినబాలుని వృద్ధులను దిక్కులేనివానిని బ్రాహ్మణులగు వీరిని బ్రాహ్మణుడనుగమించినపుడు స్నానమాత్రమున ఘృతపాశనాగ్ని స్పర్శనములతో నిమిత్తములేకయే శుద్ధుడగునని జాబాలివచనము అగ్నిస్పర్శనము ఘృతపాశనము జేయ వలసివచ్చినపుడవలంబింపనిచో,

శ్లో॥ అగ్న్యభావేఘృతాభావే సచేలస్నానమాచరేత్ ।
సవ్యాహృత్యాచగాయత్ర్యా దశకృత్వోభిమంత్రితాః॥
అర్ధాంజలీరపఃపీత్వా శుద్ధిమాప్నోతివై ద్విజః ॥

తా॥ అగ్నిస్పృశము లేనపుడు సచేలస్నానముజేసి వ్యాహృతులతోగూడిన గాయ
త్రీమంత్రముచే పవిపర్యాయములభిమంత్రింపబడిన సగముదోసిలి యుదకమును తాగి
బ్రాహ్మణుడు శుద్ధుడగునని స్మృత్యన్తరమున జెప్పబడెను.

శ్లో॥ ప్రేతస్యపాదయోరగ్రే నగచ్ఛేయుఃకదాచన।
యస్మాదగ్రేతుగంత్యాణాం ఆయుఃక్షీణంపదేపదే ॥
మృతస్యపశ్చాద్గమనే ప్రాయశ్చిత్తంవిధీయతే।
కిల్బిషాదగ్రగమనే నిష్కృతిరోన్నపద్యతే ॥

తా॥ శవమునకుగమించువారు శవమునొక్క పాదములకంటె ముందునడువబదదు.
అట్లునడచినచో ఆయుఃక్షీణమగు వెనుకవిధింపబడిన ప్రాయశ్చిత్తము
శవము వెనుక నడిచినపుడేయగు ముందునడచినచో దానికి ప్రాయశ్చిత్తమేలేదు అని
స్మృత్యన్తరమున విశేషము చెప్పబడెను శవముతోగూడ నడిచినవారును శవమును వహిం
చినవారును దాహకునితోగూడ గ్రామమున బ్రవేశింపవలయు ఎట్లన,

శ్లో॥ పరివేశనాదికంకార్యం దాహకేనావినైవతు।
వోఢ్రాచైవానుగంతాచ పురాస్నానాచ్చయోసితాం॥
అస్నాత్వాచేద్విశేద్గ్రామం శ్మశానాన్బుద్ధిపూర్వకం।
త్రిరాత్రేణవిశుద్ధిఃస్యా దమత్వాహ్నేతథైవచ ॥

తా॥ శవమును వహించినవారును కూడనడచినవారును దహనముజేసినవానితో
గూడ నేగ్రామమున బ్రవేశింపదగును మరియు ఈశవమును వహించినవారును శవముతో
గూడ నడచినవారును తాము బుద్ధిపూర్వముగ స్నానముజేయుక గ్రామమున బ్రవేశించి
నను ఇంటివద్ద స్త్రీలు స్నానముచేయుకపూర్వము గ్రామమున బ్రవేశించినను త్రిరాత్ర
శౌచము ననలంబింపవలయు ఇది బుద్ధిపూర్వముగ కానిచో నేకరాత్రమేయగును అనగా
శవమును వహించినవాడును అనుగమించినవాడును స్త్రీలు స్నానముజేసినపిదప తాము
కూడ స్నానముచేసి దాహకునితోగూడ గ్రామమున బ్రవేశింపవలయు.

సూ॥ అనుగమ్యాన్వాభాష్యాగ్ర్యానగ్నిం స్పృష్ట్వాపునరవగాహ్య
తైస్సహాద్వారంవిశేరన్ ॥

తా॥ సవర్ణులయొక్క శవమునకుగమించినను ఆస్పృతినొందినవారిబంధువులదీనవచన
ములచే నూరడించినను అగ్నిని స్పృశించి తిరిగి స్నానముజేసి ప్రేతము దహించినవారితో
గూడ గ్రామమున బ్రవేశింపదగునని వృద్ధవసిష్ఠునిచే జెప్పబడెను ఇచట అగ్నిస్పర్శనము

ఘృతప్రాశమునకుగూడ నుపలక్షణము దహించినవానితోగూడ ననుటచే వానికంటె పూర్వము పరివేశింపదగదనిభావము శవమునందుగమించినచో నాదినమున కర్మార్హతలేదు ఎట్లన,

శ్లో॥ మృతముద్దిశ్యయోగచ్ఛేత్ ఘృతపాశనమాచరేత్ ।
వర్జయే త్తదహోరాత్రం జపహోమార్చనాదికం॥

తా॥ ఎవడు శవముతోగూడ నడచి శుద్ధికొఱకు ఘృతప్రాశనముజేయునో వాడు ఆరాత్రింబవలు జపము హోమము పూజనము మొదలగువాని జేయజనదు అని స్మృత్యంతరమున జెప్పబడెను మరియు.

శ్లో॥ శ్మశానమధ్యగత్వాతు యోనరోమామధార్చయేత్ ।
సప్తజన్మకృతంపుణ్యం తత్క్షణాదేవనశ్యతి ॥
అనుగమ్యనరంప్రేతం ఇచ్ఛయాయస్తుమానవః ।
ఆరాధయితుమిచ్ఛేన్నా సప్రజత్యధమాంగతిం ॥
హరణంచతథాకృత్వా మృతకస్యావసుంధరే ।
భుక్త్వాశౌద్ధంమహాభాగే మనుజోమామధార్చయేత్ ॥
చటకత్వమనుప్రాప్య తతోగోధావపుర్గతః॥

తా॥ ఓభూదేవీ ఏమనుష్యుడు స్మశానమునకు బోయివచ్చి పిమ్మట నన్నుపూజించునో వాడు క్రిందటి యేడుజన్మలయందుజేసిన పుణ్యము తత్క్షణమునశించు బుద్ధిపూర్వముగ శవముతోగూడ నడచి పిమ్మట యెవడు నన్ను బూజించునో వాడధోగతి నొందును ఎవడు శవమును వహించిన పిమ్మటగాని శౌద్ధమునందు భుజించిన పిదపగాని నన్ను బూజించునో వాడు పిమ్మటగాజన్మించి పిదప ఊడుముగా జనించునని విష్ణువుచే భూదేవినిగూర్చి చెప్పబడెనని వరాహపురాణమున జెప్పబడెను మృతుని బంధువులనూరడించినను ఆదినమున కర్మార్హతలేదు ఎట్లన.

శ్లో॥ మృతస్యబాంధవైస్సార్థం కృత్వాతుపరిదేవనం ।
వర్జయే త్తదహోరాత్రం దానంశౌద్ధాదికర్మచ ॥

తా॥ మృతినొందినవాని బంధువులతోగూడి విలపించినవాడా రాత్రింబవలు దానము శౌద్ధము మొదలగుకర్మల వర్జింపదగునని పారస్కరుడుపలికె వరాహపురాణ వచనమున శవానుగమనాదులతో సరిగ శౌద్ధభోజనము నుదవరించుటచే ఏప్రకారము శౌద్ధభోజనమున హోమాదులు నిషేధింపబడినవో ఆప్రకారమీ శవానుగమనాదుల

యందుగూడ హోమాదులకు నిషేధమేయనియు శ్రాద్ధభోజనముజేసినపుడువలె నీష్టిక ర్భమునగూడ సంక్షేపముగ గాయత్రీజపాదికము జేయదగుననియు భావము హీనవస్త్రుని శవముతోగూడ నడచిచో,

శ్లో॥ క్షత్రియంమృతమజ్ఞానా ద్రాబ్రహ్మణోయోనుగచ్ఛతి ।
కృత్వాశౌచమహోరాత్రం పంచగవ్యేనశుద్ధ్యతి॥
శవంచవైశ్యమజ్ఞానా ద్రాహ్మణోయోనుగచ్ఛతి ।
కృత్వాశౌచంపక్షిణీంచ ప్రాణాయామాన్షడాచరేత్ ॥
పైతభూతంతుయశ్యాద్ర బ్రాహ్మణోజ్ఞానమ్బలః।
అనుగచ్ఛేన్నియమాసం త్రిరాత్రమశుచిర్భవేత్ ॥
త్రిరాత్రేతుతతశ్చీర్ణే నదీంగత్వాసముద్రిగా ।
ప్రాణాయామశతంకృత్వా ఘృతంప్రాశ్యవిశుద్ధ్యతి ॥

తా॥ బ్రాహ్మణుడు మూర్ఖతవలన క్షత్రియుని శవముననుగమించినచో నొక రాత్రిబవలాశౌచము నవలంబించి పంచగవ్యపానముజేసి పరిశుద్ధుడగును ఇట్లే వైశ్యుని శవమునగమించినచో పక్షిణ్యాశౌచమునవలంబించి ఆఱుప్రాణాయామముల జేయువల యును బ్రాహ్మణుడు మూఢత్వమువలన శూద్రుని శవముతోగూడ నడచినచో మూడు దినములాశౌచము నవలంబించి పిదప సముద్రగామినియగు నదికిబోయి స్నానముజేసి నూరుప్రాణాయామములజేసి ఘృతప్రాశనముజేసి శుద్ధుడగునని వృద్ధపరాశరవచనము మరియు,

సూ॥ ద్విజశూద్రానుగమనంకృత్వా స్రవంతీమాసాద్యగాయత్ర్యష్టసహస్రంజపేత్ ॥

తా॥ బ్రాహ్మణుడు శూద్రుని శవముతోగూడ నడచినో నదికిబోయి ఎనిమిది వేలు గాయత్రీజపమును చేయువలయునని విష్ణువచనము, కాన నూరుప్రాణాయామముల గాని ఎనిమిదివేల గాయత్రీజపమునుగాని జేయదగునని వికల్పము ఈరెంటిలో నేదియేని చేసిన పిదప ఘృతప్రాశనము చేయకపూర్వము అగ్నిస్వగ్నమును చేయదగు అబుద్ధిపూర్వ ముగ తక్కు వర్ణములకలవానిశవమునగమించినచో,

సూ॥ శూద్రప్రేతస్య బ్రాహ్మణోయదృచ్ఛయానుగమనే స్రవంతీ మాసాద్యగాయత్రీ సహస్రంజప్త్వాశుధ్యతి క్షత్రియానుగమ నేఽర్ధసహస్రంవైశ్యానుగమనేపాదోనం॥

తా॥ ముందునడచుచున్న శవమును తెలిసికొనక మార్గవశమున శవముతోకూడ నడచుట యదృచ్ఛానుగమనమనఁబడును బ్రాహ్మణుడు శూద్రశవముతో యదృచ్ఛానుగమ నముజేసినచో నదికిబోయి వేయిపర్యాయములు గాయత్రినిజపించి శుద్ధుడగును ఇట్లే క్షత్రి యశవముననుగమించినచో నైరువందలపర్యాయములును వైశ్యునిశవముననుగమించినచో నేడువందలయేబదిపర్యాయములును గాయత్రీజపమునుచేసిన శుద్ధుడగునని యాంగీరసుడు పలికెను కాన నీయదృచ్ఛానుగమనమున నేకరాత్రముపక్షిణి మొదలైన యాశౌచములేదు క్షత్రియుడు వైశ్యుని శవమును బుద్ధిపూర్వముగననుగమించినచో నేకరాత్రము శూద్రుని శవముననుగమించినచో పక్షిణియు వైశ్యుడు శూద్రునిశవముననుగమించినచో పక్షిణియు నగు శూద్రుడు శూద్రునిశవముననుగమించి ఆమృతినొందినవాని బంధువులస్పృశింపనిచో నేకకాలాశౌచము అవగా పగటిలో నీపనిజరిగినచో ఖాపగలంతయును, రాత్రిజరిగినచో రాత్రియంతయు నాశౌచమగు ప్రేత బంధువుల స్పృశించినచో నేకరాత్రమని విజ్ఞానేశ్వరుఁడు మొదలగువారనిరి మరియు,

శ్లో॥ సజాతేర్దివసేనైవ ద్వ్యాహాత్ క్షత్రియవైశ్యయోః।
స్పర్శనంవినానుగమనే శూద్రోనక్తేనశుద్ధ్యతి॥

తా॥ శూద్రుడు సజాతీయుని శవముననుగమించినచో నొకదినమున శుద్ధుడగు క్షత్రియవైశ్యులయొక్క శవములననుగమించినచో పక్షిణియగు శూద్రుడు సజాతీయుని శవమును స్పృశింపక పూడనడచినచో నేకరాత్రమున శుద్ధుడగు ఇచట నుపలక్షణముచే నేకకాలమని యర్థము దెప్పదగు అనగా రాత్రియైనచో త్రిరాత్రమంతయు పగలైనచో పగలంతయునని యర్థము కాని వాస్తవముగ విచారింపగా క్షత్రియవైశ్యులు శూద్రుని శవముననుగమించినచో రెండుదినములేయాశౌచమనదగు ఎట్లన ద్వ్యాహశబ్దమునకు ముఖ్యా ర్థమును విడచుటకు పరిమాణములేదు బ్రాహ్మణుడు క్షత్రియుని శవముననుగమించినచో సచేలస్నానముజేసి పిమ్మట శాస్త్రనిహితమైన యాశౌచము నవలంబించి తిరిగి సచేల స్నానముజేసి అగ్నిస్పర్శనముజేసి ఎనిమిదివందలపర్యాయములు గాయత్రీ మంత్రమును జపించి ఘృతప్రాశనముజేసి తిరిగి స్నానముజేసి మూడుపర్యాయములాచమనముజేసి శుద్ధు డగు శూద్రునిశవముననుగమించినచో ఎనిమిదివేలపర్యాయములు గాయత్రీ మంత్రమును జపింపవలయుననునదిమాత్రము విశేషము.

సూ॥ సచేలమవగాహ్యోత్తీర్యాగ్నిముపస్పృశ్య గాయత్ర్యష్టశతం
జపేత్ ఘృతంప్రాశ్యపునస్స్నాత్వారాచామేత్ ॥

తా॥ బ్రాహ్మణుడు క్షత్రియుని శవమును ననుగమించినచో సచేలస్నానమును చేసి అగ్నిని స్పృశించి ఎనిమిదివందలపర్యాయములు గాయత్రినిజపించి ఘృతప్రాశనము జేసి తిరిగి స్నానముజేసి ముమ్మారాచమనీయము చేయదగునని చ్యవనునిచే చెప్పబడె మరియు,

సూ॥ ద్విజశూద్రానుగమనే సహస్రమాసాద్య గాయత్ర్యష్టసహస్రంజపేత్ ద్విజప్రేతస్యాష్టశతం ॥

తా॥ బ్రాహ్మణ క్షత్రియు వైశ్యులు ద్విజులనబడుదురు ఈద్విజుడు శూద్రుని శవమును ననుగమించినచో నదికిబోయి ఎనిమిదివేలమార్లు గాయత్రిమంత్రమును జపింపదు ద్విజుడు ద్విజునిశవమునే అనుగమించిచో ఎనిమిదివందలపర్యాయములు జపించిన చాలునని విష్ణువచనము ఇచట చ్యవనునిచే జెప్పబడిన ఘృతప్రాశనము గృద్ధపరాశరునిచే జెప్పబడిన పంచగవ్యప్రాశనముతో వికల్పించు అనగా రెంటిలో నేదియేని చేయదగునని భావము రెండును చేయువలయునని కొందరనిరి వైశ్యునియనుగమించినపుడు గాయత్రీశతము ఆరు ప్రాణాయామములు వైకల్పికములు రెండును చేయువలెనని కొందరనిరి సవస్త్రముగ ఆతురుని ఊరడించినచో,

శ్లో॥ మృతస్యయావదస్థీని బ్రాహ్మణస్యాహృతానితు।
తావద్యోబాన్ధవస్తత్ర రౌతితద్బాన్ధవైస్సహ ॥
తత్రస్నానాద్భవేచ్ఛుద్ధి స్తతస్స్వీచమనంస్మృతం।
సచేలస్నానమన్యేషా మకృతేత్వస్థిసంచయే।
కృతేతు కేవలంస్నానం క్షత్రివిట్శూద్రజన్మనాం ॥

తా॥ బ్రాహ్మణుడు సంచయనమగుటలో గా సవస్త్రులైన యాతురులనాదరించినచో స్నానమాత్రముచేయదగు సంచయనమునకు పిమ్మటయైనచో నాచమనముమాత్రము చేయదగు క్షత్రియులు మొదలగువారు సంచయనమునకులోగడ సవస్త్రులైన యాతురులనూరడించినచో సచేలస్నానము జేయదగు సంచయనమైన పిమ్మట కేవల స్నానమాత్రముచేయగు ఈశ్లోకమున "రౌతి" అనునది ఆతురవ్యంజనమాత్రమునకుపలక్షణము కాన ఏచ్చట కన్నీరునిడుచుట దీనవచనములపల్కుట మొదలగు ఆతుర్యవ్యంజనములన్నిటి యందును స్నానాదికమే యొనర్చిన చాలునని తెలియదగు ఉత్తమవర్ణములవానివిషయమున ఆతురవ్యంజనమునందు,

శ్లో॥ అస్థిసంచయనాదర్వా గ్రుదిత్వాస్నానమాచరేత్ ।
అంతర్దశాహేవిప్రస్య ఊర్ధ్వమాచమనంస్మృతం॥

తా॥ అస్థిసంచయనమునకుపూర్వము ప్రేతనుగూర్చి రోదనముచేసినచో స్నానము జేయవలయు అయస్థిసంచయనమైన పిమ్మట దశాహమునకులోగడ రోదనముజేసినచో ఆచమనము జేయదగునని పారస్కరుడుపలికెను ఈశ్లోకమునకు క్షత్రియులు మొదలగు వారు బ్రాహ్మణుని దశాహము లోగడ రోదనము జేసినచోనని స్మృతిసారసర్వము మొదలగు గ్రంథములయందు వ్యాఖ్యానముచేయబడెను ఇచట విప్రశబ్దమునుగ్రహించుట క్షత్రియులు మొదలగువారికుపలక్షణమని అఖండాదర్శము మొదలగు గ్రంథములయందు చెప్పబడెను ఈచెప్పబడిన రెండువిధములచేతను వెనుకచెప్పబడినది ఉత్తమవర్ణవిషయక మైన ఆతురవ్యంజనమేయగు ఇక హీనవర్ణనివిషయమైన ఆతురవ్యంజనమునందు.

శ్లో॥ అనస్థిసంచయేవిప్రో రాత్రిచేత్ క్షత్రివైశ్యయోః।
నదాన్యాస్నాత్వాసచేలంతు ద్వితీయేహనిశుద్ధ్యతి॥
కృతేతుసంచయేవిప్రః స్నానేనైవవిశుద్ధ్యతి॥

తా॥ అస్థిసంచయనమునకు పూర్వము బ్రాహ్మణుడు క్షత్రియునిగూర్చిగాని వైశ్యునిగూర్చిగాని రోదనముజేసినచో నదియందు సచేలస్నానముజేసి మరుసటి దినమున శుద్ధుడగు సంచయనమైనపిదప యగుచో నాబ్రాహ్మణుడు స్నానమునచే శుద్ధుడగునని బ్రహ్మపురాణమున జెప్పబడె ఇచట విపశబ్దమును గ్రహించుట క్షత్రియునకుపలక్షణము కాన క్షత్రియుడు వైశ్యునివిషయమున రోదనముజేసినపుడుగూడ ఏకరాత్రిమని తెలియదగు ఇక శూద్రునివిషయమున రోదనముజేసినచో.

శ్లో॥ అస్థిసంచయనాదర్వాగ్యదివిప్రోశుచిర్భవేత్।
మృతేశూద్రేగృహంగత్వా త్రిరాత్రేణవిశుద్ధ్యతి॥
అస్థిసంచయనాదూర్ధ్వం మాసోయావద్ద్విజాతయః।
అహోరాత్రేణశుద్ధ్యన్తి వాససాంక్షాలనేనచ॥

తా॥ భూమ్యిమ మృతినొందినపుడు బ్రాహ్మణుడాశూద్రుని గృహమునకేగి అస్థిసంచయనమగుటకులోగడ కన్నీరు విడచినచో త్రిరాత్రమున శుద్ధుడగు అస్థిసంచయనమైనపిదప మాసములోగానైనచో ద్విజులు ఒకయహోరాత్రమునను వస్త్రములక్షాలనము జేయుటచే శుద్ధులగుదురు అని పారస్కరుడు పలికెను క్షత్రియవైశ్యులు శూద్రనివిషయమున రోదనముజేసినచో ద్విరాత్రము ముందుచెప్పబడుగాన ఇచట విపశబ్దము బ్రాహ్మణునిమాత్రము బోధించు ద్విజాతిశబ్దముమాత్రము బ్రాహ్మణక్షత్రియ వైశ్యుల బోధించుకాన సంచయనమునకుపూర్వము బ్రాహ్మణుడు శూద్రునిగూర్చి రోదనము జేసినచో

త్రిరాత్రిము ఈస్థితియందు క్షత్రియవైశ్యులకుద్విరాత్రము సంచయనమైపిమ్మట నీముప్పు రకు నేకరాత్రిమేయగునని తెలియదగు క్షత్రియవైశ్యశూద్రులు అస్థిసంచయనమగుటకు లోగడ శూద్రునిగూర్చి రోదనముజేసినచో,

శ్లో॥ సజాతేర్దివసేనైవ ద్వ్యహాత్ క్షత్రియవైశ్యయోః ॥

తా॥ శూద్రునివిషయమున రోదనముజేసిన సజాతీయునకు అనగా శూద్రునకు సంచయనమునకు పూర్వమైనచో నొకదినమున శుద్ధిగల్గు క్షత్రియవైశ్యులకు దినద్వయమున శుద్ధిగల్గునని కిందటి నుదహరించిన పారస్కరవచనమునకు మాధవీయాదులయందు వ్యాఖ్యానము చేయబడెను ఈవచనమనుగమన విషయమని స్మృతిసారసర్వస్వాదులయందు వ్యాఖ్యానము చేయబడెను ఈరెండువిషయములు లభించుటకొరకు రెండు వ్యాఖ్యానములను గ్రహింపదగును మరియు,

శ్లో॥ స్పర్శనంవినానుగమనే శూద్రోనక్తేనశుద్ధ్యతి ॥

తా॥ శూద్రునిశవమునకు వానిబంధువులను స్పృశింపక కూడనడచినచో శూద్రుడొకరాత్రిచే శుద్ధుడగునను ఉత్తరార్ధముతో విరోధముగల్గుగాన నీపారస్కరవచనము ఆతురవ్యంజనవిషయకముకానేరదనదగదు "వినిర్హ్యయదాశూద్రాః" అని యుదహరింప బడు వచనమునందువలె అనుగమనశబ్దమునకు సమీపించుట అని యర్థము చెప్పబడు "అస్థిసంచయనాదర్వాక్" అను వెనుకనుదహరింపబడిన పారస్కరుని వచనమునందు "గృహాంగత్వా" అనునది వివక్షచేయబడలేదు.

శ్లో॥ శావేశావగృహాంగత్వా శ్మశానేనాంతరేపివా।
ఆతురవ్యంజనంకృత్వా దూరస్థోప్యశుచిర్భవేత్ ॥
అస్థిసంచయనాదర్వా గాతురవ్యంజనేకృతే।
దూరస్థోప్యశుచిర్విప్రః పరితస్తుశుచిర్భవేత్ ॥

తా॥ మృతమునందస్థిసంచయనమగులోగా మృతినొందిన గృహమునకుబోయిగాని శ్మశానమధ్యపరిదేశమునగాని మృతపరిదేశమునకు దూరమునందుండి ఆతురవ్యంజనము చేసినను తదాగ్రహమున నాబ్రాహ్మణుడశుచియగు అస్థిసంచయనమైనపిమ్మట నిట్టియాశౌచ ములేదను దేవలుడు మొదలగువారి వచనములయందు సంచయనమునకుపూర్వము మృత గృహమున బ్రవేశింపకున్నను అశౌచము చెప్పబడెను ఆతురవ్యంజనమనగా దుఃఖము అది దీనివలన తెలియబడునో నది యాతురవ్యంజనము అనగా ఏడ్చుట మొదలగునది, బ్రాహ్మ ణునకు క్షత్రియులు మొదలగువారియందు స్నేహమున్నచో సంచయనమైన పిమ్మట వారిచాదరింపదగు అప్పుడు స్నానమాత్రము విధింపబడెను శూద్రులనాశౌచాంతమునసే యాదరింపదగు ఎట్లన.

శ్లో॥ వినివర్త్యయదాశూద్రా ఉదకాన్తమవస్థితాః ।
ద్విజైస్తదానుగంతవ్యా ఏషధర్మస్సనాతనః ॥

తా॥ ఎపుడు శూద్రులు ఉదకదానమును సమాప్తినొందించియుందురో అపుడు బ్రాహ్మణులచే నూరడింపదగుదురు ఇది సనాతనధర్మము అని బ్రహ్మపురాణవచనము స్నేహాదికమున సపిండుకానివానిశవమును వహించినచో,

శ్లో॥ అసపిండంద్విజంప్రేతం విప్రోనిహ్మర్తవ్యబంధువత్ ।
విశుద్ధ్యతితిరాత్రేణ మాతురాప్తాంశ్చబాంధవాన్ ॥
యద్యన్నమత్తితేషాంయ స్సదశాహేనశుద్ధ్యతి ।
అనదన్నన్నమస్నైవ నచేత్తస్మిన్గృహేవసేత్ ॥

తా॥ మృతినొందిన సపిండుడుకాని బ్రాహ్మణుని బంధువునివలెవహించినను ఇట్లైతల్లియొక్క ఆప్తులవహించినను త్రిరాత్రమున శుద్ధుడగు ఆయాకాచముగలవారి యన్నమును భుజించినచో దశాహమున శుద్ధుడగు వారియన్నమును భుజింపక వారిగృహమున నివసింపనిచో నొకదినమున శుద్ధుడగునని మనువచనము ఆనగా నెవడు ప్రేతను వహించి వారిగృహమునసే వసించి వారి యన్నమును మాత్రము భుజింపడో వానికి త్రిరాత్రము ఎవడు వానిగృహమున వసించి యన్నమును భుజించునో వానికి దశరాత్రము ఎవడు వానిగృహమున వసింపక వానియన్నమును భుజింపకుండునో వానికేకరాత్రము ఎవడు ప్రేతను గొనిపోయినపిదప గ్రామమునకు వెలుపలనే యుండునో వానికి సద్యోతిరా శౌచము.

శ్లో॥ యఃప్రమీతమలంకుర్యా ద్వహేద్వాధహేత్ ద్విజం ।
సశుద్ధ్యత్యేకకాలేన కాలశేషంబహిర్వసన్ ॥
గ్రామేవసన్దినాచ్ఛుధ్యేత్ త్ర్యహాత్ప్రేతగృహేవసన్ ॥

తా॥ ఎవడు స్మృతినొందిన ద్విజుని అలంకరించునో లేక వహించునో లేక దహించునో వాడు గ్రామమునకు వెలుపలనివసించినవాడై యేకకాలమున శుద్ధుడగును అనగా పగలైనచో నాపగటిశేషమునను రాత్రియైనచో నారాత్రిశేషమునను శుద్ధుడగు గ్రామమునవసించినచో నొకదినమునను ప్రేతయొక్క గృహమునవసించినచో దినత్రయము నను శుద్ధుడగునని వృద్ధమనువచనము మరియు.

సూ॥ ప్రేతస్పృశోగ్రామంనప్రవిశేయురానక్షత్రదర్శనాదాత్రా
వాదిత్యస్య॥

తా॥ ప్రేతను స్పశించినవారు పగలైనచో నక్షత్రిదర్శనమగువరకును రాత్రియు గుచో సూర్యదర్శనమగువరకును గ్రామమున బ్రివేశింపజనదని హారీకుడుపలికెను.

శ్లో॥ అహ్నిచేద్వహనంకుర్యా దూధ్వమస్తమయాద్రవేః ।
స్నాత్వాగృహంవిశేద్విప్రో రాత్రౌచేదుదయాద్రవేః॥
అసగోత్రమబంధుంచ ప్రేతీభూతంద్విజోత్తమః।
దహిత్వాచవహిత్వాచ పాణాయామేనశుద్ధ్యతి॥

తా॥ బ్రాహ్మణుడు సగోత్రుడు బంధువుకాని ప్రేతనుదహించుట పగలైనచో అస్తమయమైనపిమ్మటను రాత్రియందైనచో సూర్యోదయమైనపిమ్మటను స్నానముజేసి పాణాయామమున శుద్ధుడగును ఆని జీవలుడుపలిక ఈస్నానపాణాయామములేకాక అగ్నిస్పశనముగూడ జేయవలయు.

శ్లో॥ యఃకశ్చిన్నహరేత్ప్రేత మసపిండంకథంచన ।
స్నాత్వాసచేలంస్పృష్ట్వాగ్నిం తస్మిన్నే వాహ్నివైశుచిః ॥

తా॥ ఎవడైనను సపిండుడుకానివానిని వహించినచో వాడు సచేలస్నానముజేసి అగ్నిని స్పృశించి ఆదినమునచే అనగా అస్తమయమైన పిమ్మట శుద్ధుడగునని యంగిర సుడుపలికె అనగా ప్రేతను వహించిన పిదప సచేలస్నానముజేసి పగలైనచో నక్షత్రయ పర్యంతమును రాత్రియైనచో ఉదయమగువరకును గ్రామమునకు వెలుపలనేయుండి పిమ్మట స్నానముజేసి అగ్నిని స్పృశించి పాణాయామముజేసి కృచ్ఛపాదమునకు ప్రతి నిధినిజేసి పంచగవ్యపాశనముజేసి బ్రాహ్మణుల స్వస్తివచనములగొని శుద్ధుడగును కృచ్ఛ పాదాదులవివయమున స్మృతివచనము ముందుదవారింపబడును అగ్నిస్పశనము మొదలు కొని స్వస్తివాచనమువరకునుగల యైదుకర్మలును గ్రామపరిశేషములవలనగలిగిన వీకరా త్రిద్యాశౌచములయందుగూడ సమానమేయగు కర్తకానివాడు దహనసంస్కారము జేసినపిదప సంచయనము తిలోదకము మొదలగువానిలోనే యొకటినేనిజేయకపూర్వము ముఖ్యర్తవచ్చినచో నాదాహకునకు వెనుక జెప్పబడినవనిమిత్తభేదమునను సరించి సద్యోతి రాశౌచముగాని ఏకరాత్రముగాని త్రిరాత్రముగాని అశౌచముకాదగును అట్లుకానిచో దశరాత్రముకలదని తెలియదగు.

శ్లో॥ అజ్ఞాతించనరందగ్ధ్వా త్రిరాత్రమశుచిర్భవేత్ ।
జ్ఞాతీనాందశరాత్రాచ్చుద్ధి స్నంచితేదశరాత్రకం ॥

తా॥ జ్ఞాతికానివానికి దహనసంస్కారము జేసినచో త్రిరాత్రిమాశౌచముగల్గును సంచయనముకాకపూర్వము ముఖ్యకర్తవచ్చినచో నిట్లు త్రిరాత్రిమున శుద్ధియగు అట్లు కాక తానే సంచయనముజేసినచో దశరాత్రాశౌచము నవలంబింపవలయునని స్మృత్యన్తరమున జెప్పబడె.

శ్లో॥ అసగోత్రస్సగోత్రోవా యదిస్త్రీయదివాపుమాన్।
పక్షమేఽహనియోదద్యా త్సదశాహంసమాపయేత్ ॥

తా॥ అసగోత్రుడుకాని సగోత్రుడుకాని స్త్రీగాని పురుషుడుకాని మొదటి దినమున నెవరు తిలోదకము నిచ్చినో వాడేపదిదినమును తిలోదకము నివ్వవలయునని వృద్ధమనువుచే జెప్పబడెను మరియు,

శ్లో॥ ఏకోద్దిష్టా న్తపవస్యా త్సంస్కర్తుశ్శుద్ధతాత్పఘాత్ ॥

తా॥ దహనసంస్కారము జేసిన వానికి ఏకోద్దిష్టా న్తమున శుద్ధిగల్గునని బోధాయనుడు పలికె అనగా సంచయనమునుచేసినను తిలోదకము నారంభించినను దశరాత్రానంతరమున పదునొకండవదినమున తనచేతగాని ముఖ్యకర్తచేతగాని ఏకోద్దిష్టము చేయబడిన పిదప శుద్ధికలుగునని భావము ఈదశరాత్రాశౌచము ముఖ్యకర్త మరియొకడుండ వాని సంబంధము నుచ్చరించి సంస్కరించినపక్షమునని తెలియదగును అట్టి ముఖ్యకర్త లేక దిక్కులేని ప్రేతను సంస్కరించినచో ఆశౌచము స్వల్పమేనని తెలియదగు.

శ్లో॥ అసపిండోయదిదహేత్ ద్వితీయేత్వస్థిసంచయః ।
ఏకోద్దిష్టంతృతీయేహ్ని మరణాత్తునిధీయతే॥

తా॥ సపిండుడువానివాడు దహనముజేసినచో మృతినొందిన మరుసటి దినమున అస్థిసంచయనము రూఢదినమున నేకోద్దిష్టము జేయదగునని స్మృత్యన్తరమున జెప్పబడె ధనలోభమున ప్రేతనువహించినచో పూర్ణాశౌచము ఎట్లన.

శ్లో॥ యదినిహారతేప్రేతం పరిలోభాత్కాన్తమానసః।
దశాహేనద్విజశ్శుధ్యే ద్ద్వాదశాహేనభూమిపః ।
వైశ్యఃపంచదశాహేన శూద్రోమాసేనశుద్ధ్యతి ॥

తా॥ ధనలోభమున ప్రేతను వహించినచో బ్రాహ్మణుడు పదిదినములచేతను క్షత్రియుడు పండ్రెండుదినములచేతను వైశ్యుడు పదునేను దినములచేతను శూద్రుడు మాసముచేతను శుద్ధుడగునని కూర్మపురాణమున జెప్పబడెను ఇది సవర్ణవిషయము అసవర్ణుని శవమును వహించినచో వానిజ్ఞాతులవలె యాశౌచము నవలంబింపవలయు.

సూ॥ అపరశ్చేద్వర్ణఃపూర్వం వర్ణముపస్పృశేత్పూర్వోవా పరంతచ్చ యోక్తమాశౌచం॥

తా॥ తక్కువ వర్ణముగలవాడెక్కువ వర్ణమునందలి శవమునుగాని ఎక్కువ వర్ణముగలవాడు తక్కువ వర్ణమునందలి శవమునుగాని వహించినచో నాశవముయొక్కజాతికి చెప్పబడిన యాశౌచము నవలంబింపదగు ఇదియు స్నేహాదులచే వహించినపక్షమున ననితెలియదగు.

శ్లో॥ యోఽసవర్ణమమూల్యేన నీత్వాచ్చే వదహేన్నరః।
ఆశౌచంతుభవేత్తస్య ప్రేతజాతిసమంసదా॥

తా॥ ఎవడు సవర్ణుడుకానివానిని ధనము గైకొనక వహించి దహించునో వానికి ప్రేతయొక్కజాతికి చెప్పబడిన యాశౌచమవలంబింపదగును ధనలోభమున అసవర్ణుని శవమును వహించినచో నాశవముయొక్కజాతికి చెప్పబడిన యాశౌచముకంటె ద్విగుణమైన యాశౌచము నవలంబింపవలయు ఎట్లన.

శ్లో॥ అపరశ్చేత్పరంవర్ణం పరోవాప్యపరంయది।
వహేచ్చవంతదాశౌచం దృష్ట్వార్ధేద్విగుణంభవేత్॥

తా॥ అధికవర్ణముకలవాడు హీనవర్ణుని శవమునుగాని హీనవర్ణుడధికవర్ణుని శవమునుగాని ధనాదికమునుకోరి వహించినచో నాశవముయొక్కజాతికి చెప్పబడిన యాశౌచము కంటె ద్విగుణముగ నాచరింపదగునని వ్యాఖ్యానుడుపలికెను.

శ్లో॥ యోసవర్ణమమూల్యేన నీత్వాచ్చే వదహేన్నరః।
ఆశౌచంతుభవేత్తస్య ప్రేతజాతిసమంసదా॥

తా॥ అని వెనుక నుదహరింపబడిన వచనము ఆపత్కాలవిషయము ఈ యుదహరింపబడిన వచనములయందలి నిగ్రహణశబ్దమునకు ప్రేతను ఆలంకరించుట వహించుట దహించుటలలోనే యొకటేనియని యర్థము వర్ణింపనగు.

శ్లో॥ ప్రేతస్యవాసస్స్రగ్గంధ భూషణాద్యైరలంకృత్యా।
వహనందహనంచేతి నిహారాదౌనియచ్ఛతే॥

తా॥ నిహారశబ్దమునకు ప్రేతను వస్త్రములు పుష్పమాలికలు గంధము ఆభరణమును మొదలగువానిచే నలంకరించుటయనిగాని మోయుటయనిగాని దహించుటయనిగాని యర్థము వర్ణింపదగు ఇట్టి నిహారణమునందు ఏయేయాశౌచము చెప్పబడినదో వంతటి యాశౌచమున శుద్ధికలుగనేరదు ఇక నేమన ప్రాయశ్చిత్తముకూడ చేయదగినది ఎట్లన.

శ్లో॥ కృచ్ఛ్రపాదోసపిండస్య ప్రేతాలంకరణేకృతే।
అజ్ఞానాదుపవాసస్యా దశక్తౌస్నానమిష్యతే ॥

తా॥ సపిండుడుకానివానికి ప్రేతాలంకరణమునుచేసినచో పాదకృచ్ఛ్రము నాచరింపదగు అది యజ్ఞానవశమునైనచో నుపవసింపదగు అట్లుపవసించుటకు సామర్థ్యము లేనిచో స్నానముజేయదగునని విజ్ఞానేశ్వరునిచేజెప్పబడెను స్మృత్యంతరమున మరియొక విశేషము చెప్పబడెను.

శ్లో॥ సజ్యోతిస్తుబహిర్వాసో రాత్రౌనక్షత్రదర్శనాత్ ।
ప్రాశయేత్పంచగవ్యంచ బ్రాహ్మణైస్స్వస్తివాచయేత్ ॥

తా॥ పగలైనచో సూర్యాస్తమయమగువరకును రాత్రియైనచో మరోదయమగువరకును గ్రామమునకు వెలుపలనుండదగు రాత్రియందు నక్షత్రదర్శనమైన పిదప పంచగవ్యప్రాశనముజేసి బ్రాహ్మణులచే స్వస్తివచింపజేయవలయు ఈప్రాయశ్చిత్తము సపిండుడుకానివానివిషయము.

శ్లో॥ విహితంతుసపిండానాం ప్రేతనిర్హరణాదికం ।
తేషాంకరోతియఃకశ్చిత్ తస్యాధిక్యంనవిద్యతే॥

తా॥ ప్రేతను వహించుట మొదలగునవి సపిండులకు విధింపబడినవికాన నా సపిండులలోనే యొకానొకడీవహించుట మొదలగువానినొవర్చినను వానికేవిధమైన ప్రాయశ్చిత్తవిశేషమునులేదు అని దేవలుఁడు మొదలగువారిచేజెప్పబడెను మరియు,

శ్లో॥ యస్సమానోదకంప్రేతం వహేద్వాధదహేత్తదా।
తస్యాశౌచందశాహంతు అన్యేషాంత్రిరహంవిదుః ॥

తా॥ ఎవఁడు సమానోదకుని శవమును వహించునో లేక దహించునో వానికి పది దినములాశౌచము తదితర సమానోదకులకు త్రిరాత్రిమేయగునని దేవలు మొదలగువారిచే జెప్పఁబడె మరియు,

శ్లో॥ మిత్రబంధుసుహృత్పుత్ర ధనధాన్యగృహోజ్ఝితం ।
అనాథంబ్రాహ్మణంప్రేతం యేవహంతిద్విజాతయః॥
పదేపదేయజ్ఞఫల మానుపూర్వ్యాల్లభంతితే।
నతేషామశుభంకించి త్పాపంవాశుభకర్మణాం ॥
జలావగాహనాత్తేషాం సద్యశ్శౌచంవిధీయతే ॥

తా॥ మిత్రుడు బంధువు సుహృదయుఁడు పుత్రుఁడు ధనము ధాన్యము గృహము అనునవేనియులేక దిక్కులేక మృతినొందిన బ్రాహ్మణుని యేబ్రాహ్మణులు వహింతురో వారు అడుగడుగునకు అశ్వమేధయాగము జేసిన ఫలమునొందెదరు వారికేమాత్రము అశుభముకాని పాపముకాని లేదు అట్టియోగ్యమగు పనిజేసినవారలకు స్నానమాత్రమునసే తత్కాలమున శుద్ధిచెప్పబడెనని పరాశరుడు పలికెను మరియు,

శ్లో॥ అనాథంబ్రాహ్మణందగ్ధ్వా క్షత్రియంవైశ్యమేవవా ।
సద్యఏవమహాయజ్ఞ ఫలంప్రాప్నోతిమానవః ॥

తా॥ దిక్కులేని బ్రాహ్మణునిగాని క్షత్రియునిగాని వైశ్యునిగాని వారివారి సవర్ణులు దహించినచో గొప్పయజ్ఞమునుచేసిన ఫలము నొందెదరని స్మృత్యక్షరమున జెప్పఁబడె.

శ్లో॥ ప్రేతస్పర్శనసంస్కారే బ్రాహ్మణోనైవదూష్యతే ।
వోఢాచైవాగ్నిదాతాచ సద్యస్స్నాత్వావిశుద్ధ్యతి॥

తా॥ ప్రేతను స్పృశించినందుననను సంస్కరించినందుననను బ్రాహ్మణుడు దూషింపబడడు వహించినవాడును అగ్నినిదరిగొల్పినవాడును స్నానముజేసి తత్కాలమున శుద్ధులగుచుమరని వృద్ధయాజ్ఞవల్క్యులు పలికె ఇచ్చట స్నానము ప్రాణాయామమునకుగూడ నుపలక్షణముకాన ప్రాణాయామముగూడ జేయఁదగు.

శ్లో॥ ప్రవేశనాదికంకర్మ ప్రేతసంస్పర్శనామపి ।
ఇచ్ఛతాంతత్క్షణాచ్ఛుద్ధిః పరేషాంస్నానసాయమాత్ ॥

తా॥ అను యాజ్ఞవల్క్యవచనము విజ్ఞానేశ్వరునిచే నీక్రిందినిధమున వ్యాఖ్యానము జేయబడెను వెనుక చెప్పబడిన వేపాకునమలుట మొదలుకొని గృహమున బ్రవేశించుటవఱకుగల కర్మ జ్ఞాతులకుమాత్రమేకాదు ధర్మార్థము ప్రేతాలంకారము మొదలగువాని నొనర్చినవారికిగూడకాదగు కాని శవమును ధర్మార్థవహించినవారలకును దహించినవారలకును తత్కాలమునసే శుద్ధిగోరినవారలకు స్నానప్రాణాయామములచే తత్కాలమునసే ఆశౌచనివృత్తియగునని చెప్పబడెను.

శ్లో॥ ఇతిసంస్కృత్యగచ్ఛేయు ర్గృహంబాలపురస్సరాః।
విదశ్యనింబపత్రాణి నియతాద్వారిదేశ్మనః ॥
ఆచమ్యాగ్న్యాదిసలిలం గోమయంగౌరసర్షపాన్ ।
ప్రవిశేయుస్సమాలభ్య కృత్వాశ్మనిపదంశనైః॥

తా॥ అనుయాజ్ఞవల్క్యుని వచనమునకుగూడ విజ్ఞానేశ్వరునిచే నీకిందినిధమున వ్యాఖ్యానము చేయబడెను ఇట్లు కులవృద్ధులవచనముల బాగుగావిని శోకమును విడచి ఖాలురముందిడుకొని గృహమునుగూర్చిపోవలయు ఇట్లువచ్చి గృహద్వారమున నిశ్చలగుమ మనస్సునకలవారై వేపాకుల దంతముచే నమలి ఆచమనముజేసి అగ్ని ఉదకము గోమయము తెల్లావాలు వీటిని స్పృశించి మరియు శంఖునిచే జెప్పబడిన గరికిచిగుళ్లు పగడము అగిం వృషభము వీటినిగూడ స్పృశించి రాత్రియందు పవమునుంచి మెల్లగ గృహమున బ్రేవేశ్ని పవగును శవమును చూచినచో,

శ్లో॥ ఊహ్యమానంశవందృష్ట్వా సవాసాజలమావిశేత్ ।
అలంకృతంశవందృష్ట్వా సచేలస్నానమాచరేత్ ॥
ఆచమ్యకేవలంప్రేతం దృష్ట్వాకాష్ఠవదాచరేత్ ॥

తా॥ శ్మశానమునకు గొనిపోబడుచున్నట్టిగాని అలంకరింపబడినట్టిగాని ప్రేతను చూచినను బుద్ధిపూర్వకముగ నలంకరింపబడక కాష్టమువలెనున్న ప్రేతను చూచినను సచేలస్నానముజేయవలయు దైవవశమున నలంకరింపబడని ప్రేతను చూచినచో ఆచమన ముజేసి శుద్ధుడగునని స్మృత్యన్తరమున జెప్పబడెను మరియు,

శ్లో॥ బ్రహ్మచారీనకుర్వీత శవదాహాదికాఃక్రియాఃl
యదికుర్యాత్ చరేత్కృచ్ఛ్రంపునస్సంస్కారమేవచ॥

తా॥ బ్రహ్మచారి శవదహనము శవదహనము మొదలగుక్రియల జేయదగదు. అట్లుచేసినచో కృచ్ఛ్రవ్రతము నాచరించి తిరిగి ఉపనయనముజేసికొనవలయునని దేవలుడు పలికెను.

బోధాయనఃll సూ॥ అధోపనీతస్యావ్రతాని॥

తా॥ అనియుపక్రమించి, సూతకాన్నము, శవదహనము, శ్రాద్ధభోజనము మొదలగుకొన్నిటిని పరిగణించి, "ఏతేపునస్సంస్కార్యాఃll" అనిచెప్పెను, అనఁగా, ఉపనయన మైనపిమ్మట బ్రహ్మచారి. ఈచెప్పఁబడిన శవదహనాదుల నాచరించినచో తిరిగి ఉపన యనసంస్కారముజేసికొనవలయునని యర్థము. తండ్రిమొదలగువారి విషయమున నీదో షములేదు.

శ్లో॥ ఆచార్యంస్వముపాధ్యాయం పితరంమాతరంగురుం।
నిహ్నుత్యదహతిప్రేతాన్ నరతేనవియుజ్యతే ॥

తా॥ మిత్రుడు బంధువు సుహృదయుఁడు పుత్రుఁడు ధనము ధాన్యము గృహము అనువేనియులేక దిక్కులేక మృతినొందిన బ్రాహ్మణుని యేబ్రాహ్మణులు వహింతురో వారు అడుగడుగునకు అశ్వమేధయాగము జేసిన ఫలమునొందెదరు వారికేమాత్రము అశుభముకాని పాపముకాని లేదు అట్టియోగ్యమగు పనిజేసినవారలకు స్నానమాత్రమునసే తత్కాలమున శుద్ధిచెప్పబడెనని పరాశరుడు పలికెను మరియు,

శ్లో॥ అనాథంబ్రాహ్మణందగ్ధ్వా క్షత్రియంవైశ్యమేవవా ।
సద్యఏవమహాయజ్ఞ ఫలంప్రాప్నోతిమానవః ॥

తా॥ దిక్కులేని బ్రాహ్మణునిగాని క్షత్రియునిగాని వైశ్యునిగాని వారివారి సవర్ణులు దహించినచో గొప్పయజ్ఞమునుచేసిన ఫలము నొందెదరని స్మృత్యంతరమున జెప్పఁబడె.

శ్లో॥ ప్రేతస్పర్శనసంస్కారే బ్రాహ్మణోనైవదూష్యతే ।
వోఢాచైవాగ్నిదాతాచ సద్యస్స్నాత్వావిశుద్ధ్యతి॥

తా॥ ప్రేతను స్పృశించినందుననను సంస్కరించినందుననను బ్రాహ్మణుడు దూషింపబడడు వహించినవాడును అగ్నినిదరిగొల్పినవాడును స్నానముజేసి తత్కాలమున శుద్ధులగుచురని వృద్ధయాజ్ఞవల్క్యులు పలికె ఇచ్చట స్నానము ప్రాణాయామమునకుగూడ నుపలక్షణముకాన ప్రాణాయామముగూడ జేయఁదగు.

శ్లో॥ ప్రవేశనాదికంకర్మ ప్రేతసంస్పర్శినామపి ।
ఇచ్ఛతాంతత్క్షణాచ్ఛుద్ధిఃపరేషాంస్నానసంయమాత్ ॥

తా॥ అను యాజ్ఞవల్క్యవచనము విజ్ఞానేశ్వరునిచే నీక్రిందివిధమున వ్యాఖ్యానము జేయబడెను వెనుక చెప్పబడిన వేపాకునమలుట మొదలుకొని గృహమున బ్రవేశించుటవఱకుగల కర్మ జ్ఞాతులకుమాత్రమేకాదు ధర్మార్థము ప్రేతాలంకారము మొదలగువాని నొనర్చినవారికిగూడ కాదగు కాని శవమును ధర్మార్థవహించినవారలకును దహించినవారలకును తత్కాలమునసే శుద్ధిగోరినవారలకు స్నానప్రాణాయామములచే తత్కాలమునసే ఆశౌచనివృత్తియగునని చెప్పబడెను.

శ్లో॥ ఇతిసంస్కృత్యగచ్ఛేయుర్గృహాంబాలపురస్సరాః।
విదశ్యనింబపత్రాణి నియతాద్వారివేశ్మనః ॥
ఆచమ్యాగ్న్యాదిసలిలం గోమయంగౌరసర్షపాన్ ।
ప్రవిశేయుస్సనూలభ్య కృత్వాశ్మనివదంశనై ॥

తా॥ అనుయాజ్ఞవల్క్యుని వచనమునకుగూడ విజ్ఞానేశ్వరునిచే నీకిందివిధమున వ్యాఖ్యానము చేయబడెను ఇట్లు కులవృద్ధులవచనముల బాగుగావిని శోకమును విడచి బాలురముందిడుకొని గృహమునుగూర్చిపోవలయు ఇట్లువచ్చి గృహద్వారమున నిశ్చలగుమ మనస్సుకలవారై వేపాకుల దంతముచే నమలి ఆచమనముజేసి అగ్ని ఉదకము గోమయము తెల్లావాలు వీటిని స్పృశించి మరియు శంఖునిచే జెప్పబడిన గరికిచిగుళ్లు పగడము అగిం వృషభము వీటినిగూడ స్పృశించి రాత్రియందు పదమునుంచి మెల్లగ గృహమున బ్రేవేళ్ని పదగును శవమును చూచినచో,

శ్లో॥ ఊహ్యమానంశవందృష్ట్వా సవాసాజలమావిశేత్ ।
అలంకృతంశవందృష్ట్వా సచేలస్నానమాచరేత్ ॥
ఆచమ్యకేవలంప్రేతం దృష్ట్వాకాష్ఠవదాచరేత్ ॥

తా॥ శ్మశానమునకు గొనిపోబడుచున్నట్టిగాని అలంకరింపబడినట్టిగాని ప్రేతను చూచినను బుద్ధిపూర్వకముగ నలంకరింపబడక కాష్ఠమువలెనున్న ప్రేతను చూచినను సచేలస్నానముజేయవలయు దైవవశమున నలంకరింపబడని ప్రేతను చూచినచో ఆచమన ముజేసి శుద్ధుడగునని స్మృత్యన్తరమున జెప్పబడెను మరియు,

శ్లో॥ బ్రహ్మచారీనకుర్వీత శవదాహాదికాఃక్రియాః।
యదికుర్యాత్ చరేత్కృచ్ఛ్రంపునస్సంస్కారమేవచ॥

తా॥ బ్రహ్మచారి శవదహనము శవదహనము మొదలగుక్రియల జేయదగదు. అట్లుచేసినచో కృచ్ఛ్రవ్రతమునాచరించి తిరిగి ఉపనయనముజేసికొనవలయునని దేవలుడు పలికెను.

బోధాయనః॥ సూ॥ అధోపనీతస్యావ్రతాని॥

తా॥ అనియుపక్రమించి, సూతకాన్నము, శవదహనము, శ్రాద్ధభోజనము మొదలగుకొన్నిటిని పరిగణించి, "ఏతేపునస్సంస్కార్యాః" అనిచెప్పెను, అనఁగా, ఉపనయన మైనపిమ్మట బ్రహ్మచారి. ఈచెప్పఁబడిన శవదహనాదుల నాచరించినచో తిరిగి ఉపన యనసంస్కారముజేసికొనవలయునని యర్థము. తండ్రిమొదలగువారి విషయమున నీదో షములేదు.

శ్లో॥ ఆచార్యంస్వముపాధ్యాయం పితరంమాతరంగురుం ।
నిహ్నుత్యదహతిప్రేతాన్ నవ్రతే నవియుజ్యతే ॥

తా॥ బ్రహ్మచారి ఆచార్యుని తనయుపాధ్యాయుని, తండ్రిని, తల్లిని, గురువును, వీరిని వధించినను, దహించినను, వ్రతభ్రష్టుడు కానేరడు అనిమనువచనము.

సూ॥ బ్రహ్మచారిణశ్చవ కర్మవ్యతినివృత్తిరన్యత్ర మాతాపిత్రోర్గురోశ్చ ॥

తా॥ బ్రహ్మచారికి శవకర్మనాచరించినందువలన వ్రతభంగమగుననుట తలిదండ్రులు, గురువు, వీరికంటె నితరులవిషయమునందుమాత్రమని వసిష్ఠుడుపలికెను.

శ్లో॥ ఆచార్యపితృపాధ్యాయాన్ నిహన్తాన్యాపివ్రతీవ్రతీ।
సకటాన్నంచనాశ్నీయా న్నచతై స్సహసంవసేత్ ॥

తా॥ బ్రహ్మచారి, తండ్రిని, ఆచార్యుని, ఉపాధ్యాయుని, దహించినను వ్రతభ్రష్టుడుకానేరడు. కాని, ఆబ్రహ్మచారి, ఆచార్యోపాధ్యాయుల దహించినపుడాశౌచముగలవారియన్నమును భుజింపక వారితోగూడి వసింపకనుండవగును అని యాజ్ఞవల్క్యుడుపలికె. ఈశ్లోకమునందలి కటశబ్దముచే నాశౌచము లక్షణావృత్తిచే బోధింపబడునని విజ్ఞానేశ్వరుడు పలికెను.

శ్లో॥ యథావ్రతస్థోపిసుతః పితుఃకుర్యాత్క్రియాంనృప।
తథామాతామహస్యాపి దౌహిత్రఃకర్తుమర్హతి ॥

తా॥ పుత్రుడు బ్రహ్మచారియైనను తండ్రికెట్లు ఉత్తరక్రియలనాచరించునో అట్లు దౌహిత్రుడు బ్రహ్మచారియైనను మాతామహునకు జేయదగునని భవిష్యోత్తర పురాణమున చెప్పబడెను.

శ్లో॥ పిత్రోర్గురోర్వ్యపత్తౌతు బ్రహ్మచార్యపియస్సుతః।
సవ్రతశ్చాపికుర్వీత అగ్నిపిండోదకక్రియాః ॥
తేనాశౌచంనకర్తవ్యం సన్ధ్యాచైవనలుప్యతే।
అగ్నికార్యంచకర్తవ్యం సాయంప్రాతశ్చనిత్యశః ॥

తా॥ తలిదండ్రులయొక్కయు గురువుయొక్కయు మరణమున, పుత్రుడు బ్రహ్మచారియైనను, వ్రతభ్రష్టుడైయుండికూడ, దహనము, పిండదానము, ఉదకదానము మొదలగునవి చేయదగును. ఆబ్రహ్మచారికి, అస్పృశ్యతారూపమైన యాశౌచములేదు. సంధ్యకులోపములేదు. సాయంప్రాతఃకాలములయందు అగ్నికార్యమును చేయుచుండవలయునని సంవర్తుడుపలికె. ఇదిరెండు మొదలగుదినములయందు మొదటిదినమునందు మాత్రము, అస్పృశ్యతయు, కర్మాధికారములేకపోవుటయు కల్గియేయుండును. రెండు మొదలగు దినములయందుగూడ పిండోదకములనిచ్చు సమయమున కర్మాంగమైనయాశౌచముకలదు. కర్మకర్తమున స్నానమున శుద్ధిగల్గు.

శ్లో॥ ఆచార్యంవాప్యుపాధ్యాయం గురుంవాపితరంచవా ।
మాతరంవాస్వయందగ్ధ్వా వ్రితస్థస్తత్రిభోజనం ॥
కృత్వాపతతివైతస్మా ద్ప్రేతాన్నంతునభక్షయేత్ ।
అన్యత్రభోజనంకుర్యా న్నచతైస్సహసంవసేత్ ॥
ఏకాహమశుచిర్భూత్వా ద్వితీయేహనిశుద్ధ్యతి ॥

తా॥ బ్రిహ్మచారిగాని క్షత్రియాది వ్రితములయందు నిష్ణకలవాడుకాని తన యొక్క ఆచార్యునిగాని ఉపాధ్యాయునిగాని గురువునుగాని తండ్రినిగాని తల్లినిగాని స్వయముగ దహించి ఆప్రేతయొక్క గృహమున భుజించినచో వ్రితభ్రిష్టుడగుగాన మరి యొకగృహమున భుజింపవలయు ఆశౌచవంతులతోగూడి వసింపజనదు. ఇట్లాచరించినచో నొకదినముమాత్రిమాశౌచముకలవాడైయుండి రెండవదినమున శుద్ధుడగునని బ్రిహ్మపు రాణమున జెప్పబడెను. వెనుక నుదహరింపబడిన సంవర్తవచనమునందలి వ్రితస్థశబ్దము నకు క్షత్రియాదివ్రితనిష్ఠుడనిమాత్రిమేయర్థము.

శ్లో॥ బ్రిహ్మచారియదాకుర్యా త్పిండనిర్వపణంపితుః ।
తావత్కాలందదాశౌచం తతస్నాత్వావిశుద్ధ్యతి ॥

తా॥ బ్రిహ్మచారి తనతండ్రికి పిండనిర్వపణముజేసినచో నాక్రియజేయునంత కాలమే యాశౌచమగు పిమ్మట స్నానముజేసి శుద్ధుడగునని ప్రిజాపతిజెప్పెను, ఈక్రి యాన్తమున స్నానముచే జెప్పబడినశుద్ధి రెండు మొదలగుదినములయందుమాత్రిము వర్తించు. అసపిండుడగు ఏయొకానొకడుకాని తానాశౌచములేనివాడైయుండి ఆశౌచముకలవా రితో సంపర్కమునుచేసినచో వానికెన్నిదినములు సంపర్కముకలదో అన్నిదినములును ఆశౌచముకల్గియుండు.

శ్లో॥ ప్రేతకర్మోపదశిత్వం తత్కృతిశ్చాగ్నిభిస్సహా ।
సహవాసస్సపిణ్డ్యాది సంపర్కార్థంప్రచక్షతే ॥

తా॥ కర్తప్రేతకర్మ నాచరించుచుండ తానుప్రిదక్షగానుండుటయు ఆశౌ చవంతులతోగూడి ఆప్రేతకర్మనాచరించుటయు ఆశౌచవంతులతోగూడి వసించుట వారిపంక్తియందుగూర్చుండుట నివియన్నియు సంపర్కశబ్దార్థములు మరియు,

శ్లో॥ యస్తైస్సహాసపిండోపి ప్రకుర్యాచ్ఛయనాసనం ।
బాంధవోఽబాంధవోవాపి సదశాహేనశుద్ధ్యతి ॥

తా॥ సపిండుడుకానివాడైయుండి వీబంధువుడుకాని తదితరుడుకాని ఆసపిండులతోగూడి శవమునించుచు కూర్చుండుచునుండునో అతడు దహనాశుద్ధుడగు అనగా దహనము సంపర్కముకలిగియున్నచో దశాహాశౌచము కొన్నిదినములుమాత్రమే సంపర్కముస్నచో నాదినములుమాత్రమే యాశౌచము క్షణము అగ్గిసుటిక మొదలగుస్వల్పకాలమే సంపర్కమైనచో స్నానమాత్రమేయగును, ఇక సంపర్కాశౌచసంగ్రహము.

—♦ ఇకసంపర్కాశౌచసంగ్రహము. ♦—

బ్రాహ్మణ క్షత్రియవైశ్యులు సవర్ణుని (తమ తమ కులమునందలివాని) శవముతోగూడ నడచినచో వరుసగా సచేలస్నానము అగ్నిస్పర్శనము ఘృతపాశనము తిరిగి స్నానము ప్రాణాయామము వీటినాచరింపవలయు రెండవసారిచేయు స్నానము పొడిబట్టతోగాని ఆపొడిబట్టలేనిచో పండ్రెండుపర్యాయములు విదల్పబడిన బట్టతోగాని చేయవలయును ఈస్నానమును బ్రాహ్మణులు తడిబట్టతోగూడ చేయజెల్లునని కొన్నిగ్రంథములయందు చెప్పబడెను. మూడుప్రాణాయామములుచేయవలయు శూద్రుడు సవర్ణుని శవముతోగూడ నడచినచో నేకరాత్రికు దిక్కులేనివాడు ఉపనయనముకానివాడు కన్య వీరిశవములతో నడచినచో అగ్నిస్పర్శనాదులక్కరలేదు. సచేల స్నానము ప్రాణాయామముమాత్రము చేయదగును. ప్రాణయామము తిరిగి స్నానముజేసినపిదప జేయవగును దిక్కులేనివానియొక్కయు ఉపనయనమైనవానియొక్కయు వివాహమైనస్త్రీయొక్కయు శవతోగూడ నడచినచో ఘృతపాశనము అగ్నిస్పర్శనము జేయదగు అగ్నిఘృతములులేనిచో వ్యాహృతులతోగూడిన గాయత్రీమంత్రముచేపడిపర్యాయను లభిమంత్రింపబడిన సగముదోసిలి యుదకమును త్రాగినచో శుద్ధికల్గును శవముతోగూడనడచినప్పుడు శవముకంటె ముందునడువదగదు పక్కలయందుకూడ నడువజనదు. కనుక నీ నడువ వలయును శవానుగమనముగాని శవదహనముగాని శవపాసనముగాని యొనర్చినచో స్త్రీలు స్నానముజేసినపిదప తానుకూడ స్నానముజేసి అగ్నిస్పర్శనాదులన్నిటిని తత్కాలమునందే యొనర్చి గాయత్రిమనబ్రివేశింపవలయును. స్త్రీలుస్నానముజేయకపూర్వము తాను స్నానముజేయక గాయత్రిమున బుద్ధిపూర్వకముగ బ్రివేశించినచో త్రిరాత్రికూశౌచము అబుద్ధిపూర్వకముగ బ్రివేశించినచో నేకరాత్రికు ప్రేతయొక్క బంధువులతోగూడియే గాయత్రిమున బ్రివేశింపనగు శవముతోగూడ నడచినదినమున సచేలస్నానాదులజేసినను జపము హోమము అర్చనము దానము శ్రాద్ధము మొదలగునవి చేయదగవు సంధ్యావందనమునుమాత్రముచేయదగు గాయత్రీజపము సంక్షేపముగాజేయవలయు జోపాసనము

దేవతార్చనము మరియొకనిచే జేయంపదగు దానము శ్రాద్ధము మరుసటిదినమున జేయదగు ఆతురవ్యంజనమునఁగూడ నిట్లే తెలియదగును బ్రాహ్మణుఁడు తృతీయుని శవముతో గూడ నడచినచో తత్కాలమున సచేలస్నానముజేసి పిమ్మట నేకరాత్రాశౌచము నవలం బించి మరుసటిదినము సచేలస్నానముజేసి అగ్నిని స్పృశించి ఎనిమిదివందలమారులు గాయత్రిని జపించి ఘృతపాశనముజేసి తిరిగి స్నానముజేసి మూడుమారులాచమనము జేయదగు వైశ్యుని శవముతోగూడనడచినను నిట్లేనని తెలియదగును కానియందుపక్షి ణ్యాశౌచము మాత్రమువిశేషము ఆరుపాశణాయామములధికము ఇదిగాయత్రీజపముతో వికల్పించునని కొందరనిరి శూద్రునిశవముతోగూడనడచినచో తత్కాలమున సచేల స్నానముజేసి పిమ్మట త్రిరాత్రిమాశౌచము నవలఁబించి వాల్గవదినమున సముద్రగామిని యగు నదియందు స్నానముజేసి అగ్నిని స్పృశించి ఎనిమిదివేలపర్యాయములు గాయత్రిని జపించి ఘృతపాశనముజేసి తిరిగి స్నానముజేసి ముమ్మారుపాణాయామముజేయవలయు తృతీయునకు వైశ్యశవానుగమనముజేసినచో నేకరాత్రాశౌచము శూద్రశవానుగమనమున పక్షిణియగు కొందరు ద్విరాత్రికనిరి వైశ్యునకు శూద్రశవానుగమనమును తృతీయునకు వలెనే యాశౌచము బ్రాహ్మణునివలె నగ్నిస్పర్శనము మొదలగునవి యన్నియుజేయదగు.

ఇక మాగ్గాదులయందు శవమనితెలిసికొనక యదృచ్ఛచే తృతీయ శవానుగమనము నాచ రించినచో బ్రాహ్మణునకు నదీస్నానము ఐదువందలపర్యాయములు గాయతీజపము జేయ దదు క్షత్రియ వైశ్య శవానుగమనముజేసినచో నదీస్నానము ఏడువందల యేబదిపర్యాయములు గాయత్రిజపము జేయదగును. ఇట్లు యదృచ్ఛచే శూద్రశవానుగమనముజేసినచో నదీస్నానము సహస్రగాయత్రీజపము జేయదగును. ఇంతియకాని ఏకరాత్రాద్యాశౌచ ములేదు. బ్రాహ్మణుఁడు సవర్ణునివిషయమున సంచయమునకుపూర్వము ఏడ్చుట కన్నీ రునిడచుట దీనవచనములబల్కుట మొదలగు ఆతురవ్యంజనములజేసినచో స్నానమా త్రము సంచయనమైనపిమ్మటయగుచో నాచమనమాత్రము ఎక్కువవర్ణముగలవాని విషయమున తక్కువ వర్ణముగలవాడు సంచయనమగులోగా నాతురవ్యంజనముజేసినచో స్నానమాత్రము సంచయనమైనపిమ్మట ఆచమనమాత్రము బ్రాహ్మణుఁడు క్షత్రియ వైశ్యులవిషయమున సంచయనమగులోగా నాతురవ్యంజనముజేసినచో సచేల స్నానముజే యదగు పిమ్మట నేకరాత్రాశౌచము నవలంబించి మరుసటిదినమున నదియందు సచేల స్నానముజేసి శుద్ధుడగును, సంచయనమైనపిమ్మట స్నానమాత్రమేయగు క్షత్రియునకు వైశ్యవిషయకమైన ఆతురవ్యంజనమునఁగూడ నీవిధమేనని తెలియదగు, బ్రాహ్మణుఁడు శూద్రునివిషయమున సంచయనమగులోగా నాతురవ్యంజనముజేసినచో త్రిరాత్రాశౌ

చము క్షత్రియవైశ్యుల కీసందర్భమున ద్విరాత్రాశౌచము సంచయనమైనపిమ్మట శూద్రు
నివిషయమున ఆతురవ్యంజనముజేసినచో నీమూడువర్ణములవారికిని ఏకరాత్ర మేయగు
మరుసటిదినమున నదీయందు సచేల స్నానముజేసి శుద్ధులగుదురు నూతకగృహమునకుబో
యిగాని శ్మశానమునగాని మార్గముమధ్యనునగాని ఎచ్చటనీయాతురవ్యంజనముజేసినను
వెనుకవిధింపబడిన యాశౌచముకలుగును. క్షత్రియవైశ్యులకు బ్రాహ్మణునకును స్నేహ
మున్నచో వపుడు సంచయనమైనపిదప బ్రాహ్మణుడు వారినాదరింపవలయు అపుడు
స్నానమునసే శుద్ధియగు బ్రాహ్మణునకు శూద్రునియందు స్నేహమైనచో నపుడాశౌచా
ప్తమున నాదరింపదగు ఆశౌచమధ్యకాలమునసైనచో వెనుకచెప్పబడిన యాశౌచముగల్గి
స్నేహాదులచే సపిండుడుకానిప్రేతకు అలంకరణముగాని వహనముగాని దహనముగాని
ఈచెప్పబడిన మూడునుగాని ఎవడుచేయునో వాడు సచేల స్నానముజేసి పగలైనచో
వస్తుయపర్యంతమును రాత్రియగుచో నుదయపర్యంతమును గ్రామమునకు వెలుపలనుండి
వక్షుర్రోదయమైనపిమ్మటగాల నూర్యోదయమైనపిమ్మటగాని తిరిగి సచేల స్నానముజేసి
అగ్నిని స్పృశించి ఘృతమునుగాని పంచగవ్యమునుగాని ప్రాశనముజేసి తిరికిస్నానముజేసి
ప్రాణాయామముజేసి కృచ్ఛ్రపాదమునకు ప్రతినిధినొసర్చి బ్రాహ్మణులచే స్వస్తివచన
ములగొని శుద్ధుడగును. వహించుట దహించుట మొదలగునవి యొసర్చిపిమ్మట తత్కా
లమునసే గ్రామమును ప్రవేశించినచో నొకరాత్రింబవలంతయు నాశౌచమవలంబించి
మరుసటిదినమున వెనుక జెప్పబడిన ప్రాయశ్చిత్తమునంతను యొనర్చుకొనిన పిమ్మట శుద్ధు
డగును ప్రేతాలంకరణాదులనొసర్చి ఎవడు గ్రామమును ప్రవేశించి ప్రేతగృహమున వసిం
చునో వానికి త్రిరాత్రమాశౌచము ఆయాశౌచముగలవారియన్నమును భుజించినానో దశ
రాత్రాశౌచము అగ్నిస్పర్శనము మొదలుకొని స్వస్తివాచనమువఱకునుగల యైదుకర్మలును
అందరకు సమానము ఎవడు ప్రేతకగ్నిసంస్కారమునొసర్చెనో వానికి దహనానంతరము
సంచయనముగాని తిలోదకముగాని యారంభింపకపూర్వము ముఖ్యకర్తవచ్చినచో వెనుక
జెప్పబడినరీతిని సద్యోత్రిరాశౌచముగాని ఏకరాత్రముకానియగును
తిలోదకమునారంభించినపిదపగాని సంచయనమైనపిమ్మటగాని ముఖ్యకర్తవచ్చినను రాకు
న్నను దశరాత్రాశౌచమేయగును పిమ్మట పదునొకండవదినమున ముఖ్యకర్తరానిచోటనే
జేయబడినట్టిగాని వచ్చినచో నాముఖ్యకర్తచే జేయబడినట్టిగాని ఏకోద్దిష్టమున శుద్ధిగల్గును
ఈదశరాత్రాశౌచము ముఖ్యకర్తదేశాంతరమునందుండగావానిసంబంధమును పురస్కరించు
కొని దహనము జేసిన పక్షమునను తెలియదగు దిక్కులేని ప్రేతనుదహించినచో త్రిరా
త్రమేయగును అత్రిరాత్రాశౌచముకూడ సంచయన తిలోదకములజేసినచోగల్గు రెండవ

దినమున సంచయనము మూడవదినమున నేకోద్దిష్టముఁజేసి నాయేకోద్దిష్టాంతమున శుద్ధుడ
గును, దహనమాత్రమే యొనర్చినచో స్నానమాత్రమున శుద్ధిగల్గుఁనని పూర్వము చెప్పఁ
బడెఁ. మాతృబంధువులగు మేనమామను మొదలగువారి దహించినచో వారిగృహమున వసిం
పకబోయినను త్రిరాత్రము తిలోదకము నారంభించినను సంచయనము చేయుబడినను పక్షి
ణ్యాశౌచముగలవారలకు దశరాత్రమునని తెలియఁదగును. ఇదియు మరియొక కర్తలేక
తా నే సంస్కరించిఁపక్షమునందని తెలియఁదగును మరియొకకర్తయున్నచో దశరాత్రి
మనిచెప్పబడినది. సమానోదకుని దహించినచో త్రిరాత్రాదులనొనర్పకున్నను దశరాత్రమే
యగు కొంతద్రవ్యమునుగొని సవర్ణుని శవమునకలంకరణాదులనొనర్చినచో పూర్ణాశౌచము.
స్నేహాదులచే హీనవర్ణుని శవమునకలంకరణాదులొనర్చినచో నాయావర్ణములకు చెప్పఁబ
డిన ద్వాదశాహాద్యాశౌచముల నవలంబింపవలయును వారివలన ధనముగొని యీయలంకర
ణాదులొనర్చినచో నాద్వాదశాహాద్యాశౌచమునకు ద్విగుణమైన యాశౌచమునవలంబిం
పదగు. ఈ చెప్పఁబడిన అన్నియాశౌచములకును అంతమున అగ్నిస్పర్శనము మొదలుకొని
స్వస్తివాచనమువరకుగల ప్రాయశ్చిత్తమునంతను జేసికొనవలయు ధర్మార్థమై దిక్కు
లేనిప్రేతకు వహన దహనాదులొనర్చినచో బంధుత్వములేనివారలకుగూడ స్నానప్రాణా
యామములచేతనే శుద్ధిగలుగును యాశౌచమేమాత్రములేదు. అగ్నిస్పర్శనాదులు
గూడలేవు పుత్రులుకాని జ్ఞాతులుకాని తదితరులుకాని ధర్మార్థము ప్రేతాలంకరణాదుల
యందు బ్రవర్తించినవారుకాని ప్రేతను స్పృశించినవారుగాని స్నానముఁజేసివచ్చి గృహా
మునబ్రవేశించుసమయమున ద్వారపరిదేశమున నిలుచుండి నియమింపబడిన మనస్సునకల
వారై వేపాకునమలి గండూషముజేసి ఆచమనముజేసి అగ్నిని ఉదకమును గోమయ
మును తెల్లావాలను గరికిచిగుళ్లను పగడమును వృషభమును స్పృశించి ద్వారదేశమున
నొకరాతినుంచి ధానియందు ముందుగా పదమునుంచి దీపముతోగూడ మెల్లమెల్లగా
లోపలప్రవేశింతురు. మరియు అలంకరింపబడినట్టిగాని శ్మశానమునకుగొనిపోబడుచున్నట్టి
గాని శవమునుచూచినచో సచేల స్నానముజేయవలయును కేవలశవమును అబుద్ధిపూర్వక
ముచూచినచో నాచమనమును బుద్ధిపూర్వముగచూచినచో స్నానమునుచేయదగును. బ్రహ్మ
చారి ప్రేతవహనాదులనొనర్చినచో నపుడు కృచ్ఛ్రవ్రతమునాచరించి తిరిగి యుపనయ
నము జేసికొనవలయు ప్రేతవహనాదులొనర్పక కేవలము సూతకాన్నమునుభుజించినపుడు
కూడనిట్లేజేయదగు తలిదండ్రులయొక్కగాని గురువుయొక్కగాని మృతియందు సన్ని
ధానమున మరియొక కర్తలేనిచో తానుబ్రహ్మచారియైనను ప్రేత కృత్యమునంతనుజేయ
వలయు కాని ప్రేత గృహమునవసింపజనదు ఆశౌచవంతులతోగూడి వసింపదగదు.

వారియన్నమును భుజింపదగదు భిక్షాటనముఁజేసి పరగృహమున భోజనముజేయవలయుఁ. ఇట్లుజేసినచో బ్రహ్మచారికి దవానదినమందుమాత్రమాశౌచము రెండవదినము మొదలు కొని పిండోదకములనిచ్చుకాలమున కర్మాంగమైన యాశౌచముకల్గు పిమ్మట కర్మాంతమున స్నానముఁజేసిన శుద్ధిగల్గు గృహస్థుడైనను ఏయొకానొకడుకాని తానాశౌచముకే నివాడైయుండి ఆశౌచవంతులతోగూడ శయనాదులగాని పైత్రికకర్మోపదర్శనము (ఇవి ఇట్లుచేయదగునని కర్తకుచెప్పుట) నుగాని ఎన్నిదినములొనర్చినో వానికన్నిదినములు నాశౌచమేయగు క్షీణము అగ్ధఘటిక మొదలగు స్వల్పకాలమో సపిండయనాదులొనర్చిన చో స్నానమాత్రము. ఇది సంపర్కాశౌచనిర్ణయముసమాప్తము.

—♦ ఇఁక ద్రవ్యాశౌచనిర్ణయము. ♦—

శ్లో॥ ద్రవ్యాణామపిచాశౌచం స్వామ్యాశౌచేవిధీయతే ।
ఆశౌచాంతేతుశుద్ధ్యంతి వారిణాప్రోక్షితానిచేత్ ॥

తా॥ స్వామికియాశౌచముకల్గినచో తత్సంబంధాశౌచము వానిసంబంధములగు తంతులములు మొదలగు ద్రవ్యములకుగూడ గల్గును ఆశౌచాంతమున జలముచే ప్రోక్షింపబడి ఆద్రవ్యములు శుద్ధినొందుకాన ఆశౌచదినములయందాశౌచవంతులయొక్క ద్రవ్యముల పరిగ్రహింపదగదు.

శ్లో॥ దధిక్షీరఘృతాదీనాం నదోషోస్తిస్వయంగృహే ॥

తా॥ పెరుగు పాలు నెయ్యి చల్ల బెల్లము ఉప్పు లేని మాంసము పుష్పము మూలము ఫలము శాకము కాష్ఠము తృణము మాతియందున్న యుదకము మానని ధాన్యము ఇవి స్వామియొక్క వాస్తస్పర్శనము. లేకుండు నట్లుగా వానియజ్ఞముచే తానుగ్రహించిన దోషములేదు. కొందరు స్వామిచేభూమి యందుంచబడినచో గ్రహింపదగుననిరి. కాని అదియుక్తముకాదు " స్వామిస్పృష్టానిదు ష్యంతి " స్వామిచే స్పృశింపబడినవై ద్రవ్యములు దుష్టములగునని స్మృతులయందు చెప్ప బడెను. ఇట్లే అంగడియందున్న ద్రవ్యములు మరియొకనిచే తూపించియివ్వబడినచో దోష ములేదు కాన గ్రహింపదగును.

శ్లో॥ సంపర్కాశౌచవాన్యస్తు యశ్చాత్మాశౌచవాన్భవేత్ ।
తస్యద్రవ్యాణిశుద్ధాని గ్రాహ్యానిస్యుర్మనీషిభిః॥

తా॥ సంపర్కాశౌచము కలవానియొక్కయు అతికాన్తాశౌచము కలవానియొక్కయు తండులాది దర్వ్యములు శుద్ధములేకాన వానిబ్రతిగ్రహించినచో దోషములేదు.

శ్లో॥ ఆపత్కాలేప్రతిగ్రాహ్య మాహుమైకాహికంద్విజైః ॥

తా॥ మిక్కిలి యెండయందు తిరుగుటమొదలగువానిచేగాని దుర్భిక్షము దేశక్షోభము మొదలగువానిచేగాని ఋణసంశయము ప్రాప్తించినపుడు వేరుగతిలేని సందర్భరమున భార్య పుత్రులు మొదలగు వారొకదినము భుజించుటకు చాలిన తండులాది దర్వ్యమును ప్రతిగ్రహింపదగు.

శ్లో॥ పూర్వసం కల్పితందర్వ్యం యజ్ఞాదిషునమధ్యతి ।
పక్వాన్నంతుస్థితంభోజ్యం పరైర్దత్తమనీషిభిః ॥

తా॥ ఉపక్రమింపబడిన యజ్ఞము వివాహము ఉపవయనము చౌలము సీమంతము పుంసవనము దేవతోత్సవము దేవతాప్రతిష్ఠ మొదలగువానియందు పూర్వముతనచే సంకల్పింపబడిన దర్వ్యము నాదేవతకొఱకుగాని బ్రాహ్మణునికొరకుగాని ఇవ్వదగు వారు ప్రతిగ్రహింపదగు నూతకమురాక పూర్వము వండబడియున్న పక్వాన్నముగూడ అశౌచవంతులయొక్క స్పర్శలేకుండునట్లుగా నితరులచే వడ్డింపబడినచో బ్రాహ్మణులు భుజింపదగును.

శ్లో॥ దాతృభోక్త్రోరన్యతరో జానాత్యాశౌచకారణం।
తదన్నంనప్రదేయంస్యా న్నచభోజ్యమితిస్మృతిః ॥

తా॥ అన్నము బెట్టెడిదాత తనకాశౌచనిమిత్తమగు జననమునుగాని మరణమునుగాని తెలిసికొనియుండి భుజించెడివాడు తెలిసికొనకున్నను తనయన్నమును బ్రాహ్మణునకు బెట్టరాదు భుజించెడివాడాయన్న దాత కాశౌచనిమిత్తము తెరింగియుండి దాత యెరుగకున్నను నాయన్నమును భుజింపదగు.

శ్లో॥ యదిభోజనమధ్యేతు జానాత్యాశౌచకారణం।
అన్యశ్చేహోదకైరాపో శనాదాన్నైవదుష్యతి ॥

తా॥ దాతగాని భోక్తగాని భోజనాదికమునకుపూర్వము జనాదికమును వినక భోజనమధ్యకాలమున వినినచో నవ్వడు పాత్రమందున్న యన్నమునుమాత్రము భుజించి మరియొకగృహమునుండి యుదకమును దెప్పించి యుత్తరాపోశనముజేసి హస్త

పరిశోలనాదికముగూడ నితరస్పృశ్యమునందలి యుదకముచేతనే చేయవలయు పాత్రియం
దున్న యన్నమునుభుజించుట్లాగా నుదకమును తాగవలసివచ్చినచో నదిగూడ నితరస్పృ
శ్యమునందలి యుదకముచేతనే జేయదగు పాత్రియందున్న యన్నము లోగడనే యివ్వబ
డినదగుటచే స్వత్వమునివర్తించుటచే స్వామిసంబంధములేదు కాన నదిభుజించినదోష
ములేదు యజ్ఞాదులయందువలె మరియొకరు వడ్డించినను గ్రహింపవగదు యజ్ఞాదులయందు
మాత్రము పూర్వముసంకల్పింపబడిన దగ్ధ్యముమాత్రము పక్వమైయున్నచో పిమ్మటియా
శౌచము పోషించినచో నాయన్నము నితరులచే వడ్డింపజేసికొని భుజింపదగు ఆయజ్ఞా
దులయందుకాక మరియొకచోటనైనచో పాత్రియందున్న యన్నముమాత్రము భుజింపద
గును. ఈచెప్పబడిన వినయములకు పరిమాణములగు బుషివచనములు క్రమముగా వ్రాయ
బడుచున్నవి, ఎట్లన,

శ్లో॥ ద్రవ్యాణిస్వామిసంబంధా దధూమాస్నశుచీనిచ।
స్వామిశుద్ధ్యైవశుధ్యన్తి వారిణాపోక్షితాస్యపి ॥

తా॥ ఆశౌచదినములయందాశౌచవంతుని ద్రవ్యములుగూడ స్వామిసంబంధము
వలన నపరిశుద్ధములేయగు అవిస్వామిశుద్ధుడైనపిదప నుదకముచే ప్రోక్షింపబడినవై పవి
త్రములగునని స్మృత్యన్తరమున జెప్పబడెను. మరియు,

శ్లో॥ చండాలాగ్నిరమేధ్యాగ్ని స్సూతకాగ్నిశ్చకర్హ్యాచిత్ ।
పతితాగ్నిశ్చితాగ్నిశ్చ నశిష్టగ్రహణోచితాః ॥

తా॥ చండాలుని అగ్నియు అపవిత్రములైన వస్తువులనాశ్రయించిన యగ్నియు
ఆశౌచవంతుని యగ్నియు పాపాత్మునియగ్నియు శ్మశానాగ్నియు శిష్టులచే గ్రహింప
దగవు అని దేవలుడుపలికె కాససూతకముకలవాని యగ్నికికూడ నాశౌచముకలదు.
ఇక పెరుగు పాలు మొదలగువాని విషయమునుండు.

శ్లో॥ లవణేమధుమాంసేచ పుష్పమూలఫలేషుచ ।
శాకకాష్ఠతృణేష్వప్సు దధిసర్పిఃపయస్సుచ॥
తైలౌషధాజినేచైవ పక్వాపక్వేస్వయంగ్రహాః ।
పణ్యాదగ్ర్యేషుసర్వేషు నాశౌచంమృతసూతకే ॥

తా॥ ఉప్పు మద్యము మాంసము పుష్పము మూలము (దుంప) ఫలము కూర
కాష్ఠము తృణము ఉదకము పెరుగు నెయ్యి పాలు నూనె ఔషధము చర్మము పక్వ

మగు భక్ష్యాదికము అపక్వములగు తండులములు మొదలగునవి యివి యాశౌచవంతుని హస్తస్పర్శనములేకుండునట్లుగా వానియనుమతిని తానుగ్రహించినను లేక ఆశౌచవంతు డంగడియందు వీని నిప్పింపగా గొనినను నాదర్శ్యములకు మృతసూతకమునందాశౌచము లేదని మరీచిపలికెను. ఈపక్వాపక్వములకు దోషములేదనుట అన్నసత్రమున బ్రవర్తించినవారివిషయమని విజ్ఞానేశ్వరాదులనిరి.

శ్లో॥ అన్నసత్ర్యపవృత్తానా మామమన్నమగర్హితం ।
భుక్త్వాపక్వాన్న మేతేషాం త్రిరాత్ర్యంతుపయఃపిబేత్ ॥

తా॥ అన్నసత్రాధికారి యాశౌచవంతుడైనను వానిసంబంధమగు తండుల ములు గ్రహింపవచ్చును కాని వానిసంబంధమగు పక్వమైన యన్నమునుగ్రహించినచో మూడురాత్రులు పాలుత్రాగియుండవలయునని యంగిరసుడుపలికె లవణాదులుమాత్ర మన్నసత్రములేకున్నను గ్రహింపవచ్చును అదియెట్లన.

శ్లో॥ యత్తుక్షేత్రగతంధాన్యం కూపవాపీషుయజ్జలం ।
అభోజ్యాదపితద్భోజ్యం యచ్చగోషుగతంపయః॥
ఆమంమాంసంమధుఘృతం దధిక్షీరమధౌషధం।
గుడస్తక్రంతథోదస్వి ద్భోజ్యాన్యేతానినిత్యశః ॥

తా॥ పొలమునందున్న ధాన్యమును నుయ్యి దిగుడుభావులయందున్న యుద కము గోవులయందున్నపాలు యింకను బిక్ష్యము మాంసము మద్యము నెయ్యి పెరుగు పాలు ఔషధము బెల్లము చల్ల నీరుకలుపనిచల్ల యివి సూతకునిసంబంధములైనవైనను దోషములేమగాన గ్రహింపదగునని యంగిరసుడు పలికెను ఇచ్చటపాలమునందున్న ధాన్య మనుటచే గృహమునందున్న ధాన్యమునకు నిషేధము బావి దిగుడుబావులయంది యుదక మనుటచే భాండమునందున్న జలమునకు నిషేధము గోవులయందున్నపాలనుటచే నాశౌ చవంతులచే స్పృశింపబడినపాలకు నిషేధము ఆంతియకాని పిదుకబడినపాలకు నిషేధమన దగదు అనినచో పాలబితికినగాని పెరుగు ఘృతము సంభవింపవు కాన నవి గ్రహింపబడక పోవలసివచ్చును, కాన సూతకముగలవారిచే స్పృశింపబడని పెరుగు పాలు నెయ్యి గ్రహింపదగునని తెలియదగు మరియుఁ.

శ్లో॥ ఆశౌచంయస్యసంపర్కా దాపతేద్గృహమేధినః ।
క్రియా స్తస్యనలుప్యన్తె గృహ్యాణాంచనతద్భవేత్ ॥

తా॥ ఎవనికి సంపర్కమువలన నాశౌచముకల్గునో వానికి కర్మలోపములేదు అదియుగాక వానిగృహమునందున్న భార్యాపుత్రాదులకును తండులాది ద్రవ్యములకును ఈయాశౌచములేదు ఈకర్మలోపములేదనుట ఇతరులచే జేయింపదగని సంధ్యావందనాదులవిషయమునమాత్రమని తెలియదగు హోమము దేవతార్చనము మొదలగువానికి నిషేధము వెనుకనే చెప్పఁబడి:ది. కొందరివెనుకటి శ్లోకమును " క్రియాస్తస్యప్రలుప్యన్తే " అనిపఠింతురు ఆపక్షమున హోమాదిక్రియలకు లోపమని తెలియదగు ఇఁక నతికాన్తవిషయమున.

శ్లో॥ అతికాన్తేదశాహేతు పశ్చాజ్జ్ఞానాతిచేద్గృహే।
త్రిరాత్రంసూతకంతస్య నతద్ద్రవ్యస్యకస్యచిత్ ॥

తా॥ తానాశౌచమువలంబింపదగినకాలము దశాహముగాని త్రిరాత్రముగాని అతిక్రమించినపిదప నాయాశౌచనిమిత్తమగు జననమునుగాని మరణమునుగాని వినినచో నతడుమాత్రము త్రిరాత్రముగాని పక్షిణిగాని అతికాన్తాశౌచమునవలంబింపవలయు ఆయాశౌచము వానిద్రవ్యమునకు దేనికినిలేదని బృహస్పతిచెప్పెను ఇకనాపత్కాల విషయమున.

శ్లో॥ నాద్యాచ్ఛూద్రస్యపక్వాన్నం విద్వాన్నాశౌచినోపిచ।
ఆదదీతామమేవాస్మా దవృత్తావేకరాత్రకం ॥

తా॥ శూద్రునియొక్కయు ఆశౌచవంతునియొక్కయు పక్వాన్నమును విద్వాంసుడు భుజింపదగదు దుర్భిక్షాదులచే జీవనముజరుగనపుడు వారివలన తనకుటుంబమునకొక దినముమాత్రము భుజింపజాలిన తండులాదుల గ్రహింపదగునని ఆంగిరసుడుపలికెను కాన పక్వాన్నాదులగ్రహింపదగదు వివాహాదులయందు పూర్వముసంకల్పింపబడిన ద్రవ్యము విషయమైమం.

శ్లో॥ వివాహోత్సవయజ్ఞాది ష్వన్తరామృతసూతకే।
పూర్వసంకల్పితంద్రవ్యం దీయమానంనదుష్యతి ॥

తా॥ వివాహము చౌలము ఉపనయనము మొదలగు సంస్కారకర్మలయందును దేవతోత్సవ ప్రతిష్ఠాదులయందును యజ్ఞాదులయందును మధ్యకాలమున తనకు సూతకమునసంభవించినను పూర్వమివ్వసంకల్పించిన ద్రవ్యమునిచ్చినచో దోషములేదని పరాశరుడుపలికె ఇకపక్వాన్నవిషయమున.

శ్లో॥ వివాహోత్సవయజ్ఞాది ష్వన్తరామృతసూతకే ।
శేషమన్నంపరైర్దేయం దాన్యానోభక్తాంశ్చనస్పృశేత్ ॥

తా॥ వివాహము ఉత్సవము యజ్ఞము మొదలగునవి జరుగుచుండ నామధ్యకాలమున జాతముకాని మృతముకాని సంభవించినచో మిగిలినయన్నము సూతకములేనివారువడ్డింపదగు ఆశౌచవంతులావడ్డించెడివారలను భుజించెడివారలను తాకజనదు అనిస్మృత్యన్తరమున జెప్పఁబడెను ఈ యితరులచేవడ్డింపబడినయన్నమును భుజింపదగుననుట యజ్ఞానాదులయందుమాత్రమనియు అందును పూర్వముసంకల్పింపబడిన పక్షమునఁనేననియు తెలియదగు యజ్ఞానాదులకంటె నితరసమయమునందును పూర్వముసంకల్పింప బడనియన్నమున్నను నదియేవిధముచేతను భుజింపదగదు యజ్ఞానాదులయందుగూడ సూతకమువచ్చిన పిదప వండబడినయన్నమునుభుజింపజనదు. ఇకనన్యతర పరిజ్ఞానవిషయమున.

శ్లో॥ ఉభాభ్యామపరిజ్ఞాతే భోక్తుర్దోషోనవిద్యతే।
ఏకేనాపిపరిజ్ఞాతే భోక్తుర్దోషముపావహేత్ ॥

తా॥ అన్నదాతయొక్క ఆశౌచమునిమిత్తము అన్నదాతకును భుజించెడివానికిని ఇరువురకును తెలియబడినచో నిరువురకును దోషములేదు ఇరువురిలోనే యొకడుతెలిసికొనియున్నను దోషముకలదు. అనగా దాతకు తెలిసియుండి యన్నముపెట్టినచో దాతకుదోషము భుజించెడివాడు తెలిసికొనియుండి భుజించినచో వారికిదోషమని వట్టింశన్మతమున జెప్పఁబడెను. యజ్ఞానాదులకంటె ఇతరవిషయమునందు భోజనమధ్యకాలమున సూతకము తెలియబడినచో.

శ్లో॥ భుంజానేషుతువిప్రేషు త్వంతరామృతసూతకే ।
అన్యగేహోదకాచాన్తా స్సర్వేచశుచయఃస్మృతాః ॥

తా॥ బ్రాహ్మణులు భుజించుచుండగా నాగృహాయజమానునకు భోజనమధ్యకాలమున సూతకముగాని మృతముగాని సంభవించినచో నాబ్రాహ్మణులందరును మరియొక గృహమునుండి తేబడినయుదకముచే పానము ఆపోనము ఆచనముజేసినవారైనచో శుద్ధులేయగుదురని వట్టింశన్మతమునసే జెప్పఁబడెను.

♦ ఇఁక ద్రవ్యాశౌచసంగ్రహము. ♦

సూతకముకలవానినుండి తండులములు మొదలగుద్రవ్యమును బంగారము వస్త్రము మొదలగునవియు పరిగ్రహించజనదు సూతకవంతునిగృహమునుండి అగ్నినిగూడతేగు.

డదు. అందు బెల్లము ఉప్పు తేనె పుష్పము మూలము ఫలము కూర కట్టెలు గడ్డి నూనె ఔషధము చర్మము ఇవి యజమానుని హస్తస్పర్శ లేకుండునట్లుగా వానియనుజ్ఞచే తాను గ్రహింపవచ్చును నూతియందున్న యుదకమును గ్రహింపవచ్చును భాండమందున్న యుదకము గ్రహింపజనదు పొలమునందున్న ధాన్యము గ్రహింపదగు గృహమునందున్నచో గ్రహింపదగు పెరుగు పాలు నెయ్యి మజ్జిగ ఇవి యితరులచే పిదుకబడి తయారుచేయబడినచో వానిని గ్రహింపవచ్చును. అంగడియందున్న ద్రవ్యములితరులచే తూపించియివ్వబడినచో గ్రహింపదగును. అతిక్రాన్తాశౌచముకలవానినుండియు సంపర్కాశౌచముకలవానినుండియు తండులాదిద్రవ్యములగూడ స్వామియొక్క హస్తస్పర్శ లేకుండునట్లుగా గ్రహింపదగును పక్వాన్నమునుమాత్రము భుజింపదగదు అన్నదాత తనయాశౌచనిమిత్తము నెరిగియుండినచో తనయన్నమును బ్రాహ్మణునకు బెట్టితగదు అన్నదాతయొక్క ఆశౌచనిమిత్తము నెరిగియున్నచో భోక్త వానియన్నమును భుజింపజనదు భోజనముజేయుచుండ మధ్యకాలమున అన్నదాతయొక్క ఆశౌచము తెలియబడినచో పాత్రిమందున్న యన్నమునుమాత్రము భుజించి మరియొకగృహమునుండి యుదకమును తెప్పించుకొని ఉత్తరాపోశనము హస్తప్రక్షాలనము మొదలగునవి యొనర్పదగదు పాత్రిమునందున్నయన్నము తినులాగా నుదకమును తాగివలసివచ్చినచో నితరగృహమునందలి యుదకమునే తాగివలయును. వివాహము ఉపనయనము సీమంతము చౌలము మొదలగు సంస్కారకర్మలయందును యజ్ఞములయందును దేవతులయొక్క ఉత్సవములయందును ప్రతిష్ఠలయందును మధ్యకాలమున నూతకముపాప్తించినను ఆనూతకవంతుని ద్రవ్యము నూతకమురాకపూర్వమే దేవతకొరకుగాని బ్రాహ్మణులకొరకుగాని ద్రవ్యసంకల్పంపబడియున్నచో నాద్రవ్యము స్వామియొక్క హస్తస్పర్శనము లేకుండునట్లుగా నితరులచే నివ్వబడినచో గ్రహింపదగును లేక స్వయముగా గ్రహింపవచ్చును నూతకమురాకపూర్వము వండబడినయన్నమువున్నచో నితరులచే వడ్డింపజేసికొని భుజింపదగు నూతకము వచ్చినతరువాత నితరులచే వండబడినను నాయన్నమును భుజింపదగదు వివాహాదులకంటె నితరమున నూతకమురాకపూర్వము వండబడినయన్నము నితరులువడ్డించినను భుజింపదగదు. దుర్భిక్షము మొదలగు నేయొకానొకకారణముచేగాని ప్రాణసంశయము ప్రాప్తించిన పుడు వేరుగతిలేనిసందర్భమున భార్యా పుత్రాదులకొరకునుమాత్రము భుజించుటకు చాలిన బియ్యము మొదలగునవి నూతకవంతునివలననుండిగూడ గ్రహింపవచ్చును అంతకెక్కుడుగా గ్రహింపదగదు యావజ్జీవము నిత్యాన్నదానముజేయుచున్న నియమమూని వానియొక్కతండులాది ద్రవ్యము గత్యంతరమున్నను గ్రహింపదగును పక్వములగు భక్ష్యములగూడ గ్రహింపవచ్చును కాని పక్వాన్నమునుమాత్రమెప్పుడును గ్రహింపదగదు.

—♦ ఆశౌచాపవాదనిర్ణయము. ♦—

శ్లో॥ ఆశౌచంస్యాద్గృహస్థానా మన్యేషాంస్నానమాత్రికం ॥

తా॥ వెనుకజెప్పబడినయాశౌచమంతయు గృహస్థులకుమాత్రమేయగు మిగిలిన యాశ్రమములవారలకు బంధుగులయొక్క జననమునగాని మరణమునగాని స్నానమాత్రమేయగును.

శ్లో॥ పిత్రోరాశౌచమస్త్యేవ తత్సాపిబ్రహ్మచారిణః ॥

తా॥ అయితరయాశ్రములయందుగూడ బ్రహ్మచారికిమాత్రము తలిదండ్రుల యొక్కమరణమునందాశౌచముకలదు , అందును బ్రహ్మచారి తలిదండ్రులస్వయముగనే సంస్కరించినచో మొదటిదినమంతయు నాశౌచము రెండు మొదలగుదినములయందు ప్రేత కర్మనాచరించుసమయమునమాత్రి మాశౌచముకల్గియుండి కర్మాంతమునజేపెడి స్నాన మున శుద్ధికలుగును మరియొకడు సంస్కరించినచో మొదటిదినమునందుకూడ తిలోదకా దులనిచ్చు సమయమునమాత్రిమే యాశౌచమగును.

శ్లో॥ గృహిణామప్యుపకార్యే స్నానంయజ్ఞాదికర్మణి ॥

తా॥ యజ్ఞాదికర్మలు అనగా యజ్ఞము వివాహము ఉపనయము చౌలము మొదలగు స్మార్తకర్మలును పురాణపోక్తములగు మహాదానాదులును ఆగమసిద్ధములగు దేవతాప్రతిష్ఠ మొదలగునవియు నుపకర్మించబడినపిదప జాతాదులు సంభవించినచో గృహస్థులకుగూడ నాశౌచములేదు.

శ్లో॥ ఋత్విగ్దీక్షితయోర్యజ్ఞే కర్తృభోక్త్రోశ్చవైతృకే ।
వివాహేదాతృవరయోః కన్యాయాశ్చనసూతకం ॥

తా॥ యజ్ఞముపకర్మించబడినపిదప ఋత్విక్కులకును దీక్షితునకును ఆశౌచ ములేదు శ్రాద్ధమారంభింపబడినపిదప కర్తకును భోక్తలకును ఆశౌచములేదు వివాహ మారంభింపబడినపిదప కన్యాదాతకును వానిభార్యకును కన్యాదానపర్యంతమును వరున కును కన్యకును శేషహోమాంతము వివాహసమాప్తినొందువరకును ఆశౌచములేదు ఇచటయజ్ఞమునుగ్రహింపుట మహాదానాదులకుగూడ నుపలక్షణము.

శ్లో॥ తథాకర్మవిపాకాదౌ వ్యాధితస్యనసూతకం ।
ఉత్క్రాంత్యాదానేకర్తవ్యే వ్యాధితస్యనసూతకం ॥

తా॥ కర్మవిపాకము మహిషిదానము మొదలగువానియందు వ్యాధిగ్రస్తుడగు వానికి సూతకములేదు ఇచ్ఛామృతినొందబోవువానికి ఉత్క్రాంతిదానముచేయవలసివచ్చిన

పుడుగూడ నూతకములేదు ఇదికాలవిలంబమును సహింపనిపక్షమునని తెలియదగు కాల విలంబమును సహించినచో నాశౌచముకలదు.

శ్లో॥ అసాధారణకృత్యేషు రాజాదేర్నాస్తిసూతకం ॥

తా॥ రాజు మొదలగువారలకు అసాధారణములగు అనగా నితరులచే సాధింప శక్యముకాని ఘనులు తటస్థించినపుడు నూతకములేదు ఇచట "ఆది" శబ్దముచే వైద్యుడు మొదలగువారు గ్రహింపబడుదురు అనగా రాష్ట్రమునకుపద్రవము సంభవించినపుడు దానినివర్తింపజేయుటకు యుద్ధమునుగాని ఆయుద్ధపర్యాణకాలమున జేయదగిన శాన్తి హోమాదులగాని చేయవలసినచ్చినపుడు రాజునకు సూతకములేదు ధాతుపరీక్షాదుల జేయ వలసివచ్చినపుడు మరియొక వైద్యుడులేనిచో వైద్యునకు నూతకములేదు దాసీదాసులు మొదలగువారికిగూడ తాముమాత్రమే చేయకలిగి ఇతరులచే జేయసాధ్యపడని కృత్యము లయందు వేరుగతిలేని సందర్భమునందాశౌచములేదు ఇక ఋషివచనములు వ్రాయబడు చున్నవి.

శ్లో॥ నైష్ఠికానాంవనస్థానాం యతీనాంబ్రహ్మచారిణాం।
నాశౌచంసూతకేప్రోక్తం శావేచాపితథైవచ ॥

తా॥ నైష్ఠికులకును అరణ్యమునందున్నవారలకును యతులకును బ్రహ్మచారుల కును జాతమునందును మృతమునందును ఆశౌచములేదని దేవలుడు చెప్పెను మరియు,

శ్లో॥ నైష్ఠికానాంవనస్థానాం యతీనాంబ్రహ్మచారిణాం।
నాశౌచంకీర్తితంసద్భిః పతితేచతథామృతే।

తా॥ నైష్ఠికులకును వనమందున్నవారలకును యతులకును బ్రహ్మచారులకును ఆశౌచములేదు పాపాత్ముడు మృతినొందినచో గృహస్థులకుగూడ నూతకము లేదని కూర్మపురాణమున జెప్పబడెను నూతకముకలవాని గృహమున వసించియున్నను బ్రహ్మ చారికి నూతకములేదు కాని అందుభోజనాదుల జేయదగదు వారిసంపర్కమును చేయ గూడదు.

శ్లో॥ బ్రహ్మచారీగృహేయేషాం హూయతేచహూతాశనః।
సంపర్కంచనకుర్వంతి నతేషాంసూతకంభవేత్ ॥

తా॥ ఆశౌచవంతుని గృహమునందున్న అగ్నికిని బ్రహ్మచారికిని ఆశౌచవంతు లతోడ సంపర్కలేనిచో నాశౌచములేదు ఆశౌచవంతులగ్నిగృహమున బ్రవేశింపదగదు

ఎచట చాశౌచవంతులుండిరో ఆగృహమున బ్రిహ్మచారి ప్రవేశింపదగదు అగ్నిగృహము నందే యుండవలయు అట్లైనచో దోషములేదు ఆచట బ్రిహ్మచారి భుజింపగూడదు.

శ్లో॥ సూతకేతుయదావిప్రః బ్రిహ్మచారీవిశేషతః।
పిబేత్పానీయమజ్ఞానా త్తమశ్నీయాత్స్పృశేతవా ॥
పానీయపానేవిప్రస్య పంచగవ్యస్యపాశనం।
త్రిరాత్రింభోజనేప్రోక్తం స్పృష్ట్వాస్నానంసమాచరేత్ ॥

తా॥ బ్రాహ్మణుడు అందును బ్రిహ్మచారి సూతకునియింట నుదకమును త్రాగునో లేక అజ్ఞానమువలన భుజించునో లేక వారిని స్పృశించునో వాడు ఉదకమును త్రాగినచో పంచగవ్యపాశనమునుభుజించినచో కృచ్ఛ్రపాదమును స్పృశించినచో స్నానమును చేయవలయు ఈపాపమశ్చిత్తము గృహమునకు ఆశౌచమున్నపక్షమునదేనని తెలియదగు అదిలేనిచో నిదిలేదు ఆగృహాశౌచముండుట లేకుండుటలు గ్రామాశౌచ పరికరణమున పరిపాదింపబడినవి గృహమునకాశౌచమున్నచో నాగృహమున భిక్షాన్నమును భుజించినచో కృచ్ఛ్రపావమునాచరింపదగు సూతకవంతులయన్నమును భుజించినచో నాసూతకవంతులకెన్నిదినములాశౌచమో అన్నిదినములును ఆశౌచమునవలంబింపవలయు ఆయాశౌచాంతమున బ్రిహ్మచారి కృచ్ఛ్రవ్రతమును పునరుపనయనమును చేసికొనవలయును గృహస్థుడును అట్లే ఆశౌచము నవలంబించి పిమ్మట చాంద్రాయణవ్రితము నాచరింపవలయునని పరిసవాశౌచపరికరణమున పరితిపాదింపబడెను.

శ్లో॥ శిల్పినఃకారవోవైద్యాః దాసీదాసాశ్చనాపితాః।
రాజానఃశ్రోత్రియాశ్చైవ సద్యశ్శౌచాఃప్రకీర్తితాః ॥
సవ్రతస్సత్రపూతశ్చ ఆహితాగ్నిశ్చయోద్విజః।
రాజ్ఞశ్చసూతకంనాస్తి యస్యచేచ్ఛతిపార్థివః ॥
ఊద్యతోనిధనేదానే ఆర్తోవిప్రోనియంత్రితః।
తథైవబుషిభిర్దృష్టం యథాకాలేనశుద్ధ్యతి ॥

తా॥ శిల్పులు కారువులు వైద్యులు దాసీదాసులు మంగలులు రాజులు శ్రోత్రియులు చాంద్రాయణాది వ్రితములనుస్థించుచున్నవారు సత్రియాగము జేయుచున్నవారు ఆహితాగ్ని రాజు ఎవనికి సూతకములేకుండునటుల గోరునో వాడును ఆర్తుడును నియంత్రితుడగు బ్రాహ్మణుడును వీరు సద్యశ్శౌచముకలవారు అనగా

శ్లో॥ హిరణ్యరూప్యవస్త్రాణాం కాష్ఠపాషాణచర్మణాం ।
సంస్కర్తాతత్క్రియాభిజ్ఞః శిల్పేత్యుక్తోమనీషిభిః ॥

తా॥ సువర్ణము వెండి వస్త్రము కొయ్య రాయి చర్మము వీనిని పలుతెరగుల రచించెడి నేర్పుకల్గి అట్లురచించెడివాడు శిల్పియనబడును ఇచట వస్త్రములకు చిత్తరువుల లిఖించి సంస్కరించువాడని యర్థము ఉదుకుట మొదలగువానిచే సంస్కరించెడి చాకలి కారువులలో పరిగణింపబడెను ఈచెప్పబడిన లక్షణములుకల శిల్పులను చాకలి మొదలగు కారువులును రాజు ఇతరులచే సాధ్యపడని మంత్రాభిచారము మొదలగు కర్మలయందు ఏపురోహితుడు మొదలగువారికాశౌచము లేకపోవునుగాక అని ఇచ్ఛయించునో ఆపురోహితుడు మొదలగువారికిని రాజునకును సూతకములేదు ఇచ్చట నిధనశబ్దముచే తత్సాధనభూతమైన యుద్ధము లక్షణావృత్తిచే బోధింపబడును కాన యుద్ధమునుగాని దానమునుగాని యుపకర్తించిన రాజు ఆని యర్థము ఆర్తుడనగా వ్యాధితప్తుడు నిమంత్రితుడు అనగా శ్రాద్ధాదులయందు నియోగింపబడినవాడు వీరికి ఇతరులచే సాధ్యపడని కర్మలయందాశౌచములేదు తదితరకర్మలయందాశౌచముకలదు ఇచ్చట నిమంత్రణ శబ్దము నకు పాదప్రక్షాలమైనపిదప ఆసనమునందు గూర్చుండగా జేయబడు నిమంత్రణమని యర్థము రోగపీడితులకు కర్మనిషాకాదులయందు కాలవిలంబమును సహింపనిపక్షమునే యాశౌచములేదు శ్రోత్రియులకు సద్యశ్శౌచమనునది యుగాంతరవిషయము "యథా కాలేనశుధ్యతి" అనగా దశాహాదికాలముచే పట్టుశుద్ధుడగునో అట్లు తక్కాలమునందే శుద్ధుడగునని ఋషులచే తెలియబడెనని యర్థము.

శ్లో॥ శిల్పినశ్చిత్రకారాద్యాః కర్మయత్సాధయన్త్యలం ।
తత్కర్మనాన్యోజానాతి తస్మాచ్ఛుద్ధాస్స్వకర్మణి ॥
సూపకారేణయత్కర్మ కరణీయంప్రదృశ్యతే ।
తదన్యోనైవజానాతి తస్మాత్ శుద్ధస్ససూపకృత్ ॥
చికిత్సకోయత్కురుతే తదన్యేనసశక్యతే ।
తస్మాత్ చ్చికిత్సకఃస్పర్శే శుద్ధోభవతినిత్యశః ॥
దాసీదాసాశ్చయత్కించిత్ కర్మకుర్వన్తిలీలయా ।
తదన్యోనక్షమఃకర్తుం తస్మాత్తేశుచయఃస్మృతాః ॥
రాజాకరోతియత్కర్మ స్వప్నేప్యన్యస్యతత్కథం ।
ఏవంపతిన్నృపశ్శుద్ధః సంస్పర్శేమృతసూతకే ॥

యత్కర్మరాజభృత్యానాం హ స్త్యశ్వాగమనాదికం ।
తన్నాస్తియస్మాదన్నస్య తస్మాత్తేశుచయస్స్మృతాః ॥

తా॥ చిత్రకారుడు మొదలగు శిల్పులును వంటజేసెడివాడును వైద్యుడును దాసీదాసులును వీరు అభ్యాసపాటవమున జేయజాలిన ఆయాపనుల మరియొకరు చేయజాలరు కాన ఆపనులజేయవలసివచ్చినపుడు వారికాశౌచములేదు రాజు చేయుదగిన రాజ్య పరిపాలనాదికమును స్వప్నమునందుకూడ మరియొకడు చేయజాలడు అందువలన జాత మృతాదులు సంభవించినను రాజు శుద్ధుడేయగును రాజు భృత్యులచే జేయబడు ఏనుగులు గుఱ్ఱములు మొదలగువానిని నడపుట మరియొకరు జేయజాలనుకాన వారు శుద్ధులగుదురని ఆదిత్యపురాణమున జెప్పబడెను ప్రయాణసమయమునందగు శాన్తిహోమాదికమున బుత్విగ్వరణము మొదలగువానియందు బ్రాహ్మణులకు రాజును స్పృశించుట ఆవశ్యకము యజమానునకుగూడ సంకల్పాదులయందు శుచిత్వమావశ్యకము మరియు,

శ్లో॥ కారవఃశిల్పినోవైద్యా దాసీదాసాస్తథైవచ ।
రాజానోరాజభృత్యాశ్చ సద్యశ్శౌచాఃప్రకీర్తితాః ॥

తా॥ కారువులు శిల్పులు వైద్యులు దాసీదాసులు రాజులు రాజభృత్యును వీరికి సద్యశ్శౌచమని పరిచేతసుడు పలికె ఈదాసులు మొదలగువారలకు తాము తాముమాత్రమే చేయుగగిన కృత్యములయందుమాత్రమాశౌచములేదు తదితరకర్మయందు కలదు ఆయాశౌచముకూడ స్వామి వర్ణమునకు చెప్పబడిన యాశౌచముతో సమమేయగు ఎట్లన.

శ్లో॥ దాసీదాసశ్చసరోవైవై యస్యవర్ణస్యయోభవేత్ ।
తద్వర్ణస్యభవేచ్ఛౌచం దాస్యమాసంతుసూతకం॥

తా॥ దాసీదాసులకు జ్ఞాతిమరణజనన నిమిత్తకమైన యాశౌచము ప్రాప్తించినపుడు వారేవర్ణమునకు దాస్యమును చేయుచుండిరో వావర్ణమునకు చెప్పబడినన్ని దినము లాశౌచము. దానిపరిసవించినపుడుమాత్రము మాసము సూతకమని అంగిరసుడు పలికెను మరియు,

శ్లో॥ రాజ్ఞాంచసూతకంనాస్తి వ్రతినాంనచసత్రిణాం।
దీక్షితానాంచసర్వేషాం యస్యచేచ్ఛతిపార్థివః ।
తపోదానపరివృత్తేషు నాశౌచంమృతసూతకే ॥

తా॥ రాజులకును వ్రతస్థులకును నిత్యసత్రిముకలవారలకును యజ్ఞాదులయందు దీక్షబూనినవారలకును ఇతరులవలన సాధ్యములుకాని పనులవిషయమున రాజుచే గోర

బడినవారలకును చాన్ద్రాయణాదులయందును మహాదానములయందును ప్రవర్తించియున్న వారలకును జాతమృతములయందాశౌచములేదు అని వృద్ధపరాశరుడుపల్కె మరియు,

శ్లో॥ ఋత్విజాందీక్షితానాంచ యజ్ఞీయంకర్మకుర్వతాం।
సత్రివ్రతిబ్రహ్మచారి దాత్మబ్రహ్మవిదాంతథా॥
దానేవివాహేయజ్ఞేచ సంగ్రామేదేశవిప్లవే।
ఆపద్యపిచకష్టాయాం సద్యశ్శౌచంవిధీయతే॥

తా॥ యజ్ఞసంబంధమగు కర్మను చేయుచున్న ఋత్విక్కులకు మంత్రివరణము మొదలుకొని పర్యవసానము పరిసమాప్తినొందువరకును ఆశౌచములేదు ఇట్లే యజమానునకును పత్నికిని దీక్షాబూనినదిమొదలుకొని అవభృదస్నానమగువరకు నాశౌచములేను మరియు గోష్ఠమున నివసించువ్రతముకలవాడు చాన్ద్రాయణాది వ్రతములనుస్థించుచున్న వాడు బ్రహ్మచారి మహాదానముజేయనుపక్రమించినవాడు బ్రహ్మవేత్త వీరలకును దానము వివాహము యజ్ఞము యుద్ధము దేశోపద్రవము కష్టమైన ఆపదలు తటస్థించినపుడు ఆశౌచములేదని యాజ్ఞవల్క్యుడుచెప్పెను నిర్ణయసింధుపునందు ఋత్విక్కులకు మధుపర్కగ్రహణమైన పిమ్మటనుండి యాశౌచములేదని చెప్పుచు,

శ్లో॥ గృహీతమధుపర్కస్య యజమానాచ్చఋత్విజః।
పశ్చాదాశౌచవతితే సభవేదితినిశ్చయః॥

తా॥ యజమానునివలననుండి మధుపర్కమును గ్రహించిన ఋత్విక్కులకు పిమ్మట ఆశౌచనిమిత్తము కల్గినను ఆశౌచములేదు అను బ్రహ్మపురాణమునందలి వచన ముదహరింపబడెను ఇక యజమానునివిషయమున,

శ్లో॥ తద్వద్గృహీతదీక్షస్య త్రైవిద్యస్యమహామఖే।
స్నానంత్వవభృథేయావత్తావత్తస్యనసూతకం॥

తా॥ గొప్పయజ్ఞమునందు దీక్షబూనియున్న శ్రోత్రియునకు దీక్షాసమయకాలము నందాశౌచనిమిత్తము సంభవించినను అవభృథస్నానమగువరకు నాశౌచములేదు అని బ్రహ్మపురాణమునందు ఆశౌచములేకపోపుటకీఅవభృథస్నానముత్తరావిధిగ జెప్పబడినది నిర్ణయసింధువునందుమాత్రము అవభృథమునకు పూర్వమే కర్మప్రాప్తియని చెప్పబడినది మరియు,

శ్లో॥ నదీక్షిణ్యాఃపరంయజ్ఞే సకృచ్ఛ్రాద్ధితపశ్చరేత్॥

తా॥ దీక్షణీయేష్టియైనపిదప యజ్ఞదీక్షితునకును కృచ్ఛ్రచాంద్రాయణాదులనా చరించుచున్నవానికిని ఆశౌచములేదని ఛందోగపరిశిష్టమున జెప్పఁబడెను ఆట్లైనచో ఋత్విక్కులకుగూడ అవభృథస్నానమగువరకు నాశౌచములేదనినచో వారివిషయమున సంకోచవచనములులేవు. " యజ్ఞియం కర్మకుర్వతాం " అని సాధారణముగా జెప్పఁబడే కాన వారివారిప్రయోగము పరిసమాప్తినొందువరకే వారికాశౌచములేదు. కిందటి యాజ్ఞవల్క్యవచనమునందలి "బ్రహ్మవిత్" అనుపదమునకు సవ్యాసిఅని అర్థము. దేశోపద్రవముకల్గినపుడు దానినుపశమింపజేయు శాన్తికర్మనాచరించుటకును బహుకుటుంబముకలవాడు కష్టమగు ఆపత్తునందు అనగా దుర్భిక్షాదులయందు తలిదండ్రులు మొదలగువాని పోషించుటకుపకరించు ప్రతిగ్రహము జేయవలసివచ్చినపుడును సద్యశ్శౌచమని భావము మరియు,

శ్లో॥ ఆశౌచంకర్మమధ్యేతు శావంసూతకమేవవా ।
ఆపతేద్యదిసర్వేషాం సద్యశ్శౌచంవిధీయతే ॥
మాతాపిత్రోశ్చమరణే పుత్రస్యమరణేతథా ॥

తా॥ కర్మ మధ్యకాలమున జాతాశౌచముకాని మృతాశౌచముకాని ప్రాప్తించినచో నాకర్మయందు దీక్షుబూనినవారలందరకును తత్కాలమునసే శుద్ధికల్గు తలిదండ్రుల మరణమునందును పుత్రునిమరణమునందుగూడ నిట్లైతెలియదగును అనిస్మృత్యన్తర మున జెప్పఁబడెను ఏకపుత్రుడైనచో.

శ్లో॥ దీక్షితోవ్యేకపుత్రశ్చే న్మాతాపిత్రోర్మృతిర్యది ।
సంస్కృత్యశాలామాగత్య యజ్ఞశేషంసమాపయేత్ ॥

తా॥ తలిదండ్రులకు మృతిసంభవించినపుడు తాను యజ్ఞమునందు దీక్షుబూనియున్నను వారికి తానొకడుమాత్రమే పుత్రుడైనచో వారికి దహనసంస్కారముజేసి యజ్ఞశాలకువచ్చి పిమ్మట యజ్ఞశేషమును సమాప్తినొందింపదగునని ఆస్మృత్యన్తరమున జెప్పఁబడెను.

శ్లో॥ జ్యేష్ఠస్యతుక్రతోర్మధ్యే మాతాపిత్రోర్మృతిర్యది ।
దీక్షారూపంనిధాయాత్ర సంస్కార్యాత్పితరౌహిసః ॥

దా॥ జ్యేష్ఠుడు యజ్ఞమునాచరించుచుండ నాయజ్ఞమధ్యకాలమున తలిదండ్రులు మృతినొందినచో వాయజ్ఞశాలయందు దీక్షారూపమునుంచి తలిదండ్రులను సంస్కరింప వలయునని వృద్ధగార్గ్యుడుపలికెను మరియు,

శ్లో॥ దీక్షితోవ్యేకపుత్రశ్చే న్నాతాపిత్రోర్మృతిర్యది।
దీక్షారూపంనిధాయాత్ర సంస్కుర్యాన్నోదకప్లవః॥
సంస్కృత్యశాలామాగత్య యజ్ఞశేషంసమాపయేత్।
పావయేద్దర్భపుంజీలై ర్దీక్షారూపంయథావిధి॥

తా॥ తలిదండ్రులు మృతినొందునపుడు తానుదీక్షితుడైనను వారికి తానొకడే పుత్రుడైనచో యజ్ఞశాలయందు దీక్షారూపమునుంచి తానుపోయి వారికిసంస్కారముచే యవలయుకాని యుదకదానమునుచేయుదగదు ఇట్లు సంస్కరించి మరలయజ్ఞశాలకువచ్చి యజ్ఞశేషమును సమాప్తినొందింపదగును దీక్షారూపమును దర్భలచే శుద్ధిజేయవలయునని కాణ్డిల్యుడుచెప్పెను ఇచట నిట్లుతెలియుదగు జ్యేష్ఠుడు దీక్షితుడైనచో దీక్షారూపమును శాలయందుంచి దహనమాత్రిముజేసి తిరిగిశాలకువచ్చి యజ్ఞశేషమును సమాప్తినొందింప దగు కనిష్ఠుడుదహనవ్యతిక్తమగు కర్మనంతను జేయదగును దశాహమధ్యమున యజ్ఞ ముసమాప్తమైనచో నవభృథస్నానువరకారంబించి అదిమొదలుకొని జ్యేష్ఠుడే దశాహ కృత్యమును ఏకోద్దిష్టమును చేయవలయు పిమ్మట యజ్ఞముసు సమాప్తినొందించి పోడ శము మొదలగునవి యొనర్పదగును కనిష్ఠుడు దీక్షితుడైనచో స్నానమాత్రిముజేసి శాల యండే యుండవలయు జ్యేష్ఠుడు దేశాన్తరమునన్నచో కనిష్ఠునకే జ్యేష్ఠన్యాయము వర్తించు ఏకపుత్రుడైనచో దహనముమాత్రిమపుడొనర్చి అవభృథస్నానాన్తమున దశా హకృత్యమును తానేనిర్వర్తింపదగు ఏకోద్దిష్టాన్తమున యజ్ఞశేషమును పూరింపదగు పాం డరీకాది మహాయజ్ఞములయందు దశాహమధ్యకాలమున యజ్ఞముసమాప్తినొందనచో ఏక పుత్రుడు దహనవ్యతిక్తమగు దశాహకృత్యమును ఇతరునిచే జేయింపవలయు.

శ్లో॥ రాజ్యనాశస్తుయేనస్యా ద్వినారాజ్ఞస్స్వమండలే।
ప్రయాస్యతశ్చసంగ్రామే హోమేప్రాస్థానికేసతి॥
మన్త్రిదితర్పణేవాపి ప్రజానాంశాంతికర్మణి।
గోమంగళాదావైశ్యానాం కృషికాలాత్యయేసతి॥
ఆశౌచంనభవేల్లోకే సర్వత్రాస్యత్రవిద్యతే॥

తా॥ రాజు ఏకర్మనుచేయనిచో తనమండలమున రాజ్యనాశనముకల్గునో ఆకర్మ యందును దండయాత్రి వెడలునపుడు ప్రయాణారంభమున జేయదగిన హోమమునందును ప్రజలక్షేమమునిమిత్తము చేయదగిన మంత్రితర్పణము మొదలగు శాన్తికర్మలయందును కృషినారంభించుసమయమున దున్నుటవలన గోవులకు పీడకలుగకుండుటకును గోవుల

యొక్క దేవతార్చ్యముకొరకును గోష్ఠదేవతనుద్దేశించి వైశ్యులచేజేయబడు పూజ బలి కర్మమొదలగువానియందును ఇంకను అనన్యగతికములగు అత్యావశ్యకములగు కర్మల యందు ఆశౌచములేదు గత్యన్తరమున్నను ఆవశ్యకముకాకపోయినను ఆశౌచముకలదని భావము ఇట్లుబ్రహ్మపురాణమున జెప్పఁబడెను మరియు బ్రహ్మపురాణమునండే ఈక్రింది విధమున జెప్పఁబడెను.

శ్లో॥ ఇష్టదేవపరిష్టాయాం గణయాగాదికర్మణి ।
శ్రాద్ధాదాపిత్రయజ్ఞేచ కన్యాదానేచనోభవేత్ ॥

తా॥ ఇష్టదేవతయొక్క పరిష్ట మొదలగువానియందును గ్రామదేవతల యొక్క కొలుపులు మొదలగువానియందును శ్రాద్ధాదులయందును పితృయజ్ఞమునందును కన్యాదానమునందును ఈయాశౌచములేదు ఈరాజు మొదలగువారి కాశౌచములేకపోవుట అనన్యగతికములగు కర్మలయందుమాత్ర ముపకల్పింపబడకపోయినను వర్తించును. యజ్ఞాదులయం దుపకల్పింపబడినపిమ్మట నేయాశౌచములేదు ఒకప్పుడాయజ్ఞాదులుకూడ నుపకల్పింపబడకబోయినను ఆశౌచములేదు అదియెట్లన.

శ్లో॥ యజ్ఞేసంభృతసంభారే వివాహేశ్రాద్ధకర్మణి॥

తా॥ సంపాదింపబడిన అన్నిసంభారములుసుకల వివాహమునందును యజ్ఞము నందును శ్రాద్ధకర్మమునందును ఆశౌచములేదని స్మృత్యన్తరమున జెప్పఁబడెను. ఇచట సంపాదింపబడిన సంభారములనగా శ్రాద్ధమునందు పక్వాన్నమనియు యజ్ఞవివాహాముల యందు బియ్యము మొదలగు వస్తువులనియు భావమని చంద్రికయందు వ్రాయబడెను అది యును ఆవశ్యకములైనయజ్ఞాదులవిషయము అదియెట్లన వసంతకాలమతిక్రమించినచో నా సంవత్సరమున మరికాలములేకపోవుటవలన ప్రతిసంవత్సరము చేయదగినజ్యోతిష్టోమముసకు లోపముకలిగినచో గొప్పప్రత్యవాయముకలుగు స్నాతకునకప్పుడు వివాహాకానిచో పిమ్మట వివాహమునకు బహువిఘ్నములు తటస్థించినచో పతితత్వమునాపాదించు అనాశ్రమిత్వము కలుగును.

శ్లో॥ అనాశ్రమీనతిష్ఠేత దినమేకమపిద్విజ॥

తా॥ బ్రాహ్మణుఁడొకదినమైనను ఏయాశ్రమునులేకనుండదగదని నిషేధింప బడెను శ్రాద్ధమునందు పక్వాన్నములన్నియు సిద్ధమైనపిదప ఆశౌచములేదనుట ఆపద్వి షయము అనాపద్విషయమునందు తృతీయావరణము మొదలుకొనిమాత్రమే యాశౌచము

లేదు ఆతృతీయవరణమగులోగా ఆశౌచముప్రాప్తించినచో సూతకముగడచినపెంటనే చేయదగును.

శ్లో॥ శ్రాద్ధవిఘ్నేసముత్పన్నే అంతరామృతసూతకే।
అమాయాన్తుప్రకుర్వీత శుద్ధావేకేమనీషిణాం॥

తా॥ దైవమానుషమూలకమగు శ్రాద్ధవిఘ్నము లటుప్రారంభించినచో వాశ్రాద్ధము నవమపనాడాచరింపదగు మృతాశౌచమువలనగాని జాతాశౌచమువలనగాని విఘ్నముక లిగినచో నాయాశౌచ శుద్ధిదినమునాచరింపవలయునని స్మృత్యన్తరముచే జెప్పబడె దిట్లే శిష్టాచారముకలదు.

శ్లో॥ పూర్వంపరివృత్తేసీమంత చౌలోపనయనాదిషు।
వివాహేషుప్రతిష్ఠాసు వృషోత్సర్గాదికేషుచ॥
పూర్వప్రవృత్తయజ్ఞేషు పాకయజ్ఞేషునస్తసు।
శాన్తిహోమేషునర్వేషు యుద్ధార్థవిహితేషుచ॥
వ్యాధ్యాదిశమనాయాథ శాన్తికేదానకర్మణి॥

తా॥ ఉపక్రమింపబడిన సీమంతము చౌలము ఉపనయనము మొదలగువాని యందును వివాహము దేవతాప్రతిష్ఠ వృషోత్సర్గము యజ్ఞములు సప్తపాకయజ్ఞములు వ్యాధి మొదలగునవి శమించుటకొరకాచరింపబడు శాన్తికర్మలు దానములు మొదలగు వానియందును యుద్ధమునకుబయలువెడలెడిసమయమున జేయబడు హోమాదులయందును ఆశౌచములేదని బృహస్పతిపలికెను "ఉపక్రమము" అనుశబ్దమునకు వృద్ధశాతాతపుడిట్లు ర్థమును వర్ణించె.

శ్లో॥ ప్రారంభోవరణంయజ్ఞే సంకల్పోవ్రతసత్రయో।
నాందీముఖంవివాహేచ శ్రాద్ధేపాకపరిక్రియా॥
నిమంత్రణంవాశాన్తేషు ప్రారంభస్సాన్వయేతిస్మృతిః॥

తా॥ యజ్ఞమునందు బ్రుత్విగ్వరణమున్నూ వ్రతమునందును సత్రము అనగా గోష్ఠావాసదీక్షయందును సంకల్పమున్నూ వివాహాదులయందు నాందీముఖమున్నూ శ్రాద్ధ మునందు పాకక్రియయు ప్రారంభమనబడు లేకశాన్తియందు బ్రాహ్మణులని మంత్రిం చుట ప్రారంభమనబడు ఈ శ్లోకమునందలి పాకపరిక్రియ అనుశబ్దమునకు పాద ప్రక్షాళ నమైనపిదప బ్రాహ్మణులు కూర్చుండియుండగా అన్నాదులప్రోక్షించుట అని నిర్ణయ సింధువు శుద్ధిప్రదీపిక మొదలగు గ్రంథములయందు వ్యాఖ్యానముచేయబడె అనుటిము

నందు పొర్వేద్యుణ్యు ఆపద్విషయమున పొరంభమగు అనాపద్విషయమునందు అటుపి మ్మటనగు పృతీయావరణము ఆరంభమునబడునని వ్యవస్థ మరికొందరు పొకపరికిర్యయు వఁగా పొకపరిసమాప్తియనియి తాత్పర్యము పొకోపకల్పనాదూర్ధ్వం అనువచనమునకను కూలముగసున్నదిదాన యుక్తమనవగుకావ ఆపద్విషయమున పొకపరిసమాప్తియు అనా పద్విషయమున పృతీయావరణమును ఉపక్రిమ మనఁదగు లేక పొకపరిసమాప్తియుజమానుని విషయము నిమంత్రణము భోక్తృవిషయము అనిష్యగ్ధ చేయదగును కర్తవిషయమున సం కల్పమాత్రమే ఆరంభమని కొన్నివచనములుకలవు అవి అనాపద్విషయములని తెలియఁదగు యజ్ఞమునందు వరణమువఁగా మధుపర్కాప్తియని నిర్ణయసింధువున జెప్పఁబడెను ఈవిషయ మున యిముడు మరియొకవిశేషమును చెప్పెదం.

శ్లో॥ పొకోపకల్పనామాహ్నికా సూత కేమృత కేపినా॥
కారయేచ్ఛ్రాద్ధమన్యేన పక్వాన్నంపరివేషయేత్ ॥

తా॥ పొకముసిద్ధమైనపిదపగాని పృతీయావరణమైనపిదపగాని ఆశౌచముప్రాప్తిం చినచో స్వయముగనే శ్రాద్ధముచేయువలయు కాని పక్వముగు అన్నమునుమాత్రమాశౌచ ముపోని మరియొకరిచే వడ్డింపజేయఁదగు మరియు,

శ్లో॥ యజ్ఞకాలేవివాహేచ దేవయాగేచనిష్కృతౌ ।
హవ్యాయసూతేత్వధ్వాగ్నౌ నాశౌచంనచసూతకం ॥

తా॥ యజ్ఞకాలమునందును వివాహమునందు శేషహోమాస్తముకల కర్మకలాప మునందును దేవయాగమునందును పాయశ్చిత్తమునందును అగ్నిహోమమునందును ఆశౌ చములేదని దత్తుపలిక వివాహేచ అనుబహువచనము శేషహోమాస్తముకల కర్మక లాపమును అధిపాయముకలదని స్మృతిముక్తాఫలమునందు వ్యాఖ్యానముచేయబడెను వాస్తవముగావైనచో కంకణమోచనమువరకును ఆశౌచములేదు నాకబలి మొదలగు కర్మలు కూడ "ఆవర్షశతాచ్ఛ్రీభ్యః పృతీయేర్ఘ" అనునూత్రమునందు చెప్పబడినటుల తాత్ప ర్యదర్శనము మొదలగు గృహ్యవ్యాఖ్యానములయందు చెప్పబడెను దత్తుని వచనమునందలి దేవయాగము లౌకికమనియు అగ్నౌహూయమానః అనుటచే ఔపాసనహోమకాలము వివక్షితమనియు తెలియదగు భిదియుపలక్షణము కాన జపాదికర్మమధ్యమున జననమరణ ములు వినబడినను అవిసమాప్తినొందువరకు ఆశౌచములేదు.

శ్లో॥ వివాహకాలేకన్యాయా లాజహోమాదికర్మణి ।
పాయశ్చిత్తపరస్యాపి స్వాధ్యాయనిరతస్యచ ॥

తా॥ కన్యయొక్క వివాహకాలమునందు లాజహోమము మొదలగు శేషహోమాన్తముకల కర్మలయందును ప్రాయశ్చిత్తకర్మలయందును స్వాధ్యాయమునందు నిష్ఠకలవానికిని అశౌచములేదని బ్రహ్మపురాణమున జెప్పబడె ఏకాదశి మొదలగు వ్రతములవిషయమున విష్ణురహస్యమునందు ఈవిధమున జెప్పఁబడె.

శ్లో॥ సూతకేమృతకేచైవ నత్యాజ్యంద్వాదశీవ్రతం।
ఏకాదశీవ్రతంనిత్యం కుర్యాత్కామ్యంతువర్జయేత్ ॥

తా॥ ఏకాదశీవ్రతము నిత్యము కామ్యము అని రెండువిధములు అందునిత్యైకాదశీవ్రతము ద్వాదశీవ్రతము జాతాశౌచ మృతాశౌచములయందుగూడ విడువదగదు సూతకమునందు కామ్యైకాదశీవ్రతమునుసూత్రము వర్జింపదగు పూర్వముపక్రమింపబడియున్నచో కామ్యమునుకూడ జేయుదగునని కూర్మపురాణమున జెప్పఁబడె అదియెట్లన.

శ్లో॥ కామ్యోపవాసేపక్రాన్తే అంతరామృతసూతకే।
తత్రకామ్యవ్రతంకుర్యా ద్దానాధ్యయనవర్జితం ॥

తా॥ కామ్యోపవాసమునుపక్రమించిన పిదప జాతాశౌచముకాని మృతాశౌచముకాని సంభవించినచో నపుడు దానాధ్యయనములదక్క మిగిలిన వ్రతకలాపమునంతయు వ్రతదినముననే ఆచరించి శుద్ధిదినమున దానాధ్యయనములజేయదగును ఇతరవ్రతములయందుగూడ నీన్యాయమేనని తెలియదగును వరాహపురాణమునందితి కర్తవ్యకిరుగూడ అనగా వ్రతకలాపమునకుగూడ సంకోచము చెప్పఁబడినది.

శ్లో॥ సూతకేతునరఃస్నాత్వా ప్రణమ్యశిరసాహరిం।
ఏకాదశ్యాంనభుంజీత వ్రతమేతన్నలుప్యతే ॥
మృతకేపినభుంజీత ఏకాదశ్యాంసదానరః ॥

తా॥ జాతాశౌచదినములయందుగాని మృతాశౌచదినములయందుగాని ఏకాదశి సంభవించినచో నిత్యైకాదశీవ్రతముకలమనుజుడు స్నానముజేసి విష్ణువునకు శిరమువంచి నమస్కరించి యాదినముపవశింపదగు ఇట్లైనజో వ్రతమునకులోపముకలుగదు ఇఁక నుపరాగ (గ్రహణ) విషయమునందు.

శ్లో॥ స్నాత్తకర్మపరిత్యాగో రాహోరన్యత్రసూతకే ॥

తా॥ రాహుదర్శనమున గలిగెడి సూతకమునదక్క మరియొకనిమిత్తమున గలిగినసూతకమునందు స్నాతకర్మనువర్జింపదగునని వ్యాఘ్రుడుపలికెను అనఁగా రాహుదర్శనమునగలుగు సూతకమున దానశ్రాద్ధాదులును స్నాతకర్మజేయదగునని భావము మరియు,

శ్లో॥ మృతకేసూతకేచైవ నదోషోరాహుదర్శనే ।
స్నాత్వాశ్రాద్ధంప్రకుర్వీత దానంశౌర్యవివర్జితం ॥

తా॥ మృతాశౌచమునందుగాని జాతాశౌచమునందుగాని గ్రహణముసంభవించినచో రాహుదర్శనమైనపిదప స్నానముజేసి శ్రాద్ధమును శక్తినుసరించి దానమును చేయదగునని వృద్ధవసిష్ఠుడుపలికె శుద్ధమోక్షమైనపిదప తిరిగి యాశౌచముకలుగు ఇచట నిట్లు తెలియదగును యజ్ఞము మహాదానము కృచ్ఛ్రము చాంద్రాయణము బ్రహ్మచర్యము మొదలగు కర్మల నుపక్రమించినపిదప నాకర్మమధ్య మూతకముగాని మృతముగాని సంభవించినచో జ్ఞాతులకు తిలోదకమునుగూడ జేయజనదు ఇక నేమన ఆయుపక్రమింపబడినకర్మ సమాప్తినొందినచో జేయదగు మరియు దశాహమధ్యమున నీయుపక్రమింపబడిన కర్మ సమాప్తమగుచో నాదశాహశేషమునశుద్ధియగు ఆదశాహమతిక్రమించినపిదపమూడు మాసములకులోగానైనచో త్రిరాత్రాశౌచము ఆరుమాసములలోగానైనచో పక్షిణ్యాశౌచమగును సంవత్సరములోగానైనచో నేకరాత్రము సంవత్సరమునకు పిమ్మటయైనచో స్నానమాత్రమున శుద్ధుడగు యీయాశౌచాన్తమున త్రిలోదకమునుగూడజేసి శుద్ధుడగుం.

శ్లో॥ ఆదిష్టినోదకందద్యా దావ్రతస్యసమాపనాత్ ।
సమాప్తేతూదకంకృత్వా త్రిరాత్రమశుచిర్భవేత్ ॥

తా॥ కృచ్ఛ్రము బ్రహ్మచర్యము మొదలగు వ్రతములనవలంబించినవాడు ఆవ్రతమధ్యకాలమున జ్ఞాతిమృతినొందినచో త్రిలోదకమును ఈయజనదు వ్రతమునసమాప్తమైనపిదప త్రిలోదకమునిచ్చి వెనుక జెప్పఁబడినరీతిని త్రిరాత్రాద్యాశౌచమునవలంబింపదగునని మనువు పలికె.

—♦ ఇక నాశౌచాపవాదసంగ్రహము. ♦—

బ్రహ్మచారులకును యతులకును జ్ఞాతిమరణమున నాశౌచములేదు స్నానముమాత్రముచేయదగు పతితుడు మృతినొందినచో జ్ఞాతులగు గృహస్థులకుగూడ స్నానమాత్రమేయగును యజ్ఞములయందు దీక్షితులకును పత్నులకును దీక్షణీయ మొదలుకొని అవభృ

ధము సమాప్తినొందువరకాశౌచములేదు. ఋత్విక్కులకు మంత్రివరణమైనదిమొదలు
కొని ప్రయోగము పరిసమాప్తినొందువరకు నాశౌచములేదు వివాహమునందు కన్యకును
వరునకును నాందీముఖమైనదిమొదలు శేషహోమాస్తముకల వివాహము సమాప్తినొందు
వరకు నాశౌచములేదు వాస్తవముగానైనవో కంకణమోచనమువరకాశౌచములేదు.
కన్యయొక్క తలిదండ్రులకు కన్యాదానపర్యంతమే యాశౌచములేదు శ్రాద్ధమునందు
కర్తకును భోక్తలకును పాదప్రక్షాలనానంతరమగు తృతీయనిమంత్రణమైనదిమొదలు
కొని ఆశ్రాద్ధముసమాప్తినొందువరకాశౌచములేదు. ఆపత్పక్షమున పాకమువూర్తియై
నదిమొదలుకొని యాశౌచములేదు లేక ఆపత్పక్షమున కర్తకుపాకమువూర్తియైనదిమొ
దలును అనాపత్పక్షమునే సంకల్పముమొదలుకొనిన్నీ ఆశౌచములేదు భోక్తకు తృతీయ
నిమంత్రణమైనదిమొదలుకొనియాశౌచములేదు కృచ్ఛ్రాదివ్రతములయందును ప్రాయశ్చిత్త
ములయందును శాన్తిహోమములయందును దేవతాప్రతిష్ఠాదులయందును మంత్రిపట్టాభి
షేకాదులయందును సంకల్పమైనదిమొదలు కర్మసమాప్తినొందువరకాశౌచములేదు సీమంతము
నందును పుంసవనమునందును నాందీముఖమైనదిమొదలుకొని కర్మసమాప్తినొందువరకు
వధూవరులకాశౌచములేదు జాతకర్మము నామకరణము మొదలుకొని స్నానాన్తములగు
సంస్కారకర్మలయందు కుమారునకును ఆచార్యునకును నాందీముఖమైనదిమొదలుకొని
కర్మసమాప్తివరకాశౌచములేదు. ఇట్లే యెచ్చటెచ్చట నాందీముఖము విధింపబడినదో
అచ్చటచ్చట ఆనాందీముఖమైనదిమొదలుకొని పరిధానకర్మసమాప్తినొందువరకు నాశౌ
చములేదు. సప్తపాకయజ్ఞములయందు సంకల్పముమొదలుకొని కర్మసమాప్తివరకాశౌచము
లేదు. ఊయన్నికర్మలయందును ఆశౌచమును వినినవెంటనే స్నానముజేయవలయు
పిమ్మట కర్మసమాప్తినొందింపవలయు నాయాశౌచమును గర్భిణీంపవలయు ఆశౌచమధ్యకా
లమునఁనాయుపక్రమింపబడిన కర్మసమాప్తమైనచో నాశౌచశేషమునఁశుద్ధియగు ఆశౌచ
మతిక్రమించినచో జ్ఞాతివిషయమున మూఁడుమాసములలోగానైనచో త్రిరాత్రము ఆరు
మాసములలోగానైనచో పక్షిణి. సంవత్సరములలోగానైనచో నేకరాత్రము అటుపిమ్మ
టయగుచో స్నానముజేసి తిలోదకమునొసర్చి శుద్ధుడగు మేనమామమొదలగువారివిష
యమున త్రిరాత్రము మొదలగు ఆశౌచముయొక్క మధ్యకాలమునఁదు కర్మసమాప్తినొం
దినచో నాత్రిరాత్రాదిశేషమున శుద్ధియగు త్రిరాత్రాదులతిక్రమించినచో స్నానమా
త్రమగు సంధ్య జపము వైశ్వదేవము మొదలగు కర్మలజేయుచు మధ్యకాలమున జనన
మరణములవినినచో స్నానముజేసి కర్మసమాప్తినొందించి పిమ్మట నాశౌచమునుగర్భీంప
వలయు జపమధ్యమునఁదు మంత్రిన్యాసముజేసికొనినవాడు లేచుటకు వీలులేదుకాన

స్నానము లేవని తెలియుదగును యజ్ఞమునందును వివాహాదులయందును తలిదండ్రుల మర
ణము సంభవించినచో కనిష్ఠునకు స్నానమాత్రము జ్యేష్ఠుడుమాత్రము దీక్షారూపమును
శాలయందుంచి శ్మశానమునకుపోయి దహనముజేసి స్నానముజేసి తిరిగిశాలకువచ్చి వెను
కటివలె దీక్షారూపమునుధరించి దర్భపుంజీలములచే తిరిగి తననుపవిత్రినిజేసుకొని యజ్ఞశే
షమును అవభృథములోగడవరకు నిర్వర్తించి సంచయనము మొదలుకొని దహనాకృత్య
మును ఏకోద్దిష్టమునుచేసి పిమ్మట జేయదగిన అవభృథాది యజ్ఞశేషమునుపూరించి పోడ
శాది శ్రాద్ధములజేయవచ్చునని కొందరనిరి మరికొందరు అవభృథస్నానముజేసినపిదప
దహనాకృత్యముజేయవలయునని అందు రెండవపక్షమే సమంజసమని తోచుచున్నది.
కనిష్ఠుడు సమీపమందున్నచో సంచయనాదులు వానిచేజేయింపవలయు జ్యేష్ఠుడు దేశా
ంతరమందున్నచో కనిష్ఠునకే జ్యేష్ఠన్యాయమువర్తించు వివాహమునందుగూడ నిట్లే
యగుగాని శేషహోమాంతముల కర్మకలాపమునంతను వెరవేర్చి పిదప తలిదండ్రులకుత్త
రక్రియలజేయదగునని విశేషము పరిధానహోమము మొదలుకొని శేషహోమమగులోగా
దంపతులలోనే యొకరు మృతినొందినను అపుడే శేషహోమాంతముగల కర్మకలాము
నంతను నిర్వర్తించి సంస్కారమునుచేయదగు పౌండరీకాది మహాయజ్ఞములయందు దహ
నామధ్యకాలమునందు యజ్ఞముసమాప్తినొందనిచో సంచయనాది దహనాకృత్యమును
ఏకోద్దిష్టమును కనిష్ఠునిచేజేయించి జ్యేష్ఠుడు షోడశాదిశ్రాద్ధములజేయవలయును ఏకపు
రుషాగ్నిచో నేకోద్దిష్టమువరకు మరియొకనిచే జేయింపవలయును ఉపనయనమున నాంది
ముఖమైనపిమ్మటను గాయత్ర్యుపదేశమగుటకు లోగడను తలిదండ్రులమరణము సంభవిం
చినచో తత్కాలము స్నానముజేసి శిష్యునిగ గాయత్ర్యుపదేశముజేయించి శ్మశానము
నకుబోయి దహనముజేసి తిరిగి గృహమునకువచ్చి కర్మసమాప్త్యనంతరమున సంచయనా
దులజేయదగు వటువు కనిష్ఠుడైనచో స్నానమాత్రముజేయదగు శ్మశానమునకు పోగూ
డదు జ్యేష్ఠుడు దేశాంతరమందున్నచో కనిష్ఠుడే వెనుకజెప్పబడినరీతిని జ్యేష్ఠునివలెజేయు
దగు రాజులకు యుద్ధముమొదలగువవి సంభవించినపుడు పర్యాణారంభమున జేయుద
గిన హోమాదులయందాశౌచములేదు పురోహితుడు మొదలగువారికిగూడ మరియొకరిచే
జేయుశక్యముగాని మంత్రాభిచారము మొదలగువానియందాశౌచములేదు మరియొకవై
ద్యుడు సమీపమునలేనిచో వైద్యునకు ధాతుపరీక్ష మొదలగువానియం దాశౌచములేదు
దాసీ దాసులకు మరియొకదాసిగాని దాసుడుగాని సమీపమునలేని సమయమున భార్యా
పుత్రాదులచే జేయుసాధ్యముకాని కార్యము సంభవించినపుడాశౌచములేదు ఇట్లే రాజ

భృత్యులకుగూడ మరియొకరు సాధింపలేని కార్యము సంభవించినపుడాశౌచములేదు. వ్యాధికలవాడు కర్మవిపాకము మొదలగువాని నాచరింపవలసివచ్చినపుడు కాలవిలంబమును సహింపనిపక్షమునందు మాత్రమాశౌచములేదు. మరణమునొందబోవువాడు ఊర్ధ్వాస్థి దానముజేయవలసినపుడాశౌచములేదు. దుర్భిక్షాదులయందు ప్రాణసంశయముకలిగినపుడు ప్రతిగ్రహాదులయందాశౌచములేదు. వైశ్యులకు కృషికాలమతిక్రమించుచుండగా గోమంగళాదులయందాశౌచములేదు రాజపురోహితులు వైద్యులు మొదలగువారికనన్యసాధ్యములగు అనగా నితరులెవరును జేయలేని పనులయందుమాత్రమాశౌచములేదు ఇతరులచే సాధింపదగినపనియందును నిత్యనైమిత్తిక కర్మలయందును ఆశౌచముకలదు శ్రాద్ధమునందు తృతీయనిమంత్రణమైన పిదపగాని లేక పాకముసిద్ధమైనపిదపగాని సంకల్పమైనపిదపగాని ఆశౌచము ప్రాప్తించినచో వెంటనేస్నానముజేసి స్వయముగనే శ్రాద్ధముజేయవలయు పక్వమయినయన్నమును ఆశౌచములేని మరియొకనిచే వడ్డింపజేయవలయును పాత్రియందున్నయన్నమును భోక్తయేయుదకమున బ్రోక్షింపవలయు అన్నత్యాగమును కర్తయే స్పృశింపకజేయుదగు భోక్తకు తృతీయనిమంత్రణము మొదలుకొనియే యాశౌచములేదు.

ఆశౌచమధ్యకాలమునందేకాదశి సంభవమగుచో స్నానముజేసి హరినిగాని హరునిగాని మనసుచే ధ్యానించి నమస్కరించి యుపవాసమునుజేసి ద్వాదశీదినమునందు ప్రాతఃకాలమున స్నానముజేసి హరినిగాని హరునిగాని మనసుచేధ్యానించి నమస్కరించి పారణము జేయవలయు ఆవ్రతమే కామ్యమయినచో జేయదగదు కామ్యమయినను ఆశౌచమురాక పూర్వముపక్రమింపబడియున్నచో నవశ్యముగజేయదగును నిత్యములు కామ్యములునగు ఇతరవ్రతములయందుగూడ నిదియేన్యాయము ఆశౌచమధ్యకాలమున చంద్రగ్రహణముకాని సూర్యగ్రహణముగాని సంభవించినచో స్నానముజేసి శుద్ధిమోక్షమగువరకు దానము శ్రాద్ధము జపము హోమము మొదలగునవియన్నియు జేయవగును శుద్ధిమోక్షమయినపిదప మరల యాశౌచముకలుగును ఇది యాశౌచాపవాదనిర్ణయము.

——♦ ఇక ఆశౌచనియమనిర్ణయము. ♦——

శ్లో॥ ప్రేతకార్యంచసంధ్యాంచ వినావైతానకర్మచ।
అన్యకర్మసువిప్రస్య నాధికారోస్తిసూతకే॥

తా॥ ప్రేతకార్యము సంధ్యావందనము అగ్నిహోత్రముపక్క మిగిలిన కర్మలయందాశౌచవంతునకధికారములేదు.

శ్లో॥ వైతానంప్రేతకార్యంచ మంత్రోచ్చారణపూర్వకం।
స్నానంకృత్వాద్రవస్త్రస్సన్ కుర్యాదితివినిశ్చయః॥

తా॥ అగ్నిహోత్రిమును ప్రేతకార్యమును స్నానముజేసి తడివస్త్రములుకల వాడై మంత్రోచ్చారణపూర్వముగనే చేయవలయు ఇచట ప్రేతకర్మమున మంత్రోచ్చారణము దహనసంచయనాదివిషయము నవశ్రాద్ధాదులయందు వేదమంత్రములేదు.

శ్లో॥ సంధ్యామానసమంత్రాస్యా త్ప్రాణాయామస్త్వమంత్రికః।
అర్ఘ్యంవాచికమంత్రంస్యా దితిసంధ్యావిధిర్భవేత్ ॥

తా॥ మార్జనాదికమునందు మంత్రముల మనసుచే స్మరింపవలయు అర్ఘ్యమంత్రమును వాక్కుచే బాగుగ నుచ్చరింపదగు ప్రాణాయామమంత్రముల మనసుచేకూడ స్మరింపదగదు.

శ్లో॥ అగ్నావౌపాసనేహోమ మన్యగోత్రేణకారయేత్ ॥

తా॥ ఔపాసనాగ్నియందితరగోత్రికునిచే హోమముజేయింపవలయు అనగా నాశౌచములేని మరియొకనిచేనని భావము.

శ్లో॥ దేవతాస్తరనామాని సూతకేనైవకీర్తయేత్।
పరమేశ్వరనామాని సమ్యగేవతుకీర్తయేత్ ॥

తా॥ అగ్నిమొదలగు దేవతాస్తములయొక్క నామములను సూతకమునందు చ్చరింపజనదు పరమేశ్వరుని నామములనే బాగుగ కీర్తింపవలయును.

శ్లో॥ అథశ్మాయీబ్రహ్మచారీ పరిగ్రహవివర్జితః।
దేవాలయపరివేశంచ తాంబూలంచవివర్జయేత్ ॥
అన్యోన్యంనస్పృశేరంశ్చ సూతకస్యాసమాపనాత్ ।
సపిండావాసపిండావే త్యేవంశాస్త్రవినిర్ణయః ॥
సపిండానాంతుసంస్పర్శే సచేలస్నానమాత్రకం।
అసపిండస్పర్శనేతు ప్రాయశ్చిత్తముదీరితం॥

తా॥ సూతకవంతుండు అథశ్మయనము బ్రహ్మచర్యము జేయదగు పరిగ్రహమును దేవాలయపరివేశమును తాంబూలమును అన్యోన్యస్పర్శనమును సూతకదినములుగడచువరకును వర్జింపదగును సూతకమునందు సపిండులుగాని ఆశౌచవంతులైన యసపిండులుగాని స్పృశింపజనదు అందు సపిండులు స్పృశించినచో సచేలస్నానముచేయవలయును

అసపిండుడైన యాశౌచవంతుని స్పృశించినచో స్నానపనము మొదలగు ప్రాయశ్చిత్తము ప్రసవాశౌచపరికరమున మాచే బ్రతిపాదింపబడినది.

శ్లో॥ ఆశౌచాంతేతుసంప్రాప్తే గోమయాదివిలేపనైః।
గృహశుద్ధిర్విధాతవ్యా పుణ్యాహంచైవవాచయేత్ ॥

తా॥ ఆశౌచమతిక్రమింపగనే గోమయాదులయొక్క పూతలచే గృహమును శుద్ధిజేసి పుణ్యాహముజేయింపవలయును ఇక స్మృతివచనములు.

శ్లో॥ దానంప్రతిగ్రహోహోమఃస్వాధ్యాయఃపితృకర్మచ।
ప్రేతపిండక్రియావర్జ మాశౌచేవినివర్తతే ॥

తా॥ ప్రేతనుద్దేశించి చేయదగు పిండదానము మొదలగు క్రియలుతక్క మిగిలినదానము ప్రతిగ్రహము హోమము స్వాధ్యాయము పిత్ర్యకర్మము మొదలగుకర్మల న్నియు నాశౌచమున నివర్తించునని శంఖునిచే జెప్పబడెను మరియు.

శ్లో॥ సన్ధ్యాంపంచమహాయజ్ఞాన్నైత్యకంస్మార్తికర్మచ।
తన్నధ్యాపయేదేవ మాశౌచాన్తేపునఃక్రియా ॥

తా॥ ఆశౌచము మధ్యకాలమునందు సంధ్యావన్దనము పంచమహాయజ్ఞములు నిత్యనువాచరింపదగిన స్మార్తకర్మలు వీనినివదలివేయదగు ఆశౌచాన్తమున తిరిగియను ష్ఠింపదగునని జాచాలిపలికెను ఇచట సంధ్యను నిషేధించుట వాచికసంధ్యావిషయము. అంతియకాని అన్నివిధములచేతను సంధ్యనువర్జింపదగుననుటకాదు అదియెట్లన.

శ్లో॥ సంధ్యామిష్టించరుంహోమం యావజ్జీవంసమాచరేత్।
నత్యజేత్తూన్నతకేవాపి త్యజన్పచ్ఛేదధోద్విజః ॥
సూతకేమృతకేవాపి సంధ్యాకర్మనసంత్యజేత్ ।
మనసోచ్చారయేన్మంత్రాన్ ప్రాణాయామమ్మతేద్విజ ॥

తా॥ సంధ్యను దర్శపూర్ణమాసలను స్థాలీపాకమును అగ్నిహోత్రికును యావజ్జీవమునాచరింపదగు సూతకమునందుగూడ నాచరింపదగుగాని విడువదగదు ఆట్లునిడిచినచో నాబ్రాహ్మణుడు నరకమునొందు సూతకమునందును మృతమునందును సంధ్యావందనమును విడువదగదు మనసుచే ప్రాణాయామముదక్క మిగిలిన మంత్రముల నుచ్చరింపదగునని పులస్త్యునిచే జెప్పబడెను. ఇచట ఇష్టిచరువులగ్రహించుట ఇష్టిస్థాలీపాకములకుగూడ లోపముసంభవింపదు అగ్నిహోత్రికునకిక నేమిచెప్పవలయునని కైముతిక

న్యాయముచ అగ్ని హోత్రమున కావశ్యకత్వమును ప్రతిపాదించుటకేగాని ఆయిష్టిచరువు లచేయదగునని విధించుకొరకుకాదని కొందరనిరి.

సూ॥ సూతకేసావిత్రాన్యంజలింపరిక్షిప్యప్రదక్షిణీకృత్యసూర్యంధ్యా యన్నమస్కుర్యాత్ ॥

తా॥ సూతకమునందు గాయత్రీమంత్రముచే నుదకాంజలినుంచి ప్రదక్షిణము జేసి సూర్యునిధ్యానించుచు నమస్కరింపవలయునని వైఖీనసపలిక.

శ్లో॥ సూతకేమృతకేకుర్యా త్ప్రాణాయామమమంత్రికం ।
తథామార్జనమంత్రాంస్తు మనసోచ్చార్యమార్జయేత్ ॥
గాయత్రీంసమ్యగుచ్చార్య సూర్యాయార్ఘ్యంనివేదయేత్ ।
మార్జనంతునవాకార్య ముపస్థానంతునైవహి॥

తా॥ జాతాశౌచమునందుగాని మృతాశౌచమునందుగాని ప్రాణాయామము నమంత్రికముగజేయవలయు ఆపోహిష్టాదిమంత్రముల మనసుచే నుచ్చరించి మార్జనముజే యింపవలయును గాయత్రిని బాగుగనుచ్చరించి సూర్యునకర్ఘ్యమునివ్వవలయు ఒకపక్షమున మార్జనమునువర్జింపదగు ఉపస్థానమునుమాత్రము వర్జింపదగునని భరద్వాజుడు పలికెను ఋచటనుపస్థానమునగా సూర్యాద్యుపస్థానము గాయత్రీ జపవిషయమునందు వ్యాసుడొక విశేషమును చెప్పెను.

శ్లో॥ ప్రక్షిపేత్తూనకేర్ఘ్యం గాయత్రీంసమ్యగుచ్చరన్ ।
దత్వాప్రదక్షిణంకుర్యా త్తూనార్కధ్యాయేద్ద్విజోత్తమః ॥
దశకృత్వస్తుగాయత్రీం మనసైవాశుచిఃస్మరేత్ ॥

తా॥ సూతకమునందు గాయత్రీమంత్రమును బాగుగనుచ్చరించుచు అర్ఘ్యము నుంచవలయును ఇట్లర్ఘ్యపరిదానముజేసి ప్రదక్షిణముచేసి సూర్యునిధ్యానింపవలయు గాయ త్రీమంత్రమును పదిపర్యాయములు మనసుచే స్మరింపవలయును మరియు,

శ్లో॥ ఆపన్నశ్చాశుచిఃకాలే తిష్ఠన్నపిజపేద్దశ ॥

తా॥ ఆపన్నుడును ఆశౌచవంతును సకాలముననిలుచుండి పదిపర్యాయములైనను జపింపవలయునని ఆశ్వలాయనుడుపలికెను జపాస్తమునందుత్తమేశిఖరేజాతే అనుమంత్ర మును మనసుచే స్మరింపవలయును మరియు,

సూ॥ ఆశౌచేహోమదాన పరిగ్రహస్వాధ్యాయానివర్తంతేనాశౌ
చేకస్యచిదశ్నీయాత్ ॥

తా॥ ఆశౌచమునందు హోమము దానము పరిగ్రహము స్వాధ్యాయము నివర్తించు ఆశౌచమునందు సపిండవ్యతిరిక్తుడగువానియన్నమును భుజింపజనదని విష్ణు వుపలికె ఇచటహోమమనగా వైశ్వదేవము దేవోపాసనము ఇతరగోత్రీజునిచేజేయింపదగును.

శ్లో॥ విప్రోదశాహమాసీత వైశ్వదేవవివర్జితః ॥

తా॥ జ్ఞాతి మరణముసంభవించినపుడు బ్రాహ్మణుడు పది దినములు వైశ్వదేవ మునువిడచియుండవలయునని సంవర్తుడుపలికె.

శ్లో॥ అగ్నిహోత్రేత్రుహోమార్థం శుద్ధిస్తాత్కాలికీస్మృతా।
పంచయజ్ఞాన్నకుర్వీత హ్యశుద్ధఃపునరేవసః ॥

తా॥ అగ్నిహోత్రిహోమముకొరకు తత్కాలమునందుమాత్రము శుద్ధిగలుగు మరియు నాశౌచవంతుడు పంచమహాయజ్ఞముల చేయజనదని గోబిలుడుపలికె.

శ్లో॥ దర్శంచపూర్ణమాసంచ కర్మవైతానికంచయత్ ।
సూతకేపిత్యజేన్నోహ్యా ప్రాయశ్చిత్తీయతేహినః ॥

తా॥ సూతకమునందుగూడ దర్శపూర్ణమాసలను తదితరములగు శ్రౌతకర్మలను అజ్ఞానమువలన విడచినచో నతడు యథోక్తప్రాయశ్చిత్తము నాచరింపవలయునని మనువుపలికె.

శ్లో॥ సూతకేతుసముత్పన్నే స్మార్తకర్మకథంభవేత్ ।
పిండయజ్ఞంచరుంహోమ మన్యగోత్రేణకారయేత్ ॥

తా॥ సూతకమునసంభవించినచో స్మార్తోపాసనసాధ్యములగు పిండయజ్ఞము చెరువు హోమము వీట్లనన్యగోత్రికుంచే జేయింపనగు అన్యగోత్రికునిచే నవియనుష్ఠింపబడు సమయమున యజమానుడుస్నానముజేసి తడివస్త్రముకలవాడై తానే ఆయాదేవతల నుద్దేశించి త్యాగముజేయవలయు।ఆయుద్దేశత్యాగములు కర్తచేతనే జేయదగినవియని జాతుకర్ణ్యవచనమునకు స్మృత్యర్థసారమునందలగువానియందు వ్యాఖ్యానముజేయబడి.

శ్లో॥ సూతకేమృతకేచైవ త్వశక్తౌశ్రాద్ధభోజనే ।
ప్రవాసాదినిమిత్తేషు హావయేన్నతుహాపయేత్ ॥

తా॥ సూతకమునందును మృతకమునందును శక్తిలేనపుడును శ్రాద్ధభోజనము జేసినపుడును పరదేశగమనము మొదలగు నిమిత్తములయందును హోమమితరులచే జేయింపనగుగాని విడువదగదని బృహస్పతి వచియించె మరియు,

శ్లో॥ జన్మహోర్వితానస్య కర్మత్యాగోనవిద్యతే ।
శాలాగ్నౌ కేవలేహోమః కార్యఏవాన్యగోత్రజైః॥

తా॥ జాతాశౌచమునందును మృతాశౌచమునందును శ్రౌతకర్మమును త్యజింపజనదు మరియొక యగ్నిసమీపమునందులేని శాలాగ్నియందు హోమమున్వయముగనే యొనర్చి ఔపాసనమన్యగోత్రికునిచే జేయింపదగునని ఆబృహస్పతియే పలికె ఇచట స్వయముగాజేయుట మరియొకరులేనిపక్షమునని తెలియదగును.

శ్లో॥ అగ్నిహోత్రిహావంకుర్యా దన్యాభావేస్వయంతువా ।
కుర్యాత్నాత్వార్ద్రివాసాస్తు తస్మాత్కాలాదృతేఽశుచిః॥

తా॥ ఆశౌచమునందు మరియొకరులేనిచో స్నానముజేసి ఆదగవస్త్రముకలవాడై తానే యగ్నిహోత్రిహోమముజేయనగు ఆకర్మకాలమునందుదక్క నితరకాలమందాశౌచమని తెలియదగునని కణ్వమహాముని పలికె.

సూ॥ దేవతాభిధానంచాప్రయత ఇతివర్జయేదితిపరికృతం ॥

తా॥ ఆశౌచముకలవాడు దేవతానామము నుచ్చరింపదగదని యాపస్తంబుడు పలికె ధ్యానించినచో దోషములేదని,

శ్రు॥ నహ్యస్తిమనస ఉపఘాతోన్యేన మలవద్వాసినీం సూతికాం శవస్పృష్టకంచ॥

తా॥ రజస్వలయగుస్త్రీనిగాని సూతికనుగాని శవమునకు దహనసంస్కారము జేసినవానిగాని స్పృశించినపుడుదక్క తదితరసమయముల మనసునకుమాత్రము ఆశౌచములేదని వేదమునజెప్పబడె మరియు,

శ్లో॥ మనోహిశుద్ధమన్యత్ర సూతోదక్యాశవస్పృశః ॥

తా॥ సూతకవంతుని రజస్వలయగుస్త్రీతి శవమును స్పృశించినపుడుదక్క తదితరకాలములయందు మనసు శుద్ధమేయగునని భరద్వాజుడుపలికె. పరమేశ్వరునినామమును కీర్తించుటయందును ధ్యానించుటయందున దోషములేదు.

సూ॥ ఆశౌచేహోమదాన పరిగ్రహస్వాధ్యాయానివర్తంతేనాశౌ
చేకస్యచిదశ్నీయాత్ ॥

తా॥ ఆశౌచమునందు హోమము దానము పరిగ్రహము స్వాధ్యాయము నివర్తించు ఆశౌచమునందు సపిండవ్యతిరిక్తుడగువానియన్నమును భుజింపజనదని విష్ణు వుపలికె ఇచటిహోమమనగా వైశ్వదేవము బౌపాసనము ఇతరగోత్రిజునిచే జేయింపదగును.

శ్లో॥ విప్రోదశాహమాసీత వైశ్వదేవవివర్జితః ॥

తా॥ జ్ఞాతి మరణముసంభవించినపుడు బ్రాహ్మణుడు పది దినములు వైశ్వదేవ మునువిడచియుండవలయునని సంవర్తుడుపలికె.

శ్లో॥ అగ్నిహోత్రేత్రిహోమార్థం శుద్ధిస్తత్కాలికీస్మృతా।
పంచయజ్ఞాన్నకుర్వీత హ్యశుద్ధఃపునరేవసః ॥

తా॥ అగ్నిహోత్రిహోమముకొరకు తత్కాలమునందుమాత్రము శుద్ధిగలుగు మరియు నాశౌచవంతుడు పంచమహాయజ్ఞముల జేయజనదని గోబిలుడుపలికె.

శ్లో॥ దర్శంచపూర్ణమాసంచ కర్మవైతానికంచయత్ ।
సూతకేపిత్యజేన్మోహా త్ప్రాయశ్చిత్తీయతేహినః ॥

తా॥ సూతకమునందుగూడ దర్శపూర్ణమాసలను తదితరములగు శ్రౌతకర్మలను అజ్ఞానమువలన విడచినచో నతడు యథోక్తప్రాయశ్చిత్తము నాచరింపవలయునని మనువుపలికె.

శ్లో॥ సూతకేతుసముత్పన్నే స్మార్తకర్మకథంభవేత్ ।
పిండయజ్ఞంచరుంహోమ మన్యగోత్రేణకారయేత్ ॥

తా॥ సూతకమసంభవించినచో స్మార్తోపాసనసాధ్యములగు పిండయజ్ఞము చెరువు హోమము వీట్లనన్యగోత్రికునిచే జేయింపనగు అన్యగోత్రికునిచే నవియనుష్ఠింపబడు సమయమున యజమానుడుస్నానముజేసి తడివస్త్రముకలవాడై తానే ఆయాదేవతల నుద్దేశించి త్యాగముజేయవలయు ।ఆయుద్దేశత్యాగములు కర్తచేతనే జేయదగినవియని జాతుకర్ణ్యవచనమునకు స్మృత్యర్థసారమువెదలగువానియందు వ్యాఖ్యానముజేయబడు.

శ్లో॥ సూతకేమృతకేచైవ త్వశక్తౌశ్రాద్ధభోజనే ।
ప్రవాసాదినిమిత్తేషు హావయేన్నతుహాపయేత్ ॥

తా॥ సూతకమునందును మృతకమునందును శక్తిలేనపుడును శ్రాద్ధభోజనము జేసినపుడును పరదేశగమనము మొదలగు నిమిత్తములయందును హోమమితరులచే జేయింపనగుగాని విడువదగదని బృహస్పతి వచియించె మరియు,

శ్లో॥ జన్మహోర్వితానస్య కర్మత్యాగోనవిద్యతే ।
శాలాగ్నౌ కేవలేహోమః కార్యఏవాన్యగోత్రజైః॥

తా॥ జాతాశౌచమునందును మృతాశౌచమునందును శ్రౌతకర్మమును త్యజింపజనదు మరియొక యగ్నిసమీపమునందులేని శాలాగ్నియందు హోమముస్వయముగనే యొనర్చి జ్ఞాపానమన్యగోత్రికునిచే జేయింపదగునని ఆబ్బహస్పతియే పలికె ఇచట స్వయముగాజేయుట మరియొకరులేనిపక్షమునని తెలియదగును.

శ్లో॥ అగ్నిహోత్రిహవంకుర్యా దన్యాభావేస్వయంతువా ।
కుర్యాత్నాత్వార్ద్రివాసాస్తు తస్మాత్శాలాదృతేఽశుచిః॥

తా॥ ఆశౌచమునందు మరియొకరులేనిచో స్నానముజేసి ఆదడవస్త్రముకలవాడై తానే యగ్నిహోత్రిహోమముజేయనగు ఆకర్మకాలమునందుదక్క నితరకాలమందాశౌచమని తెలియదగునని కణ్వమహాముని పలికె.

సూ॥ దేవతాభిధానంచాప్రయత ఇతివర్జయేదితిపరికృతం ॥

తా॥ ఆశౌచముకలవాడు దేవతానామము నుచ్చరింపదగదని యాపస్తంబుడు పలికె ధ్యానించినచో దోషములేదని,

శ్రు॥ నహ్యస్తిమనస ఉపఘాతోన్యత్రేణ మలవద్వాసినీం సూతికాం శవస్పృష్టకంచ॥

తా॥ రజస్వలయగుస్త్రీనిగాని సూతికనుగాని శవమునకు దహనసంస్కారము జేసినవానిగాని స్పృశించినపుడుదక్క తదితరసమయముల మనసునకుమాత్రము ఆశౌచములేదని వేదమునజెప్పబడె మరియు,

శ్లో॥ మనోహిశుద్ధమన్యత్ర సూతోదక్యాశవస్పృశః ॥

తా॥ సూతకవంతుని రజస్వలయగుస్త్రీతి శవమును స్పృశించినపుడుదక్క తదితరకాలములయందు మనసు శుద్ధమేయగునని భరద్వాజుడుపలికె. పరమేశ్వరనినామమును కీర్తించుటయందును ధ్యానించుటయందున దోషములేదు.

శ్లో॥ దేవతాంతరనామాని నాశుచిఃపరికీర్తయేత్ ।
నారాయణస్యనామాని సర్వదాపరికీర్తయేత్ ॥

తా॥ అగ్ని మొదలయిన ఇతరదేవతలయొక్క నామముల నూతికమున గీర్తింప దగదు నారాయణునినామములమాత్రమెల్లప్పుడు కీర్తింపదగు పరమేశ్వరునకు వందనము ప్రదక్షణము మొదలగునవి జేయుజనము.

శ్లో॥ ఉచ్ఛిష్టేచైవచాశౌచే భగవద్వందనాదికం॥

తా॥ ఉచ్ఛిష్టుడున్నా ఆశౌచముగలవాడును భగవంతునకు వందనాదులజేయుటఅని యివిమొదలగు నిమిత్తప్పదిరెండు అపచారముల పరిగణించి.

శ్లో॥ మందిరంనపరివేష్టవ్యం ప్రవిష్టస్యఫలంశృణు ।
సార్గలీంయోనిమావిశ్య జన్మానినవపంచచ ॥
భవిష్యతివరారోహే వ్యాధఃక్రూరోతినిష్ఠురః ॥

తా॥ ఆట్టివాడు భగవదాలయమునుగూడ పరివేశింపజనదనియు నట్లుప్రవేశించినచో పదునాల్లుపర్యాయములు నక్కగా జన్మించి పిదప క్రూరుడు కఠినుడునగు కిరాతుడుగా జన్మించునని వరాహపురాణమున జెప్పబడె.

సూ॥ అప్రయత్నేననాభివాదంతథా ప్రత్యుత్థాయాపరియతశ్చసప్రత్యభివదేత్ ॥

తా॥ ఆశౌచముకలవాడు పవిత్రుడగువానికి నమస్కారము జేయజనదు అట్లుచేసినచో దానినాతడంగీకరింపజనదని యాపస్తంబుడుపలికె.

సూ॥ నోదకుంభహస్తోభివాదయేన్నపుష్పహస్తోనాశుచిః ॥

తా॥ ఉదకకుంభము హస్తమునందు ధరించియు పుష్పముల హస్తమునందు ధరించియు జనకాద్యాశౌచము గలిగియుండియు బ్రాహ్మణాదులకు నమస్కరింపజనదని బోధాయనుడు పలికె ఇక బ్రహ్మచర్యాదుల విషయమునంచు,

సూ॥ అథర్వాయ్యాసనాబ్రహ్మచారిణస్సర్వేసమాసీరన్ ॥

తా॥ ఆశౌచముగలవారందరును బ్రహ్మచర్యము నవలంబించి అథర్వాయనము క్రిందనే కూర్చుండుట మొదలగు నీమముల నాచరింపదగునని గౌతముడుపలికె.

శ్లో॥ కృతలబ్ధాశనాశ్చైవ భవేయుస్సుసమాహితాః।
నచైవమాంసమశ్నీయుః వర్జయేయుశ్చనయోషితః॥

తా॥ ఆశౌచముకలవారు అయాచితముగా సంభవించిన పదార్థమును భుజించుచు మిక్కిలి సమాహితమనస్కులై యుండవలయు మాంసమును భుజింపజనదు స్త్రీ సంగమము జేయుదగదని మార్కండేయుడుపలికె భోజనముగూడ క్షారలవణవర్జముగ జేయవలయు నదియెట్లన.

శ్లో॥ అక్షారలవణాన్నాస్యుః నిమజ్ఞేయుశ్చతేఽన్వహం ।
మాంసాశనంచనాశ్నీయుః శయీరంశ్చపృథక్క్షితా॥

తా॥ ఆశౌచముగలవారు క్షారలవణరహితమగు యన్నమునుభుజించుచు ప్రతి దినము స్నానముజేయుచు మాంసమునువర్జించి భూమియందు వేరువేరుగా పరుండవలయు నని మనువుపలికె మరియు,

శ్లో॥ కృతలబ్ధాశనాభూమౌ స్వపేయుస్తేపృథక్పృథక్ ॥

తా॥ ఆశౌచముకలవారు అయాచితముగ లభించిన పథ్యాన్నమును భుజించు భూమిమీద వేరువేరుగ పరుండవలయునని యాజ్ఞవల్క్యుడుపలికె వసిష్ఠుడుమూడు రాత్రిలుమాత్రమే అయాచితముగ లభించిన పక్వాన్నమును భుజించిగాని యుపవసించి గాని యుండదగుననిచెప్పెం.

సూ॥ అశుద్ధప్తరై త్ర్యహామనశ్నంత ఆసీరన్ కృతేనోత్పన్నేనవా వర్తేరన్॥

తా॥ ఆశౌచవంతులు మూడుదినములు భోజనమువర్జించి తృణమయమైన చాప యందు కూర్చుండనగులేక అయాచితముగ లభించిన పక్వాన్నమును భుజింపనగు ఆశ్వ లాయనుడీనియమమొకదినమేనని వచించె.

సూ॥ నైతస్యాం రాత్ర్యామన్నంపచేరన్ కృతేనోప లబ్ధేననా వర్తేరన్॥

తా॥ ఆయాశౌచము ప్రాప్తించిన దినమున యన్నమును వండజనదు ఆయాచిత ముగ లభించిన పక్వాన్నమును భుజింపనగు మరియు,

శ్లో॥ నాశ్నీయుస్తద్దినేసర్వే చౌరసాద్యాస్సపిండకాః ।
దశరాత్రంభవత్యేతే లవణక్షారవర్జితాః ॥
శైలతాంబూలహీనాశ్చ ఏకభుక్తాజితేంద్రియాః ॥

తా॥ ఆమృతదినమున జౌరసుడు మొదలగు సపిండులందరును భుజింపగూడదు పిమ్మట పదిదినములవరకు లవణక్షౌరములు వర్జించి తైలతాంబూలములు విడచి యేకభుక్తముచే యాచరించుచు జితేంద్రియుఁడైయుండదగునని యంగిరసుఁడుపలికె కాన ఏకరాత్రిముగాని త్రిరాత్రిముగాని ఉపవాసముగాని అయాచితలబ్ధమగు పక్వాన్నమును భుజించుచుటుగాని జేయదగుపిమ్మట దశరాత్రిము క్షౌరలవణముల వర్జించి తనగృహమున పక్వమైనయన్నమునే భుజింపనగు ఆశ్వలాయనుడు క్షౌరలవణవర్జనము త్రిరాత్రమే ననిజెప్పెఁ.

సూ॥ త్రిరాత్రమక్షౌర లవణాశినస్స్యా ద్వాదశరాత్రంవా మహా గురుషు॥

తా॥ మూఁడుదినములుమాత్రము క్షౌరలవములవర్జించి భుజింపనగు లేక మహాగురువులవిషయమై పండ్రెండురాత్రులీక్షౌరలవణముల వర్జింపవగుకాన త్రిరాత్రముగాని దశరాత్రముగాని క్షౌరలవణములవర్జింపదగు అదియును పగలొకపర్యాయమేయగు. రాత్రియందులేదు యెట్లన,

శ్లో॥ దివాచభుక్తంభోక్తవ్యం నమాంసంమనుజర్షభ॥

తా॥ ఓమనుజశ్రేష్ఠుడా ఆశౌచముగలవాడు పగలుమాత్రమే మాంసగర్జితముగ భుజింపవదగునని విష్ణుపురాణమున జెప్పఁబడియె మరియు జ్ఞాతులందరు నొకచోటకలసి భుజింపదగు వదియెట్లన,

శ్లో॥ పక్షమేహ్నాతృతీయేచ పంచమేసప్తమేతథా ।
జ్ఞాతిభిస్సహభోక్తవ్య మేతత్ప్రేతేషుసూర్లభం॥

తా॥ పక్షదినమందును మూఁడు ఐదు ఏడు దినములయందును జ్ఞాతులందరు గూడి భుజించినచో మృతినొందినవానికి మిక్కిలి ప్రీతియని మరీచిపలికె మరియు,

శ్లో॥ సంతృప్తేషుసపిండేషు భోజనైర్విషమేహని ।
నిత్యంవాపాక్షికాదినా ప్రేతశ్చాతీవతృప్యతి ॥
తేషాంతృప్త్యాకథాలాపై స్సహైకత్రైవభోజనాత్ ।
ఆశుతృప్యంతిప్రేత స్తత్ప్రేప్సాత్యతిదుర్లభం ॥

తా॥ ఒకటి మూఁడు మొదలగు బేసిదినములయందుగాని దశాహమునకులోఁగడ పక్షతిదినముగాని భోజనాదులుచే సపిండులు తృప్తినొందుటవలన ప్రేతమిక్కిలి తృప్తి

నొందు ఆసపిండులు సంతోషముగా మాటలాడుకొనుచు నొకతావున భుజించి తృప్తినొం దుటవలన ప్రేత శీఘ్రముగాతృప్తినొందు యిది ప్రేతకు మిక్కిలిదుర్లభమని యాశ్వలా యనుడు పలికె ఆశౌచనియమములన్నియు శావాశౌచముననుమాత్రమే యాచరింపదగు జాతాశౌచమునందు యిన్నినియమములులేవు ఇకనేమున నిత్యనైమిత్తికర్మల పరిత్యజించుట బ్రహ్మచర్యము దానప్రతిగ్రహాదుల వర్జించుటమాత్రమేయగు తాంబూలాదులను వర్జిం పనక్కరలేదు అతాంబూలవర్జనము శావాశౌచప్రకరణమునందుకలదు "అథభోజ్యా సనాబ్రహ్మచారిణః" అను గౌతమవచనము మొదలుకొని యెన్నివచనములు కలవో అవన్నియు శావాశౌచప్రకరణమునందుకలవు మిగిలినవన్నియు నాశౌచసాధారణములే నని తెలియదగు.

♦ ఇక ఆశౌచాంతకర్తవ్యనిర్ణయము. ♦

ఆశౌచాన్తమున జేయదగిన కృత్యముల సంవర్తుడునెప్పెను.

శ్లో॥ ఆశౌచేనిర్గతేకుర్యా ద్గృహమార్జనలేపనే।
సవాసాజలమాప్లుత్య శుద్ధఃపుణ్యాహవాచనైః॥

తా॥ ఆశౌచమతిక్రమించినపిదప గృహమునుదకముచే ప్రోక్షించి అలికి సచేల స్నానముజేసి పుణ్యాహముజేసి శుద్ధుడగును.

శ్లో॥ ఆశౌచాంతేతుకర్తవ్యం బ్రాహ్మణైరభిషేచనం।
ఋగ్భిర్యజుర్భిశ్ఛందోగై ర్బ్రహ్మంగైఃపావమానికైః॥
ఆశిషశ్చగృహీత్వాథ శాద్ధికర్మసమాచరేత్॥

తా॥ ఆశౌచాన్తమునందు ఋగ్యజుస్సామవేదములయందుజెప్పబడిన అబ్దేవతల యొక్క చిహ్నములకలపవమానమంత్రములచే బ్రాహ్మణులచే నభిషేచింపబడినవాడై ఆబ్రాహ్మణులవలన నాశీర్వాదముల గ్రహించి పిమ్మటనేకోదిష్టము జేయదగునని వసిష్ఠునిచే జెప్పబడెను.

శ్లో॥ పూజ్యగంధపుష్పాద్యై ర్బ్రాహ్మణాస్స్వస్తివాచయేత్।
ధర్మకర్మణిసంకల్పే సంగ్రామేఽద్భుతదర్శనే॥

యజ్ఞార్థేచపరిష్టిష్టాదా సర్వసంస్కారకర్మసు।
శుద్ధికామస్తుష్టికామ శ్రేయస్కామశ్చనిత్యశః ॥

తా॥ ధర్మకార్యమునందును యుద్ధమునందును అద్భుతదర్శనమునందును యజ్ఞ విషయమునందును పరిష్టాదులయందును సంస్కారకర్మలన్నిటియందును సంకల్పకాలమునందును శుద్ధిని తుష్టిని శ్రేయమును కోరినవాడును బ్రాహ్మణులను గంధపుష్పాదులచే పూజించి స్వస్తివాచనముజేయింపవలయునని వ్యాసుడు పలికె కాన యాశౌచాంతమునందు శుద్ధికాముడగువాడు పుణ్యాహవాచనముజేయదగును క్షత్రియవైశ్యశూద్రులయొక్క పద్ధతివేరని తెలియఁదగును.

శ్లో॥ పుణ్యాహవాచనంచైవం బ్రాహ్మణస్యవిధీయతే ।
ఏతదేవత్రిరోంకారం కుర్యాత్ క్షత్రియవైశ్యయోఃll
మంత్రవర్జంతుశూద్రాణాం కుర్యాత్పుణ్యాహమ్స్వేతి ।
వచనేనైవవిప్రస్య వృద్ధిరస్తిత్రివాచకం ॥

తా॥ ఇట్లు పుణ్యాహవచనము బ్రాహ్మణునకు విధింపబడినది దీనినే క్షత్రియ వైశ్యులకు మూడుపర్యాయములోంకారమును ఉచ్చరింపుచు జేయదగు అనఁగా "ఓంపుణ్యాహమస్తు" అని మూడుపర్యాయములనదగునని భావము శూద్రులకు మంత్రవర్జనముగ "పుణ్యాహమస్తు" అనిమూడుపర్యాములనఁదగును వృద్ధిశబ్దమునుగూడ వర్జింపవగు వైదిక మంత్రములేకపోయినను బ్రాహ్మణునివచనముజేతనే ముమ్మాటికి శుద్ధిపుష్ట్యాదులు కలుగు ఈవిషయమున సంశయమునక్కరలేదని చెప్పుటకై ముమ్మారనిచెప్పఁబడెను. పుణ్యాహవాచనానంతరమున నేకాదశ ద్వాదశాహములజేయదగు కృత్యములజేయదగు.

శ్లో॥ సునిర్వృత్తాక్రియాచేత్స్యా దాశౌచనియమైస్సహా।
ప్రాప్నువంతిపితృత్వంహి ప్రయాతాఃకర్తృబాన్ధవాఃll

తా॥ ఆశౌచనియములతోగూడ ఔర్ధ్వదైహికక్రియ సకర్మముగ జరుపబడి నవో మృతినొందినకర్తయొక్క తల్లి తండ్రి మొదలగు బంధువులు పిశ్చిత్వమును ఆనఁగా తమసుకృతఫలముననుభవింపదగు యోగ్యతను లేక ఆసుకృతఫలముననుభవింప ననుకూలమగు దేహమును పొందుదురు అట్లు పిశ్చభావమునొందిన మాతాపిత్రాదులు స్వకీయ

మగు పుణ్యఫలమును పుత్రాదులచే దినదినమందును ఆయాసంక్రాన్త్యాది పుణ్యకాలముల యందును ఆయాకర్మ విశేషములయందును జేయఁబడుచున్న దానశ్రాద్ధాదుల నేర్పడిన సుకృతఫలమును చిరకాలమనుభవించుచున్నవారై ఎల్లప్పుడును పుత్రుడు మొదలగువార లకు వంశాభివృద్ధిని అభ్యుదయాతిశయమును ప్రార్థించుచుందురు. వారియనుగ్రహమున నితడు దీర్ఘాయుర్దాయము సత్సంతానము శ్రేయస్సుకలవాడగును అని చెప్పుచున్నాడు.

—♦ పితృదేవతానుగ్రహమూలకశ్రేయఃప్రాప్తి. ♦—

శ్లో॥ పిత్రూణాంచప్రసాదేన కర్తుర్వంశోఽభివర్ధతే
శ్రేయసాంచాభివృద్ధిస్స్యా దభ్యుదయసాముత్తరోత్తరం ॥

తా॥ పితృదేవతలయొక్క అనుగ్రహమున కర్తకుశవంశాభివృద్ధికలుగు ఇంకను అనేకములగు శ్రేయస్సుల కుత్తరోత్తరాభివృద్ధికలుగు దేవబ్రాహ్మణ సంతర్పణాదు లన్నిటికంటె పితృసంతర్పణమే యుత్కృష్ట ధర్మమనఁబడు ఆపితృదేవతలు కని పోషించి ఉపనయనాది సంస్కారములజేయుటచే పరమ ముఖ్యులు దేవబ్రాహ్మణసంతర్పణాదుల యందును అన్నిశుభకర్మలయందును పితృదేవతలు ప్రారంభమున పూజింపదగుదురు అది యెట్లన అగ్నిష్టోమము మొదలగు అన్నియజ్ఞములయందును నాందీముఖముచే ముందుగనే పితృదేవతలపూజించి పిమ్మట దేవతలను పూజింతురు వివాహము ఉపనయనము సీమంతము పుంసవనము మొదలగువానియందు నాందీముఖమును జేసిపిమ్మట నాయాదేవతల ప్రీతి నొందింతురు తీర్థయాత్రలయం దాయాపుణ్యక్షేత్రముల ప్రవేశించి ముందుగ తీర్థశ్రాద్ధ ముజేసి పిమ్మట నాయాతీర్థముల నధిష్ఠించిన దేవతలనారాధింతురు ఇదియంతయుం తలిదండ్రులు మొదలగువారికి పిశృత్వముప్రాప్తించినపుడే సంభవించును అట్లుకానిచో నాతలిదండ్రులు మొదలగువారు నాందీముఖాదికర్మనుగుర్చి దేవతలుకాకేరరు కాన పుత్రుడు మొదలగువారికే కర్మయందును అధికారములేకపోవుట సిద్ధించుచుండె ఆశౌచ నియమములతోగూడిన పుత్రుడు మొదలగువారిచే ప్రేతక్రియ జేయబడుటచే పిశృత్వమును పొందిన మాతాపితాదులు తమపుణ్యకర్మఫలములు పుత్రులు మొదలగువారిచే జేయఁబడిన దానము శ్రాద్ధము మొదలగువానివలన కలిగినఫలమును అనుభవించుచున్నవారై తమకు పరమోపకారులగు పుత్రాదులకు శాశ్వతములగు శ్రేయస్సుల ప్రార్థించుచుందురు లోక మునందుపకారముజేయని పుత్రులకుగూడ తలిదండ్రులెల్లప్పుడును శ్రేయస్సులగోరుచుం

దుయకదా మహోపకారులగు పుత్రాదులవిమయమున నిక నేమిచెప్పవలయును కాన నాపిశృదేవతల యాశీర్వాదములచే పుత్రాదులకు దీర్ఘాయుష్యము ఎల్లప్పుడు నారోగ్యము సూర్యచందుర్లు లున్నంతవరకు వంశాభివృద్ధి ఉత్తరోత్తర శ్రేయోభివృద్ధియు కలుగును.

ఇట్లు శ్రీమత్సబ్రహ్మణ్య సుధీవరునిచే రచింపబడిన అభినవమడశీతి

ఆచారధర్మశాస్త్ర గ్రంథము సమాప్తము.